# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

RNI No. APTEL/2003/12253

**BHAVA VEENA**

Journal of Arts, Literary, Culture & Language Study

Referred Journal &
Peer Reviewed Journals

# తెలుగు సాహిత్యములో అంబేద్కర్ అనుస్మృతి

## ప్రత్యేక వ్యాస సంకలనం

Vol : 22 | Spl. Issue 5 | May 2025 | BHAVAVEENA | ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253



సంపాదకుడు

డా॥. మెండా దేవానంద్ కుమార్

M.A.,M.A.,M.Ed., M.Phil., Ph.D., NET

తెలుగు శాఖాధ్యక్షులు, డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.

# డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం,

## ఎన్.టి.ఆర్. జిల్లా

కృష్ణా యూనివర్శిటీ మచిలీపట్నం వారి అనుబంధ కళాశాల

అంశం

# తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ అనుస్మృతి

(ప్రత్యేక వ్యాస సంకలనం)

తేది : 01-06-2025

గౌరవ సంపాదకులు

డా॥ ఇళ్ల రవి

ప్రిన్సిపాల్,

డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.

సంపాదకులు

డా॥ మెండా దేవానంద్ కుమార్

తెలుగు శాఖాధ్యక్షులు,

డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.

2025



Dr. LAKIREDDY HANIMIREDDY
GOVERNMENT DEGREE COLLEGE
MYLAVARAM.
An ISO: 9001:2015, ISO: 14001:2015, ISO: 50001:2015 Certified Institution

Dr. ILLA RAVI M.A., M.Phil., Ph.D.
PRINCIPAL
Cell : 9440630271

1-91, HANIMIREDDY NAGAR, KUNTAMUKKALA - 521 230.
Phone: 08659-299992 Mail ID: mylavaramgdc@gmail.com.
Website: http://gdcmylavaram.ac.in/t

# ప్రశంస



భారతదేశ చరిత్రను ప్రభావితం చేసిన వారిలో ప్రతిభావంతుడు డా. బి. ఆర్. అంబేద్కర్. ఎన్నో శతాబ్దాలు దుర్భర జీవితాన్ని అనుభవించిన అస్పృశ్య జాతిలో జన్మించి, మొక్కవోని ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివి, భారతదేశానికి అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ నిర్మాతగా పేరుపొందారు. అంటరాని వారి అశ్రువులను తుడచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి. హక్కుల సాధనలో ఎక్కడ రాజీ పడని ధోరణితో నాయకుడిగా ఎదిగిన తీరు అమోఘం. అస్పృశ్యజాతిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి 'చదువు' అత్యవసరమని నమ్మారు. ప్రధానంగా "ఒక స్త్రీ విద్యను అభ్యసిస్తే కుటుంబం మొత్తం చైతన్యమవుతుందని" ప్రతి ప్రసంగంలో చెప్పేవారు. వారి స్ఫూర్తితో విద్యను అభ్యసించిన దళితులు నేడు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతు, తలఎత్తుకొని జీవిస్తున్నారు. 1942 సెప్టెంబర్ 28న విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో డా. బి. ఆర్. అంబేద్కర్ అడుగుపెట్టడంతో దళిత కవుల్లో నూతన ఉత్సహం పెల్లుబికి, తెలుగు సాహిత్యంలో నూతన ప్రక్రియాల్లో రచనలు ప్రారంభమైనవి.

డా. బి. ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలు విద్యార్థి లోకానికి అందించాలని సదుద్దేశముతో 'తెలుగు సాహిత్యంలో డా. అంబేద్కర్ అనుస్మృతి' అనే శీర్షికన ఈ వ్యాస సంపుటిని తీసుకురావడం కోసం ఎంతో పరిశ్రమించిన సోదరుడు డాక్టర్ మెండా దేవానంద్ కుమార్ గారికి అభినందనలు. ఈ వ్యాస సంపుటి గ్రంథ రూపంలో రావడానికి కారకులైన అధ్యాపక మిత్రులకు, పరిశోధక విద్యార్థులకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ వ్యాస సంపుటిని ముద్రిస్తున్న 'భావ వీణ' చీఫ్ ఎడిటర్ డా. జి. నాగయ్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఇట్లు

డా. ఇళ్ల రవి

Dr. LAKIREDDY HANIMIREDDY
GOVERNMENT DEGREE COLLEGE
MYLAVARAM.
An ISO: 9001:2015, ISO: 14001:2015, ISO: 50001:2015 Certified Institution

Dr. M. DEVANANDA KUMAR
MA, MA, BEd., MEd, NET, MPhil, Ph.D
HOD OF TELUGU
Cell : 9440781819

1-91, HANIMIREDDY NAGAR, KUNTAMUKKALA - 521 230.
Phone: 08659-299992 Mail ID: mylavaramgdc@gmail.com.
Website: http://gdcmylavaram.ac.in/t

# నా మాట



నిశ్చలమైన సరస్సులో విసిరిన చిన్న రాయి వేల తరంగాలు పుట్టించినట్టు, మన ఆలోచనలు,అనుభవాలతో వెలిగిస్తున్న ఈ చిరు దీపం బావి పరిశోధకులకు దారి చూపిస్తుందని విశ్వసిస్తున్నను. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా "తెలుగు సాహిత్యంలో డా. బి.ఆర్.అంబేద్కర్ అనుస్మృతి" నే వ్యాస సంకలనం తీసుకురావాలనే ఆలోచన చేసినప్పుడు నా బలం బలహీనతలను బేరిజు వేసుకున్నాను. నేను తలపెట్టే ప్రతి పనికి ఎంతో ముచ్చటపడి కొండంత ధైర్యానిచ్చి, అండగా నిలిచే మా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ళ రవి గారిని సంప్రదించగా వెన్ను తట్టి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ వ్యాస సంపుటిని ఎందులో ప్రచురించాలని సందిగ్ధత నెలకొనప్పుడు భావవీణ చీఫ్ ఎడిటర్ డా. పి. నాగయ్య గారితో నా ఆలోచన పంచుకోగ ఎంతో భరోసా ఇచ్చారు. నేను తలపెట్టే ప్రతి కార్యక్రమానికి అండ దండలు అందించే అధ్యాపక మిత్రులు, పరిశోధక మిత్రుల శుభాశీస్సులతో కరపత్రాన్ని సిద్ధం చేసి వాట్సాప్ గ్రూపులో పంచగా విశేష స్పందనతో ప్రేమ పూర్వక సలహాలు, సూచనలతో నన్ను ముందుకు నడిపిస్తునందుకు కృతజ్ఞతలు. వేసవి సెలవుల్లో సరదాగా గడుపుదాం అనుకునే వారికి నా వల్ల కొద్ది అంతరాయం కలిగినందుకు క్షమించమని కోరుతున్నాను.

అంబేద్కర్ అనే నాలుగు అక్షరాలు ఎందరికో స్పూర్తి. ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేసి, ఉన్నతమై స్థితిలోకి తీసుకొచ్చాయి. అటువంటి వారిలో నేనొకడిని. వారి విగ్రహం చెంతన కూర్చొని ఎన్నో కలలు కన్నాను. ఎన్నో ఆశయాలు ఏర్పరచుకున్నాను. వాటిని సాధించే క్రమంలో వారి మీద వ్యాస సంకలనం తీసుకొచ్చే ప్రయత్నమే ఇది. ఈ సంకలనం విద్యార్థులను ప్రభావితం చేయాలి. అధ్యాపకులు అధ్యయనం చేయాలి. పరిశోధకులు పరిశోధించాలి. చదువు కులము, మతము, బౌద్ధము వీటి అన్నిటి గురించి లోతైన అధ్యయనం చేయుట ద్వారా మానవుని మానసిక ప్రవర్తనలో మార్పు తీసుకురావాలన్నదే నా ప్రయత్నం. అధ్యాపకులుగా మన జీవితం ఎదుగు బోదుగు అంతా ఇందులోనే వెతుక్కోవాలి. ఎందుకంటే వేరే పని చేయలేము గనుక. నేను తలపెట్టిన ప్రతి కార్యక్రమానికి మీ అమూల్యమైన సమయాన్ని, డబ్బుని వెచ్చించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను

సంపాదకులు
డా.మెండా దేవానంద్ కుమార్

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **మే - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 300/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
☎ 7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Spl. Issue. 05 - May 2025 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 300/-**



**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | డా. బి. ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ సామాజిక దృక్పథాలు - ఒక పరిశీలన | - డా॥. ఇళ్ళ రవి | 8 |
| 2. | సంఘర్షణ సంస్కరణల ప్రయోక్త - డా॥.బి.ఆర్.అంబేద్కర్ | - డా॥. మెండా దేవానంద్ కుమార్ | 13 |
| 3. | అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వం - పరిశీలన | - ప్రొ॥. కొండపల్లి సుదర్శన రాజు | 17 |
| 4. | "తెలుగు సాహిత్యం - అంబేద్కర్ భావజాలం" | - డా॥. పి. శ్రీనివాసరావు | 23 |
| 5. | డా॥ బి.ఆర్.అంబేద్కర్ భావజాల ప్రతీకలు - డా॥ బోయి భీమన్న పౌరాణిక నాటకాలు | - డా॥. చుక్కా యశోద | 27 |
| 6. | ఆది గురువు ఆచార్య చండాల - తాత్విక పరిశీలన | - డా॥. డి. సత్యలత | 32 |
| 7. | "గుర్రం జాషువా గబ్బిలం - అంబేద్కరిజం" | - డా॥. గౌరారపు శ్రీనివాస్ | 37 |
| 8. | అంటరాని వసంతం - పాత్రల చిత్రణ | - డా॥. బి. శ్రీనివాసరావు | 41 |
| 9. | దళితవాద అజెండా... గుడిసెలు కాలిపోతున్నై | - భమిడిపాటి గౌరీ శంకర్ | 44 |
| 10. | అంటరాని వసంతం - వస్తువు - విశ్లేషణ | - డా॥. దార్లపూడి శివరామకృష్ణ | 48 |
| 11. | తెలుగు నేలపై డా॥. అంబేద్కర్ అడుగుజాడ | - డా॥. దోనం నీలకంఠం | 51 |
| 12. | డా॥. బి.ఆర్ అంబేద్కర్ రచనలు : స్త్రీ స్వేచ్ఛ- సాధికారికత | - బి. క్యాథరీన | 58 |
| 13. | సామాజిక ఆలోచన శక్తి - అంబేద్కర్ | - డా॥. బూర్గుల స్వరూప | 62 |
| 14. | భారత దేశ కుల నిర్మూలనలో - డా. బి. ఆర్. అంబేద్కర్ పాత్ర | - డా॥. ఎన్. ఎం. తారకేశ్వర్ | 65 |
| 15. | జాతీయ సమైక్య వాది - బోయి భీమన్న | - డా॥. వెంకట్ బాలగోని (టి.ఫ్.సి) | 69 |
| 16. | దళిత సర్వోదయ ఉద్యమ సాహితీ వేత్త - కుసుమ ధర్మన్న | - డా॥. కె. డి. డి. మృణాళిని | 73 |
| 17. | ఆధునిక స్త్రీ సంక్షేమవైతాళి-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ | - డా॥. బి. శోభారాణి | 77 |
| 18. | తెలుగు సాహిత్యంలో డా॥. అంబేద్కర్ భావజాల వ్యాప్తి | - ఎన్. నరసింహారావు | 81 |
| 19. | "అంధకారంలో వెలుగునిచ్చిన అంబేద్కర్" | - డా॥. ఎం. విజయ భాస్కర్ | 86 |
| 20. | తెలుగు సాహిత్యంలో డా॥. బి. ఆర్. అంబేద్కర్ శకం | - కె. సురేష్ బాబు | 90 |
| 21. | నిప్పులవాన (దళిత కథలు) - ఒక పరిశీలన | - కె. వెంకటస్వామి | 94 |
| 22. | మహోన్నత వ్యక్తి - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ | - పోలుమాటి నాగేశ్వరరావు | 100 |
| 23. | డా॥. బి. ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానం - ఆధునిక సమాజానికి ఆదర్శం | - డా॥. డి. మంగమ్మ | 105 |
| 24. | "అంబేద్కరో సమరసింహ" కావ్య వైశిష్ట్యం | - కొండపల్లి రాంజీ అంబేద్కర్ | 108 |
| 25. | నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా - గబ్బిలంలో దళిత అభ్యుదయ భావాలు | - డా॥. సూరేపల్లి గోదావరి | 112 |

Vol. 22 | Spl. Issue 5 | May 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# డా. బి. ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ సామాజిక దృక్పథాలు - ఒక పరిశీలన



- డా॥. ఇళ్ళ రవి, ప్రిన్సిపాల్
డా॥. లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్.టి.ఆర్. జిల్లా.

## 1.0. ఉపోద్ఘాతము :

భారతీయ స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ సంఘర్షణ మాత్రమే కాదు. అది ఎంతోకాలంగా మన సమాజంలో కొనసాగుతున్న సామాజిక అసమానతలు, సాంఘిక దురాచారాలు, వివక్ష మరియు అనైక్యతలపై జరిగిన సంస్కరణ ఉద్యమం కూడా. మన జాతీయ నాయకులు ఒకవైపు బ్రిటిష్ వారితో స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సంస్కరణను చేపట్టారు. వారిలో దళితుల సామాజిక వెనుకబాటుతనం గురించి మరియు వారి పట్ల సమకాలీన సమాజానికి ఉన్న చిన్నచూపు గురించి ఆలోచించిన ఇద్దరు మహనీయులు మహాత్మాగాంధీ మరియు డాక్టర్ భీమరావు రాంజీ అంబేద్కర్. వీరిద్దరూ సామాజిక సంస్కరణకి, దళితుల అభ్యున్నతికి, అంటరానితనం రూపుమాపడానికి కృషి చేసినప్పటికీ వీరిద్దరి సామాజిక మరియు తాత్విక దృక్పథాలలో ఉన్న వ్యత్యాసం ఉంది. ఆ ఇద్దరి సామాజిక దృక్కోణాలలో, ఆశయాలలో ఉన్న పోలికలను మరియు కొన్ని విషయాలలో వారి మధ్య గల ప్రస్ఫుటమైన వ్యత్యాసాలను అధ్యయనం చేసి, నేటి సమాజంపై వారి ప్రభావాన్ని పరిశీలించడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశం

## 2.0. కీలకాంశాలు :

రాజకీయ సంఘర్షణ, సామాజిక అసమానతలు, సాంఘిక దురాచారాలు, సామాజిక సంస్కరణ, తాత్వికత.

## 3.0. గాంధీ మరియు అంబేద్కర్ సామాజిక నేపథ్యాలు :

మహాత్మా గాంధీ 1869లో ఉన్నత కులానికి చెందిన ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. ఆయన లండన్‌లో చదువుకొని న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. తొలినాళ్లలో సౌత్ ఆఫ్రికాలో తన అహింసా సిద్ధాంతానికి, సహాయ నిరాకరణ సిద్ధాంతాలకు పదును పెట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891లో ఒక దళిత అంటరాని కుటుంబంలో జన్మించి ఆనాటి కుల వివక్షను, సామాజిక దురాచారాలను, కఠినమైన అంటరానితనాన్ని స్వయంగా అనుభవించారు. ఆయన తన స్వీయ ప్రతిభతో, చదువు పట్ల గల అకుంఠిత దీక్షతో కొలంబియా విశ్వవిద్యాలయం మరియు

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్లు సాధించారు. భారతదేశం గర్వించదగిన గొప్ప మేధావిగా ఎదిగారు. జఫ్రెలాట్ సూచించినట్టుగా 'అంబేద్కర్ అనుభవించిన సామాజిక అంటరానితనం తర్వాత కాలంలో హిందూ సమాజం పట్ల ఆయన విప్లవాత్మక విమర్శకు పునాదిగా మారింది. గాంధీ ఉన్నత కుల నేపథ్యం ఆయన హిందూ మతాన్ని అంగీకరించడానికి మరియు హిందూ మత సిద్ధాంతాలను సామాజిక సంస్కరణలకు మార్గంగా ఎంచుకోవడానికి దోహద పడింది. అంబేద్కర్ అనుభవించిన కుల వివక్ష, దారిద్ర్యం, సాంఘిక దురాచారాల ప్రభావం ఆయన హిందూ మతం యొక్క సామాజిక వ్యవస్థలను ప్రశ్నించేలా చేసింది.

## తాత్విక వ్యత్యాసాలు :

మహాత్మా గాంధీ తాత్విక దృక్పథం మూలాలు హిందూమతం యొక్క ఆచార వ్యవహారాలలోనూ తాత్విక సంప్రదాయాలలోనూ ఉన్నాయి. ఆయన సర్వ మతాల లక్ష్యం మానవుల ఉన్నతమైన నైతిక అభివృద్ధి మాత్రమేనని భావించారు. హిందూమతంలోని మౌలిక నైతిక సూత్రాలైన సత్యం, అహింస, ఆధ్యాత్మిక ప్రగతి ప్రపంచంలోని మానవులందరికీ, అన్ని మతాలవారికి ఒకే విధంగా అన్వయిస్తాయని విశ్వసించారు. ఆయన ప్రతిపాదించిన 'సర్వోదయ' సిద్ధాంతం సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా వర్తిస్తుందని, అందరి అభివృద్ధికి దోహదపడుతుందని భావించారు. ఆర్థిక అభివృద్ధి నైతిక అభివృద్ధితో ముడిపడి ఉంటుందని, ఆర్థికశాస్త్రం మరియు నైతిక శాస్త్రం కలిసి ఉండాలని ప్రతిపాదించారు. ఆయన మాటల్లో చెప్పాలంటే 'ఆర్థికశాస్త్రం ఉన్నతమైన నైతిక విలువలకు విరుద్ధం కాదు, అలాగే మంచి నైతిక సిద్ధాంతం మంచి ఆర్థిక సంబంధాలను నెలకొల్పాలి.

గాంధీకి భిన్నంగా అంబేద్కర్ గారు ఒక వివేచన వాది. ఆయన సామాజిక అసమానతలను సమర్థించే మత సిద్ధాంతాలను చాలా కఠినంగా విమర్శించారు. ఆయన హిందూ మతాన్ని, ముఖ్యంగా బ్రాహ్మణవాదాన్ని, దోపిడీ వ్యవస్థ గాను కులవ్యవస్థ రూపంలో సాటివారిపై ఆధిపత్యం సాధించే వివక్షపూరిత విధానంగాను చూపించారు. అంబేద్కర్ గారు పాశ్చాత్య పునరుజ్జీవనం మరియు ఫ్రెంచ్ విప్లవాల నుండి గ్రహించిన 'స్వేచ్ఛ, మానత్వం మరియు సౌభ్రాతుత్వం' అనే విలువలను ఉన్నతమైన విలువలుగా ప్రతిపాదించారు. ఆయన స్వయంగా వ్రాసినట్లుగా 'ఆర్థిక పరిస్థితులు మరియు నైతిక సిద్ధాంతాలు పోటీపడిన ప్రతిసారి ఆర్థిక పరిస్థితులే విజయం సాధించాయని చరిత్ర మనకు తెలియజేస్తుంది'.

## కులవ్యవస్థ పట్ల దృక్పథం :

గాంధీజీ మరియు అంబేద్కర్ మధ్య ముఖ్యమైన మేధోపరమైన వ్యత్యాసం కుల వ్యవస్థ పట్ల వారి దృక్పదాలు. గాంధీజీ కులవ్యవస్థలో ఉన్న లోపాలను గ్రహించినప్పటికీ వాటిని అంతర్గత సంస్కరణల ద్వారా పూరించవచ్చని భావించారు. ఆయన హిందూ మతంలోని వర్ణవ్యవస్థను శ్రమ విభజన విధానంగా విశ్వసించారు. ప్రతి సమాజంలోనూ ఏదో ఒక రూపంలో శ్రమ విభజన జరుగుతుందని, హిందూ సమాజంలో అది వర్ణవ్యవస్థ రూపం సంతరించుకుందని తలచారు. అయితే, వర్ణాల మధ్య ఉన్న సామాజిక గౌరవానికి సంబంధించిన వ్యత్యాసాలను ఆయన ఖండించారు. మానవ శరీరంలో ప్రతి అవయవానికి దానికి సంబంధించిన ప్రయోజనం ఉంటుందని, వాటి మధ్య ఎక్కువ తక్కువ అనే ప్రసక్తి ఉండకూడదని, సమాజంలో వివిధ వృత్తుల నిర్వహించే వర్ణాల వారు సమాజ మనుగడకు సమాన ప్రాధాన్యతను కలిగి ఉంటారని భావించారు. కొన్ని వృత్తులను, కొన్ని కులాలను తక్కువగా చూడడం అవగాహన లోపమని తలచారు. అన్ని వృత్తులు, అన్ని జాతుల వారు సామాజిక గౌరవానికి సమానంగా అర్హులని అన్నారు.

దళితులను 'హరిజనులు' అని పిలవడం ద్వారా అందరిలాగే వారు కూడా భగవంతుని బిడ్డలేనని చెప్పడానికి ప్రయత్నించారు. ఆయన అంటరానితనాన్ని నిరసించి, దానిని నిర్మూలించడానికి పిలుపునిచ్చారు. అయితే, సామాజిక

వివక్షకు మూల కారణమైన కుల వ్యవస్థను ఆయన పూర్తిగా ఖండించలేదు. అరుంధతి రాయి వంటి విమర్శకులు 'గాంధీజీ కుల వ్యవస్థ యొక్క మౌలిక స్వరూపాన్ని సమర్థిస్తూ కేవలం దానిని మరింత మానవీయ వ్యవస్థగా మార్చడానికి ప్రయత్నించారు' అని తెలిపారు.

వర్ణ వ్యవస్థను శ్రమ విభజనగా తలంచిన గాంధీజీ, వివిధ వృత్తులకు సమాన గౌరవం కల్పించాలని ప్రయత్నించారు. దానికోసం దళితులు నిర్వహించే పారిశుద్ధ్య పనిని గౌరవించదగిన పనిగా చూపించాలని ప్రయత్నించారు. తాను స్వయంగా పారిశుద్ధ్య పనిని చేయడం ద్వారా, తన ఆశ్రమాలలో ఉండే వారందరూ పారిశుద్ధ్య పనిని తప్పనిసరిగా చేయాలని ఉద్బోధించడం ద్వారా, ఆ పని అగౌరవనీయం కాదని ఉద్బోదించటానికి ప్రయత్నించారు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం ఉండాలని ఉద్యమించారు. ఈ చర్యల వలన దళితులకు కూడా సామాజిక గౌరవం దక్కుతుందని ఆయన భావించారు.

దీనికి భిన్నంగా, అంబేద్కర్ గారు కులవ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఆయన 1936లో రచించిన "ఎనీహిలేషన్ ఆఫ్ క్యాస్ట్' అనే పుస్తకం హిందూ సాంప్రదాయవాదానికి సంపూర్ణమైన విమర్శగాను, గాంధీజీ సంస్కరణ వాదానికి వ్యతిరేకత గాను ప్రసిద్ధికెక్కింది. అంబేద్కర్ గారు కేవలం కుల నిర్మూలన ద్వారానే హరిజనులకు సామాజిక న్యాయం దక్కుతుందని వాదించారు. కులవ్యవస్థ ఏ రూపంలో ఉన్న అది సామాజిక న్యాయానికి అవరోధమైనని తెలిపారు. కేవలం గాంధీజీ పారిశుద్ధ్య పనులు చేపట్టినంత మాత్రాన పారిశుద్ధ్య పనికి సర్వత్ర గౌరవం దక్కదని, నిజానికి అటువంటి అమానమీయ వృత్తుల్ని నిరోధించాలని పేర్కొన్నారు. దళితులకు సామాజిక గౌరవం వారి ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక ఎదుగుదలపైనే ఆధారపడి ఉంటుందని వాదించారు.

## మతం మరియు నీతి :

గాంధీజీ సామాజిక తత్వం ఆయన మత దృక్పథంపై ఆధారపడి ఉంది. గాంధీజీ మతాన్ని కేవలం ఆచార వ్యవహారాలుగా కాక మానవ అంతర్గత నైతిక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధిగా భావించారు. నైతికతను పెంపొందించేది మాత్రమే మతమని ఆయన తెలిపారు. నిజానికి గాంధీజీ దృష్టిలో మతానికి నైతికతకు భేదం లేదు. నైతికతే మతం. మానవున్ని మిగతా జంతుజాలం నుండి వేరు చేసేది నైతిక స్వభావమేనని నమ్మారు. మానవుని నైతిక అభివృద్ధి సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి పునాది కావాలని ఆకాంక్షించారు. నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ మరియు ఆధ్యాత్మిక స్వచ్ఛత మానవ పురోగతికి కీలకమైన అంశాలని తెలియజేస్తూ భగవద్గీత వంటి హిందు గ్రంథాలను ఉటంకించారు. గాంధీజీ ఉద్దేశంలో 'గ్రంథాలలోని మతం కన్నా మనిషిలో అంతర్గతంగా ఉండే విలువలే ప్రధానమైనవి.

మతం పట్ల అంబేద్కర్ గారి దృక్పథం లౌకికవాదంతో కూడినది మరియు విమర్శనాత్మకమైనది. కుల వ్యవస్థతో ముడిపడి ఉన్నందువలన హిందూ మతం పట్ల అంబేద్కర్ గారికి వ్యతిరేక భావం ఉన్నది. 1956లో ఆయన లక్షలాది తన అనుచరులతో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. ఆయన దృష్టిలో ఇది హిందూ మతానికి మరియు బ్రాహ్మణ వాదానికి నిరసన తెలిపే చర్య. అంబేద్కర్ గారి అభిప్రాయంలో బౌద్ధం వివేచనకు, సమానత్వానికి మరియు సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తుంది. 'నా సామాజిక సిద్ధాంతాన్ని స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే మూడు పదాలలో చెప్పవచ్చు' అన్నారాయన.

## ఆర్థిక మరియు రాజకీయ సిద్ధాంతాలు :

గాంధీజీ 'ధర్మ కర్తృత్వము' అనే ఆర్థిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజంలోని ధనవంతులందరూ తమ ఆస్తులకు కేవలం ధర్మకర్తలుగా వ్యవహరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలి. ఆయన ప్రతి గ్రామము తనకున్న వనరులను న్యాయబద్ధంగా వినియోగించుకుంటూ స్వయం సమృద్ధిని సాధించాలని

కోరుకున్నారు. దీనినే ఆయన గ్రామ స్వరాజ్యం అన్నారు. గాంధీజీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పారిశ్రామికీకరణకు, నవీన యాంత్రికతకు వ్యతిరేకతను వ్యక్తం చేశారు. భారతదేశంలో లాంటి అధిక ప్రజానీకం కలిగిన దేశాలలో అందరికీ పని మరియు భృతి కల్పించడానికి యాంత్రికరణ అవరోధమవుతుందని భావించారు. ప్రజలందరూ పరస్పర గౌరవంతో కూడిన సహకార వ్యవస్థలను ఏర్పరచుకొని అందరికీ ఆమోదయోగ్యమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆశించారు. సహకార సంఘాల ద్వారా గ్రామాలలో మౌలిక సదుపాయాలను సంఘటిత ప్రయోజనాలను నెర వేర్చుకోవచ్చని ప్రతిపాదించారు.

ఇక అంబేద్కర్ గారి విషయానికొస్తే, ఆయన పారిశ్రామికీకరణ మరియు ఆధునిక ఆర్థిక విధానాలు పట్ల దృఢమైన నమ్మకం కలిగిన వ్యక్తి. ఆయన దృష్టిలో ఆర్థిక పురోగతి మరియు ఆధునిక విద్య మాత్రమే నిన్న జాతులను ఉద్ధరించగల కీలక సాధనాలు. దళితులకు విద్య అత్యంత ప్రాధాన్యత కలిగిన విముక్తిదాయని. అలాగే దళితులు ఆర్థిక స్వావలంబన సాధించి, ఇతర కులాల వారి పై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించగలిగినప్పుడే సమాజంలో గౌరవాన్ని పొందగలుగుతారని ఆయన తెలిపారు. కాబట్టి దేశఆర్థిక పురోగతికి, ప్రజల ఆర్థిక పరిపుష్టికి మరీ ముఖ్యంగా దళితుల సర్వతోముఖ అభివృద్ధికి పారిశ్రామికేకరణ నవీన ఆర్థిక విధానాల అవలంబన అత్యవసరమని అంబేద్కర్ గారు భావించారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని నమ్మారు. 'రాజకీయ ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే దాని పునాదిగా సామాజిక ప్రజాస్వామ్యం ఉండి తీరాలి' అన్నారు.

## విద్యా విధానాలు :

గాంధీజీ నైతిక విద్యకు, నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యతనిచ్చారు. స్వీయ నియంత్రణ మరియు క్రమశిక్షణతో శారీరక శ్రమకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులను స్వావలంబన సాధించే నైతిక వ్యక్తులుగా తీర్చిదిద్దగలిగేది మంచి విద్య అని గాంధీజీ అభిప్రాయం. ఆయన ప్రతిపాదించిన 'నయి తాలిం' అనే ప్రాథమిక విద్య బాలలను మంచి పౌరుడిగా తీర్చిదిద్దే సాధనం. విద్య యొక్క అంతిమ లక్ష్యం ఉన్నతమైన నైతిక వ్యక్తిత్వం.

అంబేద్కర్ గారి దృష్టిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. విద్యావ్యవస్థ పిల్లలకు లౌకిక మరియు ఆధునిక విద్యను అందించి వారిని విజ్ఞానవంతులుగాను, వివేచనతో కూడిన ప్రయోజకులు గాను, సామాజిక స్పృహ మరియు ఆధునిక ప్రపంచ పోకడలకు అనుగుణంగా అభివృద్ధిని కాంక్షించే ప్రగతిశీల వాదులుగా తీర్చిదిద్దాలని ఆయన అభిలాషించారు. విద్య మాత్రమే విముక్తికి సాధనమని ఆయన బలంగా నమ్మారు. విద్య అందరికీ అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే సామాజిక అసమానతలు తొలగి అవకాశం ఉందని ఆయన అభిప్రాయం. ఆయన దృష్టిలో 'మేధో వికాసమే మానవ అస్తిత్వ అంతిమ లక్ష్యం' అంబేద్కర్ గారి దృష్టిలో విద్య ఒక సామాజిక ఆయుధం.

## సంస్కరణ విధానాలు :

మహాత్మా గాంధీ సామాజిక సంస్కరణ విధానం అహింస, శాంతియుత ప్రతిఘటన మరియు మానసిక పరివర్తన కలగలిసిన నైతిక విధానం. గాంధీజీ నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా ఆయన బ్రిటిష్ వారిలో నైతిక సానుకూలత తీసుకురావడానికి ప్రాధాన్యతనిచ్చారు. అలాగే భారతీయ సమాజంలో ఉన్న దురాచారాలను మరియు అగ్రవర్ణ ఆధిపత్యాన్ని తొలగించడానికి వ్యక్తులలో నైతిక పరివర్తన తీసుకురావటమే సంస్కరణ లక్ష్యమని ఆయన భావించారు.

ఇందుకు భిన్నంగా అంబేద్కర్ గారు సంస్కరణల ద్వారా వ్యవస్థీకృతమైన మార్పులు రావాలని ఆశించారు. చట్టబద్ధత మరియు రాజ్యాంగ ప్రతిపత్తి కలిగినప్పుడు మాత్రమే సంస్కరణలు కొనసాగుతాయని విశ్వసించారు. అందుకోసమే ఆయన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయాలకు రాజ్యాంగంలో ప్రత్యేక స్థానం కల్పించారు.

వ్యక్తుల ప్రాథమిక హక్కులకు మరియు వారి సామాజిక సమానత్వానికి రాజ్యాంగబద్ధత కల్పించారు. గాంధీజీని విమర్శిస్తూ కేవలం వ్యక్తుల దయాదాక్షిన్యాల మీద మరియు నైతిక ప్రవర్తన మీద ఆధారపడే సంస్కరణలు ఎక్కువ కాలం కొనసాగలేదని అన్నారు. అంబేద్కర్ గారి దూరదృష్టి వలన భారతీయ సమాజం స్వేచ్ఛ సమానత్వాలని రాజ్యాంగపరమైన హక్కులుగా పొందగలిగింది. దళితులు ఈనాడు ఎంతో కొంత ఆర్థిక పరిపుష్టి, సామాజిక గౌరవం మరియు సమానత్వాన్ని సాధించడానికి కారణం అంబేద్కర్ గారు సామాజిక న్యాయానికి రాజ్యాంగబద్ధత కల్పించడమే.

## 4.0. ముగింపు :

మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భిన్నమైన దృక్పదాలు, సైతాంతిక వ్యత్యాసాలు ఉన్నప్పటికీ వారిద్దరికీ దళితుల అభివృద్ధి పట్ల మరియు సామాజిక న్యాయం పట్ల నిబద్ధత ఉంది. రాజీవ్ భార్గవ మరియు ఆశిష్ నంది వంటి మేధావులు వీరిద్దరి విధానాలు పరస్పర పరిపూరకాలనీ అభివర్ణించారు.

## 5.0. References :

1] Jaffrelot, C.2005. Dr. Ambedkar and Untouchability: Analysing and Fighting Caste. Columbia University Press.

2] Gandhi, M. K,1938. Hind Swaraj or Indian Home Rule. Navajivan Publishing House.

3] Ambedkar, B. R.1936. Annihilation of Caste. Retrieved from https://www.ambedkar.org/ambcd/02.Annihilation20of20Caste.htm

4] Roy, A.,2014, The Doctor and the Saint: The Ambedkar-Gandhi Debate. Navayana.

5] Gandhi, M. K. 1938. Hind Swaraj or Indian Home Rule. Navajivan Publishing House.

6] Ambedkar, B. R. 1950. Speech at the Constituent Assembly.

7] Ambedkar, B. R. 1947. States and Minorities.

8] Ambedkar, B. R. 1948. The Buddha and His Dhamma.

9] Bhargava, R. 2000, What is Political Theory and Why Do We Need It? Oxford Uni versity Press.

10] Nandy, A. 1983,The Intimate Enemy: Loss and Recovery of Self under Colonialism.

★★★

Vol. 22 | Spl. Issue 5 | May 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# సంఘర్షణ సంస్కరణల ప్రయోక్త - డా॥.బి.ఆర్.అంబేద్కర్



- డా॥. మెండా దేవానంద్ కుమార్, తెలుగు శాఖాధ్యక్షులు,

డా॥. లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్.టి.ఆర్. జిల్లా.

**ఉపోద్ఘాతం :**

"మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు. నీ కోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు" డా.బి.ఆర్.అంబేద్కర్. ఈ భూగోళం ఒక సృష్టి అయితే దానిపై జీవిస్తున్న మానవుడు ఆ సృష్టిలో ఒక అత్యుత్తమ భాగం. ఉత్తమ-మధ్యమ-అథమ అంటూ మనుషుల మధ్య విభజన చెల్లదు. రెండు గ్లాసుల పద్ధతి చెల్లదు. చంకలో చెప్పులు చెల్లవు. మోకాలు దాటని పంచెలు చెల్లవు. బావిపై కొందరికే హక్కులు చెల్లవు. గుడిలో బడిలో నో ఎంట్రీ బోర్డులు చెల్లవు. ఇలా చెల్లని వాటికి చెల్లు చీటీ రాసిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్. పుట్టుక అనేది మనిషి అవకాశాలను, గౌరవాన్ని, అస్తిత్వాన్ని అడ్డుకోరాడు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం ప్రతి భారతీయుడి ప్రథమ హక్కు కావాలని అంబేద్కర్ పరితపించారు. అంబేద్కర్ జీవితంలో జరిగిన మూడు అవమానాలు అతన్ని అసమానత్వ పుటల్లోంచి సమానత్వ కాంక్ష వైపు పరుగులు పెట్టించాయని చరిత్ర చెబుతుంది.

భీంరావ్ అంబేద్కర్ ఒకరోజు తన సోదరుడితో కలిసి చాలా దూరంలో ఉన్నా ఒక గ్రామానికి ప్రయాణించాల్సి వచ్చింది. మధ్యలో అంబేద్కర్‌కు విపరీతమైన దాహం వేసింది. అల్లంత దూరంలో వారికొక ఇల్లు కనిపించడంతో ఎక్కడ లేని ఆనందం వేసింది. అక్కడికి వెళ్ళి ఆ ఇంటి యాజమానిని గొంతు తడారిపోతుంది నీళ్ళు ఇమ్మని అడిగాడు అంబేద్కర్. మంచినీళ్ళివ్వబోతూ నీదే కులమని అడిగాడు యజమాని. అంబేద్కర్ కులం చెప్పగానే మహర్ కులస్తుడని తెలిసి కోపంగా దూరంగా ఉన్న మురికిగుంటను చూపించి అందులో నీళ్ళు తాగమన్నాడు. అప్పటి వరకు నీటికి రంగుండదన్న జ్ఞానం నేర్చుకున్న అంబేద్కర్ జీవితంలో మొదటి సారి నీటికులం రంగుని స్పష్టంగా చూడగలిగాడు.

**కీలకాంశాలు :**

బానిసత్వం, విభజన, అస్తిత్వం, హక్కులు, సమానత్వం, కాంక్ష, మహర్, సోదరత్వం, అంటరానివారు, మైల, సహకారం, యజమాని, కులం, మురికిగుంట.

## అంటరానితనంతో అనుభవం :

అంబేద్కర్ మండు వేసవిలో అన్న, మేనల్లుడితో కలిసి గోరెగావ్‌లో ఉన్న తన తండ్రి దగ్గరకు బయలుదేరాడు. వీరి సమాచారం తెలియక పోవడంతో అంబేద్కర్ తండ్రి రాంజీ స్టేషన్‌కు రాలేకపోయారు. ఏమి చేయాలో తెలియక, "స్టేషన్ మాస్టార్ సహకారంతో ఒక ఎడ్లబండిని మాట్లాడుకుని ప్రయణిస్తున్నారు. బండి కొద్ది దూరం వెళ్ళిందో లేదో బండి నడిపే వ్యక్తికి వీళ్ళు అంటరానివారనే సంగతి తెలిసి బండి ఆపి దిగిపొమ్మని శాసించాడు. సామన్లు గిరాటేసాడు. బండి, ఎడ్లు మైల పడ్డాయని కోపంతో ఊగిపోయాడు"1. అలసి, సొలసి వున్నవారు గత్యంతరం లేక,గతంలో మాట్లాడుకున్న దానికంటే రెట్టింపు డబ్బులిస్తానని ఆశపెట్టాడు భీంరావు అన్న. బండివాడు శాంతించాడు. రూపాయి ముందు కులం మోకరిల్లింది. అయితేనేం అహం అడ్డొచ్చింది. బండిని ఇస్తాను కానీ బండిని నేను నడపనన్నాడు. భీంరావ్ అన్న బండి నడుపుతుంటే బండివాడు అంత ఎండల వెనకాలే నడుచుకుంటూ వచ్చాడు. ప్రాణాలుపోయినా పర్లేదు కానీ మైల పడకూడదనుకున్న బండివాడి ప్రవర్తన అంబేద్కర్‌ని తీవ్రంగా కదిలించింది.

అంబేద్కర్ తెలివితేటలకు ముగ్ధుడైన బరోడా మహారాజు ఉన్నత చదువుల అనంతరం తన వద్ద పనిచేయాలన్న షరుతుతో విదేశీ విద్యకు ఆర్థిక సాయం చేశారు. విద్యను పూర్తి చేసుకుని రాజుకు ఇచ్చిన మాట ప్రకారం అంబేద్కర్ 1917లో బరోడా చేరాడు. అయితే అంబేద్కర్‌కు స్వాగతం పలకాల్సిందిగా బరోడా మహారాజు ఉత్తర్వులిచ్చారు. కానీ ఓ దళితుడిని ఆహ్వానించమన్న ఉత్తర్వుని అములుపరిచేవారెవ్వరు? స్వాగతం సంగతి దేవుడెరుగు. బరోడాలో అడుగుపెట్టాక తలదాచుకునేందుకు చిన్నగది సైతం దొరక లేదు. చివరకు ఒక పార్శీ సత్రంలో మారు పేరుతో తలదాచుకున్నాడు. అంబేద్కర్ రాజుగారి మిలటరీ కార్యదర్శిగా నియమితులయ్యారు. కానీ సంస్థానోద్యోగులు అందుకు వ్యతిరేకులు. ఎక్కడ మైల పడతామోనని జాగ్రత్త పడేవారు. వేదన భరిత అంబేద్కర్‌కు ఎప్పుడూ గ్రంథాలయంలోనే సాంత్వన దొరికేది. పుస్తకాలు చీదరించుకోవు కదా! అందుకే అవే ఆయనకు శాశ్వత నేస్తాలయ్యాయి. అవమానం జరిగిన చోటనే ఆకాశాన్ని తలదన్నే ఆత్మగౌరవ పతాకగా ఆయన్ను నిలిపాయి.

## పాశ్చాత్య వస్త్రధారణ ఆత్మాభిమానానికి ప్రతీక:

అంబేద్కర్ కోటు ధారణ వెనకాల బలమైన ఫిలాసఫీ ఉంది. అడ్డగోచి దాటకూడదనే అడ్డగోలు వ్యవస్థని ఛిద్రం చెయ్యడానికి అంబేద్కర్ తుదిశ్వాస విడిచే వరకు సూటు, బూటు, కోటు ధరించారు. అంబేద్కర్ ఆధునిక సంఘ సంస్కర్తల్లో ప్రథముడు. అంటరానివారుగా సామాజికంగా హీన స్థితిలోకి నెట్టివేయబడిన కులంలో జన్మించాడు. సామాజిక సమానత్వం తిరస్కరింపబడిన వర్గాలకు దారి దీపంగా నిలిచాడు. ఊరుమ్మడి బావిలో నీళ్లు తాగటానికి వీల్లేని బాహ్యులకు ఆసరా అయ్యాడు. విషపూరిత కులవృక్షాన్ని సమూలంగా పెళ్లగించటానికి పాశ్చాత్య సంస్కరణా సిద్ధాంతాలైన స్వేచ్ఛ, సమానత్వం, సమైక్యతల్ని ఆచరణకు తెచ్చారు. అందుకే పాశ్చాత్య వస్త్రధారణను ఆత్మాభిమానానికి ప్రతీకగా భావించారు. సనాతన భావజాలంలోంచి బయటపడాలంటే మొదటగా వస్త్రధారణ విధానం మారాలని అంబేద్కర్ విశ్వసించాడు. కోటు, ప్యాంటు ధరించి తాను సనాతన ఛాందసవాదం లోంచి పుట్టిన కులవ్యవస్థకు ఆధిపత్య భావజాలనికి వ్యతిరేకమని చాటి చెప్పదలి చారు. మనిషి గౌరవం వస్త్రదారణ బట్టే ఉంటుందని బలంగా నమ్మిన వ్యక్తి డా.అంబేద్కర్.

## స్త్రీల హక్కులు :

స్త్రీల స్వేచ్ఛ, సాధికారత, ఆత్మ గౌరవంపై అంబేద్కర్‌కు స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఒక సమాజం అభివృద్ధి చెందింది అని చెప్పడానికి స్త్రీ అభివృద్ధి అనేది కొలమానం అని చెప్పేవారు. అంబేద్కర్ తన ఉపన్యాసాలలో స్త్రీ అంచివేత, కులవ్యవస్థల మధ్య గల సంబంధాన్ని గురించి చర్చించేవారు. "ద రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ హిందూ

వుమెన్'' అనే వ్యాసంలో స్త్రీని చీకటి అగాధంలోకి నెట్టేసిన. సామాజిక పరిస్థితులను చర్చించారు. ఆడబిడ్డ పుట్టుకను గూర్చి బౌద్ధ సంప్రదాయ సంఘటనను అంబేద్కర్ వివరిస్తూ తనకు ఆడపిల్ల జన్మించిందన్న కారణంతో ప్రసంజిత్ దుఃఖితుడవుతున్న సమయంలో ''ఆడ బిడ్డ పుట్టిందని దుఃఖించాల్సిన అవసరంలేదు. ఆడ బిడ్డ మగబిడ్డకు ఏమాత్రం తీసిపోదు'' అన్న బుద్ధుని మాటలను వివరించేవారు.

మారుతున్న సమాజంతో పాటు మనం మారాలనీ, మూఢాచారాలను వదిలివేయాలనీ అంబేద్కర్ చెప్పేవారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని చెప్తూ, కుటుంబ నియంత్రణను గట్టిగా సమర్థించేవారు. దళిత స్త్రీల కట్టుబొట్టును నిర్ణయించి, నియంత్రించిన అగ్రకుల వ్యవస్థ కుట్రను తన ప్రసంగాలలో ఎండగట్టేవారు. దళిత మహాసభలు జరిగినప్పుడు, స్త్రీల కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రసంగించేవారు. పాత, మురికి బట్టలకు దూరంగా ఉండాలి అని చెప్పేవారు. పాట కావచ్చు, పని కావచ్చు, వేసుకునే బట్టలు కావచ్చు. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యను అనుమతించకూడదని దళిత స్త్రీలకు అంబేద్కర్ చెప్పేవారు. కుటుంబ వ్యవస్థలో స్త్రీలకు కొన్ని హక్కులు కల్పిస్తూ తాను తయారు చేసిన 'హిందూకోడ్' బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింప జేయడానికి శతవిధాల ప్రయత్నంచారు. ఛాందసుల వల్ల ఈ బిల్లు ఆమోదం పొందలేదు. దీనికి నిరసనగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి స్త్రీల హక్కులపై తన నిబద్ధతను చాటుకున్నారు. ఓటు హక్కు కమిటీలో పనిచేసిన అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఓటు హక్కు కమిటీ 1932 మే ఒకటిన తన పరిశీలనను పూర్తి చేసింది. అస్పృశ్య కులాలను మాత్రమే దళిత కులాలుగా పరిగణించాలంటూ తీర్మానించింది. కమిటీ నివేదికపై బ్రిటిష్ ప్రధాని వైఖరి ఎలా ఉంటుందోననే ఆందోళనతో 1932 మే 26న అంబేద్కర్ లండన్ బయలుదేరి వెళ్లారు.

లండన్‌లో ఉన్నతాధికారులను మంత్రులను కలుసుకుని వారికి ఒక నివేదిక సమర్పించారు. అంబేద్కర్ కృషి ఫలితంగా 1932 ఆగస్టులో బ్రిటిష్ ప్రధాని రామేసే మెక్ డొనాల్డ్ చేసిన ప్రకటన మేరకు దళితులకు రాష్ట్ర శాసన సభలలో ప్రత్యేక స్థానాలు లభించాయి. దళితులకు తమ ప్రత్యేక ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఒక ఓటు, జనరల్ అభ్యర్థిని ఎన్నుకు నేందుకు ఒక ఓటు వేసే హక్కు దక్కింది. సమ సమాజ నిర్మాతగా, విశిష్టమైన భారత రాజ్యాంగ రచనలో ప్రధాన భూమిక పోషించి, నూతన సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతిభాశాలి అంబేద్కర్. ఆగస్టు 29. 1947న అంబేద్కర్ నాయకత్వంలో మరో ఆరుగురు ఉద్దండులతో ముసాయిదా కమిటీ ఏర్పడింది. కేవలం 141 రోజుల వ్యవధిలోనే రాజ్యాంగానికి తుది రూపాన్ని కల్పించి రాజ్యాంగ పరిషత్‌లో నవంబరు 4, 1948న సమర్పించారు.

భారత ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణకై ఉద్దేశించబడిన 32వ ఆర్టికలను భారత్ రాజ్యాంగానికి హృదయం మరియు ఆత్మ అని అంబేద్కర్ అభివర్ణించారు. ఒక దేశ రాజ్యాంగ రచన సామాన్యమైన విషయం కాదు. భారత దేశం లాంటి ప్రత్యేకతలు కలిగిన దేశంలో భిన్నత్వాలను గౌరవిస్తూ, ఏకత్వాన్ని సాధిస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో ఒక నిశ్శబ్ద సామాజిక, ఆర్థిక విప్లవానికి బాటలు వేస్తూ, జాతి ఐక్యతకు, సమగ్రతకు కావలసిన ఒక సజీవ, సమగ్ర, రాజ్యాంగాన్ని రచించటం, మేధావులకు సైతం సవాలు. అటువంటి గురుతర బాధ్యతను అంబేద్కర్ ప్రజ్ఞాపాటవాలతో, నిబద్ధతతో పూర్తి చేసి భారత దేశ రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధికెక్కారు.

**ముగింపు :**

1956 డిసెంబరు 6 అంబేద్కర్ మరణంను గూర్చి లోకసభలో శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రధాని నెహ్రూ చెప్పిన విధంగా ''ప్రతివ్యక్తి తిరగబడి తీరవలసిన వాటి మీద తీవ్రంగా తిరగబడిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్. వివాదాస్పదుడే అయినా దేశ స్వాతంత్ర్యపు తొలిదశలో నిర్మాణాత్మకమైన ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి అంబేద్కర్''. ఆయన

కాలం మీద బలమైన ప్రభావాన్ని చూపించిన వ్యక్తి. మానవ స్వాతంత్ర చరిత్రలోను, దేశ చరిత్రలోను చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి డా. అంబేద్కర్ ఎవరు పుట్టడం వల్ల వంశం ఉన్నతిగాంచుతుందో అతడు మాత్రమే ధన్యజీవి ఆ ధన్యజీవి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.

**పాద సూచికలు :**

1. అంబేద్కర్ ఆత్మకథ (అనువాదం) సౌదా అరుణ, దాస్య దియేటర్ 2016, హైదరాబాద్, పుట సంఖ్య-36

**ఆధార గ్రంథాలు :**


1. దళిత సాహిత్య వ్యాసావళి, ఆచార్య కొండపల్లి సుదర్శన రాజు, 2016, దళిత సాహిత్య పీఠం, విశాఖ పట్నం
2. అంటరాని విశ్వవిజేత, డా. మెండా దేవానంద్ కుమార్, 2024 . తెరేస పబ్లికేషన్స్, మండవల్లి
3. అంబేద్కర్ ఆత్మకథ,(అనువాదం) సౌదాఅరుణ; దాస్య దియేటర్ 2016, హైదరాబాద్
4. దళితుల వారసత్వం, ఆర్. రవి కుమార్, 2002, విజన్ ముద్రణ, బెంగుళూర్


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వం - పరిశీలన



- ప్రొ॥. కొండపల్లి సుదర్శనరాజు
విశ్రాంత ఆచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్నం.

## 1.0. ఉపోద్ఘాతం :

దళిత సాహిత్యానికి అంబేద్కరిజం తాత్త్విక పునాది. అంబేద్కర్ రచనల సారాంశం మాత్రమే అంబేద్కరిజం అనుకుంటే పొరపాటు అవుతుంది. చార్వాకం, లోకాయతం, బౌద్ధం, భక్తి ఉద్యమంలాంటి తాత్త్విక ఉద్యమాలు పూలే సాహు మహరాజ్ నారాయణ గురు, పెరియార్వారి లాంటి సాంఘిక ఉద్యమాల పోరాటసారం అంబేద్కరిజంగా దర్శనమిస్తుంది. బ్రాహ్మణ వాదం మీద నిరంతర పోరాటం సాగించిన ఆయా ఉద్యమాల అవసరాన్ని, ఔన్నత్యాన్ని గుర్తించి వాటిని సహేతుకంగా విశ్లేషించి వాటిని ప్రపంచానికి చాటి చెప్పడమే దీనికి కారణం. ఇప్పటికే కాదు మరెప్పటికైనా, భారతదేశం ఏ రంగంలోనైనా ఎదుర్కోబోయే సమస్యలకు పరిష్కారం కూడా అంబేద్కరిజం అందించగలుగుతుంది.

అంబేద్కరిజానికి ఆలంబనగా సృష్టించబడింది మాత్రమే దళిత -సాహిత్యం. దళిత సాహిత్యాన్ని పరిశీలిస్తే పురాణాలపై దాడి, బ్రాహ్మణీయ సంస్కృతికి ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించుకోవడం,రిజర్వేషన్లని పరిరక్షించు కోవడం, దళిత రాజ్యాధికారం మొదలైన అంశాల్లో అంతర్లీనంగా కులనిర్మూలనా ధ్యేయం కన్పిస్తుంది. కుల నిర్మూలన కోసం ఉద్యమించే మార్గాల్లో వర్ణాంతర వివాహాలు ప్రధానమైనవి. ఈ వర్ణాంతర వివాహాలు ఆదర్శంతోనో ప్రేమతోనో మాత్రమే జరగడానికి ఆస్కారం వుంది. అంబేద్కరిజంలో వర్ణాంతర వివాహాలు కూడా ఒక అంతర్భాగం. ఆదర్శ వర్ణాంతర వివాహాల ఔన్నత్యాన్ని వాటి వైఫల్యాల్ని, వైఫల్యాలకు కారణాన్ని దళిత కవులు అద్భుతంగా కవిత్వీకరిస్తూ వచ్చారు. ఇలాంటి కవిత్వాన్ని అంబేద్కరిస్టు ప్రేమకవిత్వం అనే పేరుతో పిలుస్తున్నాం.

## 2.0. కీలక పదాంశాలు :

అంబేద్కరిజం, దళిత వాదం,తాత్త్విక పునాది, చార్వాకం,లోకాయతం,బౌద్ధం, భక్తి ఉద్యమం,సాంఘిక ఉద్యమం

## 3.0. వర్ణాంతర వివాహాలు :

"కుల నిర్మూలనకు సరైన పద్ధతి వర్ణాంతర వివాహాలేనని నా దృఢవిశ్వాసం. వివిధ కులాల మధ్య స్నేహ సంబంధాలను కలిగించాలంటే ఆయా కులాల వ్యక్తుల నడుమ రక్త సంబంధం కన్పించక తప్పదు".

డా.బి.ఆర్.అంబేద్కర్. హిందూ సమాజం కులాల వల్ల, ఉపకులాల వల్ల చిన్నాభిన్నం చేయబడి వుంది. కనుక వారందరిని కలిపి ఒక సంఘటితమైన సమాజంగా తీర్చి దిద్దాలంటే అందుకు వర్ణాంతర వివాహాలు తప్పనిసరైన తక్షణ కర్తవ్యం. కుల వ్యవస్థను రద్దు చేయడానికి సరైన మందు వర్ణాంతర వివాహాలే. మరొకటి ఏదీ పనికి రాదు.ఈ మాటల్లోని సత్యాన్ని గ్రహించి వర్ణాంతర ప్రేమలకు పెద్ద పీట వేయండని దళిత సాహిత్యం సాటి చెపుతుంది. భవిష్యత్తులో అవి ఎక్కువ జరగడానికి, చివరి వరకు విచ్ఛిన్నం కాకుండా వుండడానికి ఇప్పటి వర్ణాంతర వివాహాల్లోని వైఫల్యాల్ని సమీక్షిస్తుంది అంబేద్కరిస్టు కవిత్వం.దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఈ అంబేద్కరిస్టు ప్రేమకవిత్వం వస్తోంది.

ఇటీవల మద్దూరి నగేష్ బాబు, జి.లక్ష్మీనరసయ్య గారల సమిష్టి సరకత్వంలో వచ్చిన 'విడి ఆకాశం' అనే కవిత్వ సంకలనం అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వంలో తొలి సంకలనం. దళిత స్త్రీ పురుషులకు పై వర్గాల వారితో జరిగిన ప్రేమ వివాహాల వైఫల్యాలు ప్రేమలవైఫల్యాలు అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వంలో కన్పిస్తాయి. ప్రేమ నుంచి జీవితంలోకి కాకుండా, జీవితంలో నుంచి ప్రేమలోకి రావడమే మంచిదని దళిత కవులు తమ స్వీయ అనుభవాలతోనూ, ఎరుకైన సంఘటనలతోనో ప్రబోధిస్తున్నారు.ఓ దళితుడు బ్రాహ్మణ స్త్రీ ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు. పెళ్ళైన తర్వాత అతడి తరుపువాళ్ళని ఇంకా ఆమెలో దాగివున్న కులవివక్ష కారణంగా ఇంటికి రానివ్వదు. అంతేగాక ఆయా సందర్భాలలో అనేక అవమానాలకు గురిచేస్తూ వుంటుంది. ఈ నేపథ్యాన్ని కవితాంశంగా తీసుకుని మద్దూరి నగేష్ బాబుగారు 'విడి ఆకాశం' అనే కవితలో-

"నిజం చెప్పు.. నువ్వు నన్ను కాదు కదూ ప్రేమించింది
నా నేపథ్యాన్ని తప్ప నా పదవినీ నా కీర్తినీ, నా కళనీ
ఈ దట్టెం చుట్టూ వున్న మాంసాన్నే కదూ ఇష్టపడుతున్నావూ
ఈ ప్రభుత్వకార్లూ, దఫేదార్లూ
ఈ సన్మానాలు ఈ సౌకర్యాన్నే కదూ ప్రేమిస్తున్నావు
మీ దారంప్పోగుల బొక్కనలేసి
నా తల్లిపాలని నాలోంచి శుబ్బరంగా తోడేయాలనే కదూ సూస్తున్నావు"

అంటూ తన ఆవేదనని వ్యక్తీకరిస్తారు కవి. గొడ్డు మాంసాన్ని ఒక ఆహార అంశంగా భావించలేని అహేతుకమైన భావజాలంపై విమర్శ  ఇక్కడ కన్పిస్తుంది.దళిత యువకుడు, ఒక శూద్ర ఆధిపత్య కులానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. ఆమె ప్రవర్తనలో తొణికిసలాడే క్రూర ఆధిపత్యానికి, తన కులాన్ని కించపరిచే విధానానికి మిక్కిలి విచారిస్తాడు. 'తెలిసిందా' అనే ప్రసాదమూర్తి గారి కవితలో-

"పెద్దలక్కరలేని పెళ్ళంటే
నీ ఆశయం ఆధునిక భారతానికి ఆదర్శం కావాలనుకున్నాను
నా ఎనకబడ్డ తల్లిదండ్రుల్ని బంధువుల్ని
ఎవాయిడ్ చెయ్యడానికీ
ఇది నువ్వు మీ వాళ్ళూ పన్నిన కుట్రని
మొదటిరాత్రే ముద్దుల మధ్యను నువ్వు ముచ్చటించినపుడు
నీ వెన్నుల హస్తాలతో వెన్నపూసరాయడమేనే
మనిద్దరి రక్తం కలవడమంటే మన మధ్య దట్టంగా పెరిగిన అరణ్యాలకు

నిప్పు అంటుకోవడమేనే'' అని నిజమైన ప్రేమ ఏవిధంగా వికసించి విస్తరించాలో కవిత్వీకరించడం ఇక్కడ కనిపిస్తుంది.

కుల బంధనాల్ని వదిలి తనను ప్రేమించమని ఒక దళితుడు అగ్రవర్ణాల అమ్మాయిని కోరుకోవడం 'నిలువు జీవితం' అనే వరదయ్య గారి కవితలో కన్పిస్తుంది. కవి వరదయ్య అంటే ఎవరో కాదు దళిత సాహిత్య విమర్శలో ప్రముఖులైన జి. లక్ష్మీనరసయ్య గారే వరదయ్య పేరుతో కవిగా దర్శనమిస్తారు.

''రా... కులాల కంపు చీకట్లను అక్కడే తగలబెట్టి
వంటి మీద జంధ్యాల మరకల్ని
సంతూర్ సబ్బుతో కడుక్కొని
ఇంగవచారు చేదుని చట్టిలోనే మట్టుబెట్టి
రామ్మా రావే నా తల్లీ
ఎప్పుడో తప్ప దొరకని ఈ కాలం పెత్తందారుపై
కసితీర్చుకుందాం రా!

పాటగాడి గొంతులోకి తన్నుకొచ్చిన పాటలా రామ్మాయ్'' అని అజ్ఞాన దిశ నుండి విజ్ఞాన దశకు అరమరికలు లేని ప్రేమ సామ్రాజ్యాన్ని నిర్మించడానికి ప్రియురాలిని ఆహ్వానిస్తున్నారు వరదయ్య గారు, దళిత స్త్రీలు అగ్రవర్ణాల అబ్బాయిల చేత ప్రేమించబడి, ఏవిధంగా వంచించబడుతున్నారో దళిత కవయిత్రులు తమ కవిత్వంలో మిక్కిలి ప్రతిభావంతంగా చిత్రించారు. ఒక దళిత స్త్రీ, బ్రాహ్మణ యువకుడి ప్రేమతో మోసగించబడుతుంది. దుష్యంతుణ్ణి శకుంతల్లాగా వెతుక్కుంటూ అతని ఊరుచేరిన ఆ అమ్మాయి అక్కడి వాతావరణాన్ని గూర్చి తన ప్రయాణాన్ని గూర్చి వివరిస్తూ.....

''వీధి మొగదలలో వినిపించిన సుప్రభాతం
యింగువ వాసన, మడికోకలు కానీ....
అతని ఇంటిలో వేలాడే గుమ్మడికాయ
యింటి వెనుక తులసి మొక్క
నన్నో మూడురోజుల ముట్టుగుడ్డను చేసి
వీధిలోకి విసిరి పారేశాయి
ఈ కులం వోపెద్ద లూసీఫరై
అతడి స్మృత్యలో తప్పిపోయిన నన్ను
వో కిరస్తానీ గొర్రె పిల్లని చేసి

ఊరి చివర వదలి వెళ్ళిపోయింది'' అని తన ప్రేమసాధుకులం కారణంగా ఏవిధంగా కూలిపోయిందో కరుణ రసప్లావితంగా 'హెంటి నిట్టాడి గుడిశ' అనే కవితలో చెప్పారు వినోదిని గారు. దళిత స్త్రీ అగ్రవర్ణానికి చెందిన యువకుడు పరస్పరం ప్రేమించుకుని పెళ్ళిచేసుకుంటారు. కులం పేరుతో అవమానించే భర్తను ఎటువంటి అరమరికలు లేకుండా హెచ్చరించడం మద్దూరి విజయలక్ష్మి గారి 'పంచాయితీ' అనే కవితలో కన్పిస్తుంది.

''నేను మాదిగ దాన్నని ఇప్పుడు తెలిసిందా?
నేను మోటుదాన్నని ఇప్పుడు తెలిసిందా?
నా సక్కదనమంతా జారిపోయి జాడపోయి

నేనిప్పుడు పాడిపందిలాగుంటానంటా!

ఒరేయ్ మొగుడా జాగర్త !

మాటలు తిన్నగా తిన్నగా రానీ మా అన్నోళ్ళు గొడ్లను కోయడం చూశా" మా తమ్ముళ్ళు తోలువలవడం చూశా మా అయ్య తోలుతో సెప్పులు కుట్టడం చూశా" అని అవమానాలకు, మోసాలకు ఆత్మహత్యలు పరిష్కార మార్గం కాదని, అవసరమైనప్పుడు అంమంగా ప్రతిఘటన తీవ్ర రూపంలోనైనా వుండాలనే భావన ఇక్కడ వ్యక్తమౌతుంది.ప్రేమ పేరుతో మోసగించబడిన దళిత స్త్రీ ఆర్తిని చాటే మరో కవిత దర్శి శశినిర్మల గారి 'వేట'.

"యస్సీదాన్ని నేనెందుకు చేసుకుంటాన్రా

వాడెయడం వదిలెయ్యడమే అని గర్వంగా

నువ్వు, నీమిత్రులతో చేసిన సవాలు

పత్తాలేకుండా పారిపోయిన నీనైజం నాకెప్పుడూ గుర్తే

నేను చావును వాటేసుకుంటాననుకుంటున్నావు కదూ

గుప్పెడు బూడిదై నేల మీద తేలతాననుకున్నావు కదూ.

ఇప్పుడు నీలాంటి వాళ్ళ నవ్వుల వెనక మాటువేసిన

నక్కల్ని వేటాడుతున్నా- నక్కల్ని వేటాడుతున్నా అగ్రకుల అదిరిపాటుతనానికి వడదెబ్బల్లో చిక్కుకున్న నాలాంటి ఆడ పిల్లలకు నిన్ను సరిగానే చూపిస్తున్నా" అని జరిగిన మోసాన్ని లోకానికి సాటి చెప్పాల్సిన అవసరాన్ని ఈ కవిత గుర్తు చేస్తుంది. ఎవరు ఏ మాంసాన్ని తిన్నా దాన్ని అసహ్యించుకోవాల్సిన పనిలేదు. భుజించే ప్రతిదాన్ని ఒక ఆహార విశేషంగా భావిస్తే అది నీచమయింది, ఉన్నతమయింది అనే భేద భావం పోతుంది. మహమ్మదీయులు జీవహింస చేస్తూ ఆవు, మేక మొదలైన మాంసాల్ని ఆరగిస్తూ పందిని అసహ్యించుకోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. నాగప్పగారి సుందర రాజు. ఒక దళిత యువకుడు, ముస్లిం అమ్మాయిల మధ్య పెరిగి పెనవేసుకున్న ప్రేమ పండి ఫలించడానికి పందిమాంసం తినడమనేది అవరోధంగా నిలుస్తుంది. ఈ సందర్భాన్ని 'పంది రంగడి ప్రేమలేఖ' అనే కవితలో సుందరరాజు గారు

"నా మనసైన మైబూబా !

పందిముందు మనం తలోంచాల్సి వస్తుందే

జీవితంలో భాగమైన పంది

నీ మతానికి ఆగర్భశత్రువైంది.

జామురాతిరి నీ ప్రేమ కోసం నా బురాకా బుల్ బుల్!

నా ఇల్లే ఓ పందుల గూడు" అని ఆహార అలవాట్లకు ప్రేమకంటే ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వడాన్ని అపహాస్యం చేస్తాడు కవి. ప్రేమ సఫలం కావడం కోసం పంది మాంసాన్ని తినడం మానుకోవడం అర్థరహితం, అశాస్త్రీయం అనే భావాన్ని వ్యక్తీకరించారు.

దళిత జీవన విధానంలో ఒకటైన పందుల పెంపకాన్ని సమర్థిస్తూ-

"ఆవు కడుపు కోసినపుడు ఆనందించిన దానిని

'వారు' పంది పేరు వినగానే పారిపోతావెందుకు

'వారు' రుచి చూస్తే వదలనంటావేమో!" అని అనడంలో తినడానికి ఆవును చంపినా, పందిని చంపినా జీవహింసే అయినపుడు పంది మాంసాన్ని అసహ్యించుకోవడం అహేతుకమని, మతాచారంగా గాని మనిషి ఆలోచనానుసారంగా గాని అవలంభించే విషయాలకు శాస్త్రీయత ఉండాలనే భావం వ్యక్తమవుతుంది. క్రైస్తవ యువకుడు, ముస్లిం

ఆ యువకుడు చారిత్రక అంశాల్లోకి వెళ్ళి ఒకప్పుడు భారతీయులంతా హిందువులని, హైందవ మత వివక్ష కారణంగా వారు వేరు వేరు మతాల్లో ఉండాల్సి వచ్చిందని వివరిస్తూ -

"ఈ అడ్డ నిలువు బొట్ల విభూతి గడ్డలో బ్రతకలేకే
నువ్వా నెలవంకనీ, నేనీ శిలువనీ తలెత్తుకున్నామే తప్ప
వెదుక్కుంటూ పోవాలేగానీ..

నువ్వు మా మేనత్త కూతురివై ఎదురుపడకపోతావా" అని 'ఓ నల్ల గజల్' అనే కవితలో అందరు ఒకటే అనే భావాన్ని వ్యక్తీకరించారు.మద్దూరి నగేష్ బాబు గారు. ఇస్లాంలోకి, క్రైస్తవంలోకి హిందువులే మారిపోయారని, అలా మారినవారిలో ప్రముఖంగా కన్పించేది దళితులేననే విషయాన్ని ఇక్కడ స్ఫురింప చేస్తున్నారు. అంతేగాక ఇప్పుడు ఆ ప్రేమికుల మతాలైన క్రైస్తవ, ఇస్లాం మతాల మధ్య కూడా అంతరాలు లేవని వివరిస్తూ.....

"మీ యూసఫ్ మా ఏసోబు కాదా!
మా అబ్రహాం మీ ఇబ్రహీం కాదా!
ఒక్క మతమే మనమధ్యో అఖాతమయ్యేట్లయితే
నేను సుంతీ తెరచాపెత్తి నీ తీరంచేరుకోనా
నువ్వు బాప్తీస్మపు బల్లకట్టెక్కి నా దీలిలో ఉదయించవా?
అంతే తప్ప చిత్రహింసలకే చిత్రాలు చిత్తు చిత్తు అయిపోత
తలుపురెక్కలు ముడుచుకు పోయేటట్లయితే
వలపు రెక్కలు ముడుచుకుపోయేటట్లయితే

ఇక మనమెందుకూ మన ప్రేమెందుకూ?" అని అంటాడు. సామాజిక అవగాహనతో అభ్యుదయ భావాలున్న వారికి కులాలు మతాలు అవరోధాలు కావని చెప్పారు కవి. ఒకవేళ కొన్ని సందర్భాల్లో పెద్దలు అవరోధాలు సృష్టించినా ప్రేమికుల్లో అచంచలమై ఆత్మవిశ్వాసం పట్టుదల వుంటే వారి వారి ప్రేమలకు విజయం చేకూరుతుందనే భావాన్ని వ్యక్తీకరించారు. ముస్లిం యువకుడు హిందూ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుని తన ఇంటికి కాపురానికి తీసుకు వెళతాడు. పెద్దల అంగీకారం లేకుండా చేసుకున్న పెళ్ళికి, అదీగాక భిన్నమతాలకు సంబంధించిన సందర్భంలో ఎదురయ్యే సమస్యలు ఎక్కువగా వుంటాయి. ఎటువంటి సమస్యలు ఎదురైనా వధూవరులు సహృదయంతో పరస్పరం అర్థం చేసుకుంటూ సర్దుకుపోవడం వల్ల వాటిని అధిగమించవచ్చు. ఈ విషయాన్ని ఖాజాగారు తమ 'నేను, నా ప్రియురాలు, మతమూ!' అనే కవితలో-

"నాతో పాటు ఆ అమ్మాయి మాయింట్లో అడుగు పెట్టగానే
అమ్మ కళ్ళలోంచి చిట్లించిన ప్రశ్నార్థకం
ఆ పిల్ల నుదుటి మీది టికిలి పై దిగుతుంది.
పాపం ఆమె ముఖం మీదకు వీచిన తుఫాను గాలి
బొట్టుబిళ్ళను ఎగరేసుకుపోతుంది.
ఇంటికోర్టులో ఇద్దరమూ ముద్దాయిలం
తీర్పు చెప్పేది మనుషులు కాదు మతాలు
ఒంటి నిండా అత్తరు సీసా వొలికిన వాసన
మనసులు మాత్రం మూఢ్రోజుల మాంసం గబ్బు"

అని ముస్లిం యువకుడి చేత పలికిస్తారు. తన ఇంట్లో హిందూ యువతి అయిన భార్య బొట్టును ప్రేమ దాంపత్య జీవితానికి త్యాగం చేసింది. అలాగే మాంసపు వాసనకు సర్దుకుపోయింది. ఈ సర్దుబాటు ధోరణితో మత, కుల అవరోధాల్ని సునాయాసంగా అధిగమించవచ్చుననే భావన ఇక్కడ వ్యక్తమయింది. అంతేగాక మత నమ్మకాలు ఎలా శిథిలమయ్యేయో వివరిస్తూ...

"నా అంతరాల్లో కొంచెం కొంచెం పత్రహరితాన్ని కోల్పోతూ
ఇంకా ధ్వంసం కాని ఒక ఆకుపచ్చ దర్గా
ఉదయాన్నే కిలకిలా ఎగిరిన పక్షుల్లాంటి ఆమె కళ్ళ మధ్య
పెళ్ళలు పెళ్ళలుగా శిథిలమవుతూ గోపురం

ఇక భయం లేదు.కులమతాల్లేని కాలంలో మారీకల లోకం చూస్తుంది" అని అంటాడు. ఇక్కడ కవి అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వ అంతర్యాన్ని ఆవిష్కరించారు. వర్ణాంతర వివాహాలు వైఫల్యం చెందకుండా ఉండడమే అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వ పరమార్థం.ఈ విధంగా సాగే అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వంలో దళిత జీవితాల్లో పెనవేసుకుపోయిన ఆచార వ్యవహారాలు, గొడ్డు మాంసం, తునకల దండెం, పందివారు, ఎండు ముడుగు, జిల్ల చేపలు, కల్లువాసన, బురద రోడ్లు, గొడ్డు గారం మొదలైనవి విరివిగా కన్పిస్తాయి.

## 4.0. ముగింపు :

ఈ కవులు కోరేది శుద్ధమైన పవిత్రమై పరిణతి చెందిన ప్రేమని. ప్రేమనించి జీవితంలోకి వెళ్ళేకంటే జీవితంలో నుంచే ప్రేమలోకి రావాల్సిన అవసరాన్ని ఈ అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వం బోధిస్తుంది.కవితా విలువల దృష్ట్యా ఈ కవిత్వాన్ని పరిశీలిస్తే ఇంతకు ముందు తెలుగులో వచ్చిన ఏ ప్రక్రియ కవిత్వానికి ఆసిపోదు అనేది స్పష్టమవుతుంది. 'విడి ఆకాశం' సంకలనంలోని అంబేద్కరిస్టు ప్రేమ కవిత్వాన్ని చదువుతుంటే కథా కావ్యాన్ని చదువుతున్న అనుభూతి కలుగుతుంది. ఎక్కువ కవితల్లో ఆయా కవులు ఆత్మాశ్రయరీతిలో అరమరికలు లేకుండా తమ స్వీయ అనుభవాలకు అక్షర రూపం ఇచ్చారనిపిస్తుంది. కుల, మత అంతరాలు కారణంగా ప్రేమ వైఫల్యం చెందినట్లు వర్ణించడం పాఠకుడ్ని హేతుబద్ధంగా ఆలోచింపజేయడమే. వర్ణాంతర వివాహాల ద్వారా నిజమైన అంబేద్కరిస్టు ప్రేమలోని ఆవశ్యకతను సమాజానికి చాటిచెప్పడమే.

## 5.0. ఆధార గ్రంథాలు :

1. ప్రొఫెసర్ కొండపల్లి సుదర్శన రాజు, సులోచని, 2001 దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం.
2. ప్రొఫెసర్ కొండపల్లి సుదర్శన రాజు, సుదర్శని, 1995 దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# “తెలుగు సాహిత్యం - అంబేద్కర్ భావజాలం”



- డా॥. పి. శ్రీనివాసరావు

ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

## 1. పరిచయం :

తెలుగు సాహిత్యం మీద అంబేద్కర్ భావజాల ప్రభావం చాలా వుంది. దళితుల హక్కుల కోసం వెనుకబడిన వారి జీవితాల అభివృద్ధి కోసం అంబేద్కర్ పోరాటం సాగింది. సామాజిక న్యాయం, సమానత్వ విలువలు మానవీయతతో కూడిన మంచి సమాజం కావాలని కోరుకున్నారు. దానికోసం ఉద్యమాలతో జీవితాన్ని గడిపారు.

అంబేద్కర్ పర్యటించిన ఎన్నో ప్రాంతాలలో విద్య, వైద్యం లేకపోవటం వంటి అంశాల గురించి కుల మతాలకు అతీతమైన జీవితాన్ని గురించి ప్రభోదించారు. వారి భావాలు, ఆలోచనలు, సిద్ధాంతాలు ఆనాటి తరం తెలుగు కవులపై స్పష్టమైన ముద్రవేసింది. వారి స్ఫూర్తితో తెలుగు సమాజంలో వున్న అనైతికత, అసాంఘిక జీవన విధానాలను తమ బలమైన ఆలోచనలలో, కలాన్ని కత్తిగా మార్చి బలంగా ప్రయోగించారు.

అందులో నుండి పద్య కవులు, వచన కవులు, నాటకాలు, నవలలు, కథలు, విమర్శనా వ్యాసాలు పుట్టుక వచ్చి సమాజ చైతన్యానికి బాటలు వేశాయి. అందులో నుండే దళిత సాహిత్యం నూతన భావజాలంతో ఆవిర్భవించింది. ఈ మార్పులలో అంబేద్కర్ భావజాల ప్రభావం ఎంతో ఉందనుట అక్షర సత్యం. ఆ విషయాలను కొంచెం పరిశీలన చేద్దాం.

## 2. అంబేద్కర్ సిద్ధాంతాలు - ఆలోచనా తీరు :

సమాజంలో అందరికీ సమాన హక్కులు వుండాలన్నది అంబేద్కర్ ప్రధాన సిద్ధాంతం. అందుకోసం ఆయన నిరంతర శ్రమచేశారు. విద్య, ఉద్యోగ, చట్టసభల్లో అందరికీ స్థానం ఉండాలంటారు. రాజ్యాంగంలో కల్పించబడిన రిజర్వేషన్లు సమాజంలోని అసమానతలు సరిదిద్దడానికి ఉపయోగపడాలని కోరుకున్నారు. ఓటు హక్కు ద్వారా బహుజన దళిత వర్గ ప్రజలలో చైతన్య స్ఫూర్తి కలగాలని ఆశపడ్డారు.

అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు భారతదేశంలోని అన్ని వర్గాల వారికి స్ఫూర్తి నింపాయి. సామాన్య ప్రజలు సైతం రాజ్యాధికారం చేపట్టాలనే వారి ఆకాంక్ష ఎంతో గొప్పది. ఈ సమానత్వ భావజాల పూలే, పెరియార్, సాహు మహరాజ్, గాడ్గేబాబా వంటి ఉద్యమ సహచర్యంతో నేర్చుకున్నారు. “యుద్ధం కంటే గొప్ప విధ్వంసం కుల మతాల

కలహాల వల్లే జరుగుతుంది. అవి లేని సమాజం కావాలని కలలు కన్నాడు. అంబేడ్కర్ ఈ సిద్ధాంతాల ఆశయాలు, ఆలోచనలు తెలుగు సాహిత్యం మీద బలమైన ప్రభావం చూపాయి. మన సమాజంలోని అనేక సంఘాక అసమానతలు ఇందుకు దోహదం చేశాయి. అందుకే కవులు కలం పట్టి మార్పుకోసం ప్రయత్నించారు. ఆనాటి సామాజిక అసమానతల మీద తిరుగుబాటు  చేశారు.

## 3. సామాజిక అసమాతలు :

సమాజం వెనుకబడి, ప్రజలు అనేక సమస్యలతో అణగారిపోయి, జీవించడానికి కూడా వీలులేని దుర్భర పరిస్థితులకు కులం, మతం, చదువు, ఆర్థికస్థితి లేకపోవటమేనంటారు అంబేడ్కర్. వాటిని సాధించినపుడే తప్పకుండ సమాజంలో గౌరవంగా జీవించడానికి అవకాశాలు ఏర్పడతాయని అంటారు. అందుకోసం తెలుగు సాహిత్య కవులు చేసిన సాహిత్య సేవ మరువలేనిది.

### 3.1 కులం :

కులం ఒక ప్రధానమైన అంశం. కులం యొక్క ప్రాధాన్యత తెలుగు సాహిత్యంలో ఎక్కువగానే కనిపిస్తుంది. కుల వివక్షత, కులాల సమతుల్యత కోసం కందుకూరి, గురజాడ లాంటి కవులు ఎంతో కృషి చేశారు. ఆధునిక సాహిత్యంలో కులం ప్రధాన వస్తువుగా ఎన్నో రచనలు వచ్చాయి. 'కులం' ఒక సామాజిక అసమానత అనే భావన నుండి సాంస్కృతిక భావన అనే విధానం వైపు తెలుగు సాహిత్యం మార్చింది.

### 3.2 మతం :

సమాజం 'మతం' నియమాల మీద సాగింది. కాలాన్ని బట్టి అది మన ప్రభావాన్ని చాటుకుంది. మత విద్వేషాలు లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన అంబేడ్కర్ ఆశయ సాధన తెలుగు  సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుంది. హరిజన ఉద్యమం, దళితులకు దేవాలయ ప్రవేశం సామాజికాంశాల మీద గొప్ప రచనలు వచ్చాయి.

### 3.3 చదువు :

సమాజం వెనుకబడి పోవడానికి ప్రధాన కారణం చదువు లేకపోవడం. ప్రపంచ జీవితాన్ని, గమనాన్ని తెలుసుకోవడం చదువు వల్లనే సాధ్యమంటారు అంబేడ్కర్. అందుకే ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే తపన వారిలో కనిపిస్తుంది. బోయి భీమన్న 'పాలేరు' లాంటి నాటకాలలో చదువు విలువ స్పష్టంగా కనిపిస్తుంది.

### 3.4 ఆర్థిక స్థితి :

ఏ సమాజం, దేశం అయినా ముందుకు సాగాలంటే దానిని ప్రధాన వనరు ఆర్థిక వ్యవస్థ. ఆర్థిక పురోగతి లేనివారు ఎవరైనా అభివృద్ధి సాధించలేరనేది వాస్తవం. ఆర్థిక అసమానతలు సమాజంలో ఎప్పుడూ ఉంటాయి. భుదానోధ్యమం, భూసంస్కరణలు వంటివి ఎన్ని వచ్చినా ఇప్పటికి ఆర్థిక సమానత్వం రాలేదు. ఆ స్థితి నుండి కొంతవరకైనా మార్పు జరగాలని ఆశించినవాడు అంబడ్కేర్. దానిని నిమ్మ ప్రజలలో చైతన్యం కలిగించడం కోసం కవులు చేసిన కృషి మరువలేనిది.

కుల, మతాల సంఘర్షణ లేని సమాజం వల్ల, మంచి విద్య వల్ల ప్రజలు ఆర్థిక స్వేచ్ఛను పొంది మంచి జీవితాన్ని గడుపుతారు. ఇప్పుడు సమాజం గొప్పగా మార్పు చెందుతుంది. ఈ భావజాలంతో తెలుగు కవులు తెలుగు సాహిత్యంలో విభిన్న సాహిత్య ప్రక్రియల ద్వారా తెలుగు సాహిత్యానికి చేసిన సేవ మరువలేనిది.

## 4. అంబేడ్కర్ భావజాలం - తెలుగు సాహిత్యంపై చూపిన ప్రభావం :

భారతదేశంలో జాతీయోద్యమ, కవిత్వం ఎలా ప్రజల మధ్య సమైక్యతను పెంచిందో, అదేవిధంగా అంబేడ్కర్

భావజాలం తెలుగు సాహిత్యం మీద బహుళమైన ప్రభావం చూపింది. ఆనాటి సామాజిక అసమానతల మీద ఆయన సాగించిన పోరాటాలు తమ కవిత్వంలో బంధించి ప్రజలలో చైతన్యాన్ని కలిగించి స్ఫూర్తినింపిన కొన్ని సాహితీ అంశాలను పరిశీలిద్దాం.

**4.1 దళిత సాహిత్యానికి ఆద్యుడు :**

ఆధునిక పద్య ప్రక్రియ సాంప్రదాయ రీతిలో సాగుతున్న తరుణంలో దానిని ప్రత్యేక విశిష్టతను కలిగించిన కవి జాషువా. వీరి సాహిత్యంలోని ఇతివృత్తం సమాజ స్థితిగతులను ప్రతిఫలింప జేసింది. గబ్బిలం లాంటి కావ్యాలు అంబేడ్కర్ భావజాలంతో రచించబడ్డాయి.

గుర్రం ధర్మోజి, విజయ భారతి, అమూల్యశ్రీ, బోయి భీమన్న, ఉదయకీర్తి, బొనిగెల రామారావు, పావన ప్రసాద్, బోయి జంగన్న, యెండ్లూరి చిన్నయ్య గార్లు అంబేడ్కర్ ప్రభావంతో మంచి సాహిత్యాన్ని రూపొందించారు. దీని ద్వారా దళిత సాహిత్యానికి మార్గాలు ఏర్పడ్డాయి. దళిత సాహిత్యం కృషి వల్ల సమాజంలో అనేక మార్పులు జరిగాయి.

బహుజన సిద్ధాంతాలు, సామాజిక న్యాయం కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమైనాయి. విద్య పట్ల అవగాహన పెరిగింది. అంబేడ్కర్ 1942 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ యాత్ర గొప్ప సాహిత్య మార్పుకు కారణమైంది.

**4.2 అంబేడ్కర్ తాత్విక దృక్పథం :**

అంబేడ్కర్ బహుజన రాజ్యాధికార వాద ఆలోచనలు తెలుగు సాహిత్యంలో స్పష్టమైన ముద్రవేశాయి. దళితుల ప్రగతిని, భారతదేశ సంపూర్ణ విముక్తిని హరిజనోద్యమ వైఖరిని ఆదర్శవంతమైన అంబేడ్కర్ కార్యాచరణను, తాత్విక విలువలను అర్థం చేసుకున్న కుసుమ ధర్మన్న లాంటి కవులు.

"మేమేగా లేమండోయ్ - ఈ సైతాను మతము తోటి సాగలేమండోయ్" అంటూ పాటలతో, గేయాలతో సత్య సమ్మతంగా సూత్రీకరించాడు.

అలాగే డా॥. బోయి భీమన్న "గొంతెత్తి నీ పాట పలికింతునా గంతేసి నీ బాట నడిపింతువా" అంటూ అంబేడ్కర్ ఔన్నత్యానికి నీరాజనాలు పలికాడు.

పాలేరు, కూలిరాజు, నాటకాల్లో విద్యా చైతన్యాన్ని రాజకీయ చైతన్యాన్ని ప్రజారంజకంగా చిత్రీకరించారు. అంబేడ్కర్ ఆంధ్రదేశంలో పర్యటించినప్పుడు వారి ప్రసంగాలను విని కవితలను, 'ధర్మం కోసం పోరాటం' వంటి పాటలు, గేయాలను రచించి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి కవులు చేసిన రచనలలో అంబేడ్కర్ తాత్వికత కనిపిస్తుంది.

**4.3 బహుజనవాద సాహిత్యం :**

అంబేడ్కర్ ఆశయాలు తెలుగు సాహిత్యంలో బహుజన వాదానికి ప్రేరణ కలిగించాయి. "నిమ్న జాతి విమోచకునిగా, దార్శనికునిగా, దారి చూపావని" చంద్రారావు, బొడ్డు ప్రకాశం, నూతక్కి అబ్రహాం, అత్తోట రత్నకవి, దాసి బసవయ్య, కె.సి. జాన్ వంటి కవులు కొత్త ఒరవడితో రచనలు చేశారు.

"కులాన్ని కూల్చందే, ధనాన్ని పంచనిదే, దేశానికి ప్రగతి లేదు" అంటూ కొలకలూరి ఇనాక్ మనిషి తాత్వికుడవ్వాలన్నా, మనిషి సైనికుడవ్వాలన్నా అతడిని నడిపించే భావజాలం ప్రదానమని భావించిన దళితకవి, ఉద్యమనేత కత్తి పద్మారావు, అంబేడ్కర్ గారి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తత్వాన్ని ప్రచారం చేశాడు.

"అందుకో దండాలు బాబా అంబేడ్కరా" అంటూ బొజ్జా తారకం వామపక్ష ఉద్యమ బాటను నడిపాడు.

అంబేడ్కర్ భావజాలంతో  శంభుక, సవేర, లక్ష్మీ నరసయ్య, మల్లవరపు జాన్, మోషె, కొలకలూరి స్వరూపరాణి వంటి ఆధునిక కవయిత్రులు, కవులు తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు. బహుజన వాద భావజాలం నింపిన స్ఫూర్తి అంబేడ్కర్ ఆశయాల సాధనే కాక తెలుగు ప్రాంతంలోని ఎన్నో సామాజిక పరిస్థితుల మార్పుకు పునాది వేశాయి. ఈరోజు బహుజన సాహిత్యంలో మనకు కనిపిస్తున్న తాత్వికత అంబేడ్కర్‌దే. కుల మతాలు సృష్టించిన అసమానతల వల్ల పేదవాళ్ళంతా ఒక్కటిగా ఉండే అవకాశమే ఈ దేశంలో లేదని నమ్మేదే బహుజన వాదం. ఇందుకోసం నిరంతరం తమ కలాలలో గొప్ప సాహిత్యాన్ని సృష్టించారు.

ఆకలికి, అధికారలేమికి, ఆదాయ రాహిత్యానికి గురిచేస్తున్న కుల వాస్తవికతని అనేక కోణాల నుండి పరిశోధించి ప్రదర్శిస్తున్నదే బహుజన వాద సాహిత్యం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వాన్ని తాత్విక దృక్పథంగా, ప్రాణంగా స్వీకరించిన అంబేడ్కర్ భావజాలం. నవ నాగరికతకు బాటలు వేసింది. మన సాహిత్యంలో వెల్లివిరిసింది. తెలుగు సాహిత్యంలోని ఆధునిక కవిత్వం పెను మార్పులకు గురిచేసింది. పద్యం, కవిత్వం, కథ, నవల, విమర్శ ఇలా అనేక సాహిత్య ప్రక్రియలు సమాజాన్ని సరికొత్తగా నిలిపాయి. మారుతున్న సామాజిక పరిస్థితులను బట్టి గొప్ప వ్యక్తుల జీవితాలు కూడా సాహిత్య గమనాన్ని మార్చాయి. కాలాన్ని బంధించిన సంకెళ్ళను త్రెంచడానికి తెలుగు సాహిత్యం చేసిన ప్రయత్నం ఎంత గొప్పదో, గొంతెత్తిన కవుల కలాలు నిదర్శనంగా నిలుస్తాయి.

## 5. ఉపసంహారం :

"తెలుగు సాహిత్యం - అంబేడ్కర్ భావజాలం" అనే ఈ వ్యాసంలో అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనలు, దృక్పథాలు, సిద్ధాంతాలు సామాజిక అసమానతల మీద చేసిన పోరాటాలు, ఉద్యమాలు,దేశభక్తి, సంఘసంస్కరణ, జీవన విధానం, చరిత్ర ఒక దేశాన్ని, జాతిని, నీతిని ఎలా నడిపిందో, ఎలా నడిపించిందో - దానికి తెలుగు సాహిత్యం ద్వారా కవులు, కయిత్రులు, తమ రచనల ద్వారా చేసిన కృషి దాని ద్వారా సమాజానికి జరిగిన విశిష్ట ఫలితాలను విశ్లేషణ చేయడం జరిగింది.

ఈ వ్యాసం యొక్క ఉద్దేశం "ఒక వ్యక్తి జీవితం ఒక తరాన్ని, ఒక జాతిని నూతనంగా నిర్మించింది" అని చెప్పడం సమంజసమని నా అభిప్రాయం. అంబేడ్కర్ భావజాల ప్రభావంతో యావత్ భారతదేశంలోని ఎన్నో భాషలలో మంచి కవిత్వం పుట్టింది. అందులో తెలుగు కవిత్వం తెలుగు  జాతి ఐక్యతను పెంచి, అనైక్యతను త్రుంచి మరో నూతన బహుజనవాద సిద్ధాంతానికి ప్రజాస్వామ్య జీవన స్రవంతికి బాటలు వేసి నవశకాన్ని, నవతరాన్ని, నవ కవిత్వాన్ని సృష్టించింది.

## 6. ఆధార గ్రంథాలు :

1. జాషువా జీవిత చరిత్ర - సాహిత్యం
2. బహుజనవాద సాహిత్యం - జి. లక్ష్మీనరసయ్య
3. కొలకలూరి ఇనాక్ గారి సాహిత్యం
4. తెలుగు సాహిత్యం - అంబేడ్కర్ - మధుజ్యోతి
5. ఆధునిక తెలుగు కవిత్వంలో అంబేడ్కర్ - కె. కోటేశ్వరరావు
6. తెలుగు సాహిత్యం అంబేడ్కర్ శకం - డా॥. శిఖామణి
7. బహుజన కెరటాలు - మాస పత్రిక - 2012
8. అంబేడ్కర్ జీవిత చరిత్ర - డా॥. కత్తి పద్మారావు

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# డా॥ బి.ఆర్.అంబేద్కర్ భావజాల ప్రతీకలు - బోయి భీమన్న పౌరాణిక నాటకాలు



- డా॥. చుక్కా యశోద

తెలుగు శాఖాధిపతి, శాతవాహన కళాశాల, విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా.

## 1.0. మున్నుడి

ప్రపంచంలో ఏ సాహిత్యమైనా ఆయా పరిస్థితుల్ని బట్టి అనేక ప్రభావాలకు లోను కావాల్సిందే. వివిధ కాలాల్లో వచ్చిన ప్రముఖ సాంఘిక సిద్ధాంతాలు, దృక్పథాలు, ఉద్యమాలు సాహిత్యంలో చోటు చేసుకోవటం సర్వ సాధారణం. అదే విధంగా ఉద్యమ కారులైన వ్యక్తుల ప్రభావం కూడా సాహిత్యంపై అమితంగా ఉంటుందనేది అక్షర సత్యం.

ఆధునిక తెలుగు సాహిత్యంపై ఎక్కువ ప్రభావాన్ని చూపిన వ్యక్తులు ప్రముఖంగా ఇద్దరే కనిపిస్తారు. వారిలో ఒకరు మహాత్మాగాంధీ కాగా, రెండవ వారు డా॥ అంబేద్కర్. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో బలహీన వర్గాల వేదన నుండి సాహిత్యం ఆవిర్భవించినా అది అంబేద్కర్ భావజాల పునాదిగానే వచ్చిందనేది చరిత్ర చెబుతున్న నిజం. అంబేద్కర్ ప్రభావంతో అనేకమంది తెలుగు కవులు సాహితీ సృష్టి చేశారు. వారిలో కుసుమ ధర్మన్న, డా॥ బోయి భీమన్న, రావూరి ఏకాంబరం పేర్కొనదగినవారు.

ప్రస్తుతాంశం... డా॥ బోయి భీమన్న చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు. ముఖ్యంగా పురాణ ఇతిహాసాలలో కథల్ని తీసుకొని పురాతనమైన నవీన భావాల్ని అందులో చొప్పించి కొన్ని "పౌరాణిక", మరియు "పౌరాణిక సాంఘిక" నాటకాలుగా రచించి 'సమాజంలో చైతన్యాన్ని' కలిగించారు. వాటిలో రాగ వాసిష్ఠం, ఆదికవి వాల్మీకి, ధర్మవ్యాధుడు, వేదవ్యాసుడు మొదలగు నాలుగు నాటకాలను తీసుకొని వాటి నేపథ్య, ఇతివృత్తాల గురించి సంక్షిప్త పరిచయం చేయటమే ఈ పరిశోధనా వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

## 2.0. కీలకాంశాలు

తెలుగు సాహిత్యం, వ్యక్తుల ప్రభావం, పౌరాణిక సాంఘీకనాటకాలు, అరుంధతీ వృత్తాంతం, వాల్మీకి చరిత్ర, ధర్మవ్యాధుని జ్ఞానదీక్ష, వ్యాసుని కథ, సామాజిక చైతన్యం.

## 3.0. రాగవాసిష్ఠం - నేపథ్యం

'అరుంధతీ కల్యాణం' ఈ నాటకానికి మరొక పేరు. ఈ 'పౌరాణిక సాంఘిక' నాటకాన్ని అరుంధతీ వసిష్ఠుల ప్రణయ గాథను ఆధారంగా చేసుకొని 12 దృశ్యాలతో పద్య, గద్య, పాటలతో ప్రదర్శనా యోగ్యంగా రచించారు

భీమన్న. 1959లో ఈ నాటకం ప్రచురించబడింది. ఇందులో వసిష్ఠుడు, అరుంధతి ప్రధాన పాత్రలు కాగా సంధ్య, పరమశివుడు, ప్రాచీనుడు, కులగిరి, గోష్పాదం, కుంభోదరం' అనే ఆరు పాత్రలతోపాటు మునులు, ప్రజలు కూడా సందర్భాన్ననుసరించి కన్పిస్తారు.

అరుంధతిని గురించి ఓ నాటకాన్ని రాయాలన్న సంకల్పం 1931లోనే తనకు కలిగినట్లుగా, అరుంధతిపై ఎక్కడ ఏ విషయం దొరికినా దానిని చదువుతూ ఒక ఇతివృత్తాన్ని తయారుచేసుకొని 1941లో 'అరుంధతీ కల్యాణం' పేరుతో రచించినట్లుగా భీమన్నగారు చెప్పుకున్నారు.

ఈ నాటకానికి 1949లో వ్రాసిన సుదీర్ఘ పీఠికలో "హరిజనులు ఆర్యులే" అన్న సిద్ధాంతానికి బలం చేకూర్చే అనేక విషయాలను చెబుతూ, అరుంధతిని గూర్చిన నూతనాంశాలను వెలికితీసి దళితుల పుట్టుకకు సంబంధించిన విశేషాలను వివిధ చారిత్రక ఆధారాల నుండి, పురాణాల నుండి, విజ్ఞాన సర్వస్వాల నుండి వెలికితీసి చూపించారు భీమన్న.

## 3.1. 'రాగవాసిష్ఠం' నాటక ఇతివృత్తం

అరుంధతి తన చెలికత్తెలతో యమునా నదీ తీరంలో ఆడుకోవటం, తన చెలికత్తె సంధ్యా గీతాలాపన విని వసిష్ఠుడు అక్కడకు చేరుకొని ఓ సుడిగుండంలో చిక్కుకు పోయిన అరుంధతిని కాపాడటం, ఇరువురి చూపులూ కలసి ప్రేమించుకోవటం, వివాహచిహ్నంగా వసిష్ఠుడు తన జపమాలను అరుంధతి మెడలోవేసి సంధ్యావందనానికి వెళ్ళటం, అక్కడ తన మిత్రుడు ప్రాచీనుడు కలవడం, అరుంధతి అంటరాని, చండాల కన్య అని తెలుసుకొని వెళ్ళిపోవటం, ప్రాచీనుణ్ణి వెతుకుతూ వసిష్ఠుడు కూడా వెళ్ళిపోయి, ఆశ్రమంలో తీవ్ర సంఘర్షణ పడటం, కులగిరి, ప్రాచీనుడు మొదలగువారు వసిష్ఠుణ్ణి తూలనాడటం, ఇసుకను అన్నంగా వండిపెట్టగల శక్తి అరుంధతికి ఉంటే ఆమెను వివాహం చేసుకోమని పరీక్ష పెట్టడం, కఠోర తపోదీక్షతో అరుంధతి వసిష్ఠుని కోసం ఎదురుచూడటం, అరుంధతి తపోదీక్షకు ప్రకృతి అతలాకుతలం కావటం, భయపడిన ఆశ్రమ వాసులు రక్షించమని బ్రహ్మను ఆశ్రయించటం, బ్రహ్మ విష్ణువుని వద్దకు, విష్ణువు శివుని వద్దకు వారిని పంపటం, ప్రాణత్యాగానికి పూనుకున్న వసిష్ఠుని వారించి శివుడు అరుంధతి దగ్గరకు వెళ్ళటం, అరుంధతి తపోదీక్ష నుండి అగ్నిజ్వాలలు లేవటం, అరుంధతి భస్మమౌతుందని వసిష్ఠుడు యోగ నిద్రలోకి వెళ్ళటం, వారి ప్రయత్నాన్ని వారించిన శివుడు వారిద్దరినీ ఒకటి చేసి వరాలను అనుగ్రహించటం, అరుంధతి తన ప్రాతివ్రత్య మహాత్మ్యంతో కొండరాళ్ళను పిండివంటలుగా మార్చి వారికి ఇవ్వటంతో ఈ నాటకం సుఖాంతమవుతుంది.

## 4.0. ఆదికవి వాల్మీకి - నేపథ్యం

1970లో బోయి భీమన్న రచించిన ఆరంకాల నాటకం ఆదికవి వాల్మీకి. భీమన్న ఈ నాటకానికి ఆదిలో 'ఆముఖం' పేరుతో పరిశోధనాత్మకమైన, ప్రామాణికమైన అయిదు విభాగాల పది పుటల సుదీర్ఘ వ్యాసాన్ని రాసి, అందులో ఈనాడు కుల వివక్షకి, అంటరానితనానికి, దోపిడీకి, మోసానికి గురవుతున్న హరిజనులు చరిత్ర పరంగాగాని, మేథోశక్తి పరంగా గాని, సంస్కృతిపరంగా గాని, కులపరంగా గాని తక్కువ వారు కాదని, వాల్మీకి, వ్యాస, కాళిదాసాదులు హరిజనులేనని సహేతుకంగా విశ్లేషణ చేశారు.

"బీజం ఆర్షం, మూలం వాల్మీకం, కాండం వ్యాసం, శాఖలు కాళిదాసం కాదా? కాదనగలవాడెవడైనా ఉన్నాడా?" అని ప్రశ్నించడమే కాదు. ప్రశ్నలో సవాలును అంతర్భాగం చేశారు భీమన్న. (ఆదికవి వాల్మీకం - ఆముఖం - పుట.2)

### 4.1 "ఆదికవి వాల్మీకి" నాటక ఇతివృత్తం

ఒకనాడు బ్రహ్మ ఇంద్రుని చూడటానికి వెళ్ళి అక్కడ కనిపించిన ఊర్వశిని చూసి కామపరవశుడు కావటం, తత్

ఫలితంగా రేతః స్ఖలనం జరిగి భూమిమీద పడటం, దానిని బ్రహ్మ కాలితో తొక్కిపెట్టడం, అలా తొక్కిన కాలి అడుగులో నుంచి ఒక బాలుడు పుట్టి 'ఆకలి' అని అరవటం, ఊర్వశి తన బిడ్డను ఒడిలోకి తీసుకొన్నా 'ఆకలి' ఆర్తనాదం ఆగకపోవటం, బ్రహ్మకు కోపం వచ్చి చండాలుడివి కమ్మని ఆ బాలుని శపించటం, ఆ బాలుడు వాల్మీకిగా భూలోకంలో ఓ హరిజన దంపతులకు బిడ్డగా పుట్టడం, వేటకు వెళ్ళిన తనకు ఎదురైన మకరందాన్ని పెళ్ళాడటం కోసం తన కులాన్ని విడిచిపెట్టి బోయకులాన్ని అనుసరించటం, వాల్మీకికి బిడ్డలు పుట్టి పెద్దవాళ్ళవటం, తరువాత వాల్మీకి కుటుంబపోషణకోసం దారి దోపిడీ దొంగగా మారి అందరినీ దోచుకోవటం, దారి దోపిడీ ఎందుకు చేస్తున్నావని నారదుడు వాల్మీకిని అడగటం, తన భార్యా పిల్లల కోసం చేస్తున్నానని వాల్మీకి చెప్పటం, నీ పాపంలో పాలుపంచుకుంటారేమో వెళ్ళి అడిగిరమ్మని చెప్పటం, ఇంటికి వెళ్ళి నిరాశతో తిరిగివచ్చిన వాల్మీకి కర్తవ్య బోధ చేయమని నారదుని ప్రాధేయపడటం, నారదుడు మంత్రోపదేశం చేసి తపస్సు చేయమని చెప్పటం, తపస్సు చేసి వాల్మీకి మహాఋషి కావటం...

ఒకరోజు బోయవాడు కూల్చిన ఒక పక్షిని చూసి విలపిస్తున్న రెండవ పక్షిని చూసి వాల్మీకి హృదయం కరిగి అతని నోటి నుండి అప్రయత్నంగా 'మా నిషాద' అనే శ్లోకం వెలువడటం, బ్రహ్మ ఆదేశంతో రామాయణాన్ని రాయటం మొదలుపెట్టడం ఆ సమయంలోనే తన ఆశ్రమంలో కాలం గడుపుతానన్న సీత కోరికను మన్నించి వాల్మీకి సీతకు ఆశ్రయమివ్వడంతో కథ పరిపూర్ణమవుతుంది.

## 5.0. ధర్మవ్యాధుడు - నేపథ్యం

బోయి భీమన్న 1960లో రచించి, 1999లో ప్రచురించిన 'పౌరాణిక సాంఘిక' నాటకం ఇది. ధర్మవ్యాధుడు ఈ నాటకంలో ప్రధాన పాత్ర. ఈ నాటకానికి రెండు నేపథ్యాలు ఉన్నాయి. ఒకటి ఎఱ్ఱన ఆంధ్రీకృత మహాభారతంలోని అరణ్యపర్వం, రెండోది అష్టాదశ పురాణాలలో మొదటిదయిన వరాహ పురాణంలో వ్యాసుడు రాసింది కనిపిస్తాయి.

ఏ తపస్సూ చేయని మాంసాహారి, జంతువులను వేటాడి మాంస విక్రయమంతో బ్రతికే ధర్మవ్యాధుడు, ఉగ్ర స్వభావుడు మరియు గొప్ప తపస్సు చేసిన కౌశికుడికి హితబోధ చేయడంలోని మహత్తర దృశ్యం భీమన్నను చిన్ననాడే ఆకర్షించడం, దీనికి తోడు భీమన్న వరాహ పురాణాన్ని విమర్శనాత్మకంగా చదివి, భారతదేశంలోని జాతుల పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకున్న తర్వాత 1960లోనే ఈ నాటకాన్ని రచించినట్లు భీమన్న చెప్పుకున్నారు.

భీమన్న తన ధర్మవ్యాధుడికి వ్రాసుకున్న 'ధర్మపీఠం' పీఠికలో "వేల సంవత్సరాల పూర్వపు కృతయుగంనాటి ధర్మవ్యాధుడి ప్రభావం ఈనాడు నామీద పడ్డంతగా మరెవరి మీదా పడలేదని నా ఉద్దేశం. ఈ యుగంలో నేనే ధర్మవ్యాధుడి సరాసరి వారసుణ్ణని నేను చెప్పుకోవడానికి ఇదే కారణం" అంటారు (ధర్మవ్యాధుడు - పుట.3)

### 5.1. 'ధర్మవ్యాధుడు' నాటక ఇతివృత్తం

ధర్మవ్యాధుని కథ భారతంలోని అరణ్యపర్వం, పంచమాశ్వాసం 27వ పద్యం నుండి 145వ పద్యం వరకు ఉంది. గొప్ప తత్త్వవేత్త, ధర్మజ్ఞుడు, అందరిచేత గౌరవింపబడే గురుస్థానీయుడు అయిన ధర్మవ్యాధుడు మిథిలానగరంలో మాంస విక్రయం చేస్తూ కాలం గడుపుతూ ఉండటం.....

ముక్కోపి అయిన కౌశికుడు తాను తపస్సు చేసుకుంటున్న చెట్టుపై నుండి కొంగ తనమీద రెట్ట వేసిందనే కోపంతో కొంగను భస్మం చేయటం, ఆకలి దహించటంతో భిక్షకు బయలుదేరి ఓ ఇంటి ముందు నిలబడి "భిక్షాందేహి" అని పిలవటం, ఆలస్యంగా వచ్చిన ఆ ఇంటి ఇల్లాలిని కోపంతో చూడటం, నీ ఈక్షణాగ్నితో భస్మం కావటానికి నేను కొంగను కాను అని అనగానే కౌశికుడు ఆమె పాదాలపై పడి జ్ఞానభిక్ష పెట్టమని కోరటం, నీకు జ్ఞాన భిక్ష పెట్టగలవాడు ధర్మవ్యాధుడని చెప్పగానే అతనిని కలవడానికి కౌశికుడు వెళ్ళటం, ధర్మవ్యాధుడు కౌశికుని కోరికను మన్నించి జ్ఞాన

భిక్షతోపాటు తన జ్ఞానోన్నతికి తల్లిదండ్రుల సేవే కారణమని చెప్పగా కౌశికునికి జ్ఞానోదయం కావటం ధర్మసూక్ష్మాన్ని గ్రహించి ధర్మవ్యాధుడికి నమస్కరించి కౌశికుడు తిరిగి వెళ్ళటం....

ఓరోజు వేటాడుతున్న సందర్భంలో మతంగ మహర్షి కొడుకు ప్రసన్నుడిని ధర్మవ్యాధుని కుమార్తె అర్జునకి కలుసుకోవటం, మతంగుడి దగ్గరకు ధర్మవ్యాధుడు వెళ్ళటం, మతంగ మహర్షి కొడుకు ప్రసన్నుడికి తన కుమార్తె అర్జునకిని ఇవ్వచూపటం, మతంగుడి అంగీకారంతో అర్జునకి ప్రసన్నలకి వివాహం జరగటం వారి దాంపత్యం సుఖంగా కొనసాగుతూ ఉండటం ఈ నాటకంలోని కథ.

## 6.0. వేదవ్యాసుడు - నేపథ్యం

ఇది 'పౌరాణిక సాంఘిక' నాటకం. చాలాకాలం క్రితమే ఈ నాటకాన్ని రాసినా 2002లో ప్రచురించారు భీమన్న. ఈ నాటకంలో సత్యవతి, ధ్రుతాచి ప్రధాన స్త్రీ పాత్రలు. వేదవ్యాసుడు త్రిమూర్తుల రూపమని, శక్తిమంతుడని, ధీమంతుడని, సమగ్ర విశ్వతేజస్సు అని భీమన్న చెప్పారు. అరుంధతీ వసిష్ఠుల ముని మనుమడు మరియు సత్యవతీ పరాశరుల కుమారుడు వేదవ్యాసుడు. అరుంధతి మాతంగ కన్య. అనగా దళితుల ఇంటి ఆడపడుచు.

భీమన్న పీఠికలో మహావ్యక్తుల మూల చరిత్రలను పరిశీలించటానికి ఈనాడు దళితులుగా పరిగణింపబడుతున్న అత్యంత కులాల మూలంలోకి వెళ్ళాలంటే అందుకు మూలపురుషులైన వేదవ్యాసుడు, ధర్మవ్యాధుడు వంటి పురాణ పురుషుల చరిత్రలను పరిశీలించవలసిందని కూడా పేర్కొన్నారు.

ఈ నాటకంలో భీమన్న ప్రధానంగా వ్యాసుని పుట్టుక, భరత వంశాన్ని పునరుద్ధరించిన విధానం, వేదాల విభజన, పురాణ ఇతిహాసాల రచన, శ్రీ శుకుని పుట్టుక మొదలైన అంశాలను ఇందులో పొందుపరచారు.

### 6.1. 'వేదవ్యాసుడు' నాటక ఇతివృత్తం

యమునా నదీ తీరంలో నావ నడుపుతున్న సత్యవతి చేతిలో నుండి చుక్కాని నదిలో పడిపోవటం, దానికోసం సత్యవతి నదిలోకి దూకటం, అదే పడవలో ప్రయాణిస్తున్న పరాశరుడు సత్యవతిని కాపాడటం, ఇద్దరి చూపులూ కలసి ఒకరినొకరు కోరుకోవటం, సత్యవతి సద్యోగర్భిణి అయి సాత్యవతేయుణ్ణి కనడం, తల్లికి వరమిచ్చి కృష్ణద్వైపాయనుడు తపస్సుకు వెళ్ళిపోవటం, తర్వాత సత్యవతి శంతనుని పెండ్లి చేసుకొని కురువంశానికి మహారాణి అవటం, తండ్రి కోసం గాంగేయుడు ఆ జన్మ బ్రహ్మచారి (భీష్ముడు) కావటం, సత్యవతీ శంతనులకు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు జన్మించి ఇద్దరూ స్త్రీలోలురై మరణించటం, భీష్ముని సలహా మేరకు సత్యవతి వ్యాసుణ్ణి రప్పించటం, తల్లి కోరికను మన్నించి వంశాన్ని ఉద్ధరించటానికి వ్యాసుడు ఒప్పుకొని అంబికకు ధృతరాష్ట్రుణ్ణి, అంబాలికకు పాండురాజును, చెలికత్తె ధ్రుతాచికి విదురుణ్ణి ప్రసాదించటం, భీష్ముని రక్షణలో వీరంతా పెరిగి పెద్దవారవటం, కౌరవ పాండవులకు వ్యాసుడు ధర్మసూక్ష్మాలు చెప్పటంతోపాటు గొప్ప సాహిత్య సృష్టి చేయటం, వేద విభజన, పురాణాలను రాయటం, వాటిని విన్న ప్రజలు జ్ఞానవంతులు కావటం మొదలగు అంశాలు భీమన్న చక్కగా పొందుపరచారు.

లక్షా గృహ దహనం, ద్రౌపదీ స్వయంవరం, అయిదుగురూ వివాహం చేసుకోవచ్చని వ్యాసుడు పాండవులకు సలహా ఇవ్వటం, కష్టాలలో ఉన్న పాండవులకు కర్తవ్య బోధ చేయటం, కురుక్షేత్ర సంగ్రామం వస్తే అధర్మాన్ని ధర్మం జయిస్తుందని, పాండవులే గెలుస్తారని వ్యాసుడు ధృతరాష్ట్రునికి చెప్పటం, వ్యాసుని దుఃఖానికి కారణం తెలుసుకున్న నారదుడు శివుని గూర్చి తపస్సు చేయమని సలహా ఇవ్వటం, శివుడు ప్రత్యక్షమై భాగవత రచన లోకోత్తరంగా సాగుతుందని వరమివ్వటం, ధ్రుతాచి చిలుక రూపంలో వ్యాసుని కలవటం వల్ల శ్రీశుకుడు జన్మించటం, పరీక్షిత్ మహారాజుకు భాగవతాన్ని వినిపించి కైవల్యాన్ని ప్రసాదించమని శ్రీశుకునకు వ్యాసుడు చెప్పటం,

దివ్యానుభూతిని పొందిన శ్రీశుకుడు పంచభూత స్వరూపుడై సాగిపోతుంటే అతన్ని అన్వేషించుకుంటూ వ్యాసుడు వెళ్ళడం ఈ నాటక ఇతివృత్తం.

## 7.0. ముగింపు

డా॥బి.ఆర్. అంబేద్కర్ గారి భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్న డా॥ బోయి భీమన్న పౌరాణికం రాసినా , పౌరాణిక సాంఘిక నాటకం రాసినా సమాజంలో మార్పు తీసుకురావడమే ప్రధాన ధ్యేయం. సమాజాన్ని పట్టి పీడిస్తున్న అస్పృశ్యత, అసమానత్వం మొదలగు రుగ్మతల్ని రూపుమాపడానికి, ముఖ్యంగా తన జాతిని అభ్యుదయ పథంవైపు నడిపించటానికి సమకాలీన కవుల ప్రభావాలకు లోను కాకుండా తమదైన శైలిలో ప్రధానంగా తన నాటకాలను వాహికగా చేసుకొని ముందుకెళ్ళారు.

కులాంతర వివాహాలవల్ల అస్పృశ్యతను రూపుమాపవచ్చని, మనుషుల మధ్య ఉన్న అడ్డుగోడల్ని తొలగించవచ్చని, దళితుల యోగశక్తిని, జ్ఞాన దీక్షను, వంశమూలాల్ని రాగవాసిష్ఠం, ఆదికవి వాల్మీకి, ధర్మవ్యాధుడు, వేదవ్యాసుడు నాటకాలు, పీఠికల ద్వారా నిరూపించటానికి అనేక పరిశోధనలు చేసి, స్పష్టమైన ఆధారాలను చూపుతూ తన జాతి అభ్యుదయాన్ని కాంక్షించిన గొప్ప కవి డా॥ బోయి భీమన్న.

## 8.0. ఆధార గ్రంథాలు :

1) ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ చరిత్ర - యాగాటి చిన్నారావు, హైదరాబాద్ బుక్ ట్రస్ట్.

2) పద్మభూషణ్ డా॥ బోయి భీమన్న రచనలు - దళిత దృక్పథం, డా॥ భీమశింగి నమశ్శివాయ, వేణు గ్రాఫిక్స్, హైదరాబాద్.

3) బోయి భీమన్న సమగ్ర సాహిత్యం, సంపుటి - 4, నాటకాలు - భాగం : 2, (సం.) పద్మభూషణ్ డా॥ బోయి భీమన్న సాహిత్య పీఠం, హైదరాబాద్.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ఆది గురువు ఆచార్య చండాల - తాత్విక పరిశీలన



- డా॥. డి. సత్యలత
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జగ్గంపేట, కాకినాడ.

## 1.0. పరిచయం :

క్రీ.శ.763లో ఆచార్య ఛండాల(శక్తి నాగ) వారు కాశీ నడిబొడ్డున జన్మించారు. ఈయన తండ్రి ధీరనాగ, తల్లి నందమాల. ఈయన తాతగారు గంభీరనాగ భార్య మహామాల, వీరంతా బౌద్ధమతావలంబకులే. వీరు త్రిపిటకాలు ఔపాసనపట్టి బౌద్ధవ్మాయాన్ని విస్తృతంగా విస్తరింపజేసారు. దేశ, విదేశాలు సింహళం, కామరూప మొదలైన ప్రాంతాలు తిరిగి దీపవంశం, మహావంశాలను బోధించేవారు. బుద్ధివంశం, అభిదమ్మ పిటకంలను వ్యాఖ్యానించడంలో ఆరితేరిన వాడు. ఇలాంటి మహానుభావుల వంశంలో మన ఆచార్యుల వారు జన్మించారు.

ఆచార్యుని విధ్యాభ్యాసం బౌద్ధ గ్రంధాలైన, సుత్త పిటకం నుండి దసుత్తర సుత్త వరకు మొత్తం 34 సుత్తలు, మహాగోవింద సుత్త నుండి కామక్రోదాదులను అదుపులో ఉంచుట ఇంకా అనేక గ్రంధాలను పరిశీలించినందుకు గాను (నాగ విద్యాలయం) శక్తి నాగకు "ఆచార్య ఛండాల" అనే బిరుదునిచ్చారు. 'చండ' అనగా గొప్ప ,'అల' అనగా ప్రవాహం. గొప్ప జ్ఞాన ప్రవాహము కలవారికి ఈ బిరుదు ప్రధానం చేశారు.

## 2.0. కీలక పదాంశాలు :

బౌద్ధం, దీపవంశం, అభిదమ్మ, ఆచార్యుడు, సుత్త పిటకం, చండ, అల, జ్ఞానం, కాశీ, అద్వైతి.

## 3.0. ఆచార్య చండాల శంకరాచార్యులు సంవాదం:

ఒక రోజు శంకరాచార్యులు, కాశీ నగరంలో తన శిష్యులతో పాటు ఆచార్య చండాల వారికి ఎదురయ్యాడు. అతని శిష్యులు, ఎదురుగా 'చండాలుడు వస్తున్నాడు' అన్నారు. దానితో శంకరునికి చండాలురపై ఉన్న ఏహ్యాభావం ఒక్కసారిగా పెల్లుబికి నీచజాతిలో వాడు తనకు ఎదురుగా వస్తున్నాడని వెంటనే 'చెండాలున్ని' ఛీదరించుకుని 'తొలగండి, తొలగండి' అన్నాడు. ఆ మాటలకు చెండాలుడు ఆశ్చర్యపడి ఎవరుమీరు? అని అడిగాడు. శంకరుడి అహం దెబ్బతిన్నది. అద్వైతిని తన గురించి తెలియదా? అన్నారు.

ఈయన అద్వైతి జగద్గురు శంకరాచార్యులు అన్నారు శిష్యులు. చండాలవారు నివ్వెరపోయి తాను శంకరాచార్యుల గురించి చిన్నతనంలోనే వేద వేదాంగాలు ఔపాసన పట్టిన మేధావని పాదయాత్రలో భారతదేశాన్ని చుట్టి వచ్చారని

'అద్వైతాన్ని' చాటి చెపుతున్నారని గొప్ప వేదాంతని విన్నాడు. కాని ఆ భావాలన్ని పటాపంచలు అయినాయి. అతని మేధో పరిపక్వాన్ని చూచి జాలిపడ్డాడు. ఈ భరతభూమి యొక్క తాత్వికమూలం ఇతడికి పట్టు దొరకలేదు. ఇంకా జ్ఞానోదయం కలగలేదు అనుకున్నాడు.

శంకరుడి కంటే మేధావులు, తాత్వికులు, అధ్భుతమైన ఆలోచనాపరులు, తార్కిక జ్ఞాన నిధులు ఈ భరత భూమిలో కోకొల్లలు ఉన్నారనే వాస్తవాన్ని ఆచార్య చండాల గ్రహించారు. అంతకు ముందు రాత్రి ఆచార్యుల వారు పడిన వేదన, తపన, తన జాతులను హీన స్థితికి దిగజార్చిన విషయము ఆయనకి జ్ఞప్తికి వచ్చింది. శంకరుడి జ్ఞానాన్ని, తత్వాన్ని , మేధో సంపత్తిన్ని, పట్టపగలు భరత భూమి, నడిబొడ్డున బద్దలు కొట్టి నిగ్గుతేల్చాలనుకున్నాడు. ఆది భారత తాత్విక రంగం అంటే ఏమిటో? దానిశక్తి ఏమిటో? ఆర్యుల తాత్వికరంగం, ఆది భారత తాత్విక రంగానికి సరిపోల్చడానికి తగదని, శంకరాచార్యుల తాత్విక ఆలోచనలో ఉన్న డొల్లతనాన్ని బట్టబయలు చేయాలనే ఆలోచనకు వచ్చాడు. ఆ క్షణాన శంకరాచార్యుడు ఒక అజ్ఞానిగా, ఆచార్యుల వారికి కనిపించారు. వెంటనే ఆచార్య చండాల సంభాళించుకుని, శంకరుడిపై సూటిగా, వాడిగా కొన్ని ప్రశ్నలు ఎక్కుపెట్టారు. "శంకరాచార్య నన్ను దారినుండి తొలగిపొమ్మంటున్నారు" కారణం నాకు తెలుసు, నేను, నీచ కులానికి చెందిన వాడిననే మీ భావన. అంటరాని జాతుల వారసుడ్ని కనుక మీరు నన్ను అలా అన్నారు.మీరు తత్వశాస్త్రం ఔపాసన పట్టిన తాత్వికులు కదా! సామాన్య ఆర్యబ్రాహ్మణులు ఇలా దారి తొలగమంటే నాకు సాధారణ విషయంలా వుండేది. కాని మీరు ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, భగవద్గీతకు భాష్యంలు వ్రాసారు.

ప్రసావ త్రయ, షన్మత స్థాపనా చర్యులుగా లబ్ద ప్రతిష్టలు సిద్ధి పొందటానికి ఉన్న కర్మమార్గం, భక్తిమార్గం, జ్ఞానమార్గంలలో జ్ఞానమార్గాన్ని స్వీకరించిన సహృదయులు, పైగా అద్వైత సృష్టి కర్తలు అలాంటి మీరు నన్ను దారినుండి 'తొలగిపోండి' అని అనటంలో ఔచిత్యం ఏమిటి?శంకరాచార్యుల వారిని ఆచార్య చండాలవారు నిలదీసారు. ఆ ప్రాంతప్రజలకు ఆచార్య చండాలుర వారు, శంకరాచార్యులు కూడా సుప్రసిద్దులు. కనుక ప్రజలు గుంపులు గుంపులుగా చేరినారు.శంకరాచార్య మిమ్మల్ని నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను నేను "మూలనివాసిని, ఆది భారతీయుడిని" ఈ భూమి పుత్రుడ్ని, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు సుసంపన్నం చేసిన ఆదితాత్విక జాతుల వారసుడిని అలాంటి నన్ను కనీసం మనిషిగా కూడా పరిగణించకుండా దారి తొలగమన్నారు. అలాంటప్పుడు మీరు నా ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాల్సిందే అని చండాల వారు ఇట్లుపలికారు.

"అన్నమయ దన్నమయ మధవా చైతన్య మేవ చైతన్యాతే!
యతివర దూరీకర్తుం వాంఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛేతి"

ఓ యతివరా నీ శరీరం నా శరీరం రెండూను అన్నమయ కోశవికారములు అంటే మన భౌతిక దేహం, దీనికి ఆహరం, నీరు, గాలి అవసరం. దీనికి అసౌకర్యం, అనారోగ్యం, మరణం సంభవిస్తాయి. నీవు నేనునూ చైతన్య స్వరూపములు మనరెండు శరీరములు పరస్పర భిన్నములు కావు ఏక శరీరములే. మన ఇద్దరిలో ఉన్న జీవుడు ఒకరే. ఇద్దరిలో దేవుడున్నాడు. అన్నాడు.

ప్రతి జాతికి సహజ సిద్ధమైన కర్మలు జన్మతః ప్రాప్తించుచున్నవి. విద్వాంసుడగు మహాత్ముడు సర్వమును ఏక చైతన్యాత్మముగా దర్శించుచూ, ఆయా జాతి కర్మలను ప్రశంసించుట కాని, నిందించుటకాని తగదు కదా! గంగా జలమందు చండాల వాటిక యందలి పాత్రలో నీటిలో ప్రతిబింబించిన సూర్యబింబం బంగారు పాత్ర, మరియు మట్టి కుండయందలి నీటిలోనూ ప్రకాశించునది. ఆకాశమునందున్న సూర్యుడొక్కడే కదా! వేరు వేరుగా ఉంటుందా? సహజానంద రూపమూ జ్ఞాన సాగరమై శోభించు బ్రహ్మమునందు వీడు బ్రాహ్మణుడు, వీడు చండాలుడు అను భేద భ్రాంతి ఎక్కడనుండి వచ్చినది? ఆచార్య చండాలవారి, జ్ఞాన తీవ్రత, ఆయన ఎక్కుపెట్టిన అనేక ప్రశ్నలకు

శంకరాచార్యుని నోరు పెగలలేదు. ఎంతో తీవ్రమయిన , శక్తివంతమయిన, మేధో పరమయిన ప్రశ్న ఎదురయినదన్న విషయం గ్రహించాడు.

శంకరుని మతి తప్పినంత పనిఅయినది. తాను చెపుతున్న తాను సిద్ధాంతీకరించిన అద్వైత సిద్ధాంత బోదనకు, కుల వ్యవస్థ (వర్ణ వ్యవస్థ) ఆచరణకు మధ్యవున్న వైరుధ్యం శంకరుడికి అప్పుడు బోధపడింది.శంకరాచార్యుల వారికి తానెంత అల్పుడో అర్ధమయ్యింది. తనకన్నా తాత్విక ఉద్దండులు ఉన్నారని విన్నాడు కాని. "ఆది భారతతాత్వికత" యొక్క వాడి, వేడి రుచి చూచి ఎరుగడు.

అప్పటికే ఆ ప్రాంతమంతా జనసమూహం చేరింది. "అద్వైతి జగద్గురువుకు, ఇలాంటి ఎదురుదెబ్బ కాశీనగరం నడిబొడ్డున ఎదురౌతుందని ఊహించలేరు. ఎక్కడకూడా, ఆచార్య చండాల వారి వాదనలో అవాస్తవాలు, అభూత కల్పనలు లేవు. ఎంత గొప్ప ఆధ్యాత్మిక విషయాలు చెప్పాడు. శంకరుడు ఇంకేమీ ఆలోచించ కుండా చండాలుని పాదాలపై సాష్టాంగపడి నమస్కరించాడు.  గురుదేవా నన్ను క్షమించండి. విజ్ఞాన అహంకారం నాకళ్ళను కప్పివేసినది. ఈ రోజు నుండి నా గురువు మీరే అని శ్లోకాలు చెప్పారు అవే 'మనిషా పంచకం'గా ప్రసిద్ధి గాంచినవి.శంకరుని అద్వైత సిద్ధాంతమునకు మూలం బాదరాయణ విరచితమయిన ఉత్తర మీమాంస సూత్రములు.  ఈ భాదరాయణ సూత్రములకు శంకరాచార్యుడు వ్రాసిన భాష్యాన్నే "అద్వైత సిద్ధాంతమని" కీర్తిస్తున్నారు. వేదాల సారాన్ని, అంతిమ లక్ష్యాన్ని ఉపనిషత్తుల్లో పొందపరిచారు.

శూద్రులపై భాదరాయణుడు విధించిన నిషేధాలు చూస్తే ఒళ్ళు జలదరిస్తుంది. 1)ఉపనిషత్తులు శూద్రుడు బ్రహ్మవిద్యకు అనర్హుడు అన్నాయి. కనుక శూద్రునికి బ్రహ్మవిద్య ఉపదేశింప తగదు అన్నాడు. 2)శూద్రుడు స్మశానం లాంటివాడు అతడి దగ్గర వేదం చదువరాదు. 3)శూద్రుడు ధనికుడైన, బహుపశు సంపద కలవాడైన, అతడు యజ్ఞము చేయరాదు.4)శూద్రుడు వేదంవింటే వాడి చెవుల్లో సీసం పోయాలి. అతడు వేదాల్ని చదివితే వాడినాలుక తెగకొయ్యాలి వేదాల్ని కంఠస్తం చేస్తే వాడి శరీరాన్ని ముక్కలు, ముక్కలుగా నరకాలి.5)శూద్రుడికి ఉప నయనాది సంస్కారాన్ని పొందే అర్హత లేదు."

శంకరుడి సిద్ధాంతం యొక్క తాళపత్రాలు తెప్పించి చదివిన ఆచార్య చండాలవారికి శంకరుని యొక కులతత్వం కూడా అర్ధమయ్యింది.జన్మతః ఉచ్చనీచ తారతమ్యాలు ఆపాదించే వర్ణవ్యవస్తను గుర్తించడం సమతావాది లక్షణమేనా? సాక్షాత్తు మహా అద్వైతి వర్ణాశ్రమ ధర్మాలను ఎందుకు ఖండించలేదు. పైగా ఎందుకు బలపరిచాడు."ఓం వర్ణాశ్రమ ప్రతిష్టా త్రేయనమః" అని అష్టోత్తర శత నామావళితో కీర్తింపబడే శంకరుడు సర్వమనవతావాది ఎలా అవుతాడు. శూద్రుడు జ్ఞానానికి  అర్హుడు కాడని శంకరుని వాదన. ఇది అద్వైతికి తగినది  కాదు. పైగా "ప్రశ్నోత్తర మణి మాల"లో స్త్రీలను కించపరిచే "ద్వారంకి మేకం నరకస్యనారీ" (నరకద్వారమేది స్త్రీయే) 'విశ్వాస పాత్రంకి మస్తినారీ." విశ్వాసపాత్రం కాని ప్రాణి ఏది స్త్రీయే)" అని వ్రాయడం చూచిన ఆచార్య చండాలవారికి మనవు యొక్క రూపం గుర్తుకు వచ్చింది.

భరతభూమికి ఆది భారత ప్రజలకు మనువు చేసిన ద్రోహం అంతా ఇంతాకాదు. శంకరుడి సిద్ధాంతం యొక్క తాళపత్రాలు తెప్పించి చదివిన ఆచార్య చండాలవారికి శంకరుని యొక కులతత్వం కూడా అర్ధమయ్యింది.హిందువులు అవలంభించు దురాచారములన్నింటికీ మను స్మృతియే కారణం. 1) బ్రహ్మముఖం, భాహువులు, ఊరువులు పాదములు నుండి జన్మించిన జాతులు తప్ప, మిగిలిన వారందరూ మెచ్చ భాష మాట్లాడినా లేక ఆర్యభాష మాట్లాడినవారందరూ పెద్ద వృక్షాల క్రింద, స్మశానాల్లో, పర్వతాల దగ్గర చెట్లు తొర్రలలో నివసిస్తూ వారి ప్రత్యేక వృత్తులకు తగిన విధంగా కొన్ని గుర్తింపు చిహ్నములను ధరించి సంచరించాలి.

2) చండాలురు శ్వపాకులు ఊరివెలుపల అపాత్రులుగా నివశించాలి, వారి ఆస్తులు శునకాలు, గార్ధభాలు మాత్రమే 3) వారు సంచార జాతులుగా ఉండి మృతజీవుల చర్మములను మాత్రమే ధరించువారు, పగిలి పారవేయబడిన పాత్రల్లోనే ఆహారం తీసుకోవాలి. వారు ధరించు ఆభరణములు నల్ల ఇనుముతో చేసినవై ఉండాలి. 4)మతధర్మాల ప్రకారము వారితో ఇతరులెవ్వరూ లైంగిక సంబంధాలు కలిగిఉండరాదు. వారు రాత్రివేళ గ్రామములో కాని పట్టణంలోకాని సంచరించరాదు. 5) పగలు వారు తమకు నిర్దేశించిన విధులకు రాజు ఆమోదించి గుర్తింపు చిహ్నములు ధరించి హాజరు కావాలి. అనాధ పేదలకు శవ సంస్కారాలు చేయాలి. ఇది స్థిరపడిన నియమము. 6) రాజాజ్ఞ ప్రకారము వారు శిక్షార్హులయిన నేరస్తులను చట్టబద్ధంగా చంపాలి. అటువంటి నేరస్తుల దుస్తులు, పక్క బట్టలు, ఆభరణాలను చండాలురు స్వీకరించాలి. 7) ఎవరయినా నీచ జాతి స్త్రీతో సంబంధం కలిగి ఉంటే వారు మరణ శిక్షకు అర్హులు.చండాలురు మొదలయిన అశ్పృశ్యులు ఎవరయినా బ్రాహ్మణులను (ద్విజులు) ఉద్దేశ పూర్వకంగా తాకి మైలపరిస్తే వారు మరణ దండనకు అర్హలు. ఇలాంటి శృతులు స్మృతులను ఆధారంగా చేసుకుని అద్వైతాన్ని నిర్మించాలనుకునే అద్వైతి ఇలా ఉంటాడా అపరమనువుగా ప్రవర్తిస్తాడా, అనుకున్నారు ఆచార్య చండాల. ఇలాంటి వారిని మానవతా వాదులు, సమతావాదులు, అద్వైతులు, వ్యాస భగవానులు, శంకర భగవానులు అని శ్లాఘించడం, తన శిష్యులతో అలా పిలిపించుకొని, ప్రజలను పచ్చిమోసం చేయడం తాత్వికులకు తగునా! ఇది నయవంచన కాదా! వైదిక ఈశ్వరతత్వాన్ని వదులుకోనూలేక, బౌద్ధుల సమతా వాదాన్ని ఆమోదించనూ లేక, వైదికుల వర్ణతత్వాన్ని విడువనూ లేక, ఏదో తమకే తెలియని గంధరగోళ మానసిక స్థితిలో అద్వైతులున్నట్లున్నారు.

ఆచార్య చండాల పట్ట పగలు నడిరోడ్డులో చండాలుడే నా గురువు అని నేను చండాలుని పాదములపై సాష్టాంగ పడి నమస్కరించాను. నిజంగా అతనా మేధావి, మహాజ్ఞాని, తాత్విక ఋషి, అయినా ఆ విషయాన్ని బహిరంగంగా ఒప్పుకూడదు. ఎంత జ్ఞాన సంపన్నుడయినా! ఒక నీచ కులమునకు చెందిన వారిని మన వైధిక గ్రంధాల ప్రకారం అంగీకరించ కూడదని అనుకుంటూనే ఒకనాడు శంకరాచార్యులు : గురువర్యా, మీ వద్ద ఆది భారత తాత్విక మర్మాలు తెలుసుకోవాలని వచ్చాడు అప్పుడు ఆచార్య చండాల : శంకరుడు వ్రాసిన భాష్యాలు, గ్రంథాలు పరిశీలించి మన ఆది భారత తాత్విక పునాదులు వాటి మర్మాలు మన చారిత్రక పరిణామలు మనకంటే ముందున్న ఆది భారత మేధావులు మధించిన తాత్విక భావ ప్రవాహాలు గురించి ఇలా వివరించారు .శంకరాచార్యులు: గంభీరంగా ఆచార్యుల ఉపదేశం వింటున్నాడు.మన దేశము అతి ప్రాచీన నామము ''జంబూదీవి'' లేదా ''జంబూదేశము'' ఈ దేశములో నివసించే జాతులు ''జంబూజాతులు''. జంబువుల నాగరికతను సుసంపన్నం చేసిన జాతులు మల్ల (మెలు:) జాతులు, వీరే సింధు నదీ పరివాహక ప్రాంతంలో నివసించెడివారు.

మన దేశం యొక్క సంస్కృతికి జీవం పోసి, అఖండ మేధో సంపదలతో అద్భుత నాగరికతను నిర్మించినది ఆది భారతీయులే నేడు ఈ దేశంలో అంటరానివారిగా చండాలురుగా నివసిస్తున్నారనేది జగమెరిగిన వాస్తవం. ఈ జాతుల యొక్క ఒకనాటి జీవన విధానం, ఆశలు, ఆశయాలు, భయాలు, సంరంభాలు, పరిపాలనా పద్ధతులు, రాచ మర్యాద పద్ధతులు, పోషించిన కళలు, నిర్మించిన భవనాలు, కట్టడాలు, వనాలు, చేసిన యుద్ధాలు నమ్మిన విలువలు. ఆరాధించిన దేవతా మూర్తులు, రూపొందించిన విద్యా విధానం, వర్తక వాణిజ్య పద్ధతులు, సమాజ నిర్మాణ రూపం, నేరం, శిక్ష, ప్రాయశ్చిత్తం, పశ్చాత్తాపం, వారి దైనందిన చర్యలు, వ్యవసాయ రంగంలోను, పశు సంపదలోను వారి నైపుణ్యం మొదలైన విషయాల నుండే మన భారతీయ నాగరికతా, సంస్కృతి నిర్మాణము జరిగినది.

మల్ల జాతులు వీరులు, శ్రామికులు, మేధావులు. ఈ మేధావి వర్గం తత్వ శాస్త్రాన్ని చెప్పడంలో దిట్ట. ఇలా మల్లజాతులలో తాత్వికులను ''ముఖ్యమల్లలు'' అన్నారు. వారినే ప్రముఖ మల్లలు' అన్నారు. సృష్టి-స్థితి-లయలను

వారి నుండే 'మూడు మూలలు' అనే పదం ద్వారా సంబోధించారు. సిద్ధ సంప్రదాయాన్ని విస్తృత పరచి కొనసాగించిన 'తిరుమాల' కూడా ఈ మల్ల జాతుల వారసుడే. ఈయనే 'తిరుమంత్రాన్ని' రచించాడు. మల్ల జాతుల దార్శనికులను "ముఖ్యమల్లలు" అన్నారు. వీరిని తెలుగు భాషలో పెరుమాల, తిరుమాల, పెద్దమాల, పెనుమాల అనే పేర్లతో పిలిచెడివారు కనుక పురుషులు, సిద్ధులు, సాంఖ్యులు, మల్లలు, పంచములు, చార్యాకులు అనగా ఒకనాటి తాత్వికుల యొక్క నామములు. వారు కాల క్రమంలో మీరు సంబోధిస్తున్న, మీరు దారి తొలగమంటున్న చండాలురుగా అణచివేయబడ్డారు.

చార్వక, లోకాయుత, అసురి, అజీవక, తీర్థంకర, జైన, బౌద్ధ, సిద్ధ, సాంఖ్య, దర్శనాలు భౌతిక వాదానికి పెద్దపీట వేశారు. అనేక తాత్వికఅంశాలు చర్చించారు .కాని అటుతరువాత భారత దేశానికి ముఖ్యంగా తాత్వికరంగానికి గడ్డురోజులు దాపురించినాయి. ఆర్యుల సాహిత్యమైన వేదాలు, మనదేశంపై పూర్తిగా భావవాదాన్ని రుద్దాయి. పితృస్వామిక వ్యవస్థ స్థిరపడిన నాటికి మతానికి, దేవతాకల్పనలకి మానవ సమాజంపై పట్టుదొరికింది. మానవుడ్ని భయపెడుతున్న ప్రకృతిశక్తులు, మృత జీవులు దేవతలై మానవుడిపై స్వారీ చేయసాగాయి. పురోహిత రాచరికపు వర్గాలు తమని పోలిన దేవతల్ని కల్పించినారు. మానవుడి జ్ఞానాన్ని, చైతన్యాన్ని ఒక పరిధిలో బంధించగలిగారు. వేదాలలో భౌతిక పునాది అస్పష్టంగా ఉన్నది.

## 4.0. ముగింపు :

ఉపనిషత్తులలో కొంతవరకు భౌతిక పునాది ఉన్నది. భావవాదులు అవకాశవాదులై భారత సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తున్న తరుణంలో వేద సంస్కృతికి వ్యతిరేఖంగా ఎగసిపడిన దార్శనిక తరంగమే చార్వాకం.ఇంకా ఆచార్య చండాలవారు ఇలా చెప్పారు. వారి వాదనలు, వారి గ్రంథాలు తెలివి హీనమైన అద్వాన్నమైన ఆలోచనలతో గజిబిజి ఊహలతో నింపి వేశారు. తప్పుడు భావాల పరంపరలు, అజ్ఞానం మూఢ నమ్మకాలు ఈ దేశాన్ని తరతరాల నుండి నిస్సారం చేశాయి. అస్పృశ్యుల విషయానికి వస్తే, న్యూనత, హీనత, దారిద్ర్యం, అజ్ఞానాంధ కారాలలోనికి ఇంకా ఇంకా నెట్టి వేయబడుతున్న ఆది భారతీయుల చరిత్ర ఇది శంకరా అన్నారు ఆచార్య చండాల. ఇంతగొప్ప విన్న చరిత్ర శంకరుడు ఆశ్చర్యపోయి శక్తి నాగ ఆచార్య చండాల వారికి నమస్కరించాడు.

## 5.0. పరిశోధన గ్రంథాలు :

1. ఆచార్య చండాల - బొనిగల రామారావు.
2. ఆదిశంకరాచార్య వ్యక్తిత్వం-తత్త్వం - రావిపూడి వెంకటాద్రి.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# “గుర్రం జాషువా గబ్బిలం - అంబేద్కరిజం”



- డా॥. గౌరారపు శ్రీనివాస్
తెలుగు శాఖాధిపతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

## 1. పరిచయం :

తెలుగు సాహితీవనంలో పూసిన కవితాసుమం, జన హృదయాలను కదిలించిన కావ్య మందారం ‘గబ్బిలం’ రచించి సమాజపు మూఢాచారాలపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన కవితా చైతన్యదీప్తి నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా. సమకాలీన కవిత్వాన్ని సామాజిక ప్రయోజనాన్ని ఆశించి నూతన ఒరవడితో రచనలు చేసిన సాహిత్య సృష్టికర్త జాషువా.

జాషువా రచనలలో ‘గబ్బిలం’ ప్రత్యేకమైనది. పేదరికం, అంటరానితరం, దళితులకు దేవాలయాలలో ప్రవేశం లేకపోవడం వంటి సామాజిక అసమానతలను దేవుడికి విన్నవించుకోవడం కోసం ‘గబ్బిలాన్ని’ కథా నాయకుడిగా చేసి రచించిన కావ్యం. జాషువా గబ్బిలం - 1లో తీసుకున్న కథా వస్తువు భిన్నమైనది. గాంధీ భావజాల ప్రభావం జాషువా మీద వుంది. కాని తరువాత కాలంలో అది పూర్తిగా మారింది. హరిజన ఉద్యమ స్ఫూర్తి వల్ల హరిజనులకు న్యాయం జరుగలేదని భావించాడు జాషువా. అప్పుడే ఆయన అంబేద్కర్ ప్రభావానికి లోనై గబ్బిలం - 2 రచించాడు. ఆ తరువాత ఎన్నో గొప్ప రచనలు జాషువా కలం నుండి జాలువారాయి.

## 2. జాషువా - గబ్బిలం - అంబేద్కరిజం :

జాషువా రచనలలో గబ్బిలం ప్రత్యేకమైనది. గబ్బిలం - 1 మొదటి సంపుటం ఒక దళితుడిని కథా నాయకుడిగా నిలిపింది. ఆనాటి సామాజిక స్థితులను చిత్రీకరించింది. కాని స్వాతంత్ర్య సమరం తరువాత వచ్చిన మార్పులు దళితుల పట్ల సానుకూలత చూపలేదని భావించిన జాషువా తన ఆలోచనా దృక్పథాన్ని మార్చుకున్నాడు. కుల వివక్ష, సంఘ బహిష్కరణ, అణచివేతలను చూసిన జాషువా దానికోసం పోరాటం చేసిన అంబేద్కర్ సిద్ధాంతాల వైపు మొగ్గు చూపాడు.

ఆ ప్రభావంతోనే గబ్బిలం - 2 రచించి అంటరానితనం, కులవివక్ష మీద బలమైన గట్టి చెంపదెబ్బ కొట్టాడు జాషువా. నా జీవితంలో నాకు ఇద్దరు గురువులున్నారు. మొదటిది పేదరికం, రెండవది కుల వివక్ష. ఇవే నాకు సహనాన్ని తిరుగుబాటును నేర్పింది అంటారు జాషువా. ఈ భావజాలాన్ని అంబేద్కర్‌లో చూసి ప్రేరేపితుడైనాడు

జాషువా. అందుకే 'గబ్బిలం-2'లో

"కలడంబేత్కరు నా సహోదరుడు మాకై యష్టకష్టాలకుం
బలియై, సీమకుపోయిక్రమ్మిరిన విద్వాంసుడు వైశ్రాయి మే
ల్కొల వందుంగల దొడ్డ వాడతడు నీకున్ స్వాగతంబిచ్చి పూ
వుల పూజల్ పొనరించెనేయతని మెప్పుల్ నీ జయారంభముల్"

అంబేద్కరిజం జాషువా పై ఎంతగా ప్రభావితం చూపిందో ఈ పద్యం చూపుతుంది.

అంబేద్కర్ నా సోదరుడు. మా జాతి కోసం అనేక కష్టాలు పడి వాటికి బలైపోయాడు. అనేక దేశాలు తిరిగి విద్యావంతుడై మా జాతిని ఉద్ధరించిన మీకు స్వాగతం పలుకుతున్నామని, పూలు పోసి పూజలు చేశామని, మీకు జయం కలుగుతుందని కొనియాడారు. జాషువా మీద అంబేద్కరిజం ప్రభావమిది.

అంబేద్కర్ ఉద్యమాలు, పోరాటాలు ప్రధానంగా దళితుల దయనీయ స్థితిని మార్చడానికి ఎంతో దోహదం చేశాయని గ్రహించినవాడు జాషువా.

సమాజంలో నన్ను వేరపరచని వ్యక్తిలా చూడాలని, అన్ని కులాల వాళ్ళతో సమానంగా చూడాలనీ, తాను సమాజంలో భాగమని, తనను అంటరానివాడిగా చూడకూడదని, దేశ చరిత్రలో, సమాజ చరిత్రలో తనను వేరేగా చూడకుండా కలుపుకోవాలనే బలమైన సమైక్యతా కాంక్ష కలిగినవాడు జాషువా. ఇంతటి ఆలోచనా, ఆవేదన, ఆక్రందన జాషువాలో కలిగించిన వాడు అంబేద్కర్.

### 3. గాంధీ - అంబేద్కర్ :

గాంధీ మీద ప్రత్యేకమైన అభిమానం జాషువాది. దానికి కారణం గాంధీ నడిపిన హరిజన ఉద్యమం, స్వరాజ్య ఉద్యమం. గాంధీ నాయకత్వం మీద ఉన్న గౌరవం. అయితే గాంధీ విధానాలలో దళితుల అస్థిత్వం రాను రాను తగ్గిపోవడం జాషువా గ్రహించలేకపోలేదు. గాంధీ మీద జాషువాకున్న అభిప్రాయం ఎంతో గొప్పది. ఆయనను భరతమాత ముద్దుబిడ్డగా గౌరవించి తన పద్యాలతో అభిషేకించాడు.

"నీ గర్భంబున గాంధీ పుట్టినపుడే నీ కష్టముల్ చుట్టలై
యేగినె, గుండ్రని బల్లె లేణు బడిపోయన్ సీమ దేశాన గా
కే గోసాయి పిసాళిన వ్వీటుల మోహింపిచె ముల్లోకమున్?
సాగింప గల వింక శాంతియుత సంసారంబు హిందురమా!"

అంటూ గాంధీ నాయకత్వాన భరతమాత కష్టాలన్నీ తీరిపోని శాంతియుతమైన హిందూదేశం ఏర్పడుతుందని దానిని సాధించగల సామర్ధ్యం గాంధీజికి ఉందని జాషువా వేనోళ్ళ కీర్తించాడు. తన జాతికి తన దేశానికి మంచి జరుగుతుందని ఆశించాడు. కాని తరువాత కాలంలో గాంధీ తీసుకున్న అనేక నిర్ణయాలు జాషువాను బాధించాయి.

1. జాషువా (సర్వలభ్య రచనల సంకలనం) - గబ్బిలం - పు.స. 884.

గాంధేయ వాదాన్ని నమ్మటం తన్ను మాలిన ధర్మమని తెలుసుకుని తన దృక్పథాన్ని అంబేద్కరిజం వైపు మళ్ళించాడు జాషువా.

జాషువాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన 'గబ్బిలం', కథ వల్ల, కథనం, శిల్పం వల్ల కాకుండా అందులోని పదునైన భావజాలం వల్ల సాహిత్య చరిత్రలో స్థానం సంపాదించుకుంది. దానికి కారణమైనది అంబేద్కర్ భావజాలం. పేదరికం, కులం, మతం, వర్ణవివక్ష, అంటరానితనం వంటి అసమానతలతో తల్లడిల్లిపోతున్న సమాజాన్ని చైతన్యపరచిన

అంబేడ్కర్ దృక్పథాలు గబ్బిలం - 2 రచించడానికి భూమిక వహించింది. అంతగా జాషువా సాహిత్యం మీద అంబేడ్కర్ ప్రభావం ఉంది. దాని వల్ల తెలుగు సాహిత్యంలో పెనుమార్పులు, విధానాలు, కొత్త పోకడలు, ప్రక్రియలు వచ్చి జాషువా మరోతరం సాహిత్యానికి వారధిగా నిలిచాడు.

జాషువా గబ్బిలం ద్వారా అంబేడ్కరిజాన్ని ప్రజలలోనికి తీసుకురావడం వల్ల సాహిత్య దృష్టి కోణం మారంది. సామాన్యులు-కవిత్వం రాయడం మొదలుపెట్టారు. దళితవాద, బహుజనవాద ఉద్యమాల వల్ల చైతన్యంతో, కష్టాలని కవిత్వంగా రచించారు. 'గబ్బిలం' కథానాయకుడు కడగొట్టు కులానికి, అతి పేదవర్గానికి చెందిన అరుంధతి సుతుడు. తన శ్రమ ఫలితం దోపిడికి గుర్రై తనకు తిండి లేకుండా చేసిందని ఆక్రోశించాడు. ఆర్థిక దోపిడి దళితుల లేమితనానికి నిదర్శనం. ఈ భావజాలం జాషువా గబ్బిలంపై పడడానికి అంబేడ్కరిజం కారణం.

## 4. హరిజనవాదం - దళితవాదం :

గాంధీజి ప్రయోగించిన హరిజనులనే ముద్ర వేసుకుని వేల సంవత్సరాలుగా దాస్యంలో మ్రగ్గి వెలివేయబడిన బాధల నుండి పుట్టినదే దళితవాదం. సాంఘిక దోపిడీకి, అణచివేతకు గుర్రై, అస్పృశ్యులుగా చీత్కరించబడినవారు. నీచ వృత్తులు చేస్తూ తమ శారీరక శ్రమతో జీవిస్తున్న వారు దళితులు.

దళితుల సంవేదనలను, ఆర్తిని, ఆవేశాన్ని, నిరాశ, నిట్టూర్పులను, ఆగ్రహాలను ప్రతిబింబించినది దళిత సాహిత్యం. సాహిత్య మూలాలను వెతకి, భారతీయ ఇతిహాసాలను త్రవ్వి, వైదిక సాహిత్యాలను మదించి, చరిత్రను, విశ్లేషించి అణగారిపోయిన దళిత జాతి విముక్తి కోసం పుట్టి దళితవాదానికి ఊపరిపోసి నవ చైతన్యానికి దారులు వేసింది దళితవాద కవిత్వం.

హరిజనాభ్యుదయ కవిత్వంగా వెలువడిన తొలి దశ నాళ్ళ నుండి నేటి వరకు సాగుతున్న ఈ వర్గ పీడిత కవిత్వ ఉద్యమాలకు ఊపిరిపోసింది అంబేడ్కరిజం. ఆ పునాదుల మీదనే జాషువా లాంటి దళిత కవుల తెలుగు సాహిత్యానికి నూతన భాష్యం చెప్పారు.

మౌఖిక సాహిత్య సాంప్రదాయంలోనూ, శ్రామిక జీవన సాహిత్యంలోనూ దాగి వున్న దళిత వాస్తవికతను, దళితుల దృష్టికోణం నుండి చూసి గొప్ప కావ్యాలను ఆవిష్కరించిన వాడు జాషువా గబ్బిలం, ముంతాజ్‌మహల్, పిరదౌసి, అనాథ, స్మశానవాటి ముసాఫిరులు, తెరచాటు వంటి కావ్యాలు తెలుగు సాహిత్యంలో గొప్ప మైలురాళ్ళు.

ఈ కావ్యాలలోని ఇతివృత్తాలు నిజజీవిత పీడిత ప్రజల ఆర్తనాదాలతో నిండి వుంటాయి.

జాషువా కోరుకున్నది అస్తిత్వ భారతీయత, ఆంధ్రత్వం. అందువల్లనే జాషువా మొదట గాంధీ నడిపిన స్వరాజ్య ఉద్యమాన్ని అభినందించారు. అనుసరించారు. అలాగని ఆయన తన దళిత అస్తిత్వాన్ని విస్మరించలేదు. అంబేడ్కర్ భావజాలం తన మీద తన రచనల మీద ఎంతో ప్రభావం చూపింది అంటారు జాషువా.

చక్కని కవితకు తక్కువ ఎక్కువలు కులము నిర్ణయించినచో ధర్మం ఎక్కడ వుంటుందని ప్రశ్నించాడు. సమధర్మం పాటించని సమాజంలో స్వాతంత్ర్యం ఎలా సాధ్యం ఎవరి వల్ల సాధ్యపడుతుందని ప్రశ్నించాను. అంబేడ్కర్ ఆలోచనలు విస్తరించినప్పుడు, గాంధేయ దృక్పథాన్ని విస్మరించి సాగిన జాషువా రచనలు తెలుగు సాహిత్యంలో గొప్ప ప్రభావాన్ని చాటాయి.

జాషువా గబ్బిలంలో అంబేడ్కర్ భావజాలం ఎంత బలంగా పండిందో ఈ పద్యాలు నిరూపించాయి.

- అంటరాని తనంబువంటి భారతజాతి భువన సభ్యత గోలుపోయెననుచు - జాషువా, గబ్బిలం-2, పు.స. 877.
- భగ్నమైపోయనో పుట్టిరానిచోట బుట్టుకతన - జాషువా, గబ్బిలం, పు.స. 880.

- బాపూజీకి దీటైన శ్రీ వల్లభాయి పటేలు దర్శనము సంప్రాప్తించెనే నీకు - జాషువా, గబ్బిలం, పు.స. 883.
- పిడికెండన్నము వెట్టలే దేవుడు - జాషువా, గబ్బిలం, పు.స. 886.
- కలదమ్మా ప్రణమంటరాని తన మాకర్ణింపుమి - జాషువా, గబ్బిలం, పు.స. 894.

ఇటువంటి పద్యాలు గబ్బిలంలో ఎన్నో మనలను ఆలోచింపజేస్తాయి.

తన సాహిత్య రచనలను కొత్త పుంతలు త్రొక్కించి కొత్త ఆలోచనలను రేకెత్తించి నవ శకానికి నవ కవిత్వానికి కొత్త బాటలు వేసిన జాషువా కవిత్వపు పుటలలో తప్పకుండా అంబేడ్కరిజమనే సంతకం ఉంటుంది.

**ఉపసంహారం :**

'గుర్రం జాషువా గబ్బిలం అంబేడ్కరిజం' అనే ఈ వ్యాసం గబ్బిలం మీద అంబేడ్కర్ భావజాలం సిద్ధాంతాల ప్రభావం కనిపిస్తుంది. గాంధీ సిద్ధాంతాల నుండి జాషువా తనను మార్చుకుని అంబేడ్కర్ వైపు మళ్ళిన తీరు కనిపిస్తుంది. అంబేడ్కర్ గబ్బిలంలో అంబేడ్కర్ కథానాయకుడుగా కనిపిస్తాడు. సామాన్య ప్రజానీకం అశుభంగా భావించే గబ్బిలాన్ని దళిత జనుల తరపున పోరాట యోధుడిగా చూపటంలో అంబేడ్కర్ మనకు కనిపిస్తాడు.

జాషువా గబ్బిలంలోని ప్రతి పద్యం దళితవాదానికి, దళితవాద సాహిత్యానికి దారులు వేసి గొప్ప దళిత చైతన్య స్ఫూర్తిని నింపింది. ఇదే అంబేడ్కర్ కోరుకున్న సమాజం. దాని కోసం జాషువా తన కవిత్వాన్ని ఆయుధంగా వాడుకుని సమసమాజ నిర్మాణం కోసం తెలుగు సాహిత్యం ద్వారా గొప్ప కృషి చేశారు. నవయుగ కవి చక్రవర్తిగా తెలుగు సాహిత్యంలో తన ముద్ర వేసిన మహాకవి జాషువా కవిత్వంలో అంబేడ్కరిజం ఎప్పుడు సూత్రప్రాయంగా తప్పక కనిపిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**


1. జాషువా - సర్వలభ్య రచనల సంకలనం.
2. జాషువా గారి గబ్బిలం - అద్దేపల్లి రామమోహనరావు.
3. జాషువా కవిత్వంలో దళిత సమస్య - కాత్యాయనీ విద్మహే.
4. మళ్ళా జాషువా గురించి వాల్తేరు నారాయణరావు.
5. గబ్బిలం - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
6. తెలుగు సాహిత్యంలో అంబేడ్కరు శకం - కత్తి పద్మారావు.
7. సాహిత్యంలో అంబేడ్కర్ తత్వీకత - కొలిమి.
8. దళిత సాహిత్య వాదం - జాషువా - ప్రజాశక్తి బుక్ హౌస్.
9. 'గబ్బిలం' ఒక దళిత ఇతిహాసం - ఇండియన్ కల్చరల్ ఫోరమ్.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# అంటరాని వసంతం - పాత్రల చిత్రణ



- డా॥. బి. శ్రీనివాసరావు
తెలుగు లెక్చరర్, ప్రభుత్వ కళాశాల, ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా.

## 1.0 ఉపోద్ఘాతం :

"కథావస్తువును భరించేవారు, కథను నడిపించేవారు పాత్రలు" అని వల్లంపాటి వారి వ్యాఖ్యానం. కథలేని నవలలు, కథా వస్తువులేని నవలలుండవచ్చు కాని, పాత్రలు లేని నవలలుండవు. ఇ.ఎమ్.ఫారస్టర్ పాత్రల్ని "ప్లాట్ కారెక్టర్స్" "రౌండ్ కారెక్టర్స్" అని రెండు రకాలుగా చెబుతాడు. మానసిక శాస్త్రవేత్తలు పాత్రల్ని 'టైప్స్' 'ఇండి విజువల్స్' అని విభజించారు. మన ప్రాచీన అలంకారికులు శృంగారాన్ని ఆధారంగా చేసుకొని ఎనిమిది రకాల కథానాయకులను పేర్కొన్నారు. ముందుగా 'ప్లాట్ కారెక్టర్స్' 'రౌండ్ కారక్టర్స్'ను గురించి తెలుసుకోవాలి. 'అంటరాని వసంతం'లో ఏడెనిమిది తరాల కథ ఉంది. తరాలననుసరించి కాలమాన పరిస్థితుల ప్రభావంతో ఆయాపాత్రలను అధ్యయనం చేయాలి. ఈ నేపథ్యంలో ఫారస్టర్ చేసిన వర్గీకరణను చూడాలి. వీటిని తెలుగులో 'క్లిష్టత లేని పాత్రలు' 'క్లిష్టత ఉన్న పాత్రలు'గా చెబుతారు. ఒకే ఒక భావాన్నో, గుణాన్నో ఆధారం చేసుకొని రూపొందించబడ్డ పాత్రలు క్లిష్టత లేని పాత్రలు. (ప్లాట్ కారెక్టర్స్) ఇటువంటి పాత్రలు పాఠకులకు పరిచయం అయినప్పటి నుంచి చివరి వరకు ఒకే పద్ధతిలో కొనసాగుతాయి. ఒకే మనస్తత్వంను కలిగి ఉంటాయి.

## 2.0 కీలకాంశాలు :

నవల, కథా వస్తువు, అలంకారికులు, కథానాయకులు, తరాలు, పాఠకులు,

## 3.0 నవల పాత్రల చిత్రణ :

రూతు- రూబేను వంటివి ఈ కోవకు చెందుతాయనవచ్చును. నవలా ప్రారంభంలో రూతును రచయిత పాఠకులకు పరిచయం చేస్తారు. రూతు రోజూ ఒంటరిగా కూర్చుంటుంది. రూబేను మరణించాక ఒంటరిగా కూర్చోవటం చాలా ఏళ్ళుగా చేస్తుందని ఆమె పరిచయమవుతుంది. చివరి వరకుయ కథ ఆమె జ్ఞాపకాల పరంపరగానే మిగిలిన పాత్రలను ముందుకు తెస్తుంది. ఇహ రూబే పాత్ర పరిచయంగా అతను 'కామధేనువు కథ'ను చెబుతాడు. కథలో దేవతల శాపం, ఎగిరిపడ్డ మాంసం ముక్కలో ఎక్కడుంది మన పుట్టుక అని అడగడంలో అతను నవ్వినా అందులో అంటరాని

వాడి ఆక్రందన ఉందనే విషయం రూతుకు చాలా కాలం తరువాత తెలిసింది. ఆ జ్ఞాపకం గతం కాదంటుందామె. అదో అంటరాని వసంతమని ఆమె భావన. ఈ నవలలో రామానుజం, సిసిబ్బడు, ఎర్రెంకడు, మరో ఎల్లన్న, శశిరేఖ, సుభద్ర, భూదేవి, లింగాలు పెద్ద కరణం, చిన్న కరణం, అచ్చిరెడ్డి వంటి పాత్రలు ఇదే తరహాలో సాగే పాత్రలనవచ్చు. అవన్ని సంఘటనలు, సన్నివేశాలను ఇతర పాత్రలు లేదా ముఖ్యపాత్రలు ప్రభావంతో ముందుకు నెడతాయిఇ. రామానుజం, ఇమ్మానుయేలు వంటి పాత్రలు ఇందుకు భిన్నమైనవి. అవి క్లిష్టత ఉన్న పాత్రలుగా చెప్పుకోవాలి. వాటికంటూ ఓ చరిత్ర ఉంది. ఒక ఆశయం, దని కోసం పోరాటం చేయగల కార్యాచరణ ఉంది. పరిస్థితులకనుగుణంగా సాగవు. వాటిని తమకనుగుణంగా మార్చుకొనే సదాశయం కనిపిస్తుంది.

క్లిష్టత ఉన్న పాత్రలు అన్ని గుణాలలోను క్లిష్టతలేని ప్తాలకు విభిన్నమైనవి. వాటిలో భిన్న వ్యక్తిత్వాలుంటాయి. అంత: సంఘర్షణ ఉంటుంది. పరిస్థితుల ప్రభావం చేత మార్పు చెందుతాయి. ఆ మార్పు ఆశ్చర్యపరుస్తుంది. కాని క్రమేణ 'మార్పు'కు కారణాలు ఆధారమని చదువరులు గ్రహిస్తారు. సహజమైన పాత్రలకు క్లిష్టత సహజం. పరిస్థితులను గమనిస్తూ, అర్థం చేసుకొంటూ, తన్నుతాను మార్చుకుంటూ ముందుకు సాగటం ఇటువంటి పాత్రలు చేస్తాయి. 'అంటరాని వసంతం'లో ప్రధానమైన పాత్ర ఎల్లన్న. అతని పోరాటం నవలంతటా పరుచుకొని ఉంటుంది. ఈ పాత్రలో వచ్చే క్రమానుగతమైన మార్పులు మొత్తం దళిత సాహిత్యంలో మార్పులకు ఆహ్వానంగా వర్ణిస్తారు విమర్శకులు. ఎల్లన్న పాట ఎల్లడు, ఆట ఎల్లడుగా పేరు సంపాదించుకున్నాడు. కాని.. అతని బాల్యంలో ఎర్రగొల్లలు రేత వివక్షతకు గురై తరిమి వేయబడ్డాడు. అతడడి ప్రయాణ మజిలి పక్కల దిన్నె. ఉరుముల నృత్యం చేసే నాగన్న అతనిని చేరదీసాడు.

నాగన్న ఎర్రన్నలోని కళాకారుడిని గుర్తించాడు. ఒక సమాజంగా దళితులకు వారి స్వంత సంస్కృతి, మతం, భాష మరియు జీవన శైలి ఉన్నాయి. కళారూపం అనేది రెండు వైపుల పదునున్న కత్తిని నాగన్న, ఎర్రన్నలకు తెలుసు. ఒకవైపు వినోదాన్ని అందిస్తూనే, రెండోవైపు దళితుల మనస్సును నొక్కి చెబుతుంది. కనుకనే ఎర్రన్నకు సుభద్రతో వివాహం జరిగిన ఊరూరా తిరుగుతూ ప్రదర్శనలిచ్చేవాడు. శివయ్య పుట్టినప్పుడు కూడా గ్రామంలో ప్రదర్శన ఇచ్చేడు. ఇల్లన్నతోపాటుగా అతనికి తెలిసిన సంగీతం, సాహిత్యాలు కూడా నవలలో పాత్రలుగానే రచయిత చిత్రించారు. అత్త భూదేవి అతనికి ఆటపాటలను చూపించేది. ఆసువుగా గేయాలల్లేవాడు. చిన్నతనంలో తోలుబొమ్మ ప్రదర్శనలును చూసి అత్త భూదేవి మీద పదలల్లేడు. రచనలో త్యాగయ్య, క్షేత్రయ్య వంటి పదాలను పరిచయం చేసారు రచయిత ఎల్లన్న నేపథ్యంలో నుంచి. ఎల్లన్న దళిత సాహిత్యాన్ని మౌఖిక సంప్రదాయంతో ప్రారంభించిన కళాకారుడు.

దళిత సాహిత్యానికి చెందిన ప్రారంభ ప్రవక్తలు సబాల్టర్న్ సమాజం యొక్క చైతన్యాన్ని తిరిగి మేల్కొల్పడానికి పనిచేసారు. వారి సాహిత్యం తిరుగుబాటు సాహిత్యం మరియు దళిత సమాజ స్ఫూర్తి 'పెద్దమాలలు' వచ్చారా, పెద్ద మాదిగలు వచ్చారా అని తన ప్రదర్శనలలో పెద్దకరణం, చిన్నకరణం, అచ్చిరెడ్డి వంటివారు వస్తేనే ప్రదర్శన ప్రారంభం కావటం అతను అనుకరించేవాడు. అలా పిలిచే వరకు పెద్ద మాదిగ, పెద్దమాల రాకూడదని ముందుగానే చెప్పేవాడు. ఎల్లన్న ఆట, పాటలు క్రమంగా దళిత సమాజంలో (వెన్నెలదిన్నె వాడలో) ఓ క్రమానుగతి ఎదుర్కొన్నాడనేది వేరే విషయం. అతను నిరాశ చెందని గొప్ప కళాకారుడు కనుకనే తన కళను కోల్పోయే పరిస్థితి వచ్చినప్పుడు పక్కల దిన్నెను చేరాడు. అక్కడ గంగాజాతర, ఉరుముల నృత్యం ఆ సాహిత్యంలను ఆశ్రయించి ఎదిగాడు. రూతు మాటలలో (జ్ఞాపకాలలో) ఇవన్ని రచయిత రచనలో తెలుపుతారు. ఆనాటి గ్రామాల్లో కరణాల దాష్టికాలుకు ఉదాహరణ పెద్దకరణం చేసిన (?) హత్యలు. పంతులు, కరణం కూతుర్ల చావులు గురించి 'మంగలి రాములు ఊళ్ళో వారిఇకి చెబుతాడు. కాని.. కొద్ది రోజులకే అతను కూడా ఎవరికి చెప్పకుండా ఊరువదలిపోయాడు. ఇవన్ని

ఎన్నెలదిన్నెలో అందరికి తెలుసు.. కాని.. కరణంకున్న ఆస్తి, అధికారం ముందు ఎవరూ నోరు విప్పరు. మాదిగలును మాలలు కొట్టడానికి కరణం ఆ కులాన్ని పొగిడేవాడు.

ఎన్నెదిన్ని, మాలపల్లి, మాదిగ పల్లి ఎప్పుడూ ప్రమాదం అంచునే కాపురమున్నాయి. అటు నైసర్గికంగా, ఇటు సిద్ధాంతాలపరంగాను. సుబ్బయ్య తాత, ముత్తయ్య వంటి పాత్రలు ఎల్లన్న పాత్రకు సమాయకారిగా కథనాన్ని ముందుకు నడుపుతాయి. నాగన్న ఎల్లన్న జీవితానికి ఆలంబనగా నిలిచిన పాత్ర. అతడి భార్య రాములు. కాని కాలం దుర్మార్గమైనది. నాగన్న, కడుపులో బిడ్డ సహ రాములమ్మ పాత్రలు ముగిసిపోయాయి. ఎల్లన ఎర్రగొల్లల ధాటికి పారిపోయిన నాటి నుండి అత్త భూదేవి పాత్రలోని రౌద్రాన్ని ఎన్నెలదిన్నె చూసింది. లింగాలు పాత్ర కూడా భూదేవికి తోడుగా నిలిచింది. పిట్టోడు, ఎంక నర్సు పాత్రలు లింగాలు, భూదేవిల ఆవేశాన్ని జనాలకు పరిచయం చేసారు. ఎల్లన్న తరువాత శివయ్య పాత్రలో ఊరుకోసం ఆలోచించడం ఉంది. కాని కరువు వాటిని ఊరు నుంచి వెళ్ళిపోయేలా చేసింది. పని దొరికే చోటుకు శశిరేఖతో బయలుదేరాడు. అక్కడ వివక్షత ఎదులరయింది. తిండిలేక చావుకు దగ్గరగా వెళ్ళిన సమయంలో 'మార్ఫిన్' వారిని చేరదీసాడు. పని కల్పించాడు. శిలువను శివయ్య మెడలో వేసి 'సియోను'గా మార్చాడు.

ఆ రోజును మార్ఫిన్ దగ్గరనే వారిరువురు ఉండిపోయారు. తరువాత కథను రామానుజం, ఇమ్మానుయేలు, జెస్సీలు ముందుకు తీసుకు వెళ్ళాయి. రామానుజం గ్రామంలో టీచర్ కాని చైతన్యం కలిగించే దిశగా వారిని ప్రోత్సహించేవాడు. అతని చాలా విషయాలు తెలుసు. చాలామంద ఇకథలు తెలుసు. ఇమ్మానుయేలు రూబేను కొడుకు. నక్సలైట్‌గా మారేడు. జైలు పాలయ్యేడు. అతని రక్తంలో ఎల్లన్న, నాగన్న, శివయ్యల రక్తముంది. అన్యాయమైపోతున్న తనవారి ఆక్రందన ఉంది. పాస్టర్ కొడుకు అరెస్టు కావడమా? అని అటువంటి కొడుకుని కన్నతండ్రిగా గర్విస్తున్న'నని చెప్పిన తండ్రి పాత్రగా సియోను నిలబడుతుంది.

## 4.0 ముగింపు :

'అంటరాని వసంతం'లో' పాత్రలు చిత్రీకరణ నిజజీవిత వ్యక్తిత్వాలనే ఎంచుకొని రచయిత చేసారు. కళ్యాణరావు గారికి పరిచయమైన వాతావరణంలోంచే పాత్రల్ని సృష్టించుకోవడం చేత సజీవమైన పాత్రలు తిరుగాడిన అనుభూతి కలుగుతుంది. పాత్ర చిత్రీకరణలో వ్యక్తిత్వ వ్యక్తీకరణలు కొన్నిచోట్ల గొప్పగా కనిపిస్తాయి.

## 5.0 ఆధార గ్రంథాలు :

1. అంటరాని వసంతం - జి. కల్యాణరావు -విప్లవ రచయితల సంఘము
2. సాహితీ సుధ - డా. గుమ్మలూరి శ్రీనివాసమూర్తి - బండ్ల పబ్లికేషన్
3. నవల శిల్పం - డా. వల్లంపాటి వెంకట సుబ్బయ్య - విశాలాంధ్ర

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# దళితవాడ అజెండా... గుడిసెలు కాలిపోతున్నై



– భమిడిపాటి గౌరీ శంకర్, తెలుగు ఉపన్యాసకులు

గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్.

"మనుషులందరూ ఒక్కటే... కాకపోతే కొన్ని వర్ణాల వారు కొంచెం ఎక్కువ... కొన్ని వర్ణాల వారు కొంచెం తక్కువ... అయినా మనుషలంతా ఒక్కటే"నని ఐదు దశాబ్దాల క్రితమే ముళ్ళపూడి వారు జోకేరు.... సీరియస్ గానే... నిజమే... వర్ణ వ్యవస్థ ఏర్పాటు వెనుక హిందూధర్మం ఎన్నో రకాలైన శాస్త్ర ధర్మాలను వివరించింది. 'మనిషిని మనిషి దూరంగా ఉంచడం' ఏ ధర్మమో బహుశా వివరించలేదు. వర్ణాలు ఎలా ఏర్పడ్డాయి అనే దానికి కూదా శాస్త్ర చర్చలతో సాక్ష్యాలు చూసినవారున్నారు. అంటరానితనం నేటికి కూడా నేరమే కానీ... ఆ నేరం ఓ సామాజిక న్యాయంగా కొన'సాగుతుంటం గమనార్హం. సాహిత్యంలో దళితవాదం ఓ ఉద్యమంగా కొనసాగింది. త్రిపురనేని రామస్వామిచౌదరి, నార్ల వెంకటేశ్వరరావు, జాషువా, ఆ కోవలోనే డా॥. బోయి భీమన్న కూడా ఈ ధోరణిలో తన సాహిత్యాన్ని వెలువరించారు. కొలకలూరి ఇనాక్ వంటి వారు కొనసాగిస్తున్నారు. కొనసాగవలసిన అవసరం ఇంకా ఉందనటమే విషాదం, "భీమన్న గారు భిన్న దృక్పథాల కూడలి. అయినా ఆయన ప్రధాన దృక్పథం దళిత శంఖారావాన్ని పూరించడమే 'పాలేరుకు పుట్టిన నేను మామలకు (మాల, మాదిగలకు ఋషి వారసత్వం అందించాలని 'భీమన్న గారే చెప్పుకుంటున్నారంటారు' కె. ఆనందన్ గారు. 'నేను ఏ పల్లెనో జనించినను కానీ/విశ్వమెల్లను నాదిగా విసిరినాను' (పంచమస్వరం) అని భీమన్నగారంటారు. ఇక్కడ గమనించదగిన అంశమేమిటంటే భీమన్న గారు దళితపదం పట్ల అయిష్టతను ప్రదర్శించిన దాఖలాలు లేదు. చాలా రచనల్లో 'తాను మాలవాడినని' స్పష్టంగా ఆత్మాభిమానంతో చెప్పుకొన్నారు. దళితంటే ఎవరో కూడా ఆయన 'పంచమస్వరం'లో వివరిస్తూ.

మాలమాదిగపేట క్రమ్గుచున్నా
దీనులందరూ దళితులే దేశమందు
కలిమితో పైకివచ్చిన దళితులెల్ల
అగ్రగామెలె, దేశనాయకులె, దొరలెనంటారు.

'పద్మశ్రీ' డా॥. బోయి భీమన్న సామాజిక చైతన్యాన్ని ఆశించి రచనలు చేసిన సాహితీమూర్తి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఓ మారుమూల పల్లెలో పాలేరు ఇంట పుట్టి స్వయంకృషితో కేంద్ర సాహిత్య అకాడమీ, పద్మశ్రీ

పురస్కారలందుకున్నారు. అంటరానితనం, పేదరికం ఆయనకు అనుభవాలు, దురాచారాలను చూశాడు. చలించిపోయారు. తీవ్రంగా వాటిని నిరసించారు. అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన' పుస్తకాన్ని తెలుగులోనికి తర్జుమా చేశారు. డా॥. బోయి భీమన్న 1911 సెప్టెంబర్ 19న తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురులో జన్మించారు. 2005 డిసెంబర్ 16న తన 94వ యేట మరణించారు. పుల్లయ్య, నాగమ్మలు అతని తల్లిదండ్రులు వీరికి పంచపాండవులు వలె ఐదుగురు పిల్లలు వారి పేర్లు కూడా పాండవుల పేర్లే, భీమన్న గారు 1935లో బి.ఏ. పరీక్ష పాసై, 1937లో బి.యిడి పూర్తి చేశారు. వీరి 'గుడిసెలు కాలిపోతున్నాయి' ఈయనకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం (1945)కి లభించింది. 'పద్మశ్రీ' పురస్కారం (1973) అందుకున్నారు. ఆయనకు దాదాపుగా అన్నీ విశ్వవిద్యాలయాలు పురస్కారాలందించాయి. భీమన్న గారి రచనల్లో భిన్నత్వం కనిపిస్తుంది. కుల, మతాలకంటే మానవతే గొప్పదని నమ్మిన మానవతావాది.

భీమన్న గారి రచనలలో 'గుడిసెలు కాలిపోతున్నై' (1973) రచనను ప్రత్యేకంగా పేర్కొనాలి. ఈ కావ్యంలో ఏడాదికోసారి దళితుల గుడిసెలెందుకు కాలిపోతున్నాయో, మరలా కొత్త గుడిసెలు మాత్రమే ఎందుకు వస్తున్నాయో ఓ క్రొత్త ప్రశ్నాత్మక పంథాలో వివరిస్తారు. ఓట్ల కోసం వచ్చే వారిని నిలదీసే చైతన్యం దళితుల్లో కలగాలనే ఆశయం ఈ కావ్యంలో కనిపిస్తుంది. చీమలను శ్రామిక దళితులుగా, పాములను దోపిడీదారులకు ప్రతీకలుగా చిత్రిస్తారు. దళితుల మధ్య సమైక్యత అవసరమని ప్రబోధిస్తారు. కవితలు, నాటకాలు, వచన రచనలు అన్నింటిలోనూ దళితస్పృహ, చైతన్యం వంటివి విస్తారంగా చర్చిస్తారు. ఆయన రచనలో సంప్రదాయకత, ఆధునికత వడుగుపేకలా ఉంటాయి. ఆయన రచనాభివ్యక్తీ ప్రత్యేకం. గద్యమయినా, పద్యమయినా, వచనమైనా ఈ ధోరణి స్పష్టంగా దృశ్యమానమవుతుంది. ప్రతీకలు, నూతన వర్ణాలు, వినూత్న కవి సమయాలు, సరిక్రొత్త భావచిత్రాలు కనిపిస్తాయి. ఆచార్య మేడిపల్లి రవికుమార్ గారన్నట్లు 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో కవులందరూ' 'మిన్నులతో రాయు సువర్ణ సౌధాలనే' దర్శించారు. మట్టిపొరలతో మమేకమై ఉన్న పూరిగుడిసెలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటువంటి ప్రయత్నం ఆధునిక కవిత్వంలో కనిపిస్తుంది. అటువంటి వారిలో బోయి భీమన్నది స్థిరమైన స్థానం.

'గుడిసెలు కాలిపోతున్నై'లో గుడిసెలు కేవలం కావు. ఒకనొక భావానికి ప్రతీకలు. భీమన్న గారే 'గుడిసెలు కాలిపోతన్నై అంటే, అవి కాలిపోతే మాకేం అనుకోకండి. ఇప్పుడు కాలిపోతున్నట్టివి వట్టి గుడిసెలు కాదు. ఆ గుడిసెల్లోని అజ్ఞానము, అబలత్వమూ, చీకటి, మురికి కూడా కూలిపోతున్నై' అని అన్నారు. ఆ భావనతోనే కవి 'గుడిసెల్ని కాల్చేశారు...' గుడిసెలు కాలిపోవాల్సిందేనని హెచ్చరిక చేశారు. శీర్షికలో ఓ ప్రతీకాత్మకత కనిపిస్తుంది. బోయి భీమన్న గారు తన కవితా ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ 'ఆకాశంలో పద్యంగా ప్రవహించిన వాణ్ని/దూకి, గేయంలో పడ్డాను/అక్కడి నుండి గెంతిగద్యం మీద పడ్డాను' అన్నారు. ఎందుకిలా అనేది కూడా ఆయన వివరించారు. బోయి భీమన్న గారి 'గుడిసెలు కాలిపోతున్నై' రచనకు నేపథ్యం ప్రాచీన భారతదేశ వర్ణాశ్రమ ధర్మాలు గురించిన చర్చ కూడా అవసరమే. ఈ 'ధర్మమే' ఊరి చివర 'గుడిసెలకు' కారణమయింది. 'గుడిసెలలోని అజ్ఞానము' ఈ వర్ణాశ్రమ పుణ్యమే! అందుకే అంబేద్కర్ తన 'కుల నిర్మూలన' గ్రంథంలో 'కుల వ్యవస్థ నిర్మూలించనిదే భారత సమాజానికి ముక్తిలేదంటారు', 'గుడిసెలు కాలిపోతున్నై/ఎవరి గుడిసెలో పాపం/మాల మాదిగలవే అయి ఉంటాయి/గుడిసెలు ఎవరికుంటై? వర్ణాశ్రమ వ్యవస్థలోని ధర్మాన్ని, అధర్మ రహస్యాన్ని కూడా విప్పి చెబుతూ 'అదే మన ధర్మంలోని రహస్యం' అంటారు. రహస్యం తెలిస్తేనే 'ఛేదన' సాధ్యమవుతుంది. అసలు గుడిసెల్ని సృష్టించిందెవరు? 'భవనాలు' (దోపిడీకి ప్రతీకలు) ఈ రెంటి మధ్యనున్న పరస్పర సంబంధాన్ని 'సృష్టికర్తే మార్చాలి' అనే కవితా ఖండికలో 'పూరి గుడిసెల్ని సృష్టించింది మేడలైతే/మేడల్ని నిర్మించింది పూరిగుడిసెలే స్వార్థానికి అమాయకత్వం బలి/అమాయకత్వానికి స్వార్థం పులి' అనే వ్యాఖ్యానంలో ఎటువంటి వ్యవస్థను ఆశిస్తున్నారో స్పష్టం. సమాజంలో ఆటవిక న్యాయం అనాదిగా

ఉన్నదే. నేటికి ఉన్నది. మనుషుల మధ్య వర్ణాల విభజన ఉంది. తద్వారా ఓ 'పన్య వ్యవస్థ' ఏర్పడిందని భీమన్న గారంటూరు. పులులు - సింహాలు - నక్కలు - తోడేళ్ళు, గొర్రెల ఉన్న సమాజమిది. మనుషులచే జంతు ప్రతీకలుగా చెప్పుకుంటారు. కవి, 'గొర్రెవుకాకు' కవితలో మానవ సమాజం ఒక మహారణ్యంలా/ఉండాలంటాడు కేపిటలిస్టు/ సింహానికి బర్రె, తోడేలుకు గొర్రె డేగకు పావురం, గోవుకు గడ్డి/స్వేచ్ఛగా దొరకాలంటాడు అని హెచ్చరించటం వెనుక జాగ్రత్తలు కూడా ఉన్నాయి. కాని ఇది 'జూ' కాదు. అరణ్యం కాదు. ఇదో 'రేసుకోర్సు' అంటారు బోయి భీమన్న. కవితలకు 'వ్యంగ్యం' కొన్ని సందర్భాల్లో 'బలం', పతంజలి వంటి వారు బలంగానే ఈ విషయం చెప్పారు.

- బోయి భీమన్న గారు తన 'టుమ్రీ'లలో ఓ సామాజిక స్వభావాన్ని ఎంతో సరళంగా చెబుతారు. 'బలం కలవాడుపులి/తెలివిగలవాడు నక్క/ఈ ఇరువర్గాలకూ ఆహారంగా/బ్రతుకుతున్న మూర్ఖులు గొర్రెలు' ఇక్కడ మరో విషయాన్ని ఆయన బలంగానే చెప్పారు. సమాజంలో గొర్రెలు, పులులే ఉన్నాయి. బలం గల జాతి, బలహీనజాతి, దోపిడిదారు దోచుకోబడినవారు. నిజానికి ఇవే సమాజాన్ని నిర్దేశిస్తున్నాయి. తొంభై తొమ్మిది మంది శ్రమజీవుల 'శక్తి' ఇద్దరి పెట్టుబడిదారుల 'సంపద' కనుకనే బోయి భీమన్న గారు కూడా 'నాలుగు వర్ణాలన్నది హిందూయిజం/రెండు వర్ణాలన్నది కమ్యూనిజం/ఈ వర్ణ విభజన వర్ణ విభజనా కూడా/పులీ నక్క కలిసి చేసినట్టిదే ఇవే కదా గొర్రెలను తినేది. మరో ముగింపు వాక్యంగా 'నాడెంతో నేడూ ఇంతే/అదే పులి! అదే నక్క అవే గొర్రెలు/ఎంతో విశాలమైన భావ ప్రకటన.

వర్తమానంలో 'రాజకీయం' వ్యక్తులను 'మనుషులుగా పరిగణిచటం లేదు. కేవలం ఓట్లుగానే చూస్తున్నది. మతం, కులం ఇవే పదవులకు మంత్రాలు, డబ్బు వెదజల్లి 'గొర్రెలను కొనటం సర్వసాధారణ ప్రక్రియ అయిపోయింది. మనిషి ప్రాణానికి, కష్టానికి విలువ లేదు. ఐదేళ్ళకొకసారి మాత్రమే అతడిని 'మనిషి'గా చూస్తారు. ఓటు రూపంలో/ నోటు పడేసి...! 'బానిసల జాబితా' అనే కవితలో 'ఓటు'తో 'మా ప్రాణాలు తోడేస్తున్నారు/మా గుడిసెలు తగలబెట్టేస్తున్నారు/బానిసలకుండే సుఖశాంతులు సైతం/మా పేద ఓటర్లకు లేవు మహాప్రభో చివరిగా - ఈ దేశంలో పేదలకు వోటుండటం/ప్రక్కలో పాముండటమేనంటాడు.

ఈ 'గుడిసెలు కాలిపోతున్నై'లో ఇటువంటి ఎన్నెన్నో విశేషాలు, శ్లేషాలు, చిత్రాలు, బోధలు కనిపిస్తాయి. శిల్పం, కవిత్వం వంటివి 'కవిత'ను ఎంతో ఆర్ధ్రత, ఆవేదనలతో చదవరులను కట్టిపడేస్తాయి. ఎంతో వస్తు వైవిధ్యం కనిపిస్తుంది. అజ్ఞానం, అవివేకం, పేదరికం వంటివి కాలిపోవలసినవి అయితే 'గుడిసెలు కాలిపోవలసిందే' 'తిరగబడవలసిందే'. హక్కులు కోసం కాదు... స్వతంత్ర్య జీవిక కోసం, వ్యక్తిత్వ అస్తిత్వాలు కోసం దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటననుసరించి ఇది 'వన సమాజం' కాదు 'జన సమాజం' ఇక్కడ వర్ణాలు కాదు... 'వ్యక్తులు'గా గుర్తింపు అవసరం. అణచబడిన వర్ణాలు ఆక్రోశం చరిత్ర పుటల్లో యుద్ధాలుగా మిగిలిపోతే జాతి జీవనానికి కొనసాగింపు ఉండదు. జాతీయ కవులను సహితం 'జాతి' కవులుగా ఎంపిక చేసుకొంటున్నారు కాని... వారి కవిత్వంలోని జాతీయవాదాన్ని మాత్రం అనుసరించరు, అమలుపరచరు. జాషువా తరువాత అంత బలంగానూ దళితులను గూర్చి కవిత్వ వెలియించిన కవి పద్మశ్రీ డా॥. బోయి భీమన్న గారు. 'ఓ అహంకార కులాగ్రేసర!' 'నా హక్కులేనో నాకిలా పారేయ్!' 'హే పీడిత పరికిజనమా!' 'ఇవిగో మీ హక్కులు!' 'అధికారంతో అనుభవించిండిక'

చివరగా...

"మైనారిటీ మతంలో కులాలుండే
ఆధునిక కులం మరో కులాన్ని
అణగద్రొక్కాలని చూస్తే

ఆ అణచివేతకు గురయ్యే
కులం వైపు నేను నిలబడతాను"

అన్న పెరియార్ ఇ.వి. రామస్వామి గారి వ్యాఖ్యానాన్ని తన సాహిత్యం ద్వారా మరోసారి సమాజానికి ప్రతీకాత్మకంగా కవిత్వీకరించిన కవి పద్మశ్రీ డా॥. బోయి భీమన్న.

**ఆధార గ్రంథాలు :**

1. గుడిసెలు కాలిపోతున్నై - డా॥. బోయి భీమన్న.
2. బోయి భీమన్న రచనలు - దళిత దృక్పథం - వ్యాస సంకలనం.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# అంటరాని వసంతం - వస్తువు - విశ్లేషణ



- డా॥. దొర్లపూడి శివరామకృష్ణ

తెలుగు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ కళాశాల, పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా.

పూర్తిగా చదివిన తరువాత "ఈ రచన ఏం చెబుతోంది?" అన్న ప్రశ్న వేసుకుంటే వచ్చే సమాధానమే 'కథా వస్తువు'. పాఠకుడితో తరువాత ఏం జరుగుతుందనే కుతూహలంను కలిగిస్తే, కథా వస్తువు 'అలా ఎందుకు జరిగిందో' వివరించే ప్రయత్నం చేస్తుంది. కథ లేకుండా వస్తువు ఉండే అవకాశం లేదు. నవలలోని కథకు, నవల బయట ఉన్న వాస్తవిక జీవితానికి ఉన్న సంబంధమే 'వస్తువు'. కథకు, వాస్తవిక జీవితానికి ఎటువంటి సంబంధము కనిపించ నప్పుడు, ఆ 'నవల' లేదని చెప్పవచ్చు. 'వస్తువు' సంఘటనల మధ్య ఉన్న కార్యాచరణ సంబంధంలో, పాత్రల్లో, నేపథ్యంలో లేదా వీటన్నింటిలో వ్యక్తం కావచ్చు. పాశ్చాత్య విమర్శకులు కథ, వస్తువుల మధ్య 'ప్లాట్' అనే అంశాన్ని కూడా చర్చిస్తారు. కార్యకరణ సంబంధంలేని జీవితానికి స్ఫూర్తి ఉండదు. 'వస్తువు'కు సంబంధించి రెండు ప్రధానమైన ప్రశ్నలున్నాయి. 'ఎక్కడి నుంచి ఎలా లభ్యమవుతుందనేది' ఆ ప్రశ్నలు. 'అంటరాని వసంతం' రచన తన బాల్యంలో ఎదుర్కొన్న, చూసిన అనుభవాల సమాహారమేనని రచయిత చెప్పుకున్నారు. అంటే - వస్తువుకు నిజమైన ఊటబావి రచయిత జీవితానుభవం. రచయిత తన జీవితంలో నుంచి తన తొలి పరిచయం ఉన్న బంధువులు, స్నేహితులు జీవితాల్లోంచి 'వస్తువు'ను స్వీకరిస్తారు. రచయిత జీవితానుభవాలను యధాతథంగా తమ రచనలో ఉపయోగించారు. జీవితానుభవం 'వస్తువు'గా రూపొందే క్రమంలో రెండు దశలున్నాయంటారు వల్లంపాటి వారు తన 'నవలా శిల్పం' రచనలో. రచయిత అనుభవానికి కొన్ని 'సాధారణ' లక్షణాలుండాలి. అవి రచయితను తీవ్రంగా ప్రభావితం చేసి ఉండాలి. ఇబ్సన్ చెప్పినట్టు అన్ని అనుభవాలు రచయిత సృజనశక్తిని ప్రభావితం చేయవు. కొన్ని తాకీ తాకకుండా జారిపోతాయి. కొన్ని మాత్రం అంతరాంతల్లో అతని సృజనశక్తిని మేల్కొలుపుతాయి. కళ్యాణరావు గారి 'అంటరాని వసంతం'లో ఈ అంశం స్పష్టంగా తెలుస్తుంది. రచయిత అటువంటి 'మేలు కొలుపు'లు మాత్రమే స్వీకరించారు. 'వస్తువు'ను తీసుకోగానే రచయిత బాధ్యత తీరిపోదు. దానికి తగిన రూపాన్ని (శిల్పం) ఇచ్చినపుడే ఆ రచన 'కళ'గా మారుతుంది. కల్పనాశక్తిని ప్రోత్సహించే అనేకాంశములు రచయితను అనేక ప్రశ్నలు వేస్తుంటాయి. వాటినుంచి కూడా గొప్ప రచనలు వస్తాయి. వీటిని రచయిత చూసే దృష్టికోణం నుంచి విశ్లేషించబడతాయి. మహీధర వారి 'రథచక్రాలు' మార్క్సిజం భావజాలం నుంచి వచ్చినట్లే 'అంటరాని వసంతం' కూడా ఆ విధంగా వచ్చినదే. రచయిత కళ్యాణరావు గారు. రాజు, శేషయ్య, ఆచారి వంటి దళిత రచయితలతో కలసి దళిత ఉద్యమంలో పనిచేసిన సామాజిక ఉద్యమ కార్యకర్త.

'అంటరాని వసంతం' వస్తువులో ప్రధానంగా కనిపించే అంశాలను గమనించాలి. రచయిత ప్రతీ అంశాన్ని ఎంతో వాస్తవికతతో రచించారు. కుల ప్రాతిపదికన ఓ వర్గం అనేక రకాల ఆక్రోశాలు, వేదనలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, తిరుగుబాటు వివరణలను చిత్రించిన నవల ఇది. 'వస్తువు'లోని పాత్రలు, సంభాషణలు, వాతావరణం కూడా ఆ దిశగా నడుస్తుంది. రచయిత సృజనకు పునాది అతని జీవితానుభవం. వీరేశలింగం సంస్కర్త, విశ్వనాథ సంప్రదాయవాది, గోపిచంద్ హేతువాది కొడవటిగంటి మధ్య తరగతి కుటుంబవాది. వారి రచనల్లో ఈ వాతావరణమే ప్రతిఫలిస్తుంది. వారి రచనా వస్తువులు కూడా వాటిలోనుంచి వచ్చినవే. జి. కళ్యాణరావు గారి జీవన నేపథ్యంలో నుంచి పెల్లుబికిన అనుభవాల సారం - 'అంటరాని వసంతం' రచయిత అనుభవ పరిధి అతని వస్తువులో మాత్రమే కాక. అతని పాత్రల్లో కథకు అతడనుకున్న నేపథ్యం (వాతావరణ) కూడా వ్యక్తమౌతుంది.

వస్తువును విశ్లేషించుకునే క్రమంలో 'అంటరాని వసంతం' 'నవల వస్తువు' వెనుక నేపథ్యపు కాలమాన స్థితులను కొద్దిగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. పాఠకులు 'వస్తువు'కు అలంబనగా నిలిచే వాటిని కూడా తెలుసుకోవాలి. నవల అనంతపురం జిల్లా పరిసరాలైన 'ఎన్నెలదిన్నె' ప్రధాన వేదికగా సాగుతుంది. 'రూతు' 'రూబె'ల కథ ఇది. వీరిది 'ఆసుపత్రి' నేపథ్యమైన బాల్యం. ఎదుగుదలంతా 'వెన్నెల దిన్నె'లో గడిచింది. ఎల్లన్న నవలకు ప్రధానమైన భూమిక. అతడిది ఈ గ్రామం. ఏడెనిమిది తరాల కథ. అయినా అన్ని తరాలకు ఒకే వేదిక కావటం నవల సాఫీగా కొనసాగేందుకు ఉపయోగపడింది. ఎల్లన్న, ఎర్రెంకుడు, లింగాలు, భూదేవి, సుభద్ర, శివయ్య, శశిరేఖ ఇలా పాత్రలన్నీ కూడా వెన్నెలదిన్నె చుట్టూనే పరిభ్రమిస్తాయి. చిన్నతనంలో ఎల్లన్న ఎర్ర గొల్లెలు నాటకంను చూశాడు. వివక్షతను తొలిసారిగా తీవ్రంగా ఎదుర్కొన్నాడు. భయంతో పారిపోయాడు. నాటి కాలమాన స్థితిగతులు అతన్ని ఒక దిశగా సాగనీయలేదు. కాని... అతను పాటగాడు. పాటలనున అలవోకగా అల్లగలడు. పక్కలదిన్నెలో ఉరుముల నాట్యం అతడిని కళాకారుడిగా మరింతగా ఎదిగేందుకు దోహదపడింది. నాగన్న అతడిని శిష్యుడిగా స్వీకరించి, ప్రోత్సహిస్తాడు. ఎల్లన్న 'పాట ఎల్లడు, ఆట ఎల్లడుగా స్థిరపరచింది. నాటికాలంలో వచ్చిన తీవ్రమైన కరువును రచయిత అత్యంత దయనీయంగా వర్ణిస్తారు. అదొక చరిత్ర మిగిల్చిన విషాదంగా చెబుతారు. శివయ్య బ్రతుకు తెరువు కోసం, 'సిమోను'గా '(క్రిస్టియన్)గా మారాడు. అతని కొడుకే రూబేను. 'అంటరాని వసంతం'లో ఏడుతరాల కథ. ఒకనాటి తరం పెద్ద కరణం, పిల్ల కరణం, అచ్చిరెడ్డి వంటివారి దాష్టీకాలను దాటుకొని నిలబడింది. కాని కాలాలు మారినా దళిత వర్గాల రాతలు మారలేదనటానికి శివయ్య ఎదుర్కొనన వివక్షత ఓ నిదర్శనం. మతం మారినా సమాజం రీతి మారలేదు. సియోను కొడుకు 'ఇమ్మానుయేలు' నక్సలైట్‌గా మారాడు. అరస్టయ్యాడు. ఎందుకంటే ఆకలి, వివక్ష.. ఏడు తరాల వెంట నడుస్తున్న జ్ఞాపకాల చిహ్నాలు 'వ్యక్తులు' నిరంతరం సమాజం నుంచి ఎదురవుతున్న ఆకలి వివక్షతలపై తిరుగుబాటు చేయాలనుకోవటం, మనిషిగా గుర్తింపు కోసం 'మనిషి' తనను తాను కోల్పోవటం ఇమ్మానుయేలుకు నచ్చలేదు. పాస్టరు కొడుకు (రూబెను) అరెస్టవటం జీర్ణించుకోలేని అంశం. కాని.. దేశకాలమానాలు ఒక వర్గం విషయంలో అనుసరిస్తూన్న 'సామాజిక నీతి' అది.

'అంటరాని వసంతం' రచనలో వివిధ కథలు (కామధేనువు కథ) కథలకు కాలానుగుణంగా ఎల్లన్న నుంచి ఇమ్మానుయేలు చూపించే ప్రభావాలు ఆసక్తికరంగా వస్తువుకనుగుణంగా మలుచుకుంటూ వెళ్ళారు. ఉరుముల నృత్యం, వీధి భాగోతం, బంగారక్క, కేతిగాడు, చెంచులక్ష్మి వంటి గరుడాచల నాటకం, విసుర్రాయి పాట వంటివి సందర్భానుసారం ఆయా పాత్రలకున్న గొప్ప విశేషంగా వివరిస్తారు. ఈ కళలు వర్తమానంలో లేవు. కాని, ఎల్లన, నాగన్న, భూదేవి, లింగాలు వంటి వారి కాలాల్లో వాటి వెలుగు వైభవం తద్వారా 'పెద్దమాలలు, పెద్ద మాదిగలు' అనే పదాలు ఈ రూపకాలలో ప్రదర్శించిన విధం 'పెద్ద కరణానికి, చిన్న కరణానికి, అచ్చిరెడ్డి' తదితరులకు కొంచెం ఇబ్బందిని, తద్వారా వారు చేసిన దాష్టికాలను చెబుతుంది. కళలను వ్యక్తులు సమాజంలోని ఉన్నత వర్గాల వారికి

భజన చేయాలని, వారి సహాయ సహకారాలతో కళాకారులు ప్రదర్శనలివ్వాలనే సంప్రదాయం నాటిదనే విషయం కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. కాలానుగుణమైన వాతావరణ సృష్టి కోసం రచయిత ఎండొరికలు, 'బిట్రగుంట తిరునాళ్ళు', 'గొడ్లు అమ్ముకోవటం', 'గెణిసిగడ్లల బండ్లు' వంటి కనిగిరి, అనంతపురం ప్రాంత భాష, ఆచారానలు చూపిస్తారు.

రచయిత "ఎన్నెల పిట్ట"ను రచన చివరి వరకు తనవెంట తీసుకెళ్ళటం ఓ గొప్ప ప్రయాణం. వస్తువు నిర్మాణంలో ప్రకృతిని కూడా భాగస్వామ్యం చేశాడు రచయిత. చివరకు రూతు రాసుకున్న ఉత్తరమంతా గత వర్తమాన కాలాల చిరునామాలే. "జులై 17 ముందు నిలుస్తోంది. 1985 జులై 17 కళ్ళ ముందు ప్రత్యక్షమౌతుంది. కారంచేడు మాదిగపల్లె భూస్వాముల మారణాయుధాలు వాడి కళ్ళ ముందు కదులుతుంది. అదే పాడుతుంటాడు. జెస్సి యిప్పుడు... వాడి పాటలో కంచికచర్ల ఉంటుంది. ఆర్యాల ఉంటుంది. బెల్చి ఉంటుంది. పదిరికుప్పం ఉంటుంది. కీలవేన్మణి ఉంటుంది.. అట్టా మొదలై కారంచేడు దగ్గర ఆగుతుందనే 'రూతు జ్ఞాపకాల పొరలు నిండా పరుచుకున్న దేశకాలాల గత వర్తమానాల క్రీనీడలు చెప్పే కథలెన్నో. దళితులు కోల్పోయిన ప్రాణాలెన్నో.. 'అంటరాని వసంతం'లో రచయిత వివరించి ఏడుతరాల కథల వెనుక బిడ్డలను కోల్పోయిన తల్లులున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డలున్నారు. భార్యలను పోగొట్టుకున్నవారున్నారు, విధవలుగా జీవిస్తున్న వారు, పెద్ద కరణం, చిన్న కరణాలను ఉంపుడుకత్తెలుగా ఆకలి తీర్చుకోవటం కోసం మారినవారున్నారు. ప్రశ్నించిన వారి పీకలు తెగాయి. పాముకాట్లతో ప్రాణాలు పోయినాయి. అయిన ఎదురు తిరగలేని ఆసహాయుల కథలున్నాయి. నిస్సహాయుల ఆర్తనాదాలున్నాయి. 'దెయ్యాల దిబ్బను దెయ్యాలే ఏలుకొని' అనే విజయాలున్నాయి. 'అంటరాని వసంతం'లో రచయిత వివరించిన దేశకాలాల దేశ చరిత్రలో ఒక వర్గం యొక్క వేదనా చిత్రాలు.

### ఆధార గ్రంథాలు :


1. అంటరాని వసంతం - జి. కళ్యాణరావు, విప్లవ రచయితల సంఘం.
2. సాహితీ సుధ - డా॥. గుమ్మాలూరి, బండ్ల పబ్లికేషన్స్.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలుగు నేలపై డా॥. అంబేద్కర్ అడుగుజాడ



- డా॥. దోనం నీలకంఠం

ప్రెసిడెంట్, డిప్రెస్డ్ క్లాసెస్ ఫెడరేషన్ (డి.సి.ఎఫ్), కాకినాడ, ఆంధ్ర ప్రదేశ్.

## 1.0. పరిచయం :

తెలుగు రాష్ట్రాలైన తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలతో డా.బి.ఆర్.అంబేద్కర్ ది చెరగనిముద్ర. ఆయన స్వరాష్ట్రం మహారాష్ట్ర తర్వాత ఆయన అమితంగా ఇష్టపడింది నాటి ఆంధ్రప్రదేశ్ నే. అందుకుగల కారణాలు లేకపోలేదు. ఈ సందర్భంగా నాటి ఆంధ్ర ప్రదేశ్‌లో గల తొలితరం దళితోద్యమం గుర్చిన ప్రస్తావన అనివార్యం. ఆ దళితోద్యమంలో ఆనాటి త్యాగధనులను గురించి నేటి యువతరానికి మరియు భావితరాల వారికి స్ఫూర్తిదాయకంగా విషద పరచడము ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించవలసి వుంటుంది.

తొలితరం దళితోద్యమం (1906) మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ అనే మాదారి బాగయ్య నాటి హైద్రాబాద్ రాష్ట్రంలో 1906 సంవత్సరంలో 'జగన్ మిత్ర మండలి' అనే సంస్థను స్థాపించారు తదుపరి 'మన్యసంఘం' పేరుతో మరో సంస్థను స్థాపించారు. అనంతరం ' ఆదిహిందూ' పేరుతో. హిందూ సమాజం కంటే ఆదిహిందూ సమాజం భిన్నమైనదని, హిందూ వర్ణవ్యవస్థలో దళితులకు సంబంధంలేదనేది ఆది హిందూ- ఆది ఆంధ్ర ఉద్యమాల వాదన. గొప్ప క్రియాశీల ఉద్యమం తెలంగాణ ప్రాంతంలోను, ఆది ఆంధ్ర ఉద్యమంపేరుతో నాటి కృష్ణా జిల్లా కేంద్రంగా ప్రారంభమై గోదావరి జిల్లాల పరివాహక ప్రాంతమంతటా విస్తరించింది.

## 2.0. కీలక పదాంశాలు :

దళితోద్యమం, త్యాగధనులు, తొలితరం, జోగిని, మాతాంగి, కళలు, కవిత్వం, నాటికలు, ఆదిఆంధ్ర.

## 3.0. ఆత్మగౌరవ ఉద్యముం :

ఆంధ్రప్రదేశ్ అంతటా అనేక సభలు, సమావేశాలు నిర్వహించింది తెలంగాణా ప్రాంతంలో గల ఆది హిందూ ఉద్యమం అంటరానితనం నిర్మూలన, అంటరానివారీ విద్య, జోగిని, మాతాంగి వ్యవస్థలు రద్దు వంటి సమస్యలపై పోరాడి కేంద్రీకరించి కొంత మేర సఫలమైయ్యింది. ఇక ఆంధ్రప్రాంతంలో అంటరాని తనానికి, వెట్టి చాకిరి (ఫలితం ఆశించని సేవ), పాలేరువ్యవస్థ వ్యతిరేకంగా కూలి కోసం, కూటి కోసం స్వీయ ఆత్మగౌరవ ఉద్యముం నాటి భాగ్యరెడ్డివర్మ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా హైద్రాబాద్ ప్రాంతంలో ముందుకొచ్చిన, బి.ఎస్. వెంకట్రావ్,

అరిగే రామస్వామి, బత్తుల శ్యామ్ సుందర్ మొదలగు వారెందరో అంటరాని వారి అభ్యున్నతి కొరకు పాటుపడ్డారు. ఇక ఆంధ్రప్రాంతంలో ఉండ్రు తాతయ్య, కుసుమ ధర్మన్న, బొజ్జా అప్పల స్వామి, పాము రామమూర్తి, ఈలి వాడపల్లి, చుట్టుగుల వీరాస్వామి, నూతక్కి వెంకట్రావు, బోయి భీమన్న మొదలగు వారెందరో. ఆది ఆంధ్ర ఉద్యమాన్ని నలుదిక్కులా వ్యాపింప జేసారు. ఆది ఆంధ్ర ఉద్యమం కేవలం తిరుగుబాటు మాత్రమే కాదు. అది అంటరాని ప్రజల గుండెచప్పుడు ఎరిగి ఎదిగింది. దళిత సాహిత్యానికి పునాదులు వేసింది. కళలు, కవిత్వం, నాటికలు, గానం, పత్రికలు, రచనలు మొదలగు దళితుల స్వీయ సాహిత్యం పుట్టు కొచింది.

తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర వేసిన నరయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా, కుసుమ ధర్మన్న, బోయి భీమన్న, రావూరి ఏకాంబరం వంటి కవులకు మాతృక ఆది ఆంధ్ర ఉద్యమమే.ఇది మాల- మాదిగల సమిష్టి ఉద్యమం. డా.అంబేద్కర్ లండన్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో భారత దేశంలో మెజారిటీ హిందువుల చేతుల్లో అంటరానివారు అనుభవిస్తున్న బాధలను బ్రిటీష్ వారి ముందు "మమ్మల్ని ముట్టు కుంటే మైల పడుతారంట, మా నుయ్యవేరు, గొయ్యి వేరు, మేము చచ్చేటప్పుడు సమాదులు వేరు. మమ్మల్ని బడికి రానివ్వరు అని సమస్యలు ఏకరువు పెడుతున్న తరుణంలో గాంధీజీ "అంటరానివారి సమస్య మా సొంత వ్యవహారం.

దానిని మాలో మేము పరిష్కరంచుకుంటాము నిమ్మ జాతుల ఏకైక ప్రతినిధిని నేనే" అంటూ బ్రిటిష్ వారముందు నమ్మబలుకుతూ 'హరిజన సంఘం' ఏర్పాటు చేసి, "హరిజన బిక్షా' పేరుతో అగ్రవర్ణాల వద్ద జోలెపట్టి అంటరాని పల్లెల్లోని రామాలయాలుకట్టి "ఇదిగో మేము హరిజనులను దేవాలయం ప్రవేశం చేయిస్తున్నాం అంటూ తన 'యంగ్ ఇండియా' పత్రికలో అచ్చువేయించి రౌండ్ టేబుల్ సమావేశాల్లో బ్రిటిష్ వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నప్పుడు. అంటరాని వారి సమస్యల్ని ఎత్తి చూపుతూ,"మారిందన్నావురా/ఎక్కడ మారింది రా.. అంటూ ఆది ఆంధ్ర ఉద్యమం ప్రశ్నించింది. అదే సందర్భంలో సమజాన్ని చైతన్య పరుస్తూ.....

"ఈ కుళ్ళిన సంఘాన్ని వేళ్ళు నరకరా
మళ్ళీ నీ సంఘాన్ని నిదురలేపర
అపర బుద్ధ అంబేద్కర్ ఆశయలతో" అంటూ...చైతన గీతం ఆలపించింది.

## వెట్టి చాకిరీ (పాలేరు వ్యవస్థ) :

వెట్టి లేదా వెట్టి చాకిరి అంటే యజమాని ఎటువంటి ధనము చెల్లించకుండా వెళ్ళ తరబడి పనిచేయించు కోవడం (బానిసత్వం) గోదావరీ జిల్లాల పరిభాషలో 'పాలేరుతనం' అంటారు. పాలేరు తనంలో పాలేరు కుటుంబం యొక్క బాగు ఆ యజమాని దయమీద ఆధారపడి వుంటుంది. వారుపెట్టిందే తినాలి. పురుషుడు పొలంపని చెయ్యలి, వాని భార్య యుజమాని ఇంట పాచిపని చెయ్యాలి, వారి పిల్లలు పశువులు మేపాలి. కొన్ని సందర్భాల్లో కఠినమైన పనులు చెయ్యలి. యజమని పిల్లలు ముచ్చటపడి తన్నితే తన్నించుకోవాలి, గిల్లితే గిల్లించుకోవాలి. ఇటువంటి సందర్భంలో పుట్టుకొచ్చిన జానపద గీతం....

"పల్లెటూరీ పిల్లగాడా
పశువులు కాసే మొనగాడా
పాలు మరచి ఎన్నాళ్ళయ్యిందో...
ఓ పాల బుగ్గల జీతగాడా........ అంటూ సాగుతుంది.

**ఉమ్మడి శ్రమ నుండి మరో గీతం...**

పొద్దున్నె పాలము పోయి

నడిరేయి ఇల్లు చేరి
ఇంకెన్ని తరాలన్నో ఈ కూలి బతుకు మనకు
ఇంకెంత కాలమున్నో పాలేరు బతుకు మనకు
బంగారు పంటలన్ని మనచేతి కష్టమయె
భవనాలు మేడలన్ని మన చేతి చెమలయో
ఇంకెన్ని తరాలన్నో పాలేరు బతుకు మనకు..అంటూ సాగుతుంది.

పద్మశ్రీ బోయి భీమన్న 'పాలేరు' నాటక రచయిత. భీమన్న పాలేరు నాటకం నాటి గోదావరి జిల్లాల గ్రామీణ దళిత పల్లెల్లో ఎందరినో బడిబాట పట్టించింది. ఒక విధంగా చెప్పాలంటే నాడు విద్యాభ్యాసం ప్రారంభించిన వారు అనంతరం డా. అంబేద్కర్ కృషి ఫలితంగా అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుని పల్లెనుండి ఢిల్లీ దాకా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కొలువులు సంపాదించి తొలి రిజర్వేషన్ లబ్ది దారులయ్యారు అనుటలో అతిశయోక్తి లేదు.

## కుసుమ ధర్మన్న :

తొలి దళిత కవుల్లో కుసుమ ధర్మన్నను ప్రథముడుగా చూస్తారు. ఆయన తొలినాళ్ళలో గాంధీజీ హరిజనోద్ధరణకు ఆకర్షితుడైనప్పటికీ అనంతరం దళిత విముక్తి కొరకు ఎంతో కృషి చేసారు. నాటి అంటరాని వారు పడుతున్న బాధలపై గళమెత్తారు. 'మా కొద్దీ నల్లదొరతనం' సంపుటి నుండి....

ఆత్మగౌరవ సంఘమును పేర
మా దేశ నాయకులు బయలుదేరి
మమ్ము దేవాలయమునందు చేర్చి
దేవతా దర్శనములు చేయించి
రానివ్వని చోట సత్యాగ్రహము చేసి
వారు బెట్టు బాధల కన్నీ నోర్చి
మాకు హిందూ సంఘము నందు
స్వాతంత్ర్యమగు వరకు
ఎట్టి పేర మమ్ము పట్టి తెప్పించి
వారు కష్ట బెట్టు చునుందురండి
పలు విధములు మమ్ము హింసింతురయ్యా....

భాగ్యరెడ్డి హితము నరయు వరకు' మా ధర్మన్న బోధ మిరామోదించే వరకూ అంటూ ప్రబోధించారు.

## నందనార్ హరి :

నందనార్ హరి గారు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు దగ్గరలో గల చించినాడ గ్రామం. బ్రతుకుదెరువు నిమిత్త బొంబాయి వెళ్ళి తమజాతుల కోసం పోరాడుతున్న మహానీయుడు డా. అంబేద్కర్ ను కళ్ళారా చూడాలనే కుతూహాలంతో పలుమార్లు ఆయన ఇంటిని సందర్శించి, డా. అంబేద్కర్ దృష్టిని ఆకర్షించాడు. డా.అంబేద్కర్‌ను ఎట్టకేలకు పరిచయం కాగా నందనార్ హరి గారు తమ ప్రదేశమైన ఆంధ్ర ప్రాంతాన్ని సందర్శించాల్సిందిగా డా. అంబేద్కరను కోరారు. అందుకు డా. అంబేద్కర్ సుముఖత వ్యక్తం చేసారు. సంధర్భం వచ్చినపుడు ఖచ్చితంగా వస్తానన్నారట. 1944 సెప్టెంబర్ 28 న ఆ సందర్భం వచ్చింది. డా.అంబేద్కర్ హైద్రాబాద్ చేరుకొని ఆంధ్రప్రాంతంలో

గుడివాడ, నరసాపురం, పాలకొల్లు, రామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, తని, అనకాపల్లి మీదుగా ఆయన ప్రయాణం సాగింది. డా.అంబేద్కర్‌తో పాటు నందనార్ హరి, మహర్షి ఈలి వాడపల్లి, పాము రామమూర్తి, మోకా మీరయ్య, బయ్యో పుల్లయ్య, తదితర అనుచరగణం బయలుదేరింది. రామచంద్రపురంలో ఈలి వాడపల్లి గారి ఇంట బసచేసి వాడపల్లి గారు దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. వాడపల్లి గారి ఇంటిని గాంధీజీ, ఆచార్య వినోభా, జాషువాకవి వంటి వారుకూడా సందర్శించారు. వాడపల్లి గారిని గూర్చి నవయుగ కవిచక్రవర్తి జాషువా

"కులజుల విద్యకై అనుగుకోమలి సొమ్ముల నమ్మికలవా
రల గృహసీమలందు పికిరంబొనరించి ప్రజాభిమాన మా
గ్గలము నంది, వేంగి ధరాకాంతకు భూషణమై చెంగుల యీలిమే
ల్కులజుడు వాడపల్లి కొనగూడుత మయూరనాము యోన్నతుల్ ..... అని ఈలి వాడపల్లిగారి కీర్తని గూర్చి తన ఖండకావ్యంలో కీర్తించాడు. వాడపల్లి గారు అంటరాని వారి విద్యకై సర్వము దారబోసి, యాచించి హస్టల్ నడిపారు. ఆరోజుల్లో సాంకేతిక విద్య కొరకు కళాశాలను స్థాపించి, ప్రజల మన్ననలు పొంది మహర్షి'గా బిరుదుపొందారు. తదుపరి డా. అంబేద్కర్ కాకినాడ టౌన్ హాల్ లో సమవేశమై అక్కడి నుండి పిఠాపురం రాజావారి కోటను సందర్శించారు. వారితో ముచ్చటించి అక్కడనుండి తుని చేరుకుని ఒక బ్రాహ్మణ ప్రముఖుని ఇంట విడిది చేసి అనంతరం అనకాపల్లి చేరుకుని అచట సభలో పాల్గొన్నారు.

నాటి ఆర్యవైశ్య సంఘం వారు గొప్ప సన్మానాన్ని ఏర్పాటు చేసి రెండు లక్షల ఎనభై వేల రూపాయలు డా. అంబేద్కర్‌కు బహుకరించారు. వారిని ప్రశంశిస్తూ ఆయన "ఇది అనకాపల్లి కాదు కనకాపల్లి" అంటూ చమత్కరించారట. పై విషయాన్ని పరిశీలిస్తే గాంధీజీ వైశ్యుడు అయినప్పటికీ ఆర్యవైశ్య సంఘం వారు డా.అంబేద్కర్ పోరాటానికి మద్దతుగా సహకరించారు. వాస్తవంగా 1930 నుండే డా. అంబేద్కర్ గాంధీతో 'జ్ఞాన యుద్ధం' చేస్తున్నాడు అన్న సంగతి విధితమే.

ఈ సందర్భంగా దళిత సమాజం అభివృద్ధిలో కొంత మేర అగ్రవర్ణాల వారి తోడ్పాటు కాదనలేని సత్యం. దళిత ఉద్యమకారులు సమాజ విచ్ఛినకారులు కాకూడదు. డా.అంబేద్కర్ తన ప్రయాణంలో వివిధ సమవేశాల్లో మాట్లాడుతూ అంటరానితనాన్ని చట్టరీత్య నిర్మూలించగలిగాను. మీరు మీ పిల్లల్ని బడికి పంపి మంచిగా చదివించండి. అప్పుడు మిమ్మల్ని బడిలోకి రానిస్తారు. ప్రధాన రహదారుల్లో నడవనిస్తారు. ప్రభుత్వ పరమైన కట్టడాలు, భూముల్లో మీకూ హక్కుంది. ఇకమీదట మా కష్టాలు తీరతాయి అంటూ ఆయన ఉపన్యాసం సాగింది. గాంధీలాంటి వారు ఏ పని చేసినా అగ్రవర్ణాల వారు ధనపుసంచులతో ఎదురెళ్ళతారు. నేను ఎటు వెళ్ళినా నా ప్రజల కన్నీళ్ళు, కడగండ్లు, బస్తాల కొలది వినతులు స్వీకరించాల్సి వస్తుంది. అంటూ నిట్టూర్చారు డా.అంబేద్కర్ గుర్రం జాషువా గారు డా. అంబేద్కర్ దళితుల కొరకు రౌండ్ టేబుల్ సమవేశంలో పడ్డ శ్రమను కీర్తిస్తూ...

"కలడంబేద్కరుండు నా సహెూదరుడు మాకైయష్టకష్టంబు
లకు బలియై సీమకపోయి కమ్మరిన విధ్వాంశుడు వైశ్రాయి మే
ల్కొల వందుంగల దొడ్డవాడతడు నీకున్ స్వాగతంబిచ్చి పూ
వుల పూజల్ పొనరించెనే యతని మెప్పుల్ నీ జయరంభముల్"...అంటూ కీర్తిసాడు.

తొలి దళితోద్యమం విషయానికి వస్తే ఆకాలంలో భారత దేశమంతటా దళితులు కులం కారణంగా ఆదిపత్య కులాల వారి దాష్టికాలకు వ్యతిరేకంగానూ, విద్యకోసం విముక్తి కోసం అంటరానివారైన బెంగాల్ నామశూద్రులు, పంజాబ్ ఆదిధర్మీలు, కర్ణాటక ఆది కన్నడిగులు తమిళనాడ ఆది ద్రవిడులు, కేరళ- యజవ, పుళయలు, మహారాష్ట్ర

-మహర్లు ఉత్తరాది- చమార్లు, బీహర్ దూసద్లు, ఆంధ్రప్రదేశ్ ఆది ఆంధ్రులు పోరాటాలు చేస్తున్న రోజులవి. డా. అంబేద్కర్ విధ్యావంతుడూ, ప్రతిభాశాలి ఆయనలో ఉన్న తెగువకు యావత్ భారత దేశంలో గల నిమ్నజాతుల ఉద్యమాలు కేంద్రీకృతమై డా? అంబేడ్కరు ఏకైక నాయకుడుగా ప్రకటించి అనుసరించారు.

**డా.అంబేద్కర్ దేశంలోగల అంటరాని జాతుల కోసం బ్రిటిష్ వారితో పోరాడి 'కమ్యూనల్ అవార్డు' సాధించుకొచ్చారు. అందలి అంశాలు :**

1) ఓటు హక్కు - కులం, మతం, భాష, ప్రాంతం, రంగు,లింగ బేధం లేకుండ వయోజనులందరికి "ఒక మనిషికి ఒక ఓటు - ఒక ఓటుకు ఒక విలువ ఇవ్వడం.

2) షెడ్డులు కులాల వారికి, తెగలకు సామజిక వికాశానికి విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు.

3) షెడ్డులు, కులాలు, తెగల వారిని పాలనలో భాగస్వాములను చేయుట కొరకు 'రాజకీయ రిజర్వేషన్లు' వీటిని ప్రత్యేక రిజర్వేషన్లుగా పదేళ్ళపాటు ఇవ్వమని కోరారు. అందుకు గాంధీ అడ్డుతగిలాడు.

ప్రస్తుతం అమలులో వున్న సంయుక్త నియోజక వర్గాలు (రిజర్వు కాబడిన) అనుభవించాల్సి వస్తుంది.

♦ షెడ్యూలు కులాలు, తెగల వారికి ఇప్పటికి తమ ఓటుహక్కును తమ జాతుల రక్షణకు అనుకులంగా ఎలా మలిచకోవాలో చేతకాలేదు.

♦ షెడ్యులు కులాలు, తెగల వారి విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో వాటిని అనుభవిస్తున్న వారికి వాటిని వ్యతిరేకిస్తున్న వారికి ఇప్పటికీ స్పష్టమైన అవగాహనలేదు.

♦ బ్రిటీష్ వారు భారత దేశం విడిచి వెళ్ళిపోతున్న తరుణంలో మహ్మదీయులకు 'పాకిస్తాన్' భారతీయులకు స్వతంత్ర భారత్' పంపకాలు జరుగుతున్న తరుణంలో డా.అంబేద్కర్ స్వతంత్ర భారత్‌లో అస్వతంత్రంగా ఉన్న అంటరాని వాళ్ళ సంగతేంటి? వారి సమస్యకు పరిష్కారమేది? అని భీష్మించి కూర్చున్నపుడు భారతదేశంలో నిమ్నజాతీయులను (షెడ్యుల్డు కులాలు, తెగల వారిని) ప్రత్యేక మైనారిటీలు గుర్తించి ఇచ్చిన రాయితీలే ఈ 'రిజర్వేషన్‌లు' ఇది ఒక సెపరేట్ సెటిల్మెంట్' రిజర్వేషన్లు ప్రభుత్వాలు దయతో ఇచ్చినవి కావు. వాటి వ్యతిరేకులు ఈర్షతో తీసేసేవీ కావు ఇది రాజ్యాంగంలో ఆర్టికల్ 341 ద్వారా రాజ్యాంగ మౌలిక సూత్రంలో భాగంలా వుంది. ఇది లోతైన చర్చ. దీనిని ఏమి చేయవేక పాలక వర్గాలు రిజర్వేషన్ వర్గాలపై ప్రైవేటికరణ ఆస్త్రం ప్రయోగించింది. దళిత సమాజం ఎన్నికలొచ్చిన ప్రతిసారీ ప్రలోభాలకు లొంగి వారినే తిరిగి ఎన్నుకుంటుంది.

♦ భారత దేశానికి స్వతంత్ర్యం సిద్దిస్తున్న తరుణంలోనే నిమ్నజాతుల సమస్యకు ఎదో ఒక పరిష్కారం చూపాలనే ముందు చూపుతో డా. అంబేద్కర్ వారికోసం మూడు రాజకీయ పార్టీలు పెట్టారు.

1. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (1936)
2. షెడ్యూల్డు క్లాస్ట్ ఫెడరేషన్ (1942)
3. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (1956)

భారత దేశంలో కమ్యూనిస్టులు రాజకీయ పార్టీ పెట్టిన పద కొండేళ్ళు ప్రాయంలోనే. భారత దేశంలో గల కార్మికులు, అట్టడుగు వర్గాల కోసం 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' పెట్టి బొంబాయి ప్రావిన్స్‌లో ఫలితాలు సాధించారు డా.అంబేద్కర్. తదుపరి కొన్ని రాజకీయ పరిణామాల దృష్య రద్దు పరచారు.షెడ్యుల్డు క్యాస్ట్ ఫెడరేషన్ (నిమ్న జాతుల సమాఖ్య) పేరుతో మరో పార్టీఏర్పాటు చేసారు. 1946లో ఆపార్టీ అభ్యర్డులు ఓటమి చవిచూసారు, 1952

ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 32 స్థానాల పార్లమెంటు స్థానాలకు. పోటి చేసి రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఆ రెండు ఆంధ్రప్రదేశ్ నుండే ఒకటి కరీంనగర్ మరోకటి షోలాపూర్. ఇక తెలంగాణ ప్రాంతలో సుమారు ఆరు అసెంబ్లీ స్థానాలు కోస్తా ప్రాంతం అమలాపురం ఒక అసెంబ్లీ స్థానం కలిపి ఏడు స్థానాలు గెలుచుకుంది ఆ పార్టీ. కాంగ్రెస్ స్వాతంత్ర్యం తీసుకు వచ్చింది అన్న మోజులో ప్రజలు వున్నారు. అందుకొరకు ఆంధ్ర ప్రాంతం అంటే డా. అంబేద్కర్‌కు మక్కువ.

తదుపరి డా.అంబేద్కర్ తన రాజకీయ కార్యాచరణ విస్తృత పరచాలన్న కారణంతో దేశంలోగల వెనుకబడిన కులాలు ఇతర మతపరమైన మైనారిటీలను షెడ్యులు కులాలు, తెగలతో కలిపి ఒక విస్తృతమైన, విశాలమైన రాజకీయ వేదికగా వుండాలని. షెడ్యులు క్యాస్ట్ పెడరేషన్,''భారత రిపబ్లికన్ పార్టీగా' నామకరణ చేసి దాని మేనిఫెస్టో రాసి తన ఆలోచనలు ఆచరణలో పెట్టక ముందే కనుమూసారు. డా.అంబేద్కర్ మరణానంతరం ఆయన అనుయాయులు రాజకీయ కార్యాచరణ చిన్నాభిన్న చేసారు.దళిత కవి రావూరి ఏకాంబరం గారు తన 'అంబేద్కరో సమర సింహా' అనే కవిత సంపుటిలో

గాంధేయులున్నారు.
కలరు రాయిస్టులు
మార్క్సిస్టులున్నారు దండిగాను..... అంటా బుద్ధి వచ్చే కవిత రాసారు.

మాల-మాదిగలను ఉద్దేశించి
డాక్టరో... అంబేద్కరో....
మాల-మాదిగలు ఏకమైతే
కూలిపోందా కాలచక్రం ......అంటూ మరో కవితరాశారు..

ఏది ఏమైనప్పటికీ నాటి ఆది ఆంధ్ర ఉద్యమం డా. అంబేద్కర్ అడుగుపెట్టే నాటికి నిమ్న జాతుల్లో చైతన్యాన్ని దశదిశలా వ్యాపింపజేసింది. డా. అంబేద్కర్ భావజాలానికి ఒక విశాల వేదిక అయ్యింది. తొలి దళితోద్యమమయిన 'ఆదిహిందు-ఆది ఆంధ్ర'' ఉద్యమాలు విన్నపాలు, విజ్ఞాపనలు, అక్షర జ్ఞానం, సాహిత్యం వంటివి దళితుల అభ్యున్నతికి దోహదం చేస్తే, డా.అంబేద్కర్ ఉద్యమం దళితుల ఆత్మగౌరవం రాజ్యాధికారం అనే రాడికల్ దశకు ఉద్యమాన్ని తీసుకెళ్ళింది.

## 4.0. ముగింపు :

ప్రస్తుతం ఈ మూడవతరం దళిత శకం విచ్ఛిన్న దశకు చేరుకుంది దానికి గల కారణం నూతనంగా వచ్చిన దళితుల చైతన్యాన్ని జీర్ణించుకోలేని అధిపత్య కులాల రాజకీయ పార్టీలన్ని ఏకమై దళితుల సొంత విషయంలో జోక్యం చేసుకుని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధాన కులాలైన మాల-మాదిగల మధ్య రిజర్వేషన్ల చిచ్చు పెట్టి, వారిని విడదీసీ తమ ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ విధంగా అట్టడుగు కులాలు ప్రమాదంలో పడ్డాయి. డా.అంబేద్కర్ స్ఫూర్తి గ్రామీణ ప్రాంతాల్లో ఎంత వరకు చొచ్చుకెళ్ళిది అనేది పాలుగుమాటి నర్శింహామూర్తి వేదనతో గానం చేశారు.

ఓరోరి దళితన్న- ఊరవతలున్నాడా
బ్రతుకెట్ల మారేనూ రో .... ఓరన్న
కులమెట్ల పోయెనూ రో....
నీ బాబు కూలోడు .. నీతాత పాలేరు

రెపొద్దు నీ బతుకు. కూలోడు పాలేరే
రేపుకూడ నీ బిడ్డకు కూలిబతుకు నువిస్తే
బతుకెట్ట మారేనూ రో. ఓరన్నా
కులమెట్లపొయెను రో..
మీ బాబు గొడ్లు దీస్తే... మీతాత గొడ్ల దీసే
రెపొద్దు నీ బతుకు గొడ్లు తీసె బతుకాయో
రేపుకూడ నీ బిడ్డకు గొడ్లు తీసె బతుకిస్తే...
బతుకెట్ట మారేను రో... ఓరన్న కులమెట్ల పోయోనురో...
మన బాబా అంబేద్కర్ మనకేసె మంచిబాట
అందుకో సమతారాజ్యం ఓ.. రన్న
అశోకుని ధమ్మ రాజ్యం ఓ రన్న .......

అంటూ ముగుస్తుంది. ఇది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా యానాం పరిసరప్రాంతాల్లో ప్రసిద్ధి.

(రచయిత: అంబేడ్కర్ వాది, దళితోద్యమ అనుభవాలు కలిగినవారు.)

## 5.0. ఆధార గ్రంథాలు :


1. అంబేద్కర్ జీవిత చరిత్ర - ఎడ్లూరు చిన్నయ్య
2. దళిత ఉద్యమ చరిత్ర - యాగాటి చిన్నారావు
3. డాక్టర్ అంబేద్కర్ రచనలు ప్రసంగాలు - డా.బి.ఆర్.అంబేద్కర్
4. గుర్రం జాషువా రచనలు - గుర్రం జాషువా


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# డా॥. బి.ఆర్ అంబేద్కర్ రచనలు : స్త్రీ స్వేచ్ఛ- సాధికారికత



- బి. క్యాథరీన

తెలుగు అధ్యాపకురాలు, గవర్నమెంట్ సిటీ కాలేజ్, నాయాపూర్ ,హైదరాబాద్.

## 1. ఉపోద్ఘాతం :

స్వాతంత్ర్య భారతావనికి పేదరికం, నిరుద్యోగం, ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు, కుల, మత ద్వేషాలు, నిరక్షరాస్యత, స్త్రీల పట్ల వివక్షత, లైంగిక వేధింపులు, గృహహింసలు, స్త్రీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చిత్రీకరించడం మొదలు అనేక సమస్యలు స్వాగతం పలికాయి. భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ సమస్యలను పరిష్కరించి సమ సమాజ స్థాప నిర్మాణానికి ఎందరో సంఘసంస్కర్తలు ఆర్థిక, రాజకీయ, విధ్యా వేత్తలు తన వంతు ప్రయత్నాలు చేశారు. వాటిల్లో ముఖ్యంగా స్త్రీ అభ్యుదయానికి ఎందరో ప్రయత్నించి సఫలీకృతమయ్యారు. స్త్రీ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని మొదట గుర్తింపుని స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే. స్త్రీవిద్య కోసం దాదాపు 52 పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించి, వారి సంక్షేమం కోసం ప్రయత్నించిన మొట్టమొదటి స్త్రీ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. ఆ తరువాత చెప్పుకోదగ్గ స్త్రీ మూర్తి పండిత రమాబాయి సరస్వతి వీళ్ళ బాటలో ఎందరో స్త్రీ మూర్తులు వీరి బాటలో నడిచింది స్త్రీ అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేశారు. కానీ స్త్రీలు సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే విద్యతో పాటు స్వేచ్ఛ సమానత్వం స్త్రీ సాధికారతతో పాటు రాజకీయ చైతన్యం ఎంతో అవసరం గుర్తించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. "స్త్రీ విద్యను అభ్యసించడం, ఉద్యమించటం, కార్యానిర్వహణ చేపట్టడం" అవసరం అని ప్రగాఢంగా నమ్మిన స్త్రీ రాజకీయ స్వేచ్ఛ కోసం ప్రయత్నించి విజయవంతం చేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

## 2. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బాల్యం :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, స్వాతంత్ర భారత దేశపు మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి. ప్రపంచ రాజకీయ దురంధరుడు, గొప్ప ఆర్థికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వీరు 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో మౌ గ్రామములో రాంజీ మలోజి సాక్యాల్, బీమాభాయ్ దంపతులకు 14వ సంతానంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించాడు. వీరి అసలు పేరు భిమారావ్ రాంజీ అంభావడేకర్. మీరు మహర్ కులానికి చెందినవారు వీరి తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ లోసుబేదార్ గా పనిచేశాడు. మహారాష్ట్రలో మహార్ కులస్తులను అస్పృశ్యలుగా పరిగణించేవారు కావున అంబేద్కర్ చిన్న తనములో అంటరానితనాన్ని

ఎదుర్కొన్నాడు. వెంటనే కారణంగా స్కూల్లో అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. అంబేద్కర్ అగ్రవర్ణాల పిల్లలతో కలవకుండా, మాట్లాడుకుండా ఒంటరిగా ఒక మూలం కూర్చోబెట్టారు. దాహం ఇస్తే మంచినీళ్ళ త్రాగాలంటే అగ్రవర్ణాలకి చెందిన ఒక ప్యూమ్ పై నుండి పోస్తే తాగేవాడు. ఇలాంటి నిందలు, అవమానాలు అవహేళనలను ఎదుర్కొని కష్టపడి చదివి ప్రపంచ మేధావిగా అవతరించాడు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన దేశానికి రాజ్యాంగాన్ని రచించాడు. రాజ్యాంగంలో వీరు పొందుపరిచిన భారత పాలన విధానాలు వలన భారతదేశం ప్రపంచ అగ్ర రాజ్యాన సరసన నిలవడానికి కారకుడైన అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

## 3. స్త్రీలకు ప్రత్యేకమైన స్వేచ్ఛ - సాధికారత హక్కులు :

భారత రాజ్యాంగంలో పౌరులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో హక్కులను ప్రసాదించారు. హక్కుల సాధన కోసం ప్రత్యేకమైన చట్టాన్ని కూడా రూపొందించాడు. ఈ హక్కులు ప్రతి వ్యక్తికి పుట్టుకతో సంక్రమిస్తాయి వీటిని భగం కలిగించే హక్కు ఎవరికీ లేదు. హక్కులు ప్రజలను సర్వతో మఖాభివృద్ధి చెందడానికి తోడ్పడుతాయి. ప్రతి వ్యక్తికి సమాజంతో గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రసాదిస్తాయి. ముఖ్యంగా స్త్రీ వ్యక్తిత్వ వికాసానికి స్వేచ్ఛ సాధికారతకు ఈ హక్కులు ఎంతగానో తోడ్పడుతాయని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

ఆధునిక భారతీయ సమాజంలో స్త్రీ వివక్షత ఇంకా కొనసాగుతూనే ఉంది స్త్రీలు ఉన్నత చదువులు చదివి దాదాపు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ ఉన్నత స్థాయిలో ఉన్న స్త్రీలలో కూడా వివక్షత ఏదో ఒక రూపంలో ఉంటూనే ఉంది. స్త్రీకి స్వేచ్ఛ ఉన్నప్పటికీ రాజకీయ స్వేచ్ఛ లేకపోవడం స్త్రీల యొక్క ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేకపోవడం (సాధికారిక) మనం గమనిస్తున్నాము. దీనికి కారణం స్త్రీలకు స్వేచ్ఛ సమానత్వం మరియు సాధికారిక హక్కుల పట్ల స్త్రీలకు అవగాహన, చైతన్యం కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలలో ఇలాంటి చైతన్యం పూర్తిగా కలిగినప్పుడు భారతీయ సమాజాన్ని పూర్తిగా శాసించే శక్తులుగా అవతరిస్తారు అని చెప్పటం ఎంత మాత్రం సత్య దూరం కాదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ మరియు సాధికారత కోసం ఎంతగానో పోరాడాడు. ఈ హక్కుల సాధన ద్వారానే స్త్రీల అభ్యున్నతి చెందుతారని ప్రగాఢంగా నమ్మాడు.

## 4. స్త్రీ స్వేచ్ఛ సమానత్వం ఆవశ్యకం:-

స్త్రీలకు రాజకీయ స్వేచ్ఛ, సమానత్వం లేనిది వారి పురోగతి శూన్యమని గట్టిగా వాదించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కావున భారత రాజ్యాంగంలో స్త్రీలకు ప్రత్యేకమైన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి వాటిని అమలు చేశాడు. వాటిలో ముఖ్యమైన హక్కులు.

### 4.1. స్త్రీ విద్య :

స్త్రీ సమస్యలన్నిటికీ ఏకైక పరిష్కారం మార్గం విద్య అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రగాఢంగా విశ్వసించాడు. శారీరకంగా స్త్రీలు పురుషుల కంటే కొంచెం బలహీనంగా ఉన్నప్పటికీ మేధస్సరంగా స్త్రీలు పురుషులకు ఏమాత్రం తీసుకోరని నమ్మాడు. విద్య ఏ ఒక్కరి సొంతం కాదని స్త్రీలు విద్యావంతులైతేనే వారికి సమాజంలో గౌరవం పెరుగుతుందని డాక్టర్ అంబేద్కర్ భావించాడు. అందు వల్ల స్త్రీ విద్యకు ఆయన ఎంతో ప్రాధాన్యతను ఇచ్చాడు.

### 4.2. స్త్రీలకు మేలు చేసి హిందూ కోడ్ బిల్లు :

స్త్రీ శ్రేయస్సు కోసం పాటుపడిన స్త్రే దాస్య విమోచకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. స్త్రీలకు స్వేచ్ఛ సమానత్వం మరియు సౌభ్రాతత్వం మొదలగు హక్కులతో పాటు హిందూపూర్ బిల్లు కూడా వారు ప్రవేశపెట్టాడు. బిల్లు స్త్రీ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు నమ్మారు. ఈ బిల్లు అమలు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి కూడా ధనప్రాయంతో వదిలేశాడు. తరువాత ఈ బిల్లు 1951 ఫిబ్రవరి 5వ తేదీన

ఆమోదం ముద్దులకు నోచుకుంది. ఈ బిల్లు ప్రకారం ఆడ పిల్లలు కూడా తల్లిదండ్రుల ఆస్తులు సమానమే హక్కులను పొందగలుగుతారు.

**4.3. సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు :**

స్త్రీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు వారి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. ఇవి స్త్రీలకు సమాజంలో ఎలాంటి వివక్షత లేకుండా సామాజిక శ్రేయస్సు తోపాటు జీవన విధానాన్ని కూడా మెరుగుపరచడానికి ఉపకరిస్తాయి. అంతేకాకుండా సాంస్కృతిక జీవనంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. మరి ముఖ్యంగా స్త్రీలకు ఆర్థిక భద్రతను న్యాయపరమైన వేతనాలు మరియు ఆర్థిక వనరులు పంపిణీకు ఉపకరిస్తాయి. పురుషులతో స్త్రీలు సమానంగా రాజకీయ హక్కులను అనుభవించటానికి అనగా స్త్రీలు కూడా రాజకీయంగా ఉన్నత పదవులు పొందటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి  కొనియాడ బడింది. స్త్రీలు ఓటు హక్కు పొందటం వల్ల రాజకీయాల్లో పాల్గొనటం రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన రాజకీయ పదవులు పొందగలిగారు. ఈ రాజకీయ చైతన్యం స్త్రీలు వారి సమస్యలను వారే పరిష్కరించుకునే స్థాయికి ఎదిగారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపును పొందగలిగారు.

## 5. స్త్రీ సాధికారిక :

స్త్రీలు పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలను,అత్యున్నత పదవులను అలంకరించాలంటే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని అంశాల్లోనూ మహిళలు స్వయం నిర్ణయాధికారం కలిగి ఉండాలి. దీనినే సాధికారిక అని అంటారు. ఇది రెండు రూపాల్లో ఉంటుంది స్త్రీ - పురుషుల సాధికారిక ,మహిళల సంపూర్ణ అభివృద్ధికి హక్కులు తోడ్పడటం. మహిళా సాధికారత కోసం భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 15(3).. ఆడ-మగ అని వివక్షత లేకుండా అందరూ జీవనోపాధి పద్ధతులను కలిగి ఉండటం. ఆర్టికల్ 39(ఏ) ఆడ-మగల మధ్య వేతనాలు వివక్షత చూపకూడదని తెలియజేస్తుంది. మరియు ఆర్టికల్ 51 (ఏ. ఇ) ప్రకారం ఏ రూపంలో నైనా స్త్రీ గౌరవమును తగ్గించే పాతకాలపు ఆచారాలు చట్ట విరుద్ధమని తెలియజేస్తుంది.

స్త్రీ స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగంలో పొందపరచబడిన కొన్ని ముఖ్య అంశాలు...

1. హిందూ కోడ్ బిల్లు (1949).
2. స్త్రీలను అక్రమ రవాణా నివారణ బిల్లు(1956)
3. వరకట్న నిషేధ చట్టం (1961)
4. బాల్య వివాహాల నిరోధక చట్టం(1976)
5. సమాన వేతన చట్టం(1976)
6. జాతీయ మహిళా కమిషన్ ఏర్పాటు (1990)
7. స్త్రీ గృహ హింస నుండి విముక్తి (2005)

## 6. ముగింపు :

స్త్రీ అభివృద్ధి కోసం ఎంతో త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. స్త్రీల అభ్యున్నతికి హక్కుల సాధనకు వీరు చేసిన కృషి చిరస్మరణీయమైనది. అంతేకాకుండా అంటరానితనం,కుల నిర్మూణ వంటి సమస్యల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ పోరాటం చేశారు. ఎంతోమంది దళితుల హృదయాలను వెలుగు వెలుగు నింపిన దళితుల ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  ఆధునిక ప్రపంచ చరిత్రలో  స్త్రీ హక్కుల వారి అభ్యున్నతి కోసం కేంద్ర మంత్రి వంటి పెద్ద పదవని వదిలేసుకున్న ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ " స్త్రీ అభివృద్ధి ప్రగతి సాధించారని దాన్ని బట్టి ఒక సమాజం ఏమేర అభివృద్ధి చెందినదో అంశాన్ని నేను అంచనా వేస్తాను"

గర్వంగా ప్రకటించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళా అభివృద్ధి దేశ ప్రగతికి కొలమానమని నమ్మిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సదా చరస్మరణీయుడు..

**ఆధార గ్రంథాలు :**


1. భారత రాజ్యాంగం..... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
2. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు- ప్రసంగాలు............. ఆచార్య పేరవరం జగన్నాథం
3. అంటరాని విశ్వవిజేత ...... డాక్టర్ బండ దేవానంద్ కుమార్
4. కుల ఘర్షణలు....... డాక్టర్ కత్తి పద్మారావు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# సామాజిక ఆలోచన శక్తి - అంబేద్కర్



- డా॥. బూర్గుల స్వరూప
ఎం.వి.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబ్‌నగర్.

**పరిచయం :**

ప్రపంచ జ్ఞాన చిహ్నం
మానవత్వపు హిమశిఖరం ప్రేమ సముద్రం
తరతరాల వెట్టి చాకిరి అంతానికి
చట్టాలనిచ్చిన మేధాశక్తి.
బహుజన ఉద్యమాల వేకువ చీకటిని చీల్చిన వెన్నెల
అణగారిన సామాజిక విముక్తి విధాత
చిన్న రాష్ట్రాలకు రూపమిచ్చిన కుంచె అంబేద్కర్

వీరు మద్య భారతంలోని మహువ గ్రామంలో 1891 ఏప్రిల్ 14న జన్మించారు. వీరి తండ్రి రాంజి, తాత మాలోజి సైన్యంలో పనిచేశారు. రాజీంకి మొత్తం 14 మంది పిల్లలు. భీంరావు వారిలో చిన్నవాడు. భీంరావు తల్లి భీమాబాయి. 1896లో అతని ఐదేళ్ల వయస్సులో కన్నుమూసింది. పిన్ని మీరాబాయికి అంబేద్కర్ అంటే అమితమైన ప్రేమ. భీంరావుకు తల్లిలేని లోటు ఆమె ద్వారా తీరింది.

ఆమె భీంరావును భీమా అని పిలిచేది. రాంజీ మాంసాహారం ముట్టేవాడుకాదు. మద్యపానం ఎరుగడు. వీరు మత ధార్మిక అంశాలపై అమితమైన ఆసక్తి కనబర్చి చర్చలను ఉత్సాహంగా పాలుపంచుకునేవారు. జ్యోతిభాపూలే ఆయనకు అభిమాని. ఆ రోజులలో అంటరానివారిలో మరీ ముఖ్యంగా మహార్‌లలో మూడు భక్తి మార్గాలు ఆచరణలో ఉండేవి. అవి కబీర్, రామానందుడు, నాద మార్గాలు, 1896లో రాంజి, అంబేద్కర్ కబీర్ మార్గాన్ని అనుసరించారు.

కబీర్ బోధించిన భక్తి మార్గం దయాగుణంలో, ఉపకార బుద్ధిలో, దైవాదీనతలో ఓదార్పును ప్రవచిస్తుంది. ఈ మార్గానికి చెందిన భక్తులు శ్రీకృష్ణుడిని, శ్రీరాముడిని కొలవడం ద్వారా నైతికంగా సంతుష్టిని, ఆధ్యాత్మికంగా ఉపశాంతిని పొందేవారు.

కబీర్ కుల వ్యవస్థను చీల్చి చెంచెడారు. ఈ కారణంగానే కుల వ్యవస్థ మూలంగా చెప్పరాని అవమానాలకు బాధలకు గురవుతున్న అస్పృశ్యులు కబీర్ మార్గాన్ని అనుసరించారు.

**సామాజిక ఆలోచన పరునిగా అంబేద్కర్ కృషి :**

సుమారు 40 ఏళ్ల అంబేద్కర్ ప్రజా జీవనంలో అనేక దశలు ఉన్నాయి.

**మొదటి దశ :**

సన్నాహక దశలో 1918 నుండి 1928 వరకు న్యాయవాదిగా వీరు జీవితంలో నిలదొక్కుకున్నారు. "ది ప్రొబ్లమ్ ఆఫ్ రూపీ" పేరుతో సమర్పించిన థీసెస్‌కు గాను ఆర్థిక శాస్త్రంలో అత్యున్నత డిగ్రీ పొందారు. చెరువుల్లో మంచినీరు తీసుకునే విషయంలో అస్పృశ్యుల హక్కుల కోసం మహా సత్యాగ్రహం నిర్వహించారు. మానవ హక్కుల కోసం పోరాటం చేసి అస్పృశ్యులకు సమానత్వం, స్వేచ్ఛ, పౌర హక్కుల కోసం అవిరళ కృషి చేశారు.

**అంబేద్కర్ ప్రజా జీవనంలో రెండవ దశ :**

1929 నుండి 1936 వరకు కొనసాగింది. అస్పృశ్యులకు ప్రత్యేక హక్కుల కోసం వీరు రాజ్యాంగ పోరాటం నిర్వహించారు. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులు, తన అనుభవాలకు అనుగుణంగా తన ఆలోచనలు మలుచుకున్నారు.

సిద్ధాంత రీత్యా ప్రత్యేక హక్కులు అంటే హిందువుల్లో అగ్ర కులాల నుండి భానిస వర్గాల రాజకీయ వేర్పాటుతనం సామాజికంగా వేర్పాటుకు గురయిన వారు రాజకీయంగా కూడా ఏర్పాటుకు గురవుతారని అంబేద్కర్ భావించారు. అస్పృశ్యులకు ప్రత్యేక కాలనీలు ఉండాలని,

"అస్పృశ్యులు భారత జాతీయ జీవనంలో ప్రత్యేక శక్తులు" అనే అంబేద్కర్ వాదించారు.

**మూడో దశ :**

1937 నుండి 1946 వరకు కొనసాగిందని భావించవచ్చు. ఇంటిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1937 (బొంబాయి శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో రెండు సాధారణ స్థానాలతో పాటు 15 రిజర్వ్‌డ్ స్థానాలకు గాను 13 స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంది. బొంబాయి శాసనమండలిలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్నారు. 1942 వైశ్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యుడయ్యారు. 1946 వరకు వీరు ఈ పదవిలో కొనసాగారు. ఆ సమయంలో అధికార బదిలీపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగేవి.

**నాల్గవ దశ :**

భారత రాజ్యాంగ పరిషత్ రూపకల్పన కమిటీ ఛైర్మన్‌గా సమర్థవంతంగా వ్యవహరించారు.

ఇక ప్రజా జీవనం చివరి దశలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 1956లో బౌద్ధమతం స్వీకరించారు. తన వేలాది మంది సహచరులను కూడా బౌద్ధమతంలో చేర్చారు. మార్క్సిజానికి వ్యతిరేకంగా బౌద్ధమతానికి విస్తృత ప్రచారకునిగా వ్యవహరించారు.

అస్పృశ్యులు, బడుగు వర్గాలను, సామాజిక భానిసత్వం నుండి విముక్తి కల్పించడం. వారి రాజకీయ ఆకాంక్షలు మతపరమైన భావోద్వేగాలకు సంస్కరణ ఉద్యమాలకు లోబడి ఉండాలనే స్థిర సంకల్పం అంబేద్కర్‌లో కలిగింది. అందువల్ల వారికి ప్రత్యేక హక్కులు కల్పించడం, నివాసినికి ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేయడం వంటి అంశాలకు అంబేద్కర్ ఎంతో పోరాటం చేశారు.

ఈ నాలుగు దశల్లో ఆయన తన దేశ వాసులు, ప్రపంచానికి ముందు ప్రొఫెసర్‌గా, బారిస్టర్‌గా, మేధావిగా, శాసనసభ్యునిగా, రాజ్యాంగ వేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ నాయకునిగా, మంత్రిగా, ఆధునిక మనువుగా, రాజ్యాంగ నిర్మాతగా వీటన్నింటికి మించి ఒక వర్గం నాయకునిగా ఆయన దర్శనమిచ్చారు.

హిందువుల్లో అగ్రవర్ణాల వారు తమ కులం పట్ల ప్రదర్శించిన వివక్షతకు, నిస్పృహకు గురికావడమే అంబేద్కర్ ఆలోచన విధానానికి ఆలంభనగా మారింది. ఈ వివక్షత ఆయనలో కొత్త ఆలోచనలు నింపింది. ప్రజాభిప్రాయాన్ని సమీకరించి విప్లవాలు తీసుకురావడంతో ఆయన నిష్ణాతుడు. దేశ చట్టాలను మార్చి అనేక విప్లవాలకు మూలమయ్యారు. కలల్లో విహరించే వ్యక్తి కాదు. ఆచరణవాది. ఆయనకు బలమైన సిద్ధాంతాలు ఉన్నాయి.

అంబేద్కర్ ఆలోచన మూలాలు మతంలో ఉన్నాయి. సామాజిక విప్లవం తీసుకువచ్చేందుకు దోహదం చేసేదే ఆ తత్వం. సామాజిక సిద్ధాంతం, రాజకీయ సిద్ధాంతం పరస్పర విరుద్ధమైనవి. రాజకీయ సిద్ధాంతం, స్వాతంత్ర్యం, సమానత్వాన్ని అనుమతిస్తుంది. అయితే సామాజిక సిద్ధాంతం వాటిని త్యజిస్తుంది. మెజార్టీ వ్యక్తుల రాజకీయ సిద్ధాంతం అందరి సామాజిక సిద్ధాంతం కావాలని అంబేద్కర్ ఆకాంక్షించారు.

సామాజిక సమున్నతి, రాజకీయ చైతన్యం, ఆధ్యాత్మిక భావోద్వేగం, అంబేద్కర్‌లో ఆలోచనలో ప్రధాన అంశాలు.

పేద ప్రజల ఆర్థిక సౌభాగ్యానికి తగిన ప్రాధాన్యతనిస్తుంది. రాజకీయ, సామాజిక జీవిగా మానవుని వైఖరి కారణంగా రాజకీయ సిద్ధాంతం సామాజిక చైతన్యానికి ప్రేరణగా నిలుస్తుంది. ప్రాథమిక హక్కుల పట్ల ఆయనకు అపార నమ్మకం ఉంది. పురుషులు, మహిళల మధ్య సమాన హక్కులు, వ్యక్తిగౌరవం, సామాజిక ఆర్థిక న్యాయం, సామాజిక అభివృద్ధి పెంపొందింపచేయడం, మానవ జీవితానికి సంబంధించిన అన్ని రంగాల్లో ప్రశాంతత, భద్రత చేకూరడం ద్వారా ఉన్నత జీవన ప్రమాణాలపై అంబేద్కర్‌కు ఉన్నత విశ్వాసాలున్నాయి. సామాజిక వాస్తవాలను అధ్యయనం చేసే వైఖరి ఆయన రాజీకయ తత్వానికి బలం చేకూర్చింది. రాజకీయంగా, ఆచరణాత్మకంగా వ్యవహరించేందుకు దోహదం చేస్తుంది.అదే సమయంలో నైతిక విలువలు, సాంప్రదాయాలను కూడా పాటించారు.

ఆధునిక భారత దేశంలో బ్రాహ్మణేతర సామాజిక సంస్కరణ ఉద్యమం, మౌలిక లక్ష్యానికి జ్యోతిభాపూలే, అంబేద్కర్ ప్రతీకలుగా నిలిచారు.

జాతీయ స్థాయిలో సాధారణ చైతన్యం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సంఘ సంస్కరణ ఫలితమే. సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేశారు. యాచన ద్వారా ఆత్మ ప్రభోధానికి పిలుపు ఇవ్వడం ద్వారా కోల్పోయిన హక్కులు తిరిగి పొందలేమని అవిశ్రాంత పోరాటం ద్వారానే సాధ్యమని అంబేద్కర్ ఉద్భోధించారు. అంబేద్కర్ తన జీవితాంతం బ్రాహ్మణిజానికి, కులవ్యవస్థ, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపారు. కుల వ్యవస్థ అంతం కావాలని అంబేద్కర్ ఆకాంక్షించారు.

**ముగింపు :**

బోధించు - సమీకరించు - పోరాడు అని నూతన సమాజ నిర్మాణానికి యుద్ధభేరి మ్రోగించి సామాజిక శక్తిగా, మనిషి ఎదుగుదలకు బౌద్ధమే మార్గమని, చెప్పిన మేధా సంపన్నుడు.

భారత నిర్మాతగా, బుద్ధుని భక్త కబీర్, పూలే అడుగుజాడల్లో నడయాడి సమాజాన్ని విశ్లేషనాత్మక అధ్యయనం చేసిన అంబేద్కర్ మన అందరికి మార్గదర్శకులు.

**ఆధార గ్రంథాలు :**


1) విశ్లేషణాత్మక అధ్యయనం - అంబేద్కర్ డబ్ల్యుఎన్ కుబేర్

2) దళిత అస్తిత్వ వ్యాసాలు - సంగిశెట్టి శ్రీనివాస్

3) కుల నిర్మూలన - మూలం డా॥ బి.ఆర్.అంబేద్కర్, అనువాదం డా॥ బోయ భీమన్న


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# భారత దేశ కుల నిర్మూలనలో - డా. బి. ఆర్. అంబేద్కర్ పాత్ర



- డా॥. ఎన్. ఎం. తారకేశ్వర్

ఆంధ్రోపన్యాసకులు, ప్రిన్సిపాల్, ఎస్.డి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, ముదిగుబ్బ, సత్యసాయి జిల్లా.

## 1.0. ఉపోద్ఘాతం :

భారతదేశంలో కుల వ్యవస్థ మానవ జీవితాలలో వేళ్లూనుకుపోయింది. అందులోను దళిత కులం అంటే సమాజం చాల చిన్న చూపు చూస్తుంది. స్వాతంత్ర్యము రాక మునుపు ఇంకా ఎన్నో అవమానాలు గుర్రైనారో తలుచుకుంటేనే బాధ కలుగుతుంది. అస్పృశ్యత, అంటరానితనం నిర్మూలన కోసం డా.బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యంగంలో 17వ నిబంధనలో పొందు పరచారు. అంతే కాకుండా కాలం గడుస్తున్న కొద్దీ సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో ఆయన వెలుబుచ్చిన అభిప్రాయాలు వాస్తవమవుతూ వచ్చాయి. రానురాను సామజిక అర్థిక, సమస్యల పై ఆయన సూచించిన పరిష్కారాలను, నివారణోపాయాలను అర్థం చేసుకొని అనుసరిస్తే ప్రస్తుత సంక్షోబాన్ని అధికమించటానికి, భవిష్యత్తులో మనకు మార్గదర్శకం కావటనికి అవి సహాయ పడుతాయి.

కుల నిర్మూలనందు డాక్టర్ అంబేద్కర్ తాను గమనించిన అంశాలు ఇలా చెప్పారు. సవర్ణ హిందువులలోని సంస్కర్తలు ఎంతో విద్యావంతులు. అయిన గాని, వారు తను కార్యకలాపాలను బలవంతపు వైధవ్యాన్ని, బాల్య వివాహలను రద్దు చేయటం వరకే పరిమితం చేసుకొన్నారు. కులాలను రద్దు చేయవలసిన అవసరాన్ని వారు గుర్తించలేదు, సరికదా కులవ్యవస్థకు -వ్యతిరేకంగా ఆందోళన జరిపే ధైర్యమూ లేకుండా పోయింది. వారికి అంబేద్కర్ ప్రకారం, భారతదేశంలో రాజకీయ విప్లవాల కన్న ముందు ఋషుల నాయకత్వంలో సాంఘీక, మతపరమైన సంస్కరణలు జరిగాయి. కాని బ్రిటిష్ పాలనా కాలంలో సంఘ సంస్కరణ కంటే రాజకీయ స్వాతంత్ర్యం ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకొన్నది. దానితో సంఘ సంస్కరణను నిర్లక్ష్యం చేయటం జరిగింది . సామ్య వాదులు ఈ కుల రాక్షసికి వృతిరేకంగార పోరాటం చేయవలసిందే అని అంబేద్కర్ సామ్యవాదులనుద్దేశించి చెప్పారు.

## 2.0. కీలక పదాలు :

సామ్యవాదం, కులవ్యవస్థ, సంఘ సంస్కరణ, స్వాతంత్ర్యము, అంటరానితనం, రాజ్యంగం,

## 3.0. కులం - పుట్టుపూర్వోత్తరాలు :

కులం శ్రమ విభజన మిద ఆధార పడ లేదనీ, అది శ్రామికుల విభజన మీద ఆధారపడిందని స్పష్టంగా

డా.అంబేద్కర్ చెప్పారు. అది ఆర్థిక వ్యవస్థ రూపంలో ఉన్నా నష్ట దాయకమే. సామాజ ఐకమత్యానికి అడ్డుగా నిలుస్తున్నా కులున్ని నిర్మూలించి, ప్రజాస్వామ్య సూత్రాలకు అనువుగా ఉండేలాగ స్వచ్ఛా, సమానత, సౌభ్రాతృత్వ సిద్ధాంతాలపై ఆధారపడి ఒక నూతన సమాజాన్ని నిర్మించ వలసిందిగా ఆయన హిందువులకు పిలుపునిచ్చారు. సమస్యకు, కులాంతర వివాహలు ఒక పరిష్కార మార్గంగా అయన సూచించారు. కులాలు నిలబడి ఉండటానికి శాస్త్రాల మీద విశ్వాసమే మూల కారణమని డా. అంబేద్కర్ గారు నొక్కి చెప్పారు. "ప్రతి పురుషుణ్ణి, ప్రతి స్త్రీని శాస్త్రాల దాస్యం నుంచి విముక్తులను చేయండి. శాస్త్రాలు ఆధారంగా ఏర్పడిన విష భావాలను వారి మేధస్సు నుంచి కాడిగి వేయండి. అప్పుడు అతడు కాని, ఆమే గాని సహ పంక్తి భోజనం చేస్తారు. కులాంతర వివాహం చేసుకోవాలని సూచించారు. కులవ్యవస్థ మొక్క దుర్మార్గపు ఆచారాల మీద కాకుండా హేతువు మీద సమాజం ఆధారపడాలని ఆయన అన్నారు.

**భాషా ప్రయుక్త రాష్ట్రలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనా ప్రభావం :**

భాషా రాష్ట్రల నిర్మాణంమే అంబేద్కర్ అంతిమ వ్యాఖ్యానం అని చెప్పవచ్చు. రాష్ట్రాల పునర్వభజన కమిషన్ వారికి విమర్శనాత్మకాంగా ఆయన చెప్పారు. డా.అంబేద్కర్ ప్రకారం కమిషన్ చేసింది ఏమంటే, ఉత్తర ప్రదేశ్, బీహర్ రాష్ట్రాలు ఎలా ఉన్నాయో అలానే ఉంచటం ద్వారా రాష్ట్రాల మధ్య వృత్యాసాన్ని సృష్టించటమే కాకుండా, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో మరోకొత్త పెద్ద రాష్ట్రాలను ఏర్పరచింది. హిందీ భాష మాట్లాడే ఉత్తర ప్రాంతాలన్నింటినీ సమీకృతం చేయటం ద్వారా ముక్కలైన దక్షిణ ప్రాంతంతో కొత్త రాజకీయ సమస్యను సృష్టించింది.

ఈ రెండు ప్రాంతాలలోనూ ఉన్న విస్తృతమైన సాంస్కృతిక విభేదాలను దృష్టిలో పెట్టుకొని, దక్షిణ ప్రాంతాం నాయకులు, ఉత్తర దేశ పెత్తనంపై వెలిబుచ్చిన భయాలు చూసి భవిషత్తులో ఈరెంటి మధ్య రగడలు. వచ్చె ప్రమాదం ఉన్నదని డా. అంబేద్కర్ ఊహించారు. "ఒక రాష్ట్రం, ఒక భాష" అనే సూత్రాన్ని కమిషన్ అనుసరించి ఉండవలసిందని ఆయన అభిప్రాయపడ్డారు. అనేక భాషా రాష్ట్రలు కాకుండా ఏక భాషా రాష్ట్రల ఏర్పాటును ఆయన కోరుకున్నారు. ఎందుకంటే, పటిష్టమైన, ప్రజాస్వామ్య రాజ్యనికి ప్రాతిపదిక అయిన సోదర భావం ఈరెండో పద్ధతిలో ఉంటుంది. అలకాకుండా మొదటి పద్ధతిలో అయితే రెండు భాషలు మాట్లాడే ప్రజల నాయకులు ఒకరితో మరొకరు పోటి పడటం వల్ల నాయకత్వం కోసం, పాలనావిధులు పంచు కోవటంలోనూ తగాదాలు వస్తాయి. ప్రజాస్వామ్యానికి ఈ అంశాలు సరి పడవు. ఏక భాషా రాష్ట్రలపై ఆయన సమ్మతి ఒక షరతుకు లోబడి ఉంది. అదే మంటే వాటి అధికార భాష హింధీ అయిఉండాలి.

భారత దేశంలో హిందీ ఆస్థాయికి వచ్చే వరకు ఇంగ్లీషు భాష కొన సాగాలి. ఏక భాషా రాష్ట్రలలో వాటి ప్రాంతీయ భాషను అధికార భాష యికి గనక పెంచినట్లయితే, అవి స్వతంత్ర జాతులుగా పెరిగే ప్రమాదం ఉన్నదని? ఆయన పసిగట్టారు. భారత దేశంలో ఆధిక్ సంఖ్యాకులు, అల్ప సంఖ్యాకుల మధ్య పరస్పర సంబంధం రాజకీయపరంగా ఉండదు. కుల పరంగా ఉంటుండి. అందులో మార్పు కూడ ఉండదు. చిన్న రాష్ట్రల ఏర్పాటు వలన ఈ బంధాలలో తీవ్రత తగ్గతుంది. భారతదేశానికి రెండో రాజధాని పట్టణాన్ని కూడా డా. అంబేద్కర్ సూచించాడు. అది దక్షిణాదిలో హైదరబాద్ నగరం గనక అయితే మంచిదని ఉత్తర దక్షిణ ప్రాంతాల మధ్య ఉద్రిక్త వాతావర్ణన్ని రాజుకీయ కేంద్రీకరణను తగ్గించటానికి ఉపయోగపడుతుందని ఆయన భావించారు.

**వృత్తిని బట్టి కుల విభజన :**

ఈ కళలో ఒక్కొక్క కళలలో ప్రావీణ్యం పొందిన వాళ్ళు ఒక కులంగా స్థిర పడటంతో ప్రత్యేక జాతిగా వ్యవహరించటం జరుగుతుంది. జాతిలో 'అర్థబలానికి ప్రాముఖ్యం. కాక పూర్వం 'అంగబలమే' ప్రధానంగా ఉండేది. కులంలోని సంఘీభావమే కుల సభ్యులందరి రక్షణ. భద్రత కలిగించే కవచం. నిజాన్ని తను సమాజాన్ని

విస్తరింప చేసుకొనే అవకాశం హిందువుగా లేకుండా పోవటా నికి కారణం కేవలం కులవ్యవస్థే. హిందూ మతంలో కులాలు నిలిచి ఉన్నంత కాలం హిందూ మతం ప్రచార మతం ఎన్నటికి కాజాలదు. కులాలు నశించకుండా ఇతరుల్ని హిందువుగా మార్చే శుద్ధి కార్యక్రమం అర్థరహితము. కుల నిర్మూలన కోసం డా. అంబేద్కర్ ఎంతో అద్భుతంగా కృషిచేశారు. ఈయన చేసిన కృషి అన్నన్య సామాన్యం. అందుకే ప్రజల హృదయాలలో ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. వాస్తవానికి కులవ్యవస్థ దురాచారాన్ని నిర్మూలించడంలో సమాజకి ఒక మార్గదర్శకం, కులవ్యవస్థ ఏ మత నమ్మకాలపై నిర్మించబడినదో ఆ మత నమ్మకాలను పూర్తిగా నాశనం చేస్తే నేగాని కులాన్ని నిర్మూలించడం సాద్యం కాదు.

ప్రతికులానికి ఒక సంస్కృతి కొన్ని విలువలు ఉంటాయి. వీటిని నాలుగు రకాలుగా విభజించడం జరిగింది.అవి 1. ఆర్థిక 2. రక్త సంబంధం 3. లైంగికత 4. కులవృత్తి భోధక విధానాలు. ఆహారోత్పత్తి, వస్తుత్పత్తి, సంతానోత్పత్తి అన్నవి జీవితానికి ముఖ్యం.మానవులందరూ ఈ భూమి మీద ఒకే లాగా పుడుతారు. జన్మ ఒకటే అయినా జనులు ఏ జాతిలో పుడితే ఆ జాతివారైపోతారు. జాతికోరకం నీతి ఉంటుంది. మూడు విషయంలో కూడా కులఆచారాలు పాటించాలి. అందరికి ఆకలి ఒకటే అయిన, ఆహార పదార్థాలలో విభజనలుంటాయి. ఆచారాన్ని అతిక్రమించిన వాడికి కులం పోతుంది. కులం పోతే కూడు పుట్టదు. ఒక ఆహర విషయంలో కాక ఆహర్యధారణలో కూడా కుల ఆచారాలుంటాయి.

కట్టుబాట్లు జాలికి తగ్గట్టు పాటంచాలి. యుగధర్మాలను బట్టి ఇవి నిర్ణీతమవుతాయి. యుగ ధర్మాలు మారిన కుల ధర్మాలు మారలేదు. యుగాలు మారినా కుల ధర్మాలు మాత్రం మారవు, కుల ధర్మాలు మార్చుకోవటం కష్టం. ప్రజలను  నాలుగు స్పష్టమైన వర్గాలుగా విభజించవచ్చుననీ ఊహ మీద చాతుర్వర్ణం సూత్రం ఆధారపడింది. ఈ విభజనం సాధ్యా మేనా? ఈ చాతుర్వర్ణ సూత్రం ప్లేటోనిక్ సిద్ధాంతానికి చాల దగ్గరగా ఉన్నట్లు కన్పిస్తుంది. స్వభావరీత్యా మానవులు మూడు వర్గాల క్రిందికి వస్తారని ప్లేటో మహాశయుడు చెప్పాడు. కొంతనుంది మనుష్యులు కేవలం ఆకలి బాధకే ప్రాముఖ్యం ఇస్తారట.అట్టి వాళ్ళను కార్మికులుగా, వర్తక వ్యాపారులుగా కేటాయించాలంట. మరి కొందరు ఆకలి బాధకు అదనంగా ధైర్య సాహసాల కలిగి ఉంటారట.

అట్టివాళ్ళ దేశరక్షక యోధులు, శాంతిరక్షకులు. ఇంకా కొందరు ఈ భౌతిక విషయబుల వెనుక నున్న విశ్వజనీనతనూ కార్యకారణ సంబంధాన్ని గ్రహించగల శక్తి కలిగియుంటారట. అట్టి వాళ్ళే శాసన కర్తలట, అది ప్లేటో మహాశయుని సిద్ధాంతం. కులం, వర్ణం రెండింటి మూలసూత్రాలు ఒకటి కాదు. వాటి మధ్య ప్రాథమికమైన బేధం చాల ఉంది. కేవలం బేధం మాత్రమేకాదు. ఆరెండూ ఒకదానికొకటి పరస్పర విరుద్ధమైనట్టివి. ఇందులో మొదటిది (కులం) పుట్టక మీద ఆధారపడినట్టిది. రెండవది (వర్ణం) అర్హత మీద ఆధారపడినట్టిది. పుట్టకరీత్య ఒక ఉన్నత స్థానంలో ఉన్నవారిని అంటే అర్హతను బట్టి వచ్చిన స్థానం కాదు. ఆ ఉన్నత స్థానాల నుంచి వారిని బలవంతంగా మనం ఎలా ఖళీ చేయించగలం? అలాగే పుట్టుక కారణంగా తక్కవ స్థాయిలో ఉన్న ఒక ప్రజ్ఞావంతుణి, అతని నిజమైన అర్హతను బట్టి అతనికి రావలసిన ఉన్నతస్థాయికి చేరేటట్టు మనం ప్రజల్ని ఎలా బలవంతం చేయగలం? అలా చేయాలంటే ముందుగా వ్యవస్థను భగ్నం చేయక తప్పదు.

కుల వ్యవస్థను భగ్నం చేయకుండా వర్ణవ్యవస్థను స్థాపించలేము. పుట్టకమీద ఆధారపడియున్న ఈనాటి నాలుగు వేల కులాలను అర్హత ప్రాతికపదికంగా ఉండే నాలుగు వర్ణాల క్రిందకు ఎలా తీసుకరావటం ? చాతుర్వర్ణ సూత్రాన్ని పట్టుకొన్ని వేలాడుతున్న వాళ్ళు ఎదుర్కోవలసిన మొదటి ఇబ్బంది ఇది. హిందూ సమాజం  అనేక కులాల సమ్మేళనం. ప్రతి కులము అదోక పరిమిత సంస్థ. కాగా అందులోకి కొత్తవారికి ప్రవేశం లేదు. ఇతర మతాలవాళ్ళను, జాతులను తను మతంలో కలుపుకొని తద్వారా తమ మతాన్ని, తమ సమాజాన్ని విస్తరింపజేసుకొనే అవకాశం హిందువులకు లేకుండా పోవటానికి కారణం కేవలం కుల వ్యవస్తే.

## 4.0. ముగింపు :

కులవ్యవస్థ పై డా. బి.ఆర్.అంబేద్కర్. ఈవ్యాసం ఉన్న అనేక అంశాలను డాక్టర్ గోల్డెన్ వీజెర్.నరవర్గ శాస్త్ర సెమినార్‌లో చదివారు. సహజంగనే ఆయన కులవ్యవస్థ సమస్యను, నరవర్గ శాస్త్ర దృక్పథంతోనే చూశారు. భారత దేశంలోని జనాభా ఆర్యుల, ద్రావిడుల మంగోలియన్ల, స్కిథియన్ల సమ్మిశ్రం అని ఆయన సూచించారు. నరవర్గ శాస్త్ర రీత్య చూస్తే మానవులలోని భిన్న తెగల ప్రజలంతా సంకర జాతివారే. ఆయన ప్రకారం భారత ఉపఖండంలో ఈ చివర నుంచి ఆ చివరి వరకు గల ప్రజలను సాంస్కృతికంగా కలిపి ఉంచుతుంది. కులం విషయంలో వివిధ-ప్రామాణిక సిద్ధాంతాలను బేరీజు వేసిన తర్వాత డాక్టర్ అంబేద్కర్ ఏమంటరంటే బాహ్య వివాహ పద్దతిపై అంతర్వివాహము పద్దతిని రుద్దడమే కుల సముదాయాలు ఏర్పడటనికి ముఖ్య కారణం అని డా.బి.ర్.అంబేద్కర్ కొనియడారు.

## 5.0. ఆధార గ్రంథాలు :

1) డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు. సంపుటం-1,ప్రధాన సంపాదకులు, ఆచార్య పేర్వారం జగన్నాథం, ఉపాధ్యక్షులు, తెలుగు విశ్వవిద్యాలయం.

2) దళిత కథల సంకలనం - ఆచార్య రాచపాళెం చంద్ర శేఖర్ రెడ్డి, కె. లక్ష్మీనారాయణ..

3) తెలుగు సాహిత్వ చరిత్ర -ఆచార్య జి. నాగయ్య.

★★★

Vol. 22 | Spl. Issue 5 | May 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# జాతీయ సమైక్య వాది - బోయి భీమన్న



- డా॥. వెంకట్ బాలగోని (టి.ఫ్.సి), సినీ రచయిత, హైదరాబాద్.

## 1.0.ఉపోద్ఘాతం :

తెలుగు సాహిత్య వేత్తలలో బోయ భీమన్న ఓ విలక్షణమైన సాహితీ వ్రత. దళితుల ఆత్మగౌరవం పెంపొందించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో పయనించినప్పటికీ ఆయనది సమానత - సమైక్య సూత్రం.

“బానిసతము బాపుమురా...

భారత భూమికి భాగ్యం తేరా

సకల దేశముల సర్వమానవుల

సౌమ్య సాధింపుమురా... “ అంటూ అణరారిన వార్గాల చైత్యం గళ మీట్టిన సాహితీ వేత్త బోయి భీమన్న. ఆయన భావకవుడు ప్రకృతి సౌందర్యం, స్త్రీ సౌందర్యం నుండి సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలు, అవినీతి, కార్మిక శ్రమ దోపిడీ, రైతు పడే కష్టాలు మొదలగు అనేక అంశాల మీద రచన చేసిన గొప్ప సమైక్యత వాది బోయి భీమన్న.

## 2.0. కీలకాంశాలు :

సాహితీ వేత్తలు, ఆశయాలు, సమైక్యవాదం, స్త్రీ సౌందర్యం, ఆత్మగౌరవం, సర్వ మానవులు, ఆర్థిక అస మానతలు, అభ్యున్నతి, ఆదర్శం - సంక్షేమం, సమసమాజ స్థాపన.

## బోయి భీమన్న బాల్యం :

తెలుగు సాహిత్యంలో తనకంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కళా ప్రపూర్ణుడు బోయ భీమన్న. పద్యం, పద్యం, గేయం, నాటకం, నాటిక, వచన కవిత్వం మొదలగు అనేక సాహితీ ప్రక్రియలో దాదాపు 70 పైగా రచనలు చేసి జాతీయ కవిగా ప్రసిద్ధి కెక్కాడు. బోయి భీమన్న 1911 సెప్టెంబర్ 19వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా మామిడి కూతురులో జన్మించాడు తండ్రి పుల్లయ్య తల్లి నాగమ్మ వీరిది పేద కుటుంబం మంచి-మర్యాద సంప్రదాయాలు తెలిసిన కుటుంబం.పుల్లయ్యకు ఐదుగురు కొడుకులు వారికి మంచి పాండవులు పేర్లు పెట్టుకున్నాడు. ఆ క్రమంలోనే రెండవ వాడు భీముడు కాబట్టి రెండవ కుమారుడికి భీమన్న అని పేరు పెట్టుకున్నాడు. వీరికి ఒక ఆడపిల్ల కూడా ఉంది.

బోయి భీమన్న 1935 సంవత్సరంలో బి.ఏ, 1937 సంవత్సరంలో బీఈడీ పూర్తి చేసి బోర్డు స్కూల్ లో ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించాడు. పంచలంచెలుగా ఉన్నత పదవులు అలంకరించి వాటికి వన్నెతెచ్చాడు. ఆంధ్రప్రదేశ్ అనువాద విభాగం డైరెక్టర్ గా రిజిస్టర్ ఆఫ్ బుక్స్ గా 1964 వరకు కొనసాగాడు. తరువాత బోయ భీమన్న సాహిత్యం వైపు ఆకర్షితులై ఎన్నో వైవిధ్య ఫలితమైన సాహితీ పరిచయం చేశాడు. వీరు దాదాపు 70 పైన పుస్తకాలు రాశారు. కథ,నవల,నాటకం,నాటిక కవిత్వం మొదలు అనేక సాహితీ ప్రక్రియలను అద్భుతమైన రచన చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారు ఒక సాహిత్య పీఠం ఏర్పాటు చేసి ఈ రచనలు అన్నిటిని ప్రచురిస్తున్నారు. వెరీ కొన్ని ముఖ్యమైన రచనలు 'గుడిసెలు కాలిపోతున్నాయి' కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు1973లో లభించింది. కూలి రాజు (1946) రాగ వసిషం రాఖీలు, ఏమన్నా ఉగాది, భీమన్న కావ్య కుసుమాలు, మోక్షం నా జన్మ హక్కు, చివరి మెట్టు మీద శివుడు, కూలి శతకం, పిల్లి శతకం మొదలగు అనేక సాహితీ రచన చేశాడు.

బోయ భీమన్నకు కళా ప్రపూర్ణ (1971), పద్మశ్రీ ( 1973) కాశీ విద్యాపీఠం గౌర డాక్టర్(1976) కేంద్ర సాహిత్య అకాడమీ పురష్కారం,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గౌర డాక్టరేట్ (1991) పద్మ విభూషణ్ (2001) తెలుగు సాహిత్యానికి వన్నె తేచ్చి న మహనీయులు బోయ భీమన్న 2005 సెప్టెంబర్ 16వ తేదీన మరణించాడు.

బోయి భీమన్న సమాజం దాదాపు అన్ని వర్గాల ప్రజలలో ముఖ్యంగా దళిత వర్గాల ప్రజలలో చైతన్యం రేకెత్తించి వారి సమస్యలకు పరీక్ష పరిష్కార మార్గాలను వైపు నడిపించాడు.

## 4.0. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో - బోయి భీమన్న :

సమాజంలో వివక్షత గురైన షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాల వారిని సంస్కరించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారు. వారిని ఆదర్శంగా తీసుకున్నాడు బోయి భీమన్న. పేదరికం, అంటరానితనం,నిందలు, అవమానాలు అవహేలనే రచనా శిల్పంగా మార్చుకొని స్వానుభవాలతో అక్షరాలే ఆయుధంగా అనుక్షణం ఉద్యమించిన ఉద్యమకారుడు బోయి భీమన్న.'వ్యక్తుల వికాసమే జాతి.... జాతుల వికాసమే వసుధ.. వసుదైక రాజ్యమే మానవలోక సంపూర్ణ ఫలం' అని నమ్మి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ఉద్యమించాడు అంబేద్కర్ రాసిన "ఎనిహిలేషన్ ఆఫ్ ది క్యాస్ట్" అనే గ్రంధా న్ని "కుల నిర్మూలన"గా తెలుగులోనికి భీమన్న అనువదించి త్రికరశుద్ధి తో అంబేద్కర్ ఆశయాలను బహుళ ప్రచారం చేశాడు.

మన సమాజంలో ఉన్న సామాజిక అసమానతలు, కుల, మత, వర్గ, వర్ణ, లింగ విచక్షణ దళితులపై జరిగే వివక్షత మొదలగు సమస్యలే తన ఇతివృత్తాలుగా మలిచి ఎన్నో సందేశాత్మక నాటకాలు రాశాడు. వాటిలో "పాలేర్", "కూలిరాజు" , "అసూయ", "ప్రగతి", "అసూయ", "ప్రగతి", "పడిపోతున్నగొడలు", "రాగవాసిష్టం", "ఆదికవి వాల్మీకి", "వేద వ్యాసుడు", "ధర్మవ్యాధుడు", "బాలయోగి", "చిత్రకళా ప్రదర్శన", "రవీంద్రుడి చండాలిక" (అనువాదం), మొదలుకొని అనేక నాటకాల ద్వారా ప్రజాస్వామ్య దేశంలో దళితుల హక్కులు సాధించుకోవాలనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను "పాలేరు" నాటకం ద్వారా అంబేద్కర్ ఆశలను ముందుకు తీసుకెళ్లాడు బోయి భీమన్న. ఈ నాటకంలో వెంకన్న అనే దళిత యువకులు తన కామందు దగ్గర పాలేరు. తన యజమాని దగ్గర కూలి పనులు చేస్తూనే మరొక పక్క కష్టపడి చదివి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాన్ని సాధించాడు. అధికారాలన్నిటిని దళితుల అభివృద్ధి కోసం ఉపయోగించిన గొప్ప ఆదర్శ పాత్ర.

## 5.0. బోయి భీమన్న సాహిత్యం ...... సమైక్యవాదం :

బోయి భీమన్న సాహిత్యం దళితుల అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసం వారి జీవితాలను సంస్కరించిన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచాడు అయితే ఆయన సాహిత్యం కేవలం దళితుల అభ్యున్నతికే పరిమితం కాలేదు. సామాజిక శ్రేయస్సు, జాతీయ సమగ్రత కు ఎంతగానో దోహద పడింది. ప్రస్తుత సమాజంలో ఉన్న సమస్యలు ప్రధాన ఇతివృత్తం గా ఎంచుకొని ఎన్నో వైవిధ్య మైన రచన చేశారు. సమాజ శ్రేయస్ కు జాతీయ సమగ్రతకు అంతగా దోహదపడ్డాయి.

పిల్లిని దశకునంగా భావించే సాంప్రదాయాన్ని తిప్పికొడుతూ .....

"శ్రీకారం లో నీతి

షా కారము కలిగి యుండుటన్..జగమెల్లన్

శ్రీకారం నర్చించును......."(పిల్లి శతకం) అని కొత్త సిద్ధాంతం ఈ శతకాన్ని ప్రారంభించాడు బోయి భీమన్న.

ఎలుకపై పిల్లికి పిల్లిపై ఎలుకకు లేనిపోని అపోహలు సృష్టించి వాటి మధ్య వైరం సృష్టించడం అనే జాతి విద్వేషాలను రెచ్చగొట్టే కొంతమంది స్వార్థపరుల స్వార్థం గురించి ఎంతో చక్కగా ఈ శతకం ద్వారా స్వార్థపరులు కళ్ళు తెరిపించారు.. అదే విధంగా "అర్థమునకు దాసులైన వ్యర్థ మనుజుల" రీతిని మోసం చేసి తోటి మనుషులను దోచుకునే అవినీతి పరులకు గురించి ఎంతో చక్కగా వివరించాడు బోయి భీమన్న. రైతు సంక్షేమం గురించి రైతు సమాచారం చేస్తున్న సేవ గురించి చక్కగా తెలియజేశారు.

దళితుల, ముస్లిం ఆహారపు అలవాటులను హేళన చేసి విద్వేషాలను రెచ్చగొట్టి వాటిని నిషేధించేలా చేసిన మతోన్మాదులు కళ్ళు తెరిపించాడు"మాంసము మాషమవదే..."అనే పద్యం ద్వారా బోయి భీమన్న.

"మేడలు పెరిగాయి....

మురికివాడని పెరిగాయి....

తోటి వానీ శ్రమ ఫలము దోచుకొనుట తో.... అంటూ భారత దేశములో ఆర్థిక సమానతలు తీవ్రమవుటం చూసి చెల్లించి పోయాడు బోయి భీమన్న. దేశంలో ఆర్థిక వనరులన్నీ ఏ కొద్ది మంది చేతులలో కేంద్రీకృతమై ఉన్నవాడు ఉన్నవాడిగాను లేనివాడు మరింత లేనివాడిగాను మారిపోతున్నారు ఆర్థిక వ్యత్యాసాలను చూసి ఎంతో కలత చెందాడు బోయి భీమన్న.

"లంచగొండితనం

మన జాతీయ క్రీడ కాదా ...

దీనికి నోబెల్ ప్రైజ్ ఇస్తే ..

ప్రతి ఏడాది అది మన అదే కదా...." ఈ విధంగా భారతీయ సమాజంలో జరుగుతున్న అవినీతి లంచగొండి అక్రమాలను ధైర్యంగా సమాజానికి తెలియజేసిన గొప్ప నిజాయితీపరుడు భీమన్న.

"కొండలను బండలుగా మారుస్తూ...

శ్రమజీవుల సేమత కీ

బలమైన శక్తి ఉందని"... శ్రామికుల శక్తి శ్రామికుల ఐక్యత గురించి (బొమ్మల బజారు) కవితలు ఎంతో అద్భుతంగా తెలియజేశాడు.

"మతం మత్తుమందు లాంటిది"... అన్న కారల్ మార్క్స్ సిద్ధాంతానికి భిన్నంగా "మతం విషం... ఆత్మను చంపుతున్న విషం ...."(గుడిసెలు కాలిపోతున్నా) అనే నాటకంలో తన అభిప్రాయాన్ని గట్టిగా ఎలుగెత్తి సాటాడు భీమన్న.

"ఏది హిందూ....?

ఏది ముస్లిం .....?

ఏది క్రైస్తవము ....? (ఏది హిందూ- రాఖీ)

అన్ని మతం సారం ఒకటే ....'' హృదయమే మతం''అని భిన్నత్వంలో ఏకత్వాన్ని ఏకత్వంలో భిన్నత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సమైక్యవాది బోయి భీమన్న.

## 6.0. ముగింపు :

సాహిత్యం సమాజం నుండి పుడుతుంది సమాజం హితం కోరేది సాహిత్యం .కావున సమాజ శ్రేయస్సు కొరకు తన సాహితీ జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి బోయి దళితుల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలను ఆదర్శంగా తీసుకుని ఎన్నో వైవిధ్య ఫలితమైన రచనలు చేశాడు. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్యాయం చూసి సహించలేక మానవ శ్రేయస్సు కోసం భిన్నమైన రచనలు చేశాడు భీమన్న. ముఖ్యంగా జాతీయ సమైక్యతను ప్రారంభించే కులం,మతం,అవినీతి శ్రామికుల దోపిడీ, ఆడి పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, హింస హత్యాకాండలు మొదలగు అనేక సమస్యలపై రచన చేసి యువతీ యువకుల్లో చైతన్య భావాలను ఏకత్తించిన విలక్షణమైన సాహితీ వేత్త బోయి భీమన్న.

## 7.0. ఆధార గ్రంథాలు :


1. బోయి భీమన్న సమగ్ర సాహిత్యం.......ఆచార్య అనుమాండ్ల భూమయ్య
2. పిల్లి శతకం .......బోయి భీమన్న
3. దాస్ క్యాపిటల్ .... కార్ల మార్క్స్


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# దళిత సర్వోదయ ఉద్యమ సాహితీ వేత్త - కుసుమ ధర్మన్న



- డా॥. కె. డి. డి. మృణాళిని

ఉపాధ్యాయులు, హైదరాబాద్.

## 1.0. ఉపోద్ఘాతం :

భారతీయ సమాజాన్ని పట్టిపీటిస్తున్న సనాతన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, మూఢనమ్మకాలు, కులతత్వం, బానిసత్వం - వెట్టి చాకిరి, పేదరికం, నిరుద్యోగం మద్యపానం , నిరక్షరాస్యత మొదలైన సమస్యలు కలవు. ఈ సమస్యలతో సత మతమవుతున్న మన సమాజాన్ని సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు కవులు కళా కారులు సాహితీ వ్యక్తులు, ఉద్యమకారులు తమ వంతు ప్రయత్నాలు చేశారు. ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క పందాలు అనుసరించారు. వాటిలో ముఖ్యమైనవి సామాజిక రాజకీయ ఉద్యమాలు, దళిత ఉద్యమాలు, స్త్రీ వాద ఉద్యమాలు, రైతాంగ గిరిజన పోరాటాలు, సారా వ్యతిరేక ఉద్యమాలు సాహితీ ఉద్యమాలు.

భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలన, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన దళిత ఉద్యమ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో దళితుల సంక్షేమం కోసం 'మా కొద్ది నల్ల దొరకతను' అని వెలివెత్తి సాటిన తొలి తరం దళిత సర్వోదయ ఉద్యమ సాహితీవేత్త కుసుమ ధర్మన.

## 2.0. కీలకాంశాలు :

ఉద్యమాలు దళిత సంస్కరణలు, అంటరానితనం నిర్మూలన, సౌమ్యవాద భావాలు, అవినీతి నిర్మూలన.

## 3.0. కుసుమ ధర్మన్న - బాల్య జీవితం :

అణగారిన దళిత వర్గాలను (మాలలను) సంస్కరించడానికి ఉద్యమించిన ఉద్యమకారుడు కుసుమ ధర్మన్న వీరు 1884వ సంవత్సరంలో రాజమహేంద్రవరంలో లక్ష్మీవారపు పేటలో కుసుమ వీరాస్వామి, నాగమ్మ దంపతులకు జన్మించాడు. వీరిది నీతి, నిజాయితీ, మంచి క్రమశిక్షణ గల వ్యవసాయ కుటుంబం. కుసుమ ధర్మన్న భార్య పేరు లక్ష్మీనారాయణమ్మ. వీరి అన్యోన్య దాంపత్యం గుర్తుగా వీరికి ఆరుగురు సంతానం. పతిత పావన మూర్తి,మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ, భాగ్యలక్ష్మి, కాశీ విశాలాక్షి, చిత్తరంజన్, భగవంతుడు. మీరు ఆది ఆంధ్ర జూనియర్ ఎలిమెంట్ స్కూల్లో ఐదవ తరగతి చదివాడు. తర్వాత థర్డ్ ఫారం పూర్తి చేసి ఆయుర్వేదంలో 'వైద్య విద్వాన్' అను పట్టా వైద్యశాస్త్రంలో పొందారు. మీరు బహు భాష కోవిదుడు తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, హిందీ, ఉర్దూ భాషల్లో

మంచి ప్రావీణ్యం ఉంది. కుసుమ ధర్మన్న చిన్నతనం నుండి మంచి ఆదర్శ భావం గల వ్యక్తి .విద్యార్థులు దశ నుండే సంస్కరణలు అంటే ఆసక్తి కనిపరిచేవాడు. ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు ఈరువురు రాజమహేంద్రవరం వాసులు కావడం వల్ల కుసుమ భీమన్న పై ప్రత్యక్ష ప్రభావం పడింది. తమ జాతి సమాజంలో హీనంగా చూడబడుతుందని, సామాజిక వివక్షతకు గురవుతుందని చూసి సహించ లేక 'హరిజన శతకం' అనే గ్రంధాన్ని రాసి దళితులలో చైతన్యం తీసుకురావడానికి గట్టిగా ప్రయత్నించాడు. ఆ సమయంలో హైదరాబాదులో ఉన్న భాగ్యరెడ్డి వర్మ, బి.ఎస్. వెంకట్రావు మరియు అరిగే రామస్వామి లాంటి ఉద్యమకారులతో సత్సంబంధాలు ఏర్పడడంతో అంటరానితనం నిర్మూలన కోసం తనలో ఉద్యమ భావాలు పురుడు పోసుకున్నాయి. తరువాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు రేపు ఆకర్షితుడై , ఆయన అడుగుజాడల్లో నడుస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి వారి ఆశయాలను గురించి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి ప్రచారం చేసిన మొదటి వ్యక్తి కుసుమ ధర్మన్న.

## 4.0. దళిత ఉద్యమ వైతాళికుడు - కుసుమ ధర్మ కవీంద్రుడు :

తెలుగు గడ్డమీద ఉన్న చదువుకున్న అతికొద్ది మంది దళిత కవులలో కుసుమ ధర్మన్న ఒకరు. తన చిన్నతనం నుండి తాను ఎదుర్కొన్న వివక్షతను, అనుభవించిన అవమానాలు, అవహేళనలు స్వానుభవంతో వర్ణించి రవీంద్రుని

గేయ సంపుటి ఆవేదన ఆక్రందనలతో తన ఆవేదనను వ్యక్తపరిచాడు....

"ఎందుకు మమ్మల్ని అస్పృశ్యులుగా చూస్తున్నారు ...వెలి వేస్తున్నారు ....?
ఊరికి దూరంగా పెడుతున్నారు.....?
ఏ పాపం చేసింది మా జాతి.....?

అంటూ గర్జించిన దళిత సాహితి ఉద్యమ వైతాళికుడు కుసుమ ధర్మన్న. అంతేకాకుండా హెూటల్లో రెండు క్లాసులు పద్ధతి, క్షవరాలు చేయడంలో వివక్షత, దోసి దూసిళ్ళలో తాగే నీరు పోసే పద్ధతి, భోజనాల్లో ప్రత్యేక కంచాలు, సహబంతి భోజనాలను అనుమతించకపోవడం, ఆలయాల్లో ప్రవేశం నిషేధించడం, పేరు పెట్టి పిలవకుండా ఊరే.... ఓసే.... అని అ మర్యాదగా పిలవడం ...ఇలా అనేక పద్ధతుల్లో వివక్షతకు గురిచేస్తున్నారు. అకారణంగా దళితులతో ఘర్షణకు దిగడం, దౌర్జన్యాలు చేయటం, దళిత వాడలను తగలబెట్టటం సామాజిక బహిష్కరణకు గురి చేయటం అనేక కష్టాలను చూసి సహించలేక 1933లో 'దళిత శతకం' రచించారు. దానిలో దళితుల గురించి....." ఆత్మ గౌరవంబు నలరంగ బాటరా" అని ఉద్బోధించిన ధర్మన్న. వర్ణధర్మం పేరుతో భారత సమాజంలో నెలకొని ఉన్న హెచ్చుతగ్గులను నిరసించిన జాతీయత వాది కుసుమ ధర్మాన.

## 5.0. ఆంధ్ర తొలి సామ్యవాది - కుసుమ ధర్మన్న :

దళితుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం శత విదాల ప్రయత్నం చేసిన దళిత పక్షపాతి కుసుమ ధర్మన్న. సమాజంలో ప్రజలంతా ఒకటే ఒకరు ఎక్కువ.. మరొకరు తక్కువకాదని.. కుసుమ ధర్మన్న విశ్వాసం." సమ సమాజ భావనతో మనిషిని మనిషిగా గౌరవించే సమాజం మాకు కావాలి" అని గట్టిగా ఎలుగెత్తి చాటిన గొప్ప స్వామ్యవాది కుసుమ ధర్మన్న.

1930 దశకంలో గాంధీజీ హరిజన సమస్యలతో ఉద్యమిస్తున్న రోజుల్లో గాంధీజీ రాజమండ్రి కి వచ్చారు.హరిజన సమస్యలపై మాట్లాడటానికి రావలసిందిగా రాజమహేంద్రవరం కాంగ్రెస్ కమిటీ సభ్యుడు గా వున్నా కుసుమ ధర్మన్నను గాంధీ కోరినప్పుడు ఆయన నిరాకరించాడు. నువ్వు నిజంగా హరిజన సమస్యలు గురించి వస్తే నీవు మా దగ్గరికి వచ్చి మాట్లాడాలని కోరడమే కాదు ప్రజల మధ్యకు గాంధీని రప్పించి నిజమై సామ్యవాది కుసుమ ధర్మన్న.

అప్పటికి సామ్యవాద భావాలు కానీ కమ్యూనిస్టు ఉద్యమాలు గాని మన మన రాష్ట్రంలో ప్రవేశిస్తారని స్వామివారి భావాలు ధర్మన్న పై చాలా ప్రభావితం చేశాయని చెప్పడానికి ఆయన రచన'' ధన్యవాదాలు సహించని హిందూయిజం'' రజువు చేశాయి.

''కుల వ్యవస్థను వాస్తవక దృక్పథంతో అర్థం చేసుకోవాలంటే దానికి వర్గ దృక్పథమే శరణ్యం. వర్గ దృక్పథం లేని కుల విశ్లేషకులు నిర్మూలన అనే లక్షణానికి విరుద్ధంగా నడుస్తుంది'' అని భావించాడు ధర్మన్న. అంతేకాకుండా కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం ఎక్కడ బలంగా ఉంటుందో అక్కడ కుల పీడన తక్కువగా ఉంది దళితులపై మహిళలపై దాడులు ఎలా తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో అంటరానితనం లేదు .ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే ఇక్కడ వివక్షత ,అత్యాచారాలు పెత్తందారుల ఆధిపత్యం తక్కువనే చెప్పాలి. కుసుమ ధర్మ కుల వ్యవస్థ లేని ఇలాంటి సమాజాన్ని కోరుకున్నాడు.తన యావత్ జీవితం దళితుల సంక్షేమం కోసం సామ్యవాద సమాజం కోసం త్యాగం చేశారు.

## 6.0. మా కొద్దీ నల్లధరతనం......?

భారతదేశంలో బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నాయకత్వంలో ఎన్నో స్వాతంత్ర ఉద్యమాలు జరిగాయి. మన మాతృదేశంలో మన భారతీయుడు బానిసలుగా చేసి ఎంతో హీనంగా బ్రిటిష్ వారు పరిపాలిస్తున్నప్పుడు వాళ్ళ కు వ్యతిరేకంగా ప్రముఖ తెలుగు సాహితీ గరిమెళ్ళ సత్యనారాయణ ' మా కొద్దీ తెల్ల దొరతనము' అని 1921 సం.లో వెలిగెత్తి చాటారు.

స్వాతంత్రం వచ్చి అంటరానితనమును నిర్మూలించుకుండా దళితులను పశువుల కన్నా హీనంగా చూస్తే 'మాకొద్ది నల్ల దొరతనము 'అని ధైర్యంగా మన పాలకున్న ప్రశ్నించిన గొప్ప రచయిత కుసుమ ధర్మన్న. ఎప్పుడైతే అస్పృశ్యత భావం తొలిగిపోతుంది అప్పుడే దళితులకు నిజమైన స్వాతంత్రం అని నమ్మి హరిజనోద్యమ స్ఫూర్తి తో ఈ గేయం కుసుమ.ధర్మాన.

''మాకొద్దీ నల్ల దొరతనము దేవా!
మా కొద్దీ నల్ల దొరతనం....
మాకు పదిమందితో పాటు పరువు
గలుగకయున్న మా కొద్దీ నల్ల దొరతనము...
పండెండు మాసాలు పాలేరు ధనమున్న
పస్తులు పడుతూ బ్రతకాలండీ
ఆలికూలీ జేసీ తీరాలండీ
పిల్లగాడు పశువుల గాయాలండి
పగలూ రెలూ పాటు పడాలండీ
కట్ట గుడ్డ కూడు గిట్టదండీ
రోగమొస్తే నాగ దప్పదండీ
అప్పు తీరదీ చిత్రమెనండీ
ఈనిప్పు పైనిక మేము నిలువ లేమో తండ్రీ ॥మా॥

పాడి పంటలు మేము కూడా బెడితే వారు
కూర్చుని తింటా మంటారు
నాములిచ్చి నట్టేట ముంచేరు

ఏంచి అప్పు - అప్పు పెంచుతారు
చెంప కొట్టి కొంప లాగుతారు
......................................
...........................                    ॥మా॥

కుసుమ ధర్మన్న గేయం నుండి స్ఫూర్తి పొందవచ్చు...

"స్వంత పాలన చేసేద్ధ మంతారు
చెంతకునము జెర నీరు
స్వరాజ్య మనుచు సర్కారుతో పోరాడి
స్వాతంత్రము నడుగు తారు
మాకు స్వతంత్ర మియ్య మంతారు
మాకు హక్కు లేదంటే స్వరాజ్య మెక్కడ దక్కు
మాకు హిందు సంగము నందు
స్వాతంత్ర మాగు వరకు
మా కొద్దీ నల్ల దొరతనము...."

అంటూ తెల్ల దొరల అవినీతిని ప్రశ్నించిన సాహిత్యం కుసుమం కుసుమ ధర్మన్న.

## 7.0. ముగింపు :

కుసుమ ధర్మన్న తొలి తరం దళిత కవులలో బాగా చదువుకున్న మేధావి. దళితుల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆంధ్రప్రదేశ్ మొట్టమొదట ప్రచారం చేసిన మొదటి అంబేద్కర్ వాది దర్మన్న.1930 రాజమహేంద్రవరం కాంగ్రెస్ కమిటీగా దళితుల సమస్యలపై అందితో సమానంగా పోరాడిన యోధుడు. అయితే స్వాతంత్ర అనంతరం కుల వ్యవస్థ అంటరానితనం రూపుమాపినప్పటికీ ఆశించిన స్థాయిలో జరగలేదు. ఎంతో కొంతమంది దళితులు ఉన్నత విద్యావంతులై ఉన్నత ఉద్యోగాలు స్థిరపడ్డ వివక్షతకు గురికాక తప్పటం లేదు. దళితులు ఆర్థికంగా నిలద్రొక్కుకుని స్వతంత్రంగా జీవిస్తున్న సహించలేని అగ్రవర్ణాల ఆగ్రహానికి గురికాక తప్పటం లేదు. ఏదో ఒక నెపంతో దళితులతో ఘర్షణకు దిగటం, దౌర్జన్యాలు చేయడం దళితవాడను తగలబెట్టడం, సామాజిక బహిష్కరణ తరచుగానే ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయి. ప్రస్తుత ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఇంకొంచెం బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కుసుమ ధర్మన్న జయభేరి సంపాదకుడిగా, డాక్టర్‌గా, కవిగా, వాగ్గేయకారుడిగా బహుమక ప్రజ్ఞాశాలిగా దళితుల సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి కుసుమ ధర్మన్న సదా చిరస్మరణీయుడు.

## 8.0. ఆధార గ్రంథాలు :


1. కుసుమ ధర్మన్న కవి రచనలు దళిత దృక్పథం ... మద్దకూరి సత్యనారాయణ
2. హరిజన శతకం. ............ కుసుమ ధర్మన్న
3. నిన్న జాతుల విముక్తి తరంగిణి ..... కుసుమ ధర్మన్న
4. మద్యపాన నిషేధం....... కుసుమ ధర్మన్న
5. మాకొద్దీ నల్ల దొరతనం... కుసుమ ధర్మన్
6. సామ్యవాదాన్ని సహించని హిందూయిజం........... కుసుమ ధర్మన్న


★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# ఆధునిక స్త్రీ సంక్షేమవైతాళి-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



- డా॥. బి. శోభారాణి

అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రగతి మహ విద్యాలయం డిగ్రీ కాలేజీ, కోటి, హైదరాబాద్.

## 1.0. పోద్ఘాతం :

ప్రాచీన భారతీయ సమాజంలో వేళ్ళూరుకు పోయినా సాంఘిక దురాచారాలైన విగ్రహారాధన, నరబలులు, జంతుబలులు, సతీ సహగమనము, వరకట్నం, స్త్రీవిద్యను ప్రోత్సహించకపోవడం మొదలు అనేక సనాతన సాంప్రదాయాలు మూఢనమ్మకాలను రూపుమాపడానికి ఎందరో సంఘసంస్కర్తలు నడుంబిగించారు. వారిలో రాజా రామ్మోహన్ రాయ్, స్వామి వివేకానంద, స్వామి దయానంద సరస్వతి, కందుకూరి వీరేశలింగం పంతులు మొదలగు వారు ఎందరో సంస్కర్తలు తన వంతు ప్రయత్నం చేసి ఎంతో కొంత విజయం సాధించారు. ముఖ్యంగా అప్పటి పురుషాదిక్య సమాజంలో స్త్రీల పరిస్థితి చాలా దయనీయకరంగా ఉండేది. స్త్రీలను బానిసలుగా చేసి చూసేవారు. వారి జీవితం చాలా దుర్భరంగా గడిపేవారు వారి జీవితాలను సంస్కరించడానికి ఎందరో స్త్రీ సంఘసంస్కర్తలు శ్రీ ఉద్యమాలు పెట్టారు. వారిలో ముఖ్యమైన వారు సావిత్రిబాయి పూలే. ఆమె అనేక పాఠశాలలను స్థాపించి స్త్రీలకు ఉచిత విద్య వసతి గృహాలను ఏర్పాటు చేసి స్త్రీ విద్యకు వ్యాప్తికి ఎంతో కృషిచేసింది. అదే బాటలో నడిచింది రమాబాయి సరస్వతి ఆమె కూడా శ్రీ సంక్షేమం కోసం ఉచిత పాఠశాల ఏర్పాటు చేసి తన వంతు బాధ్యతలను నిర్వహించింది స్త్రీలు రాజకీయంగా రాణించాలంటే విద్యతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ చైతన్యం కూడా చాలా అవసరం.

సమాజంలో స్త్రీల పట్ల ఉన్న వివక్షతలను సమాజంలో స్త్రీల పట్ల ఉన్న వివక్షతలను రూపుమాపి, స్త్రీలలో రాజకీయ చైతన్య రేకెత్తించిన గొప్ప స్త్రీ పక్షపాతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. వీరు "స్త్రీ సంక్షేమమే సామాజిక సంక్షేమం" అని ప్రగాఢంగా నమ్మారు. అందుకోసం భారత రాజ్యాంగంలో స్త్రీలకు ప్రత్యేకమైన చట్టాలు, శాసనాలను రూపొందించారు. వాటి ఫలితంగా నేటి స్త్రీలు ఉన్నత పదవులను అలంకరించి దాదాపు అన్ని రంగాలలో పురుషులతో పోటీపడి సమానంగా రాణిస్తున్నారు.

## 2.0. కీలక అంశాలు :

సాంఘిక దురాచారాలు,సతీసహగమనం, మూఢనమ్మకాలు, సంఘసంస్కర్త, పురుషాతిక్యత, ఉద్యమం, లింగ సమానత్వం, రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, మత స్వేచ్ఛ.

## 3.0. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - బాల్యం :

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ రాజకీయ దురంధరుడు అపర మేధా సంపన్నుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వీరు మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో మౌ అనే గ్రామంలో 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన 14వ సంతానంగా జన్మించాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూర్తి పేరు భీమారావు రాంజీ అంబ వాడేకర్. వీరి తండ్రి రాంజీ మలోజీ సావ్యాల్, తల్లి బీమాబాయి. వీరి తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో బాధ్యతలు సుబేదార్ మంచి క్రమశిక్షణ కృషి పట్టుదల గల ఆఫీసర్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా మంచి క్రమశిక్షణ, కృషి పట్టుదల, దృఢ సంకల్పం, అనే మంచే లక్షణాలను తమ తండ్రి నుండి వారసత్వంగా పొందాడు. వీరిది మహార్ కులం మహారాష్ట్రలో ఇది చాలా తక్కువ కులం.వీరిని అంటరాని వారిగా పరిగణిస్తారు. ఫలితంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన భాల్య జీవితంలో అనేక నిందలు, అవమానాలు, అవహేళన ఎన్నో చవి చూశాడు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే సత్మార్గంలో నడిపించాల్సిన గురువులే అంబేద్కర్ను అంటరాని వాడిగా పరిగణించి పశుపు కన్నా హీనంగా చూశారు.

ఇవి ఆ పసి హృదయంపై జరగని ముద్ర వేశాయి. వాటిని అధికమించడానికి ఎంతో ఓర్పు నేర్పుగా కష్టపడి చదివి ప్రపంచ మేధావిగా అవతరించిన అస్పృశ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

## 4.0. స్త్రీ సంక్షేమం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి :

భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్త్రీ మరియు శిశు సంక్షేమం కోసం విలక్షణమైన చట్టాలు చేసివాటి ఖచ్చితంగా అమలు చేయడా నికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి. ఫలితంగా స్త్రీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడానికి ఈ చట్టాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లింగ సమానత్వం,స్త్రీ సంక్షేమ కాకుండా పిల్లలు హక్కులు వాటి రక్షణ కోసం ఎంతగానో శ్రమించిన శ్రమైక జీవి. స్త్రీ మరియు శిశు సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన కొన్ని ముఖ్యమైన చట్టాలు.

**లింగ సమానత్వ చట్టం :**

రాజ్యాంగం స్త్రీ మరియు పురుషులు అన్ని రంగాల్లో సమానమే. వీరి మధ్య ఎలాంటి వివక్షత చూపించకూడదు. ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. స్త్రీ పురుష అనే భేదం ఉండకూడదు. ఆర్టికల్ 15 సామాజిక వివక్షతను నిరోధిస్తుంది. ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగంలో స్త్రీ పురుషలకు సమాన అవకాశాలు కల్పిస్తుంది.

**పిల్లల సంరక్షణ చట్టం :**

భారత రాజ్యాంగంలో పిల్లల రక్షణ కోసం పలు నిబంధనను రూపొందించారు .ఆర్టికల్ 24 ప్రకారం 14 సంవత్సరాలు కన్నా తక్కువ వయసున్న పిల్లలను కష్టమైన పనులను నిషేధించింది. అదేవిధంగా ఆర్టికల్ 39 ప్రకారం పిల్లల సంక్షేమం వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అని తెలియజేస్తుంది.

**మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ :**

భారత ప్రభుత్వం స్త్రీ మరియు శిశు సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి మహిళ మరియు శిశు అభివృద్ధి సంక్షేమ శాఖను 1985లో ఏర్పాటు చేసింది. ఈ శాఖ ద్వారా గృహహింస నుండి మహిళలకు రక్షణ, భాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక హక్కులను పరిరక్షిస్తుంది.

**మరికొన్ని ఇతర చట్టాలు :**

- లింగ ఎంపిక నిషేధ చటం (పి.సి.పి , ఎన్.డి.టి) - 1994.

- బాల్య వివాహ నిరోధక చట్టం-2006
- ఆంధ్రప్రదేశ్ నిర్బంధ వివాహ నమోదు  చట్టం-2002
- వరకట్నం నిషేధ చట్టం-1962
- గృహ హింస రక్షణ చట్టం-2005
- మహిళలపై లైంగిక వేధింపులు చట్టం-2013   (వికాస జడ్జిమెంట్, జాతీయ మార్గదర్శకాలు1997)
- జాతీయ మహిళా కమిషన్-1996
- ఎస్.సి ఎస్.టి అత్యాచారాల నిరోధక చట్టం-1989
- భారతీయ శిక్షణాస్మృతి 498-%ూ
- అక్రమ రవాణా నిరోధక చట్టం-1958(పి.ఐ.డి.ఏ
- హిందూ వివాహ చట్టం-1955
- క్రైస్తవ వివాహ చట్టం-1872
- రాకింగ్ నిషేధ చట్టం
- ఆస్తి హక్కు చట్టం-1986
- ఆంధ్రప్రదేశ్ దేవదాసి నిషేధ చట్టం-1988
- స్త్రీ అసభ్య చిత్రీకరణ నిషేధ చట్టం-1986
- మానవ వేతన చట్టం-1976
- ప్రసూతి చట్టం-1961
- పౌర హక్కుల రక్షణ చట్టం-1995
- జాతీయ ఉచిత న్యాయ సహాయ సేవా సంస్థ2001
- కుటుంబ న్యాయస్థానాల చట్టం-1984
- మహిళా న్యాయస్థానాలు-2004
- కార్మికుల నిషేధ మరియు క్రమ వర్గీకరణ చట్టం 1986
- నిర్భయ చట్టం మహిళలపై అత్యాచారం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో స్త్రీల సంరక్షణ కోసం రూపొందించిన శాసనాలు అనుగుణంగా పై చట్టాలు రూపొందించబడ్డాయి.

## 5.0 మహిళా సంక్షేమం - ప్రాథమిక హక్కులు :

భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో గల ప్రాథమిక హక్కులలో అంతర్గతంగా స్త్రీ సంక్షేమ హక్కులను పొందపరచబడినవి. ఆహక్కులే స్త్రీ ని సమాజంలో అగ్రస్థానంలో నిలబెట్టిందని చెప్పటంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. అవి :

- ఆర్టికల్ 53 (3,4) లలో స్త్రీ లకు ప్రత్యేక సదుపాయాలు చట్టరీత్య కల్పించవచ్చు కొన్నింటిని నిషేధించవచ్చు.
- ఏడనాన్ని నిషేధించే హక్కు (నిబంధనలు 23,24)
- 24 నిబంధన ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికల చేత కఠినమైన పనులు చేయించరాదు.
- మత స్వేచ్ఛ హక్కు:1872 ప్రత్యేక వివాహ చట్టం

- ఒక స్త్రీ వేరొక మతానికి చెందిన వ్యక్తిని వివాహమాడిన తన మతాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు.
- రాజ్యాంగ పరిరక్షణ హక్కు (నిబంధన 32)
- నిబంధన 39 స్త్రీ పురుషులకు వ్యత్యాసంలేకుండా సమాన జీవనోపాధిని వెలిగించుట
- నిబంధన 42 స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించుట
- నిబంధన 45 ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను అమలు చేయడం.
- నిబంధన 51 ప్రకారం స్త్రీగౌరవానికి భంగం కలిగించే చర్యలను నేరంగా పరిగణించబడ్డాయి.
- నిబంధన 15 కుల మత జాతి లింగ విచక్షణ చూపరాదు.

## 6.0. ముగింపు :

మహిళల పట్ల నిరంకుశ మరియు కుల ఆధారిత కఠినమైన క్రమానుగత సామాజిక వ్యవస్థ బాధితులకు చూశారు.అంతేకాకుండా మహిళలు పురుషాదిత్యా5 సమాజంలో హక్కుల గురించి అవగాహన లేకపోవడం వల్ల స్త్రీల సమాజంలో వెనుకకు నెట్టు వేయబడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు శాసనాలు మరియు వాటిని అమలుపరచడానికి ఆయన చేపట్టిన ఉద్యమాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయి.

హిందూ కోట్లు అమలు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన నిరక్షరాసులైన స్త్రీలలో తను రూపొందించిన హక్కులు, చట్టాల ద్వారా చైతన్యం కలిగించాడు .ముఖ్యంగా స్త్రీలలో రాజకీయ చైతన్య కలిగించి స్వేచ్ఛా, సమానత్వం సౌభ్రాతృత్వం హక్కులను అందరికి ప్రసాదించాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

## 7.0. ఆధార గ్రంధాలు :

1. భారత రాజ్యాంగం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
2. మట్టిలో మాణిక్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్- మల్లాది కామేశ్వరరావు
3. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల నిర్మూలన.... ముల్క్ రాజ్ ఆనంద్
4. అంటరాని విశ్వ విజేత.... డాక్టర్ మెండా దేవానంద్ కుమార్

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలుగు సాహిత్యంలో డా॥. అంబేద్కర్ భావజాల వ్యాప్తి





**ఎల్. నరసింహారావు**
లైబ్రేరియన్, ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

**ఎస్. అరుణ్ కుమార్**
లైబ్రేరియన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రావులపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా.

**పి. మార్కండేయ ఆచారి**
లైబ్రేరియన్, పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కర్నూలు.




**జి. అనురమ**
లైబ్రేరియన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమునిపట్నం.

**ఎం. ఇందువదన**
లైబ్రేరియన్, పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం.

## 1.0 ఉపోద్ఘాతం :

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడుతూ తన జీవితాన్ని సంఘ సంస్కరణకు పీడిత జనోద్ధరణకు దళిత వర్గాల సముద్ధరణకు అంకితం చేసిన త్యాగధనుడు అంబేద్కర్. మహర్ కులములో జన్మించిన అంబేద్కర్ విద్యార్థి దశ నుంచే సమాజం చేత దుర్భలమైన అవమానాలను ఎదుర్కొన్నాడు. తన జీవితములో పొందిన అవమానాలను కుల వివక్షతను ప్రత్యక్షంగా అనుభవించిన అంబేద్కర్ కుల వ్యవస్థ పంకిలములో చిక్కుకుపోయిన నిరుపేద దళిత వర్గాలకు విముక్తి కలిగించడం కోసం అనేక నిర్మానాత్మక కార్యక్రమాలను చేపట్టాడు. ఈ క్రమంలోఓనే తన లక్ష్య సాధనకోసం రచనలు చేయడం, ప్రసంగాలు చేయడం ద్వారా పీడిత ప్రజలను

చైతన్యవంతం చేయడం వంటి ప్రధాన కార్యక్రమాలను ఎంచుకున్నాడు. బొంబాయి శాసనసభ సభ్యత్వం మరియు రాజనీతి శాస్త్రములో విశేష పరిజ్ఞానం అంబేడ్కర్ కృషికి ఎంతగానో దోహదం చేశాయి.

భారత రాజ్యాంగ నిర్మాతగా దళత వర్గాల నేతగా రాజనీతి కోవిదుడిగా న్యాయశాస్త్ర పారంగతుడిగా తన విశేష అనుభవానికి దళిత జనోద్ధరణ కోసం వారి హక్కుల కోసం కుల నిర్మూలన కోసం నిరంతరం శ్రమించారు. తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేడ్కర్. నిమ్న జాతుల హక్కల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడు. వారి హక్కుల కోసం 'మూక్ నాయక్' పత్రికను స్థాపించాడు. షెడ్యూలు కులాల మరియు షెడ్యూల్ తెగల హక్కుల కోసం 'బహిష్కృత హితకారిణి' సమాజానిన స్థాపించాడు. భారత రాజ్యాంగాన్ని రాయడానికి భారత ప్రభుత్వం డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసి, దానికి చైర్మన్ డాక్టర్ అంబేడ్కర్‌ని భారత ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో ప్రముఖ న్యాయకోవిదులు ఉన్నారు.

## 2.0 కీలకాంశాలు :

రాజ్యాంగ హక్కులు, నిమ్న జాతులు, షెడ్యూల్ కులాలు, దళిత జనోద్ధరణ, రాజనీతి, స్వాతంత్ర్యం.

## 3. దళిత సాహిత్యంపై డాక్టర్ అంబేడ్కర్ భావజాల వ్యాప్తి :

దళిత సాహిత్యంపై డా॥. బి.అర్. అంబేడ్కర్ ప్రభావం తెలుగు సాహిత్యంలో ఏ విధంగా చూపింది ఇది సామాజిక అసమానతలు కుల వ్యవస్థపై విమర్శ మరియు సమానత్వానికి సంబంధించిన ఉద్యమాలను ఏ విధముగా ప్రభావితం చేసింది అనే అంశాలను చర్చించడం ఈ ఆర్టికల్ ముఖ్య ఉద్దేశ్యం.

**చారిత్రక నేపథ్యం :**

భారతదేశంలో కుట వ్యవస్థ అనేది వేదకాలం నుండి కొనసాగుతన్న వ్యవస్థ. ఋగ్వేదంలో వర్ణం ప్రస్తావన కనబడుతుంది. తర్వాతి కాలంలో ఈ వర్ణాలు బ్రాహ్మణిక ఆధిపత్యం వల్ల అనేక వర్గాలు తక్కువగా భావించబడ్డాయి. ఈ హీనీకరణకు ఎదురు నిలబడే మొదటి గొప్ప రాజకీయ సామాజిక నాయకుడిగా డా॥. బి.ఆర్. అంబేడ్కర్ అవతరినిరంచారు. ఆయన కల్పించిన భావజాలం ఆధారంగా దళిత ప్రజలలో విద్యాన్యాయం ఆత్మగౌరవం పట్ల అవగాహన పెరిగింది. ప్రాచీన భారతీయ సాహిత్యం ప్రధానంగా మధురత శిల్పకళ భావాల పరిమళంతో నిండిపోయి ఉంటుంది కానీ దళిత సాహిత్యం ఎప్పుడూ అనుభవజ్ఞానం ఆధారంగా నిర్మితమవుతుంది.

**దళిత సాహిత్యం డా॥. అంబేడ్కర్ భావజాల ప్రభావం :**

దళిత సాహిత్యం అనేది సమాజంలో హీనంగా భావించిన కులాలకు చెందిన వ్యక్తులు తమ అనుభవాలను బాధలను శోషణను మరియు పోరాటాన్ని సాహిత్యరూపంలో వ్యక్తపరిచే విధానం. ఇది కేవలం సాహిత్యమే కాకుండా ఒక ఉద్యమం కూడా డా॥. బి.ఆర్. అంబేడ్కర్ దళిత ఉద్యమానికి ఒక మార్గదర్శకుడు. ఆయన చూపిన మార్గంలో అనేకమంది తెలుగు రచయితలు సాహిత్యాన్ని ఒక ఆయుధంగా తీసుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దళిత సాహిత్యంలో అంబేడ్కర్ భావజాల వ్యాప్తి అంబేడ్కర్ భావజాలం దళిత సాహితీకారులకు ప్రేరణగా నిలిచిందనడంలో ఎటువంటి సందేహాలకు ఆస్కారమే లేదు. కుల నిర్మూలన అనేది డా॥. బి.ఆర్. అంబేడ్కర్ రాసిన ఒక ముఖ్యమైన రచన. ఇది భారతీయ కుల వ్యవస్థను విమర్శిస్తుంది మరియు దాని పూర్తి నిర్మూలనకు మద్దతు ఇస్తుంది.

ఇది మొదటలో ప్రసంగంగా వ్రాయబడింది. మరియు భారతదేశంలో సామాజిక అణచివేత మరియు అన్యాయానికి కుల వ్యవస్థ మూల కారణమని వాదిస్తుంది. ఈ రచన తెలుగు రచయితలపై తీవ్ర ప్రభావం చూపించింది. అంతేకాదు సమాజంలోని అసమానతలను ప్రశ్నించే ధైర్యం అంబేడ్కర్ వల్ల కలిగింది. అంబేడ్కర్ ఉద్యమం వల్లే దళిత

సాహిత్యంలో చైతన్య ధైర్యం నిరసన ధోరణి వచ్చింది. ఈ సాహిత్యం ద్వారా సామాజిక న్యాయం విద్య అహింస స్వాభిమానంపై దృష్టి పెరిగింది. మేము మనుషులమేనని రాసే హక్కు ఈ కలం పట్టాము. ఒక దళిత రచయిత భావజాలాన్ని ప్రతిబింబించే మాట ఈ మాట ఒక్కటి చాలు అంబేడ్కర్ ప్రభావం తెలుగు దళిత రచయితలపై ఏ విధముగా పడిందో అర్ధమవుతుంది.

**దళిత సాహిత్య కవులకు ప్రేరణగా నిలిచిన అంశాలు :**

భారతీయ సమాజం ఎన్నో శతాబ్దాలుగా కుల వ్యవస్థ ఆధారంగా నిర్మితమైంది. ఈ వ్యవస్థలో అణగారిన వర్గాల గొంతు వినిపించకుండా పోయింది. అయితే 20వ శతాబ్దంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ప్రేరణతో కొత్త చైతన్యం ప్రారంభమైంది. ఈ దళిత సాహిత్యం నిజ జీవిత కష్టాలను ప్రతిబింబించింది. కుల మత పేద ధనిక వ్యత్యాసాలపై తీవ్రమైన ప్రశ్నలు సంధించింది. సామాన్యులకు సహితం అర్ధమవ్వడానికి సాధారణ ప్రజల భాషను సాహిత్యం ఎంచుకొంది దళిత హక్కుల సాధన కోసం సాహిత్యాన్ని ఒక ఆయుధంగా మలుచుకొంది.

**దళిత సాహిత్యం ప్రభావం :**

అమ్మ కాకపోయి మాట మా బతుకు కథలు దండోరా ద్వారా ఆనాటి ప్రజల వ్యథలకు కన్నీళ్లను తన రచనల ద్వారా దళిత కవులు వ్యక్తీకరించారు.

- విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకొచ్చింది.
- సామాజిక సమానత్వం గురించి చర్చించింది.
- కుల నిర్మూలన ఉద్యమాలకు పునాదులు పడ్డాయి.
- దళిత సాహిత్యాన్ని ఆయుధముగా మలిచి సమాజములో మార్పులకు శ్రీకారం చుట్టారు.

**మహిళా దళిత రచయితల పాత్ర :**

బి. విజయ, హేమలత, ప్రమీలా వంటి రచయితలతో పాటు తెలుగులో కూడా అనేకమంది మహిళలు తమ జీవన అనుభవాలతో సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. దళిత మహిళలు సమకాలీన సమాజంలోని కుల మరియు లింగ వివక్షతలకు సంబంధించి తమ అనుభవాలు రాశారు. ఆనాటి రచనలైనా మా బతుకుల కథలు వంటి సంకలనాలు మహిళా జీవితాలపై వెలుగు ప్రసరించాయి.

**దళిత సాహిత్యంలో ముఖ్యాంశాలు :**

ఆనాటి దళిత రచయితలు 'మేము మనుషులమే' మాకూ అభిప్రాయం చెప్పే హక్కు ఉందని గళమెత్తారు. ఆనాటి సమాజంలోని అన్యాయం వివక్షపై తమ నిరసనలను తమ రచనల ద్వారా తెలియజేశారు. రాజ్యాంగం హక్కుల పట్ల అవగాహన కల్పించడం ద్వారా ఆనాటి సామాన్య ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారు. దళిత సాహిత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించి సమాజాన్ని ప్రభావితం చేయడం ఆనాటి దళిత రచయితలు లక్ష్యంగా చేసుకొన్నారు.

**దళిత సాహిత్యం విద్యారంగంలో ప్రాధాన్యత :**

- విశ్వ విద్యాలయాలలో దళిత స్టడీస్, అంబేడ్కర్ స్టడీస్ అనే విభాగాలు ఏర్పడ్డాయి.
- విద్యాలయ కోర్సెస్‌లో దళిత సాహిత్యాన్ని చేర్చడం ప్రారంభించారు.

ఈ రచనల ద్వారా విద్యార్థులలో సామాజిక న్యాయం పట్ల అవగాహన పెరగడానికి దారితీసింది.

**సమకాలీన తెలుగు దళిత రచయితలు :**

జయరాజ్, వీరబాబు, పెరుమాళ్ల జవహర్‌లాల్, అలగిన సత్యనారాయణ, వాల్మీకి నాయక్ మొదలైనవారు

సమకాలీన తెలుగు దళిత రచయితలు వీరి రచనలు ప్రధానంగా అనుభవాల ఆధారంగా భావ వ్యక్తీకరణ పైన నిలబడినవి దళిత కవిత్వం కథలు నాటకాలు జీవిత కథలు ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయి.

**దళిత సాహిత్యం సామాజిక మాధ్యమాలు :**

సోషల్ మీడియా బ్లాగ్స్, డిజిటల్ ప్లాట్ఫామ్స్ ద్వారా ఈ దళిత సాహిత్యం మరింత విస్తృతమవుతోంది. కొత్త తరం రచయితలు అంబేడ్కర్ సిద్ధాంతాలను ఆధునిక సందర్భంలో విశ్లేషిస్తున్నారు. డాక్యుమెంటరీలు సినిమాలు థియేటర్ ద్వారా దళిత కథనాలు ప్రజల దృష్టికి వస్తున్నాయి. యువతలో దళిత ఐడెంటిటి పట్ల గర్వం చైతన్యం వెల్లివిరుస్తుంది.

**అంబేడ్కర్ సమాజ మార్పు కోసం ధ్వజం :**

అంబేడ్కర్ వాదనలు ప్రపంచవ్యాప్తంగా ప్రేరణ ఇచ్చాయి. దళిత వర్గాల హక్కులను విశ్వవ్యాప్తంగా సమర్థించే దిశగా ఆయన దృష్టి పెట్టాడు. అసమానతలను తొలగించడం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని విశ్వసించిన వ్యక్తి బాలికలు మరియు మహిళల హక్కుల కోసం వారిపై జరిగే అన్ని రూపాలలో జరిగే అసమానతలను ఖండించాడు. దళిత సాహిత్యం ఆకాంక్షల స్వరం దళిత సాహిత్యం పాలింపులేని వర్గాల జీవితాలను ప్రతిబింబించే విశేష వేదికగా విలసిల్లింది.

దళిత వివక్షను ధిక్కరించి సామాజిక సమానత్వం కోసం చేసే పోరాటానికి ఆత్మబలంగా మారింది. దళిత రచయితలు తమ రచనలను ఆర్థిక సాంస్కృతిక వివక్షలపై ఎక్కుపెట్టారు. ఈ దళిత సాహిత్యం గ్రామల వరకు విస్తరించింది. నగరాలను సహితం విడిచిపెట్టలేదు. పేద దళిత వర్గాలలో సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చింది. ప్రతిష్టాత్మక రచనలు సమాజంలో దళిత వర్గాలను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.

**ప్రతిష్టాత్మక దళిత సాహిత్య రచనలు :**

అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళటంతో దళిత రచయితలు రాసిన ప్రతిష్టాత్మక రచనలు సమాజంలో దళిగ వర్గాలను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ క్రింది దళిత సాహిత్య రచనలలో అంబేడ్కర్ భావజాలం అడుగడుగునా కనిపిస్తుంది.

- రామోజీ రఘు రచించిన 'ప్రముఖ గోత్రమా' చైతన్యం కవిత్వం.
- కంచ ఐలయ్య రచించిన 'మా బతుకు'.
- బాబా సాహెబ్ అంబేడ్కర్ 'మాతృభూమి విజయం'.

**దళిత సాహిత్యం ప్రపంచ వ్యాప్తంగా విస్తరణ :**

అంబేడ్కర్ ఆవిష్కరించిన భావజాలం మరియు అంబేడ్కర్ సిద్ధాంతాలు ఒక్క భారత దేశానికే పరిమితం కాలేదు. ప్రపంచంలోని అణగారిన వర్గాలను ప్రభావితం చేశాయి. అమెరికాలో నేరుగా జాతుల వ్యత్యాశాలను నైజీరియాలో సామాజిక మానవ హక్కుల పోరాటాలను ప్రభావితం చేశాయి. ఆఫ్రికాలో కొంతమంది రచయితలు ఈ భావజాలాలను తమ రచనలలో చొప్పించడం ద్వారా అక్కడి ప్రజలలో సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారు. భారతదేశంలో రాజ్యాంగ నిర్మాణం మానవ హక్కుల యుద్ధం వంటి అంశాలు బ్రిటీష్ కాలనీలలోని ప్రజల జీవితాలలో మార్పులకు కారణమయ్యాయి.

**దళిత సాహిత్యం ఫిల్మ్ ఇండస్ట్రీ :**

సినిమాలు డాక్యుమెంటరీలు మరియు నాటకాలు ఆధారంగా అంబేడ్కర్ భావజాలాన్ని విస్తరింపచేయడం జరిగింది.

ప్రభావవంతమైన దళిత కవితలు తమ కవితల ద్వారా జయరాజ్, కంచ ఐలయ్య మరియు సతీష్‌చంద్ర వంటి రచయితలు సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పరితపించారు. పురాణ గాధల కవిత్వం కంచ ఐలయ్య మా శబ్దం వినండి. జయరాజ్ సంఘం నుండి విడిపోయిన కవితలు శరత్చంద్ర దళిత చలనచిత్రాలపై ప్రభావం తెలుగులో వచ్చిన కొన్ని దళిత చలనచిత్రాలపై కూడా అంబేడ్కర్ భావజాల ప్రభావం ఉంది.

**పల్లెటూరి పిల్ల :**

కొండపల్లి రామారావు ఆధ్వర్యంలో వచ్చిన డాక్యుమెంటరీలు ఈ సినిమాల్లో అంబేడ్కర్ చూపిన అణగారిన వర్గం మనుషులుగా గుర్తింపు పొందాలి అన్న ఆలోచన బలంగా కనిపిస్తుంది.

## ముగింపు :

దళిత సాహిత్యం అణగారిన వర్గాల గొంతుక ఇది సామాజిక న్యాయం కోసం జరిపే సాహసయాత్ర డా॥. అంబేడ్కర్ దీన్ని ఒక ఉద్యమంగా మారిస్తే తెలుగు దళిత రచయితలు. దీన్ని ఒక విప్లవ సాహిత్యంగా తీర్చిదిద్దారు. డా॥. అంబేడ్కర్ భావజాలం దళిత సాహిత్యానికి ఒక మార్గదర్శకం ఇది కేవలం ఒక సాహిత్య విధానమే కాదు ఇది ఒక ఉద్యమం. ఒక జీవిత పాఠం ఒక ప్రగతిశీల మార్గం ఈ సాహిత్యం మన సమాజాన్ని న్యాయ సమాజంగా మార్చేందుకు చేసే ప్రయత్నం డా॥. బి.ఆర్. అంబేడ్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు. ఈయన తన రచనలలో ప్రసంగాలలో ఉద్ఘాష్టించిన భావజాలాన్ని రాజ్యాంగంలో చొప్పించడం ద్వారా భారతదేశానికి అవసరమైన ఒక సమగ్ర రాజ్యాంగాన్ని ప్రసాదించడంలో విజయం సాధించాడు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. మన భారత రాజ్యాంగం అంబేడ్కర్ భావజాలం ప్రభావం భారత రాజ్యాంగంపై ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అంతేకాదు ప్రపంచంలో అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి వాటిలో భారతదేశంలో అణగారిన ప్రజా ఆకాంక్షలకు అక్షరరూపమిచ్చాడు. ఆయనకు రాజనీతిశాస్త్రం సామాజిక అర్థశాస్త్ర న్యాయశాస్త్ర మొదలగు శాస్త్రాలపై ఉన్న అపార అనుభవం తన జీవితంలో స్వీయ అనుభవాల ప్రేరణగా భారతదేశంలో నిసించే అందరి ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో సఫలీకృతుడైనాడు.

## ఆధార గ్రంథాలు :


1. అంబేడ్కర్ ఆత్మకథ (అనువాదం) సౌదా అరుణ, దాస్య థియేటర్, 2016, హైదరాబాద్.
2. దళితుల వారసత్వం, ఆర్. రవి కుమార్, 2002, విజన్ ముద్రణ, బెంగళూరు.
3. సాహితీ సుధ, డా॥. గుమ్మలూరి శ్రీనివాసమూర్తి, బండ్ల పబ్లికేషన్స్.
4. నవల శిల్పం, డా॥. వల్లంపాటి వెంకట సుబ్బయ్య, విశాలాంధ్ర.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# "అంధకారంలో వెలుగునిచ్చిన అంబేద్కర్"



- డా॥. ఎం. విజయ భాస్కర్
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడిపత్రి, అనంతపురం (జిల్లా).

**పరిచయం :**

డాక్టర్ అంబేద్కర్ అంటే ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. చరిత్రలో ఆయనకంటూ కొన్ని పేజీలను సొంతం చేసుకున్న వ్యక్తి అంబేద్కర్. స్త్రీ విద్య కోసం, దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి. అంబేద్కర్ అసలు పేరు భీమ్రావు రామ్జీ అంబేద్కర్. ఈయన ఏప్రిల్ 14వ తేదీన, 1891లో మధ్యప్రదేశ్లోని మోవ్ అనే గ్రామంలో పుట్టారు. అంబేద్కర్ వృత్తి రీత్యా  న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త. అంతేకాదు మన భారత రాజ్యాంగం రూపకల్పనలో క్రీయశీలక పాత్ర పోషించిన వ్యక్తి. దళితుల కోసం ఆయన చేసిన కృషి వల్ల.. అంబేద్కర్కి  ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం ఉన్నాయి. బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఈ తరం కచ్చితంగా తెలుసుకోవాలి. ఆయన అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని అందరూ  కచ్చితంగా అర్థం చేసుకోవాలి. ఒక దళిత కుటుంబంలో పుట్టి..  ఎంతో కష్టపడి చదువుకుని ఎన్నో ఉన్న పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. మేధస్సుతో పాటు.. మానవత్వం కూడా ఉన్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అంబేద్కర్.

**ముఖ్యాంశాలు :**

భారత రాజ్యాంగ నిర్మాత, సమాన హక్కుల పోరాట యోధుడు, న్యాయ, సామాజిక రంగాల్లో అమూల్య సేవలందించిన డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ గారి బాల్యం ఎంతో కష్టమయం, అయినా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అంబేద్కర్ గారితండ్రి రామ్జీ  బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్ పదవిలో పనిచేశారు. తల్లి భీమాబాయి. వారు మహార్ అనే తక్కువగా పరిగణించబడే కులానికి చెందినవారు. అప్పట్లో కులవ్యవస్థ చాలా బలంగా ఉండేది. దళితులు అన్ని విషయాల్లో తక్కువగా చూడబడేవారు. చదువు, నీరు, ఆలయ ప్రవేశం వంటి ప్రాథమిక హక్కులలో కూడా వారికి నిషేధం ఉండేది. అంబేద్కర్ బాల్యం నుండి ఈ కులవివక్షను అనుభవించారు. స్కూల్లో చందన్పూర్, సాతారా వంటి ప్రాంతాల్లో చదువుకున్నప్పుడు, ఇతర విద్యార్థులతో కలిసి కూర్చోనివ్వరు. వేరే దూరంగా, మట్టిలో కూర్చోనిచ్చేవారు. ఆయన్ని "అస్పృశ్యుడు" అని పిలిచి, నోటికి నీళ్లుకూడా ఇవ్వక, ఉపాధ్యాయుడు లేకపోతే ఆయన నీళ్లు తాగలేకపోయేవాడు. స్కూల్లో నీళ్లు తాగేందుకు ఒక రాయి లేదా గోరుమెట్టు మీద నిలబడి, ఉపాధ్యాయుడు

నీళ్లు పోస్తేనే తాగాల్సి వచ్చేది. ఇది ఒక్క చిన్న ఉదాహరణ మాత్రమే. చిన్న వయసులోనే ఈ స్థాయి అన్యాయాన్ని ఎదుర్కొన్న అంబేద్కర్ మనసులో ఆవేదన, ఆవేశం, ఆత్మవిశ్వాసం పెరిగాయి.అయినా, ఈ ఒత్తిడులు అంబేద్కర్ను ప్యారాలైజ్ చేయలేదు - బలవంతుడిగా మార్చాయి. చదువంటే ఆయనకు ఎంతో అభిమానం. తండ్రి రామ్జీ చదువు ప్రాధాన్యతను గుర్తించి, పిల్లల్ని చదివించాలనే ధ్యేయంతో ప్రోత్సహించాడు. అంబేద్కర్ హిందీ, మరాఠీ, సంస్కృతం వంటి భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నాడు. చిన్నతనంలోనే ధ్యేయం - "చదివి, ఎదిగి, సమాజాన్ని మార్చాలి" అని నిర్ణయించుకున్నాడు.అంబేద్కర్ విద్యలో ప్రతిభావంతుడిగా ఉన్నారు. 1907లో ముంబైలోని ఎల్ఫిన్స్టన్ హై స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడయ్యాడు. తన కులం నుండి ఆ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన తొలి వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. ఇది ఆయన కుటుంబానికి గర్వకారణమైతే, సమాజానికి ఆశ్చర్యకారణం అయ్యింది. అందరూ తక్కువగా చూస్తున్న వ్యక్తి - అంతటి ఘనత సాధించగలడా? అనే ప్రశ్నకు భీమరావ్ అంబేద్కర్ తన సాధనతో సమాధానం ఇచ్చాడు.అయన బాల్యంలో అనుభవించిన అన్యాయాలు, అవమానాలు తర్వాతి జీవితంలో ప్రజల కోసం పోరాడే శక్తిగా మారాయి. ఒక సామాన్య చిన్న బాలుడు, తన ఊహలూ ఆశలూ, చదువుతో ప్రపంచాన్ని మార్చాలనే నిశ్చయంతో ముందుకు వెళ్లాడు. కులవ్యవస్థను ఎదురించి, సమాజానికి కొత్త దారిని చూపించాడు. అంబేద్కర్ గారి బాల్యం ఒక సాధారణ బాలుడి బాల్యం కాదు. అది కులవివక్షకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి బీజాంశం. అవమానాల్ని శక్తిగా మార్చుకున్న చిన్నారిలో భవిష్యత్ రాజ్యాంగ నిర్మాత ఉన్నాడు. అంబేద్కర్ బాల్యం మనకూ ఓ స్ఫూర్తి - చదువుతో, పట్టుదలతో ఎంతటి మార్పు సాధించవచ్చో చూపిన గొప్ప ఉదాహరణ.

డా. బి.ఆర్. అంబేద్కర్ గారు భారత దేశ చరిత్రలో ఒక వెలువెత్తిన మేధావి, సామాజిక సంస్కర్త, మరియు రాజ్యాంగ నిర్మాత. అయితే, ఆయన విజేతగా మారిన వెనుక ఎన్నో కష్టాలు, అవమానాలు, మరియు అన్యాయాలను ఎదుర్కొన్న ఉన్నత విద్యా ప్రయాణం ఉంది. అంబేద్కర్ గారు బాంబే యూనివర్శిటీ నుంచి ఎకానామిక్స్ మరియు పాలిటిక్స్లో డిగ్రీ సాధించారు. 1913లో కోలంబియా యూనివర్సిటీలోకి ప్రవేశించారు. అక్కడి ప్రొఫెసర్ జాన్ డ్యూ Intellectual గైడ్గా నిలిచారు. 1915లో ఎంఏ, 1917లో "The Problem of the Rupee" అనే అంశంపై పీహెచ్.డి. పూర్తిచేశారు. తరువాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లోను డాక్టరేట్ చేసారు. అలాగే, లండన్లో 'గ్రేస్ ఇన్' ద్వారా లా చదివారు. అయితే, విదేశాల్లో చదువుతున్నప్పుడు కూడా ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కొన్నిసార్లు భోజనం లేకుండా ఉండే పరిస్థితులు కూడా ఎదురయ్యాయి. వారు డీన్ బహదూర్ అనే బరోడా రాజు ఇచ్చిన స్కాలర్షిప్తో చదివారు. కానీ ఆ స్కాలర్షిప్ కాలపరిమితి ముగియడంతో మధ్యలో చదువులు ఆపివేసి ఇండియాకు తిరిగిరావాల్సి వచ్చింది. ఆర్థిక సహాయం లేకుండా ఉన్నత విద్యను కొనసాగించడం అతివిషమమైనదే అయినా, ఆయన పట్టుదల వల్లే చదువులు పూర్తి చేయగలిగారు. అంబేద్కర్ గారి ఉన్నత విద్య ఆయనను ప్రపంచ స్థాయిలో ఆలోచించే సామర్థ్యాన్ని కలిగించింది. ఆయన విద్యార్హతల వల్లే భారత రాజ్యాంగాన్ని రచించగలిగారు. అణగారిన వర్గాల కోసం విద్యా హక్కును తీసుకురావడంలో, రిజర్వేషన్ విధానాలను ప్రవేశపెట్టడంలో, సమానత్వం కోసం పోరాటంలో ఆయన విద్యామూలమయ్యే ఉన్న విజ్ఞానం అతి ముఖ్యమైన పాత్ర పోషించింది. అంబేద్కర్ గారి జీవిత కథ అందరికీ, ముఖ్యంగా విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తి. సామాజిక దురవస్థల మధ్య కూడా అధునాతన విద్యను సాధించవచ్చని, పట్టుదల, ధైర్యం, కృషి ఉంటే ఏ అడ్డంకులనైనా దాటి లక్ష్యం చేరవచ్చని ఆయన చూపించారు.

న్యూయార్క్లోని కొలంబియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. స్కాలర్షిప్తో అహర్నిశలు కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించారు. 1923లో లండన్ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొందారు. అంతంటి విద్యావంతుడుగా తిరిగి భారతదేశానికి వచ్చిన అంబేద్కర్కి నిరాశ మిగిలింది. అప్పటికీ ఇక్కడ కుల

వివక్ష కొనసాగుతూనే ఉంది. ఆయన కూడా ఆ వివక్షతను ఎదుర్కోకతప్పలేదు. దీంతో అంబేద్కర్ తన జీవితాంతం వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారు. అణగారి వర్గాలకు సమానత్వం కల్పించడానికి పోరాటం చేశారు. అంతేకాదు న్యాయవాదిగా బడుగు, బలహీన వర్గాల కోసం పని చేశారు. వారి గొంతుకై నినదించారు. భారతదేశంలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో కూడా అంబేద్కర్ సముచిత పాత్రను పోషించారు. 1955లో మెరుగైన ప్రభుత్వం కోసం మధ్యప్రదేశ్, బీహార్ విభజనను ప్రతిపాదించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చిన ఆర్టికల్ 370ని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతే కాదు అంబేద్కర "ముక్నాయక్" అనే పత్రికను స్థాపించి, నడిపించారు. 1935లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని పెట్టారు. అదేవిధంగా అంబేద్కర్ 1935లో ముంబైలో ప్రభుత్వ లా కాలేజ్ ప్రిన్సిపాల్గా నియమితులయ్యారు. 1946లో మొదటి న్యాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. భారత రాజ్యాంగ రూపొందించడానికి ముసాయిదా కమిటీ అధ్యక్షుడుగా అంబేద్కర్ నాయకత్వం వహించారు. 1952లో రాజ్యసభలో కూడా చేరారు.

భారత రాజ్యాంగం మరియు దాని ముసాయిదా ప్రక్రియ తరచుగా అంబేద్కర్కు పర్యాయపదంగా పరిగణించ బడతాయి. ఆయనను తరచుగా భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారు మరియు బహుశా అన్ని రాజ్యాంగ సభ సభ్యులలో అత్యంత ప్రసిద్ధుడు. అంబేద్కర్ నిర్వహించిన పదవులు, అసెంబ్లీలో ఆయన జోక్యం మరియు ప్రసంగాల కారణంగా భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో కీలక వ్యక్తి అయ్యాడు. ఆయన అసెంబ్లీ యొక్క అత్యంత కీలకమైన కమిటీకి - డ్రాఫ్టింగ్ కమిటీకి - చైర్మన్గా మరియు ఇతర ముఖ్యమైన కమిటీలలో సభ్యుడిగా ఉన్నారు. దాని ఛైర్మన్గా, కమిటీ రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాన్ని ఆయన సమర్థించాల్సి వచ్చింది మరియు అందువల్ల దాదాపు ప్రతి చర్చలోనూ జోక్యం చేసుకున్నారు. షెడ్యూల్డ్ కుల సమాఖ్య పార్టీ తరపున, అంబేద్కర్ రాష్ట్రాలు మరియు మైనారిటీలను వ్రాసి రాజ్యాంగ సభ యొక్క ప్రాథమిక హక్కులపై ఉప-కమిటీకి సమర్పించారు. ఒక చిన్న రాజ్యాంగం, రాష్ట్రాలు మరియు మైనారిటీలు షెడ్యూల్డ్ కుల సమాజానికి బలమైన రాజ్యాంగ రక్షణను రూపొందించాయి. రాజ్యాంగంలోని వివిధ అంశాలపై అంబేద్కర్ జోక్యం మరియు ప్రసంగాలు అంతర్దృష్టితో, సహేతుకంగా మరియు నిశితంగా పరిశోధించబడ్డాయి. ఇది రాజ్యాంగ రూపకల్పన ప్రాజెక్టుకు ఆయన నాయకత్వాన్ని అభినందించిన అసెంబ్లీలోని ఇతర సభ్యుల మద్దతు మరియు గౌరవాన్ని పొందటానికి ఆయనకు దోహదపడింది.

**ముగింపు :**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితంలో మానవత్వానికి, న్యాయానికి, సమానత్వానికి ఎంతటి ప్రాముఖ్యత ఉందో ఆయన నడవడిక, రచనలు, పోరాటం ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. శూద్రుడిగా పుట్టినా, శ్రేష్ఠునిగా ఎదిగిన ఈ మహానుభావుడు భారతదేశ చరిత్రలో పుటలు మారేలా చేసిన మహోన్నత నాయకుడు. ఆయన చూపిన బుద్ధివాద మార్గం, శ్రమపట్ల ఆయన చూపిన ఆత్మీయత, మనుషులందరూ సమానమేనని ఆయన నమ్మకం - ఇవన్నీ ఈరోజు కూడా ఎంతో ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. అంబేద్కర్ను కేవలం భారత రాజ్యాంగ నిర్మాతగా చూడడం అన్యాయమే. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, దార్శనికుడు, సమాజ సంస్కర్త, మానవ హక్కుల పరిరక్షకుడు. ఆయన నమ్మిన సామాజిక న్యాయం భావన మన దేశానికి మార్గదర్శిగా నిలిచింది. వర్గ, కుల, లింగ, ఆర్థిక అసమానతల రూపంలో ఉన్న చీకటిని ఆయన విద్యా దీప్తితో పారద్రోలాలని ప్రయత్నించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచే వ్యక్తి నైతికంగా, మానవీయంగా ఎదుగుతాడు. ఈనాటికీ అంబేద్కర్ స్ఫూర్తి యువతలో చైతన్యం నింపుతుంది. ఆయన జీవితాన్ని అధ్యయనం చేస్తే, మన సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనవచ్చు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే రాజ్యాంగ సూత్రాలు మనందరికీ మార్గదర్శకంగా ఉండాలి. కాబట్టి, డాక్టర్ అంబేద్కర్ బోధనలు మన జీవనశైలి

కావాలి. ఆయన కలలు కంటూ నిర్మించిన సమాజం మన ప్రయత్నాల ద్వారా నిజమవ్వాలి. ఆయన చెప్పినట్లు - "నాయకుడు మారవచ్చు, కానీ నైతిక విలువలు కాదు." అలాంటి విలువలతో నడిచే మార్గం - అదే నిజమైన అంబేద్కర్కు నివాళి.

**ఆధార గ్రంథాలు :**


1. మట్టిలో మాణిక్యం అంబేద్కర్ - మల్లాది, కామేశ్వరరావు.
2. డా॥. బాబాసాహెబ్ రచనలు - ప్రసంగాలు - పేర్వారం జగన్నాధం.
3. బాబా సాహెబ్ అంబేద్కర్ (జీవిత చరిత్ర) - బి. విజయభారతి.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలుగు సాహిత్యంలో డా॥. బి. ఆర్. అంబేద్కర్ శకం



- కె. సురేష్ బాబు, తెలుగు అధ్యాపకులు

యస్.వి.కె.పి అండ్ డా॥ కె.యస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ(స్వయంప్రతిపత్తి), పెనుగొండ.

అణచబడిన వారు సైతం అవకాశాలు లభిస్తే ఆకాశమెత్తు ఎదగ గలరని అంబేద్కర్ జీవితం రుజువు చేసింది. సమకాలీనుల్లో అంతటి బహుముఖ విద్యావంతుడు లేడంటే అతిశయోక్తి కాదు. అంతటి ప్రతిభాశాలి డా॥. బాబా సాహెబ్ అంబేద్కర్‌గా పిలవబడే డా॥భీమ్ రావు రామ్‌జి - ఇరవయ్యో శతాబ్దపు భారతదేశంపై చెరగని ముద్ర వేశారు. అణగారిన వర్గాలకు మానవ గౌరవం, మనుషులుగా జీవించేందుకు హక్కులకోసం ఆయన జీవితం అంకితమైంది. శత్రు భావంతో, కరడుగట్టిన పాత భావాలతో, ఎంతకీ లొంగని ఉన్నత వర్గాలపై పోరాటానికై ఉద్యమాలు, ఆందోళనలు జరిపి, పత్రికలు స్థాపించి నిమ్నవర్గాల రాజకీయ సాంఘిక, మత హక్కుల కోసం ప్రజల్ని సమాయత్తం చేసినవాడు అంబేద్కర్. విశిష్టమైన రచనలు విస్తృతంగా చేశారు.

తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ శకం అంటే అంబేద్కర్ యొక్క భావజాలం రచనలు, ఆలోచనలు తెలుగు సాహిత్యంపై ఎలా ప్రభావం చూపించాయి అని అర్థం. అంబేద్కర్ శకం తెలుగు సాహిత్యంలో దళితుల స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను చర్చించేందుకు ఒక వేదిక.

## దళితుల స్వేచ్ఛ :

అంబేద్కర్ దళితుల స్వేచ్ఛ, సమానత్వం సామాజిక నాయం కోసం పోరాడారు. ఆయన ఆలోచనలు తెలుగు సాహిత్యంలో దళితుల ఆకాంక్షలను, వారి కష్టాలను వ్యక్తం చేయడానికి దోహదపడ్డాయి.

## సామాజిక మార్పు :

అంబేద్కర్ భావజాలం తెలుగు సాహిత్యాన్ని సామాజిక మార్పుకు ప్రేరేపించింది. ఆయన ఆలోచనలు సమాజంలోని అన్యాయం. అణచివేత, అసమానతలను ప్రశ్నించేందుకు దోహద పడ్డాయి.

## నవభారత వైతాళికుడు :

అంతర్కశ నవభారత వైతాళికుడు అని కూడా పిలుస్తారు. ఆయన ప్రతిపాదించిన సాంఘిక ప్రజాస్వామ్యం ఆర్థిక సమానత్వం, అణగారిన వర్గాలకు రాజకీయ అధికారం తెలుగు సాహిత్యం ద్వారా ప్రజలకు చేరువయ్యాయి. తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ శకం అంటే అంబేద్కర్ రచనలు మరియు ఆయన ఆలోచనలు. తెలుగు సాహిత్యంపై

చూపిన ప్రభావం గురించి తెలుసుకోవడం అంటే అంబేద్కర యొక్క జీవితం, ఆయన భావజాలం, మరియు ఆయన సిద్ధాంతాలు తెలుగు సాహిత్యానికి ఎలా స్ఫూర్తి నిచ్చాయి అనేది తెలుసుకోవడం.

అంబేద్కర్ తెలుగు సాహిత్యంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నారు. ఆయన రచనలు, ప్రసంగాలు, మరియు సిద్ధాంతాలు తెలుగు కవులు, రచయితలకు చాలా స్ఫూర్తినిచ్చాయి. అంబేద్కర్ రచనలు దళితుల హక్కుల గురించి, సమాజంలో సమానత్వం గురించి మరియు కుల వివక్షత గురించి మాట్లాడతాయి.

## అంబేద్కర్ జీవితం మరిము రచనలు :

అంబేద్కర్‌ను తెలుగు సాహిత్యంలో ప్రస్తావించిన మొదటి వ్యక్తి గుర్రం జాషువా. అంబేద్కర్ జీవిత చరిత్రను బహత్ గ్రంథంగా రాసినది కత్తి పద్మారావు గారు. అంబేద్కర్ పై చాలా కవితలు, గేయాలు వచనాలు కూడా రాశారు.

అంబేద్కర్ కోట్లాది భారతీయ దళితుల దాస్య విమోచకుడు మాత్రమే కాదు. భారతీయ దళిత సాహిత్యానికి ఆద్యుడు. అంబేద్కర్ తన గురుత్రయంగా ప్రకటించుకున్న గౌతమి బుద్ధుడు, సంతకబీర్, మహాత్మా జ్యోతిబా పూలేల తాత్విక ఆలోచనా విధానమే అటు అంబేద్కరిజానికి, ఇటు భారతీయ దళిత సాహిత్యానికి సిద్ధాంత భూమిక అయింది.

తెలుగు దళిత సాహిత్యానికి అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ పర్యటన ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ గొప్ప ప్రేరణ ఇచ్చింది. నందనార్ హరిశ్చంద్రుడి పట్టువదలని పూనికతో అంబేద్కర్ 1942 సెప్టెంబర్ 28న ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో అడుగుపెట్టారు. అప్పటికి దళిత నాయకులుగా ఉన్న ఈలి వాడపల్లి, పాము రామ్మూర్తి, కుసుమ ధర్మన్న, బోజ్జ అప్పలస్వామి వంటివారు ఆ పర్యటనలో పాల్గొన్నారు.

అంబేద్కర్ మరణించిన దశాబ్దాలకుగానే ఆయన జీవితం, రచనలు చదివే అవకాశం తెలుగు దళితులకు దక్కలేదు. 1968లో మొదటిసారి యెండ్లూరి చిన్నమ రాసిన డా॥. అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథ రూపంలో వచ్చింది. ఆ కాలంలోనే అంబేద్కర్ రచించిన 'ఇన్ని లేషన్ ఆఫ్ క్యాస్ట్ " గ్రంథానికి యెండ్లూరి చిన్నయ్య, బోయి భీమన్నల అనువాదాలు వచ్చాయి ఆ తర్వాత అంబేద్కన జీవిత చరిత్రను గ్రంథస్థం చేసిన వారిలో బి. విజయ భారతి, అమూల్య, శ్రీ బోయ జంగయ్య, పి. అబ్బాయి, ఉదయకిర్తి బొనిగెల రామారావు బూతం స్వామి వంటి వారున్నారు.

తెలుగునాట మొదటిసారిగా అంబేద్కర్‌ను సాహిత్యంలో ప్రస్తావించిన ఘనత మహాకవి గుర్రం జాషువాకే దక్కుతుంది. 1947లో వెలువరించిన ఆయన కావ్యం గబ్బిలంలో "కలడంబేడ్కరుండు నా సహోదరుడు" అనే పద్యంలో గబ్బిలాన్ని అంబేద్కర్ దీవెనలు తీసుకోమంటారు. పద్యకావ్యాలు శతకాలు, గేయాలు, వచన కవితలు, నాటకాలు, బుర్రకథలు, హరికథలు, ఒకటెమిటి అన్ని ప్రక్రియల్లోనూ అంబేద్కర్ ఆవిష్కరించబడ్డారు. బోయి భీమన్న 'నమస్సుల్, డాక్టరం బేడ్కరా? మకుటంతో సుప్రభాతం, రాపాక ఏకాంబరం అంబేద్కరో ! సమరసింహా! చోడగిరి చంద్రరావు భీమరాయ శతకం వెలువరించారు. దళిత ఉపాధ్యాయ కవులు మల్లవరపు జాను, జల్లి రాజ గోపాల రావు, మల్లవరపు వెంకటరావు, బుంగా ఆడవీర బాబు, రాచమల్లు దేవయ్య, తోటకూర జార్జి, పలివెల సుదర్శన రావు, గుర్రం ధర్మజి, నక్కా అమ్మయ్య, మద్దా సత్యనారాయణ వంటి వారు అంబేద్కర్‌కు పద్య నీరాజనాలు పలికారు.

**దళితుల జాతయ గీతం :**

**భీమన్న**

"జయజయ జయ అంబేద్కర !

జయ దళిత జనస్వర! గేయం" - దళితుల జీవేయ గీతంగా ప్రసిద్ధికెక్కింది.

నీల్ సలామ్ కావ్యంలో 'వ్రాయుటచ్చిన నీ పేరె వ్రాయవలయు" అన్నారు.

**కందిపాటి గోపాలరావు మాష్టార్జి గేయం**

"అందుకో దండాలు బాబా అంబేద్కరా!

అంబరాన ఉన్నట్టి సుక్కలు పాడవంగో" - ఆల్ టైమ్ రికార్డు ఈ పాట.

**గోరటి వెంకన్న**

"పై తాళికా ! ఈ యుగము నీదిరా !

బౌద్ధాళికా! ఈ జగము నీదిరా!" అని ఆలాపిస్తే

**జయరాజు**

"జాగోరె జాగో అంబేద్కర్ / జగజ్జన నేత అంబేద్కర్" - అని తమ బతుకు ఆశగా వర్ణిస్తారు.

**పావన ప్రసాద్**

"దేశానికి రక్షణ కవచం / అంబేద్కర్ తత్త్వం కాదా" అని ప్రశ్నిస్తే, బోయి భీమన్న "పాటలలో అంబేద్కరు" పేరుతో ప్రత్యేకంగా ఒక గ్రంధాన్నే ప్రచురించారు.

దళిత సామాజిక సాహిత్యోద్యమాలలో భాగంగా ఎందరో కవులు వేలాది గేయాలను ఆలపించారు. సవేరా, శ్రమశ్రీ, భీమసేన, రాంచందర్, శుక్తి, భీమసేన, లెల్లె సురేష్, ఉదయ్ భాస్కర్, నాగ బత్తుల గోపాలకృష్ణ వంటి కవులు పదుల సంఖ్యలో అంబేద్కర్ కు గేయ హారతి పట్టారు. నగేష్ బాబు, ఖాజా సంపాదకత్వంలో వెవడిన "విడి ఆకాశం" కవితా సంకలనానికి అంబేద్కరిని ప్రేమ కవిత్వం" అని ఉపశీర్షిక పెట్టారు.

"అతడు జాతిబువ్వ

అతడు వెలుగు తోవ్వ

అతడు పాల బువ్వ

అతడు నిప్పురవ్వ" - ఎండ్లూరి సుధాకర్

శిఖామణి విగ్రహన్ని శతాబ్దాలుగా ఘనీభవించిన దళితాగ్రహంగా భావిస్తాడు. అంబేద్కరను దళితులు అన్నం గిన్నెతో పోలుస్తారు.

**నేతల ప్రతాప్ కుమార్**

"నీ పురుటి నొప్పులతో రాజ్యాంగాన్ని కారు

తరాల స్వపాల్ని ప్రసవించావు

నువ్వు మాకు తండ్రివా ! తల్లివా" అని అంబేద్కర్ లో అమ్మతనాన్ని దర్శిస్తారు.

**కలేకూరి ప్రసాద్, చల్లపల్లి స్వరూపరాణి**

"ఇప్పుడు మనువు

అగ్రహారం వీడి.

అంబేద్కర్ కాలనీకొచ్చాడు

బాబా! నాకు పాలను నీళ్ళను వేరు చేసే జ్ఞానాన్నివ్వమని వేడుకొంటారు. సతీష్ చందర్, తుల్లిమెల్లి విల్సన్ సుధాకర్, బన్న అయిలయ్య, జి.వి. రత్నాకర్, పైడి తేరేష్ బాబు, విరియాల లక్ష్మిపతి కొలకలూరి ఇనాక్... అంబేద్కర్ ను కవిక్షంలో ఆవిష్కరించారు.

## అంబేద్కర్ భావజాలం :

అంబేద్కర్ భావజాలంపై అనేక గ్రంథాలు వెలుపడ్డాయి. కత్తి పద్మారావు అంబేద్కర్ జీవిత చరిత్ర పేరుతో బహత్ గ్రంథాన్ని వెలువరించారు. కె.జి. సత్యమూర్తి "అంబేద్కర్ సూర్యుడు" రాశారు. అంబేద్కర్ మోమోరియల్ ట్రస్ట్ మూడు దశాబ్దాలకు పైగా అంబేద్కర్ వర్థంతి అయిన డిసెంబరు 6న స్మారకోపన్యాసాలు ఏర్పాటు చేసి, వీటిని గ్రంధ రూపంలో తెస్తోంది. హైదరాబదు బుక్ ట్రస్ట్ వంటి సంస్థలు అంబేద్కర్ భావజాలాన్ని అనువాదాలు రూపంలో తెలుగులో అందించడం అభినందనీయం. అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుగులో చలన చిత్రంగా రూపొందించిన డాక్టర్ పద్మావతి గారు దళితులకు గొప్ప ఉపకారం చేశారు. ఆ సినిమాకు సి.నారాయణ రెడ్డి అంబేద్కర్ జీవితాన్ని ప్రతిఫలించే భావస్ఫోరకమైన గీతాన్ని అందించారు.

సొదా అరుణల "జాతిపిత అంబేద్కర్" పాటిబండ్ల ఆనందరావు - రాజగృహ ప్రవేశం" నాటకాలు రంగస్థలం మీద అటు ప్రయోగానికి, ఇటు ప్రయోజనానికి పెద్ద పీట వేశాయి. జయభేరి ప్రజాబందు, రిపబ్లికన్ జ్యోతి, గబ్బిలం ఏకలవ్య, నీలిజెండా, బహుజన కెరటాలు, దళితకిరణాలు, సమాంతం వంటి దళిత పత్రికలు అవి ప్రతికినంతకాలం అంబేద్కర్ భావజాలాన్ని ప్రచారం చేశాయి.

## ముగింపు :

తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ శకం గురించి అంబేద్కర్ రచనలు మరియు ఆయన ఆలోచనలు, తెలుగు సాహిత్యంపై చూపిన ప్రభావం గురించి తెలుసుకుని అంబేద్కర యొక్క జీవితం, ఆయన భావజాలం, మరియు ఆయన సిద్ధాంతాలు తెలుగు సాహిత్యానికి చాలా స్ఫూర్తి నిచ్చాయి.అంబేద్కర్ తెలుగు సాహిత్యంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నారు. ఆయన రచనలు, ప్రసంగాలు, మరియు సిద్ధాంతాలు తెలుగు కవులు, రచయితలకు చాలా స్ఫూర్తినిచ్చాయి.

## ఆధార గ్రంథాలు :


1. ఆంధ్రప్రదేశ్ దళిత ఉత్తమ చరిత్ర - యాగాటి చిన్నారావు - హైదరాబాద్ - బుక్ ట్రస్ట్
2. డా॥ బాబా సాహిత్ అంబేద్కర్ - ఇంగ్లీషు నుండి తెలుగునువాదం - డా॥ చందు సుబ్బారావు
3. డాక్టర్ శిఖామణి - విశ్లేషణ - సాక్షి పత్రిక - 19 జనవరి-2024
4. అంశేకర్ జీవిత చరిత్ర - డా॥ కత్తి పద్మారావు
5. కొలకలూరి ఇనాక్ గారి సాహిత్యం
6. ఆధునిక తెలుగు కవిత్వంలో అంబేద్కర్ - కె.కోటేశ్వరరావు
7. జాషువాగారి గబ్బిలం అద్దె పల్లి రామ మోహన్ రాష్ట్ర


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# నిప్పులవాన (దళిత కథలు)- ఒక పరిశీలన



- కె. వెంకటస్వామి, పరిశోధక విద్యార్థి,

తెలుగు అధ్యయనశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

**వ్యాస సంగ్రహం :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో 'నిప్పులవాన' దళిత కథలు దళిత చైతన్యానికి ఒక ప్రతీక. ఈ కథలు కర్నూలు జిల్లా ప్రాంతంలోని దళిత సమాజం యొక్క నిత్యజీవిత సంఘర్షణలను రచయితలు వస్తువులుగా తీసుకొని చిత్రించారు. ఈ కథలు విశ్లేషణలో డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిపాదించిన దళిత అనుస్మృతి భావనను ఎలా ప్రతి బింబిస్తాయో విశ్లేషించబడింది. అంబేద్కర్ తత్వం దళితులకు విద్య, రాజకీయ హక్కులు మరియు సామాజిక చైతన్యం ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించాలని నొక్కి చెబుతుంది. 'నిప్పులవాన' కథలు కూడా దళితులు విద్య, రాజకీయ హక్కులు మరియు సామాజిక చైతన్యం సాధించే క్రమంలో ఏవిధంగా అణిచివేయబడ్డారో తెలియజేస్తున్నాయి. కానీ అవి తరచుగా దళితుల అనుభవాల్లోని నిరాశ, హింస మరియు రాజకీయ వంచనల వైపు దృష్టి పెడుతున్నాయి. ఈ కథల్లోని దళిత పాత్రలు కుల వ్యవస్థ యొక్క అణచివేతలను ఎదుర్కొంటాయి, కానీ వారి పోరాటాలు తరచుగా వ్యర్థమవుతాయి లేదా హింసకు దారి తీస్తాయి. దళితుల గౌరవం, స్వాతంత్ర్యం మరియు సమాజంలో సమానత్వ సాధన కోసం, అంబేద్కర్ ఆశయ సాధనాలకు చేసే ప్రయత్నాలుగా చిత్రించబడ్డాయి.ఈ పరిశీలనలో 'నిప్పులవాన' దళిత కథలను విశ్లేషణాత్మక పద్ధతిలో పరిశోధించడం వలన అంబేద్కర్ ఆశయ దృక్పథంలో ఉండే తత్వం ఏ విధంగా అనుసరించబడింది మరియు ఎక్కడ అంబేద్కర్ ఆశయ సాధనాలకు వైరుధ్యాలు కనిపిస్తాయో విశ్లేషించబడింది. ఇది దళిత సాహిత్యం మరియు సామాజిక న్యాయం పట్ల అంబేద్కర్ ప్రభావాన్ని మరింత స్పష్టం చేస్తుంది.

**కీలక పదాలు :**

నిప్పులవాన దళిత కథలు, కెంగార మోహన్, సమానత్వం, విద్య-చైతన్యం, వృత్తి బంధనాలు, దళిత చైతన్యం, సామాజిక సమస్యలు, కుల వివక్ష, భూస్వామ్య దౌర్జన్యం, ఆర్థిక అసమానత, కుల రాజకీయాలు.

**పరిచయం :**

నిప్పులవాన దళిత కథల సమాహారం ఆధునిక తెలుగు సాహిత్యంలో దళిత చైతన్యానికి ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కథలు కేవలం సాహిత్య కృతిగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం ఒక ప్రతిఘటనా

శస్త్రంగా చిత్రించబడ్డాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన దళిత అనుస్మృతి భావనకు ఈ కథలు ఒక సాహిత్య ప్రతిధ్వనిగా కనిపిస్తాయి. కర్నూలు జిల్లా ప్రాంతంలోని దళిత సమాజం యొక్క నిత్యజీవిత సంఘర్షణలు, అణచివేతలు, హింసలు ఈ కథల ద్వారా నిర్భయంగా బహిర్గతమవుతున్నాయి. అంబేద్కర్ తత్వం దళితులకు విద్య, రాజకీయ హక్కులు మరియు సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే విముక్తి సాధ్యమవుతుందని నొక్కి చెప్పింది. 'నిప్పులవాన' దళిత కథలు ఈ మూడు సూత్రాలకు ప్రభావితం అవుతున్నప్పటికీ, అవి తరచుగా గ్రామీణ దళితుల అనుభవాల్లోని కఠిన వాస్తవాలను ముందుకు తెస్తాయి. ఈ కథల్లో దళితులు కుల వ్యవస్థ యొక్క క్రూరతను ఎదుర్కొంటూ, తమ గౌరవం నిలబెట్టు కోవడం కోసం చేసే ప్రయత్నంగా రచయితలు కథా వస్తువును చిత్రించారు. ఈ వ్యాసంలో ప్రధానంగా మూడు అంశాలు విశ్లేషించబడ్డాయి: మొదటిది, కుల వ్యవస్థ యొక్క అణచివేతలు మరియు దళితుల ప్రతిఘటన రూపాలుబీ రెండవది, విద్య మరియు చైతన్యం పట్ల ఉన్న దృక్పథ భేదాలుబీ మూడవది, రాజకీయ వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మరియు అపనమ్మకం. అంబేద్కర్ రాజకీయ శక్తిని దళిత ఉద్ధరణకు కీలకంగా చూస్తే, నిప్పులవాన దళిత కథలు ఈ వ్యవస్థలోని వంచనలను బహిర్గతం చేస్తాయి.

## రచయిత పరిచయం :

రచయిత కెంగార మోహన్ రాయలసీమ సాహిత్యప్రవాహంలో ఓ జీవనధార.రాయలసీమ మట్టివాసనను, అణగారిన జీవితాల గుండె చప్పుడు వినిపించేలా చేసే రచయితల్లో కెంగార మోహన్ (అసలు పేరు కెంగార తాయప్ప) విశిష్టస్థానాన్ని సంపాదించుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో 1975 మే 1న కీ.శే. కెంగార మహాదేవప్ప, అరికెల్లమ్మ దంపతులకు జన్మించిన మోహన్, బాల్యమునుంచే పాఠ్యపుస్తకాలతో పాటు జానపద గేయాలపట్ల, ప్రజల జీవనంతో ముడిపడి ఉన్న కథలపట్ల ఆకర్షితులయ్యారు. రచయిత కెంగార మోహన్ దళిత సాహిత్యంలో ఒక జీవనోద్యమంగా తన రచనను నిలిపారు. ఆయన సహ-సంపాదకత్వంలో వెలువడిన 'నిప్పులవాన' దళిత కథల సంకలనం, డా. అంబేద్కర్ దళిత అనుస్మృతి ప్రభావాన్ని ప్రతిబింబించే సమగ్ర సాహిత్య రూపం. అంబేద్కర్ భావజాలాన్ని, ముఖ్యంగా "ఎడ్యుకేట్, అగిటేట్, ఆర్గనైజ్" అనే సూత్రాన్ని రచనా ప్రయత్నాల్లో అనుసరించడం మోహన్ రచనా ధోరణికి ఆధారశిల. ఈ కథల ఎంపికలో వ్యక్తిగత అనుభవాలకూ, సామాజిక అన్యాయాలకూ ప్రాధాన్యం ఇచ్చిన ఆయన, కథను కళ కాదు, అనుభవపు అస్థిపంజరంగా రూపుదిద్దారు. "మన అనుభవాల్ని మనమే రాయాలి" అనే నినాదంతో దళిత రచయితలను ప్రోత్సహించడంలో మోహన్ పాత్ర కీలకంగా నిలిచింది. శిల్పపరంగా సంపూర్ణత లేదన్న విమర్శలను పక్కనపెట్టి, జీవనసత్యాల ఆధారంగా వచ్చిన కథలను ఆయన ప్రోత్సహించడం ద్వారా అంబేద్కర్ చూపిన మార్గాన్నే అనుసరించారు. ఈ కథల్లో కులవివక్ష ఒక వ్యక్తిగత హింసగా కాకుండా, శోషణాత్మక వ్యవస్థగా చిత్రితమవడం, అంబేద్కర్ భావజాలానికి సమాంతరంగా సాగింది. కథల రూపంలో వచ్చిన ఈ సంకలనం, రాయలసీమలో దళిత సాహిత్య చరిత్రలో మొదటి చారిత్రక ఘట్టంగా నిలవడం, కెంగార మోహన్ అంబేద్కర్ చూపిన బుద్ధి%-%విముక్తి మార్గాన్ని సాహిత్యరూపంలో వాడినదిగా చెప్పవచ్చు. 'నిప్పులవాన' ఒక సాహిత్య సంకలనం మాత్రమే కాదు, దళితుల స్వరాన్ని, చైతన్యాన్ని, స్వీయ ప్రతినిధిత్వాన్ని ప్రతిబింబించే ఉద్యమ పాఠ్యరూపం. అంబేద్కర్ భావజాల ప్రభావం కెంగార మోహన్ రచనా వైఖరిలో, సంపాదకీనోళ్లలో, కథా ఎంపికలలో చైతన్యంగా స్పష్టంగా కనిపిస్తుంది. (పుట:129)

## నిప్పులవాన దళిత కథలు - డా.అంబేద్కర్ దళిత అనుస్మృతి :

డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన దళిత సాహిత్య సిద్ధాంతం ప్రధానంగా నాలుగు మూలస్తంభాల మీద నిలిచింది. ఆత్మగౌరవం, తిరుగుబాటు భావన, జాతి వ్యవస్థ విమర్శ మరియు విద్యపై దృష్టి. ఈ సిద్ధాంతాలు నిప్పులవాన దళిత కథలలో స్పష్టంగా ప్రతిఫలిస్తున్నాయి. అంబేద్కర్ దళితులకు స్వాభిమానంతో జీవించాలని,

అణచివేతల కు వ్యతిరేకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ భావన 'నిప్పులవాన' కథలలోని పాత్రలలో కనిపిస్తుంది. అవి కేవలం బాధితులుగా కాకుండా, అవమానాలకు ఎదురొడ్డే తిరుగుబాటు నాయకులుగా చిత్రితమయ్యాయి. అంబేడ్కర్ తన 'కుల నిర్మూలన'లో స్వయంగా అనుభవించిన బహిష్కరణను వివరించినట్లుగా, 'నిప్పులవాన' కథలలో కూడా వివక్షతకు, హింసకు, అణిచివేతకు, అన్యాయానికి, దోపిడీకి గురికావడం వంటివి, ఇంటింటికీ సేవ చేయించు కోవడం వంటి దళిత జీవిత యథార్థాలు బహిర్గతమయ్యాయి. అంబేడ్కర్ రచనలు ఒక తిరుగుబాటుగా నిలిచినట్లే, 'నిప్పులవాన' కథలలో కూడా నిస్సహాయత కంటే ప్రతిఘటన ఎక్కువగా కనిపిస్తుంది. ఉద్యమాలు, సంఘటనలు, ఉద్యోగాల్లో ఎదగాలన్న కోరిక ఈ కథల ప్రధాన అంశాలు. అంబేడ్కర్ హిందూ మతవ్యవస్థలోని జాతి వ్యవస్థను నాశనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ భావన 'నిప్పులవాన' కథలలో శుద్ధీకరణ, వర్ణాశ్రమ ధర్మం మీద వేసిన ప్రశ్నల ద్వారా ప్రతిబింబిస్తుంది. చివరగా, అంబేడ్కర్ 'అవగాహన, ఆందోళన, నిర్వహణ' అనే నినాదంతో విద్యపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తే, 'నిప్పులవాన' దళిత కథలలో పాఠశాలలో దళిత పిల్లల కష్టాలు, చదువుతో జీవితం మారుతుందన్న ఆశ ద్వారా స్పష్టమవుతుంది. ఈ విధంగా, అంబేడ్కర్ దళిత అనుస్మృతి ప్రభావం 'నిప్పులవాన' దళిత కథలలో బలంగా కనిపిస్తుంది.(పుట:09)

### సామాజిక అసమానతలు :

గుంపుల వెంకటేశ్వర్లు రచించిన 'బ్యాగరోళ్ళు' కథ అంబేడ్కర్ దళిత తత్వాన్ని సాహిత్యంలో సజీవంగా మలిచిన రచన. ఈ కథ అణగారిన సముదాయాల జీవితాల ద్వారా కుల వ్యవస్థ యొక్క క్రూరమైన వాస్తవాలను బహిర్గతం చేస్తుంది. నాగన్న, చెన్నయ్య వంటి పాత్రలు శవాలను మోసే బాధ్యతను కులం పేరుతో భుజాలపై మోయాల్సి వస్తుంది. ఇది అంబేడ్కర్ విమర్శించిన 'వృత్తి బంధనాల'కు నిదర్శనం. వెంకటేష్ పాత్ర అంబేడ్కర్ తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. 'మన జీవితం ఎప్పటికీ ఇలా శవాల మధ్యేనా?'-3 అనే ప్రశ్న అంబేడ్కర్ పిలుపును మనస్సులోకి తెస్తుంది. ఆత్మగౌరవంతో జీవించడానికి, కుల వ్యవస్థను తిరస్కరించడానికి. కథలోని విద్యావంతుడైన వెంకటేష్ పాత్ర "అవగాహన కల్పించండి, ఆందోళన చేయండి, నిర్వహించండి" అనే అంబేడ్కర్ నినాదాన్ని సార్థకం చేస్తుంది. అగ్రవర్ణాల వారి దౌర్జన్యాలు, అవమానాలు కుల వ్యవస్థ యొక్క అసమానతలను బహిర్గతం చేస్తాయి. 'బ్యాగరోళ్ళు' అనే పదం ఇక్కడ ఒక ప్రతీక సమాజం ఎలా కొన్ని వర్గాలను శవాలతో మాత్రమే గుర్తించిందో దీని ద్వారా తెలుస్తుంది. ఈ కథ అంబేడ్కర్ తత్వాన్ని సాహిత్యంలో కొత్త రూపం ఇచ్చిన ఒక ప్రతిఘటనా వచనంగా నిలుస్తుంది.(పుట:40)

### విచ్ఛిన్నమైన సామాజిక నిర్మాణం :

డా.సక్కిరి భాస్కర్ రచించిన 'కాపులిండ్లు' కథలో అంబేడ్కర్ దళిత తత్వం యొక్క ప్రతిధ్వనులు స్పష్టంగా కనిపిస్తాయి. కథ ప్రధానంగా కాపు కులం యొక్క అంతర్గత రాజకీయాలను చిత్రిస్తున్నప్పటికీ, ఇది అంబేడ్కర్ విమర్శించిన కుల వ్యవస్థ యొక్క ప్రాథమిక లోపాలను బహిర్గతం చేస్తుంది. కథలోని దళితులు ఐక్యత లేకపోవడం అనే భావన తెలియజేస్తూ "మనం వాళ్ళకు తలవంచినన్నాళ్ళూ వాళ్ళు మనతో వెట్టిచాకిరి చేయించుకుంటూనే ఉంటారు. దీనికి కారణం మనలో ఐక్యత లేకపోవడం,చదువుకోకపోవడం"-4 అని తెలుపుతూ అంబేడ్కర్ తత్వం యొక్క సంపూర్ణ దళిత చైతన్యం, కుల వ్యవస్థ యొక్క అంతర్గత విరుద్ధతలను, రాజకీయాలలో దాని పాత్రను విమర్శించడం ద్వారా, అంబేడ్కర్ విమర్శలకు ఒక విభిన్నమైన కోణాన్ని అందిస్తుంది. కులం పేరుతో ఐక్యతకు పిలుపునిచ్చే నాయకులు వాస్తవంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం కులాన్ని ఎలా ఉపయోగించుకుంటారో చూపించడం ద్వారా ఈ కథ అంబేడ్కర్ యొక్క కుల విమర్శకు ఒక ప్రత్యేకమైన పరిపూరకతను అందిస్తుంది. అంతే కాకుండా 'కాపుల ఐక్యత' అనే భావన ఎలా ఒక మిథ్య అవుతుందో చూపిస్తూ, అంబేడ్కర్ యొక్క 'కులం ఒక విచ్ఛిన్నమైన సామాజిక నిర్మాణం' అనే భావనను ధృవీకరిస్తుంది. (పుట:47)

**సామాజిక చైతన్యం :**

పెరికల రంగస్వామి రచించిన 'పరిచయం చేయండి' అనే కథలో అంబేద్కర్ దళిత తత్వం ఒక గాఢమైన అభ్యంతర శక్తిగా ప్రతిధ్వనిస్తుంది. ఈ తత్వం సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, స్వీయ గుర్తింపును కేంద్రబిందువులుగా ఉంచుకున్న అంబేద్కర్ సిద్ధాంతాలకు ఒక ప్రతిబింబంగా కనిపిస్తుంది. ఈ కథలో రచయిత దళిత మధ్యతరగతి అభివృద్ధి చెందిన తరగతి ఎలా తమ అసలు మూలాలను మర్చిపోతోందో స్పష్టంగా చూపిస్తాడు. సుంకన్న, జాన్, విజయ్ వంటి పాత్రలు, ఒక పేదరిక నేపథ్యానికి చెందిన వారు, అంబేద్కర్ విజ్ఞానంపై ఆధారపడి, విద్యా అవకాశాల ద్వారా తమ జీవితాలను మార్చుకున్నవారు. అయితే, వారి సామాజిక అభివృద్ధిలోని ఈ ఆధారబలాన్ని గుర్తించకుండా, రోజువారీ జీవితాల్లో అంబేద్కర్ తత్వానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం, ఈ కథలో ప్రధాన సామాజిక వ్యంగ్యంగా నిలుస్తుంది. అంటే "దళిత కులానికి చెందిన కష్ట జీవుల బిడ్డలు, ఆ వ్యక్తి పుట్టిన రోజు కనీసం స్మరించుకోరు కానీ హీరోల సినిమాలకు రక్త తర్పణాలు ఇచ్చేందుకు సిద్ధం."-5 గా ఉంటారు అనే వాస్తవిక విషయాన్ని రచయిత చిత్రించాడు.అంబేద్కర్ దళిత తత్వం కేవలం జయంతులు, విగ్రహాలు, సభలు వరకు పరిమితం కాకుండా, వ్యక్తుల ఆచరణలో ప్రతిఫలించాలి అనే సంకల్పం కథా నాయకుడి మాటల్లో స్పష్టమవుతుంది. 'మనలోనికి ఆయన ఆలోచనలు రక్తంలో కలవాలి' అన్న వాక్యం, అంబేద్కర్ తత్వం జీవించే తత్వంగా ఎలా మారాలన్న సందేశాన్ని వ్యక్తం చేస్తుంది. ఇది బహిష్కరణ నుంచి విముక్తికి, ఆత్మబోధ నుంచి సంఘటితతకు దారితీసే బోధన. అంబేద్కర్ సామాజిక విప్లవాన్ని ఒక సాంకేతిక విజయం లేదా వ్యక్తిగత ఎదుగుదలగా మాత్రమే చూడకుండా, దాన్ని సమాజ మార్పు సాధనంగా, నిరంతర చైతన్య యాత్రగా చూడాలని రచయిత సూచిస్తున్నాడు. అందుకే రచయిత చివర్లో ప్రతిపాదించిన 'పరిచయం చేయండి' అనే ఉద్యమం, అంబేద్కర్ తత్వాన్ని ప్రస్తుత కాల యువతకు తిరిగి పరిచయం చేయాలన్న సంకల్పాన్ని నింపిన ప్రకటనగా మారుతుంది. ఇది నూతన దళిత తరం కోసం ఒక తాత్విక, సామాజిక ఆవశ్యకతగా అవతరించనిదే కాదు, ఒక చైతన్య చర్యగా రూపాంతరం చెందుతుంది. (పుట:52)

**దళితుల జీవితం, హక్కుల కోసం పోరాటం :**

డా. మల్లెపోగు వెంకటలక్ష్మమ్మ రచించిన 'క్రైమా' కథలో అంబేద్కర్ దళిత తత్వంను లోతుగా ప్రతిఫలించే అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ కథ దళితుల జీవితం, హక్కుల కోసం పోరాటం, న్యాయం కోసం ఎదురీదే శక్తిని ప్రతిబింబిస్తుంది. అంబేద్కర్ తత్వం ప్రధానంగా సమానత్వం, ఆత్మగౌరవం, విద్య, సంఘటిత చైతన్యం వంటి విలువల చుట్టూ తిరుగుతుంది. ఈ కథలో మల్లయ్య, ఆదిలక్ష్మి, రంగనాథుల జీవితాలు ఈ తత్వాన్ని సాక్షాత్కరిస్తాయి. మల్లయ్య చిన్ననాటి నుంచే అనాథగా పెరిగి, కష్టాల జీవితం గడుపుతున్నాడని చూపించి, దళిత వర్గాల ఆర్థిక, సామాజిక స్థితిని రచయిత చక్కగా ఆవిష్కరిస్తారు. ఆదిలక్ష్మి 20 ఏళ్లు పిల్లలేమీ లేకపోయినా, తల్లిగా మారిన ఆనందాన్ని పొందిన అనంతరం కొడుకు రంగనాథును కోల్పోతుంది. ఇది దళితుల జీవితంలోని సంక్షేమపు ఆశలు ఎలా నేలరాలిపోతాయో తెలియజేస్తుంది. "చెట్టంతటి కొడుకు చనిపోతే వృద్ధాప్యం నందు వాళ్ళు బ్రతకడానికి తోడుగా వుంటుందని మల్లయ్య సామాజికులు మల్లయ్యను ఒప్పించారు. వెంకటరెడ్డి అందుకు ఒప్పుకున్నాడు. కాలంకరిగిపోగా అతడు ఒప్పుకున్న పొలంను ఇవ్వలేదు. కొడుకు దిగులుతో ఆదిలక్ష్మి మంచం పట్టింది. ఏమీ చేయలేని నిస్సాహాయస్థితి."-7 అంబేద్కర్ తత్వంలోని ప్రజాస్వామ్యంలో ఉన్న వర్గ ఆధిపత్యం అనే ఆలోచనను స్పష్టంగా చూపుతుంది. రచయిత్రి ఈ కథ ద్వారా దళిత జీవితం, వారి బాధలు, ఆశలు, ఆశయాలను అర్థవంతంగా వర్ణించడంతో పాటు, అంబేద్కర్ దళిత తత్వాన్ని ఒక హృదయాన్ని తాకే కథగా రూపుదిద్దారు. ఈ కథ చదివిన ప్రతీ ఒక్కరికీ అంబేద్కర్ దళిత తత్వం ఓ సాంఘిక మార్పు కోసం అవసరమనే బలమైన సందేశాన్ని అందిస్తుంది. (పుట:59)

## దళిత సమాజం విద్యాదృక్పథం :

సవ్వప్పగారి ఈరన్న రచించిన 'కనువిప్పు' కథలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళితతత్వం అనేక మట్టాల్లో ప్రతిఫలిస్తుంది. ఈ కథలో నారయ్య పాత్ర ద్వారా దళితుల విద్యాపట్ల ఆకాంక్ష, సమాజంలోని కుల వివక్షకు వ్యతిరేకంగా సాగిన పోరాటం స్పష్టంగా వ్యక్తమవుతుంది. అంబేద్కర్ ప్రధానంగా ప్రతిపాదించిన విద్య, సమానత్వం, మానవత్వం అనే త్రయం కథలో మెరుగైన పంథాలో ప్రస్ఫుటమవుతుంది. నారయ్య తన కూతురు విమలను చదివించాలని కోరుకునే తపన అంబేద్కర్ చెప్పిన 'ఎడ్యుకేట్' సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. గ్రామంలో కుల వ్యవస్థ ఎంత లోతుగా పెరిగి ఉందో, విమల పట్టణంలో చదువుకునే సమయంలో ఎదురయ్యే కులపరమైన అవమానాలు ద్వారా వ్యక్తమవుతాయి. ఈ కథలో చివరిన నారయ్య ఒక అగ్రవర్ణ వ్యక్తికి తన రక్తాన్ని ఇచ్చేందుకు ముందుకొచ్చిన సందర్భంలో, ఆయన మాత్రం కుల కారణంగా అది అంగీకరించకపోవడం, అంబేద్కర్ విమర్శించిన కుల ఆధారిత పక్షపాత ధోరణికి సాక్ష్యంగా నిలుస్తుంది. అయితే, చివరికి డాక్టర్‌కి కలుగజేసుకొని 'నీవు నీ గ్రామమును మార్చలేవా? చదువు నేర్చిన దానవు నీవే ఇలా ఉంటే మామూలు మనుషుల సంగతి ఏమిటి?'-8 అని విమలకు కనువిప్పు కలిగించే మాటలను చెపుతాడు.ఇందులో మానవ త్వాన్ని ప్రాధాన్యంగా చూసే అంబేద్కర్ దళిత తత్వానికి అనుసంధానంగా ఉంటుంది. ఈ కథ దళితుల చైతన్యం, విద్య ద్వారా విముక్తి, కులవివక్షపై తిరుగుబాటు అనే అంశాలను అంబేద్కర్ దృక్పథంలో ప్రతిపాదించి, మార్పు అవసరాన్ని హృదయాన్ని తాకేలా తెలియజేస్తుంది. (పుట:64)

## దళితులు సామాజిక ప్రతిఘటన :

ఆవుల బసప్ప రచించిన 'దొరలదర్బార్' అనేది కర్నూలు జిల్లాలోని కోసిగి గ్రామీణ ప్రాంత దళితుల జీవితాలను, భూస్వామ్య దౌర్జన్యాన్ని తీవ్రంగా ప్రశ్నించే సామాజిక కథ. దొరల ఉంపుడుగత్తె నర్సమ్మ అనే పాత్ర ఒక చారిత్రక గుర్తుగా, దొరల అహంకారానికి ప్రతీకగా ప్రతిపాదించబడుతుంది. ఆమె దళితుల కుటుంబానికి చెందిన భూమిని కబ్జా చేసి, ఆ కబ్జా చేసిన దళితుల పొలాల్లో వారినే కూలీగా మార్చేసే దుర్మార్గానికి నిలువెత్తిన ఉదాహరణ. 'అమ్మా! పిల్లలున్నోణ్ణి దయచూపండమ్మ! 'మీ మనుషులు నా సేను దున్నుతున్నారమ్మా!' అన్నాడు దీనంగా. "నీవు నా దగ్గరే పనికిరా కూలి కింద బత్తెము ఇస్తాలేరా!' అంటూ 'తమ్ముడూ! మనకు కొత్త గాసగాడు వచ్చాడు పనిచూపించు'-9 అని దొరసాని భూస్వామ్య దౌర్జన్యాన్ని ప్రదర్శించిన తీరుతో చుక్క ఉరుకుందయ్య లాంటి మాదిగ వృత్తిదారులు వారి భూమిని వదులుకుని, దొరల వద్ద దాస్య జీవితాన్ని గడపడం ఆ కాలంలోని దళితుల నిస్సహాయతను చాటుతుంది. ఈ కథలోని సంఘటనలు, పాత్రలు అంబేద్కర్ ఉద్ఘాటించిన సామాజిక సమానత్వం, హక్కుల కోసం పోరాటం అనే ముఖ్యమైన సిద్ధాంతాలకు అనుగుణంగా రూపుదిద్దు కున్నాయి. అంతిమంగా, 'దొరలదర్బార్' కథ దళితుల చరిత్ర, అవమానాలను మాత్రమే కాదు,వారి ఎదుగుదల, ప్రతిఘటన, చైతన్యాన్ని కూడా చిత్రించడంతో, అంబేద్కర్ దళిత తత్వాన్ని కథలో నిర్మితమవుతున్న ప్రతీ సంఘటనలో నాటినట్లు మనం గమనించవచ్చు. (పుట:71)

## ముగింపు :

'నిప్పులవాన' కథాసంకలనం ద్వారా కర్నూలు జిల్లా దళితుల జీవన యథార్థాలను, వారి అనుభవాల్ని, అవమానాల్ని, వ్యథల్ని, తిరుగుబాట్లను ప్రతిబింబించే ప్రయత్నం గొప్ప స్థాయిలో జరిగింది. ఈ కథలు సామాజికంగా అట్టడుగు వర్గాల జీవన పరిస్థితులను కేవలం తళుకుబండిలా కాకుండా, లోతైన ఆత్మీయతతో, విప్లవాత్మక ఆవేశంతో, రాజకీయ స్పష్టతతో చూపించాయి. వీటిలోని పాత్రలు మనిషి అస్తిత్వం కోసం పోరాడే వారిగా, సమాజంలోని అసమానతలపై ప్రశ్నలు వేస్తూ ముందుకెళ్తూ కనిపిస్తాయి.ఈ కథలన్నీ అంబేద్కర్ ఆలోచనల ప్రభావంలో రచించబడి ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. దళితుడికి స్వయంసాక్షాత్కారాన్ని కలిగించే మార్గం మాత్రమే కాదు, సంఘంలో తన స్థానాన్ని తిరిగి సంపాదించుకునే సాధనంగా కూడా మారింది. ఈ కథలన్నీ దళితుడు కేవలం తన ఉనికిని కాక, తన

మార్పుకు కారణమైన వ్యవస్థను గుర్తించి, పయనించాలని మార్గనిర్దేశిఖం చేస్తుంది. ఈ కథలు ఒక కొత్త దళిత చైతన్యానికి సంకేతాలు. భిన్న స్వరాలతో ఉన్నప్పటికీ, అన్ని కథలూ సామూహికంగా దళితుల లోతైన సామాజిక దుస్థితిని చర్చిస్తున్నాయి. ఇవి కేవలం సాహిత్యం కాదు %-% సంఘ సంస్కరణకు ఒక మార్గం. దళితులు తమ బాధను అంగీకరించి, ఆవేదనను రాజకీయంగా ఆవిష్కరించుకోవడమే ఈ కథల్లోని అసలైన బలం. కర్ణాటకలో, మహారాష్ట్రలో మొదలైన అంబేడ్కర్‌వాద దళిత సాహిత్యం తరహాలోనే, తెలుగు ప్రాంతాల్లో కూడా ఈ కథలు ఒక దళిత సాహిత్య విప్లవానికి నాంది పలుకుతున్నాయి.

## పాదసూచికలు :

1. నిప్పుల వాన : కెంగార, మోహన్. నిప్పుల వాన (దళిత కథలు) ,పుట:129
2. నిప్పుల వాన : కెంగార, మోహన్. నిప్పుల వాన (దళిత కథలు) ,పుట:09
3. బ్యాగరోళ్ళు : గుంపుల వెంకటేశ్వర్లు : నిప్పుల వాన (దళిత కథలు), పుట:40
4. కాపులిండ్లు : డా.సక్కిరి భాస్కర్ : నిప్పుల వాన (దళిత కథలు) ,పుట:47
5. పరిచయం చేయండి : పెరికల రంగస్వామి : నిప్పుల వాన (దళిత కథలు), పుట:52
6. కైమా : డా. మల్లెపోగు వెంకటలక్ష్మమ్మ : నిప్పుల వాన (దళిత కథలు) ,పుట:59
7. కనువిప్పు : సవ్వప్పగారి ఈరన్న : నిప్పుల వాన (దళిత కథలు), పుట:64
8. దొరలదర్బార్ : ఆవుల బసప్ప : నిప్పుల వాన (దళిత కథలు) ,పుట:71

## ఆధార గ్రంథాలు :


1. కెంగార, మోహన్. నిప్పుల వాన (దళిత కథలు). మన స్విని ప్రచురణలు, కర్నూలు, 2020.
2. వెల్దండి, శ్రీధర్.తెలుగు కథ:ప్రాంతీయ అస్తిత్వం. తెలుగు అధ్యయన శాఖ, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల (స్వయం), కర్నూలు, జనవరి 2015.
3. వల్లంపాటి, వేంకట సుబ్బయ్య. రాయలసీమ ఆధునిక సాహిత్యం: సామాజిక సాంస్కృతిక విశ్లేషణ. మదనపల్లె, 2006.
4. దార్ల, వెంకటేశ్వర రావు. బహుజన సాహిత్య దృక్పథం. సొసైటీ మరియు ఎడ్యుకేషన్ ట్రస్టు, 2012.
5. దార్ల, వెంకటేశ్వర రావు. దళిత సాహిత్యం. మాదిగ దృక్పథం సొసైటీ మరియు ఎడ్యుకేషన్ ట్రస్టు, 2008.
6. పొన్నంరెడ్డి, కుమారి నీరజ. దళిత సంస్కృతి. నీరజ పబ్లికేషన్స్, తిరుపతి, 2012.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మహోన్నత వ్యక్తి - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



**- పోలుమాటి నాగేశ్వరరావు,** తెలుగు అధ్యాపకులు, బి.హెచ్.ఎస్.ఆర్ & వి.ఎల్.ఎం డిగ్రీ కాలేజ్, దేవరపల్లి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

## 1.0.ఉపోద్ఘాతం :

"అభివృద్ధి చెందటం అంటే అద్దాలమేడలు,రంగులు గోడలు కాదు. మనిషి నైతిక, సామాజిక అభివృద్దే దేశాభివృద్ధి" అంటారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడుతూ..తన జీవితాన్ని సంఘ సంస్కరణకు వినియోగించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. దళితుల అభ్యున్నతికి,అంటరానితనం నిర్మూలనకు, నిమ్నజాతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. ఆయన జీవితంలో ఎన్నో అవమానాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. వీటన్నిటిని అధిగమించాలంటే ఒకే ఒక్క మార్గం"చదువు" అనుకున్నాడు. చిన్నతనం నుంచి చదువు అంటే అంబేద్కర్ గారికి చాలా ఇష్టం. ఆ చదువుకునే వయసులో కూడా అస్పృశ్యతకు గురికావలసి వచ్చింది. ఏది ఏమైనప్పటికీ ఉన్నత చదువులు చదివి సమాజాన్ని సంస్కరించి, ఉద్ధరించాలని అనుకున్నాడు. అలాగే విదేశీ విద్యను సైతం అభ్యసించి, సమాజ ఉద్ధరణకు పాటుపడ్డారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. "నేను జీవితాంతం విద్యార్థిగానే జీవిస్తాను" అంటారు అంబేద్కర్.

## 2.0. ముఖ్యాంశాలు :

విద్యార్థి జీవితం, అంటరానితనం, వివాహం, ఆర్థిక సాయం, కుటుంబం, పరిస్థితులు,విదేశీవిద్య

## 3.0. జననం, బాల్యం :

మహారాష్ట్రలో "కొంకణ" ప్రాంతంలోని రత్నగిరి జిల్లాకు చెందిన "అంబవాడ" అనే గ్రామంలో రాంజీ సక్పాల్, భీమాబాయి అనే పుణ్యదంపతులు ఉండేవారు. వీరు "మహర్" అనే అస్పృశ్యకులానికి చెందినవారు. రాంజీ సక్పాల్ మిలిటరీలో చేరి "సుబేదారై" మధ్యప్రదేశ్ లోని "మౌ" చిన్న పట్నంలో ఉద్యోగం చేస్తుండేవాడు. రాంజీ సక్పాల్ కబీరు ప్రబోధాలను ఎల్లప్పుడూ వల్లిస్తూ, భార్య భీమా బాయితో రాత్రులందు ప్రొద్దుపోయే వరకు భజన గీతాలు పాడుతుండేవాడు.ఈయనకు దైవ దైవచింతన ఎక్కువ. ఈ పుణ్యదంపతులకు14 మంది సంతానం వారిలో ఆఖరి సంతానమైన పద్నాల్గవ సంతానమే డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్. రాంజీ మాలోజీ సక్పాల్ బంధువుల్లో ఒకాయన సంసారం మీద విసుకు చెంది సన్యాసుల్లో కలిసిపోయాడట. ఎన్నో ఏళ్లపాటు దేశదిమ్మరిగా సంచరిస్తూ

"మౌ" గ్రామానికి వచ్చాడట. ఆ వార్త తెలిసిన వెంటనే రాంజీ సక్పాల్ వెళ్లి ఆ సన్యాసిని తన ఇంటికి ఆహ్వానించి ఎంతో గౌరవంగా సత్కరించాడట.

ఆ సత్కారానికి మెచ్చుకుని తిరిగి వెళ్ళిపోతూ గర్భవతిగా ఉన్న భీమాబాయిని చూసి మీకు కలగబోయే 14వ సంతానమే ఆఖరి సంతానమని? మగ బిడ్డ జన్మిస్తారని, ఆ బిడ్డ పెరిగి పెద్దవాడై చాలా గొప్పవాడు అవుతాడని దీవించి వెళ్లిపోయాడట. ఆ సన్యాసి వెళ్లిపోయిన నాటి నుండి రాంజీ సక్పాల్ దంపతులు తమకు పుట్టబోయే బిడ్డ కోసం కలలు కంటూ గీతా పారాయణంతో కాలం గడిపేవారు అనుకున్నట్టుగానే 1891 ఏప్రిల్ 14వ తేదీన పద్నాల్గవ సంతానంగా మగ బిడ్డకు జన్మనిచ్చింది భీమాబాయి. ఆ బాలునికి భీమ్‌రావ్ అనే నామకరణం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండేళ్లు బాలుడుగా ఉన్నప్పుడే తన తండ్రి రాంజీ సక్పాల్ మిలటరీ ఉద్యోగం నుంచి రిటైరై భార్యా పిల్లలతో సహా మహారాష్ట్ర వచ్చేసి "సతార పట్టణం"లో ఒక చిన్న ఉద్యోగంలో స్థిరపడ్డాడు.భీమ్ రావ్ కు ఆరేళ్ళ వయసులోనే తల్లి భీమాబాయి మరణించింది.

భీమాబాయి మరణించే నాటికి తన 14 మంది సంతానంలో ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు మాత్రమే మిగిలారు. పెద్ద కుమారుడి పేరు బలరాం, రెండో కుమారుడి పేరు ఆనందరావ్, ఆ తర్వాత మంజుల, తులసి అనే ఇద్దరు కుమార్తెలు, ఆఖరి కుమారుడి పేరు భీమ్ రావ్. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు అయిపోయాయి. తన భార్య భీమాబాయి మరణించడంతో రాంజీ సక్పాల్ మరింత ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయాడు. భజన గీతాలు పాడుతూ॥% పొద్దుపోయే వరకు పిల్లల చేత పాడించేవాడు. మళ్లీ వేకువఝామున నిద్ర లేపి పిల్లలందరికీ స్నానాలు చేయించి,కాలకృత్యాలు తీర్చుకుని, మళ్లీ భజనగీతాలు ప్రారంభించేవాడు. ఈ భజనల వల్ల ముక్తి ప్రభావం మాట ఎలా ఉన్నా పిల్లల్లో మంచి క్రమశిక్షణ, సత్ప్రవర్తన ఏర్పడ్డాయి.పిల్లలు చేత ఎక్కాలు, పాఠాలు కంఠస్థం చేయించేవాడు. పిల్లల చదువుకోసం ఎంతో తాపత్రయపడేవాడు రాంజీ సక్పాల్. భీమ్ రావ్ ను తన మేనత్త చాలా గారాబంగా చూసేది.

## విద్యార్థి జీవితం :

భీమ్ రావ్ ప్రాథమిక విద్యను పూర్తి చేసి హైస్కూల్ విద్యలో ప్రవేశించాడు. వయసు పెరుగుదలతో పాటు లోకజ్ఞానం కూడా పెరగసాగి పెరగసాగింది వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెట్టగానే తనకు తెలియ వచ్చిన మొదటి విషయం అంటరానితనం ఒకనాడు అంబేద్కర్ తన సోదరుడితో కలిసి దూర గ్రామానికి వెళ్లాల్సి వచ్చింది. సగం దారిలో అంబేద్కర్ కు విపరీతంగా దాహం వేయసాగింది. కొంత దూరంలో ఒక ఇల్లు కనిపించడంతో ఎక్కడలేని ఆనందం కలిగింది. ఆ ఇంటి వద్దకు వెళ్లి త్రాగేందుకు నీళ్లు అడిగితే మీ కులం ఏమిటి? అని అడిగారట. "మహర్" కులస్తులు అని తెలియగానే కోపంతో "ఆ ప్రక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని త్రాగమన్నారట." ఆ సంఘటనకు చాలా బాధపడ్డారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.

స్కూలు విద్యార్థులంతా బెంచీల మీద కూర్చుని పాఠాలు నేర్చుకుంటూ ఉంటే భీమ్ రావ్ స్కూల్ బయట కటిక నేలపై కూర్చుని పాఠాలు నేర్చుకోవాల్సి వచ్చేది. చదువులో చాలా చురుకుగా ఉండేవారు భీమ్‌రావు అంబేద్కర్ అంటే ఒక ఉపాధ్యాయుడికి ప్రత్యేక అభిమానం ఉండేది రోజూ ఆ ఉపాధ్యాయుడు తనకు తెచ్చుకున్న భోజనంలో కొంత భీమ్‌రావ్‌కు పెట్టేవాడట ఒకనాడు ఆ ఉపాధ్యాయుడు ఒకలెక్క ఇచ్చి ఆ లెక్కను ఎవరు చేయగలరని అడిగారట. ఎవరూ ముందుకు రాకపోవడం చేత భీమ్‌రావ్ ఆ లెక్క చేయగలరని ఆ ఉపాధ్యాయుడికి ముందుగానే తెలుసు. ఆఖరిసారిగా భీమ్‌రావ్‌ను పిలిచి ఆ లెక్కను బోర్డు మీద చేయమన్నాడు. ఎక్కడలేని సంతోషంతో బోర్డు దగ్గరికి సమీపించగానే ఆ క్లాసులోని పిల్లలంతా తన భోజనాలు ఆ బోర్డు వెనకాలే దాచిపెట్టామని భీమ్‌రావ్ ఆ బోర్డు తాగితే తమ భోజనాలు మైలు పెడతాయని గట్టిగా గోల చేశారట భీమ్‌రావ్ తన పరిస్థితికి బాధపడుతూ

వెళ్లికుర్చున్నాడట. భీమ్‌రావ్ భవిష్యత్తుపై ఆ ఉపాధ్యాయుడికి చాలా గొప్ప వ్యక్తి అవుతాడని అపారమైన విశ్వాసం ఉండేదట.

అంబేద్కర్ ప్రతి సంవత్సరం మంచి మార్కులతో ఉత్తీర్ణుడు అవుతున్నాడు. కొంతకాలానికి రాంజీ సక్పాల్ బొంబాయికి మాకాం మార్చాడు. “పరేల్” వద్ద కార్మిక వాడలో ఒక చిన్న గది అద్దెకు తీసుకున్నాడు ఆ గది అందరికీ సరిపోయేది కాదు. భీమ్‌రావ్‌కు చదువుకోవడానికి ఆ ఇరుకు గదిలో కుదిరేది కాదు. తన కుమారుడి చదువుకు భాంగం కలవడం రాంజీ సక్పాల్ సహించలేకపోయాడు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భీమ్‌రావ్‌ను చదివించడానికి నిర్ణయం తీసుకున్నాడు. ఆ చాలీచాలని జీతంతోనే భీమ్‌రావ్‌కు బట్టలు పుస్తకాలు కొనేవాడు కానీ ఆ చిన్న గదిలో చదవడానికి అనుకూలంగా ఉండేది కాదు. రాంజీ సక్పాల్ ఒక పద్ధతి కనిపెట్టాడు.

రాత్రి భోజనాలు అవ్వగానే భీమ్‌రావ్‌ని నిద్రపొమ్మని రాంజీ సాక్పాల్ వాకిట్లో కూర్చుని కునుకు పాటుపడేవాడు. వేకువజాముకరకు తన కుమారుడని నిద్రపోనిచ్చి ఆ తర్వాత నిద్రలేపి బుడ్డీ దీపంవెలిగించి వాకిట్లో చదువుకోమని తర్వాత తాను నిద్రపోయేవాడు. తెల్లవారే వరకు అంబేద్కర్ గారు చదువుకునేవారు.

ఈ విధంగా తన కుమారుని ఉజ్వల భవిష్యత్తు కోసం రాంజీ సక్పాల్ ఎంతో త్యాగం చేశారు.భీమ్‌రావ్ చదివే హై స్కూల్ లోని విద్యార్థులు తనని అంటరాని వాడిని హేళన చేస్తుండేవారట హై స్కూల్ తరగతుల్లో మామూలు పాఠాలతో పాటు ప్రత్యేక పాఠ్యభాగం ఆప్షన్ ఒకటి ఉంటుంది భీమ్‌రావ్ తన ప్రత్యేక పాఠ్యభాగంగా సంస్కృతాన్ని కోరుకున్నాడు అందుకు ఉపాధ్యాయులు అంగీకరించలేదు. గత్యంతరం లేక పర్షియన్ భాషను ప్రత్యేక పాఠ్యభాగంగా తీసుకోవాల్సి వచ్చింది. దీనికి కారణం ఆయన అంటరాని కులస్తుల అవటమే కొంతకాలం తర్వాత స్వయంకృషి తోనే సంస్కృతాన్ని నేర్చుకుని వేదవేదంగాలను చదివారు 1907 లో మెట్రిక్యులేషన్ పరీక్షలో మంచి మార్కులు సాధించి పాసయ్యాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.తన తండ్రి ఆనందానికి అవధులు లేవు..

## వివాహం :

పై చదువులకు వెళ్లకముందే అంబేద్కర్ గారికి వివాహం చేయడానికి నిర్ణయించుకున్నాడు తన తండ్రి రాంజీ సక్పాల్ ఆఖరికి రమాబాయి అనే వధువుతో భీమ్‌రావ్‌కు వివాహం నిశ్చయించాడు. కానీ పెళ్లి చేయడానికి తనకున్న ఒక్క గది చాలదు. అందువల్ల వధువు తరపు బంధుమిత్రులంతా రాత్రి వేళకు “బైకుల్లా” ప్రాంతంలో చేపల మార్కెట్‌కు చేరుకున్నారు. చేపల అమ్మకం అయిపోగానే వారంతా ఇంటికి వెళ్ళిపోతే ఆ చుట్టాలంతా ఆ రాతి దిమ్మలపై కూర్చున్నారు. తెల్లవారేలోపు వివాహం ముగించి చేపల వారు వచ్చేటప్పటికి ఎక్కడ చుట్టాలు అక్కడికి వెళ్లిపోయారు? ఈ విధంగా అంబేద్కర్ గారి వివాహం జరిగింది.

భీమ్‌రావ్ వివాహానంతరం బొంబాయి పట్టణంలోని ఎలిఫిన్స్ టన్ కళాశాలలో ఎఫ్.ఏ పరీక్షకు చదవడం ప్రారంభించాడు. ఈయనకు క్రికెట్, టెన్నీస్ ఆటలు అంటే చాలా ఇష్టం. భీమ్‌రావ్ ఎఫ్.ఏ పరీక్ష మంచి మార్కులతో పాసై బి.ఏ తరగతులో ప్రవేశ ప్రవేశించే కాలానికి తన తండ్రి సంపాదన తగ్గిపోయింది. ఇటువంటి ఆపద సమయంలో కేలుస్కర్ పండితుడు ఆదుకున్నాడు ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ బరోడా మహారాజా అయిన శాయాజీరావు గైక్వాడ్ పేద కులాలకు చెందిన విద్యార్థుల్లో తెలివి తేటలు కలిగి పెద్ద చదువులకు ఆర్థిక స్థోమత లేకపోతే అటువంటి వారికి సహాయం చేయదలచినట్లు ప్రకటించిన విషయం కేలుస్కర్ పండితుడికి గుర్తు వచ్చింది. అంబేద్కర్‌ను కేలుస్కర్ పండితులు వెంటబెట్టుకుని బరోడా మహారాజు దగ్గరికి తీసుకుని వెళ్లి విషయం చెప్పి నెలకి 25 రూపాయలు ఉపకారవేతనం అందుకొవడానికి సహాయపడ్డారు.

అంబేద్కర్ గారు 1912వ సంవత్సరంలో బి.ఏ పాస్ అయ్యారు. ఎలిఫిన్స్టన్ కళాశాల చరిత్రలో అప్పటివరకు ఎవరకి రానని మాటలు సంపాదించారు. ఆ వార్త విన్న బరోడా మహారాజు తాను చేసిన సహాయం సద్వినియోగం

చేసుకున్నందుకు అంబేద్కర్‌ను ప్రశంసిస్తూ తన సంస్థానంలో రక్షణ శాఖలో వెంటనే ఉద్యోగం ఇచ్చాడు. రక్షణ శాఖలో ఉద్యోగంలో ప్రవేశించిన 15 రోజులకే తన తండ్రి అనారోగ్యంతో మంచం ఎక్కినట్లు తంతి వార్త వచ్చింది. వెంటనే ఇంటికి వచ్చి తండ్రిని సమీపించగానే రాంజీ సక్పాల్ తనువు చాలించాడు. తండ్రి మరణానంతరం కుటుంబ భారం మోయవలసి వచ్చింది. తిరిగి బరోడా వెళ్లే ప్రయత్నం విరమించుకున్నాడు. పై చదువులు చదవాలనే కోరికతో తరుణోపాయములను వెతకడం ఆరంభించాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు ఇంతలో బరోడా మహారాజు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకునే వారికి ఉపకార వేతనాలు ఇస్తున్నట్లు తెలుసుకొని బరోడా మహారాజును దర్శించి తన కోరిక తెలిపి సహాయం చేయవలసిందిగా కోరాడు. అంబేద్కర్ గురించి ముందుగానే తెలిసిన బరోడా మహారాజు వెంటనే అంగీకరించాడు. ఉపకార వేతనానికి సంబంధించిన ఒప్పంద పత్రంలో విదేశీ విద్య పూర్తికాగానే తిరిగి వచ్చి బరోడా మహారాజు సంస్థానంలో 10 సంవత్సరాలు ఉద్యోగం చేయాలని షరతు పెట్టారు. అంబేద్కర్‌గారు అందుకు అంగీకరించారు.

**అమెరికా ప్రయాణం :**

అమెరికా వంటి ప్రజాస్వామ్య దేశంలో మేధావులకు పుట్టినిల్లు అయిన కొలంబియా విశ్వవిద్యాలయంలో చదివే అవకాశం రావడం అందులోనూ “మహర్” కుల కులానికి మహర్ కులస్తులకు రావటం చాలా గొప్ప విషయం. 1913 వ సంవత్సరం జూలై నెలాఖరులో కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రవేశించిన భీమ్‌రావ్ అంబేద్కర్ తొలిసారిగా స్వాతంత్ర్యాన్ని సమానత్వాన్ని చవిచూశాడు. కుల వ్యవక్ష లేదు. అందరితోపాటు తనకు సమానత్వం, స్వేచ్ఛ, ఆదరణ లభించాయి. భారత దేశంలో విద్యార్థిగా గడిపిన బాధాకరమైన జీవితాన్ని అమెరికాలోని స్వేచ్ఛా జీవితంతో పోల్చుకుంటే ఒక కొత్త ప్రపంచానికి అడుగుపెట్టినట్లు అనిపించింది అంబేద్కర్ గారికి. తనకు లభించిన స్వేచ్ఛ జీవితం తన కులస్తులందరికీ ఎప్పుడు లభిస్తుందా? అని కలలుకనే వారు?అంబేద్కర్ గారు భారతదేశంలో అంటరాని కులాల వారు చేయవలసిందల్లా తమ సంతానాన్ని శ్రద్ధగా చదివించాలి. అందరూ విద్యావంతులైతే జాతి దానంతట అదే పైకి వస్తుంది. తాను బరోడ మహారాజుకు వ్రాసి ఇచ్చిన ఒప్పందం పత్రంలో తన కాలమంతా విద్యార్జనకే ఉప యోగిస్తానని మాట ఇచ్చారు. పుస్తకాలు కొనడానికి ఎక్కువగా చేసేవారు భారతదేశంలోనీ “ప్రాచీన వాణిజ్యము” అనే పరిశోధనా గ్రంథం వ్రాశాడు. కొలంబియా విశ్వవిద్యాలయం వారు ఆ గ్రంథాన్ని పరీక్షించి 1915 వ సంవత్సరంలో ఎం.ఏ పట్టాను ఇచ్చారు. ఆ తర్వాత “భారతదేశంలోని కులాలు వాటి పుట్టుపూర్వోత్తరాలు” అనే మరో పరిశీలన గ్రంథం వ్రాసి 1916లో జరిగిన కొలంబియా విశ్వవిద్యాలయ మానవ శాస్త్ర పరిశోధన సదస్సులో చదివి వినిపించాడు. “భారతదేశ జాతీయ ఆదాయం దాని చారిత్రక పరిశీలన” అనే మరో పరిశోధన గ్రంథం వ్రాసి విశ్వవిద్యాలయం వారికి సమర్పించాడు. ఈ పరిశీలన గ్రంధానికి కొలంబియా విశ్వవిద్యాలయం వారు అంబేద్కర్ గారికి “డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ” (Ph.D) డిగ్రీనిచ్చి గౌరవించారు. భారతదేశంలోని ఆర్థిక సమస్యలను కంటికి కట్టినట్లుగా వ్రాయబడిన ఈ గ్రంథం వివిధ దేశాలకు చెందిన ఆర్థిక వేత్తలు అందరి ప్రశంసలు అందుకుంది.

తర్వాత లండన్ మరియు ఇంగ్లాండ్ వెళ్ళి చదివారు.రాయల్ కమిషన్: భారతదేశంలోని కొత్త కరెన్సీ నోట్లను ముద్రించే విషయమై పరిశీలించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం వారు ఒక కమిషన్‌ను నియమించారు. ఆ కమిషన్ పేరే “రాయల్ కమిషన్” ఆ కమిషన్‌కు చెందిన సభ్యులు భారతదేశంలో పర్యటిస్తుండగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత దేశంలోనే ఉన్నారు. భారత ఆర్థిక విషయాలపై సలహా ఇవ్వవలసిందిగా డాక్టర్ అంబేద్కర్ గారిని కోరారు. రాయల కమిషన్ వారు సరే అని ఒక రోజున వారిని వెళ్లి కలిసినప్పుడు ఆ సభ్యులందరి చేతుల్లో తాను రాసిన గ్రంథం ప్రతులున్నాయి అవి చూసి అంబేద్కర్ ఆశ్చర్యపోయారు. నిజంగా ఆ గ్రంథం తనకు ప్రపంచ ప్రఖ్యాతిని అర్జించి పెట్టింది అని అనుకున్నారు ఆర్థిక శాస్త్ర గ్రంథాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆ గ్రంథాన్ని

బరోడా మహారాజు శ్రీ శాయాజీరావ్ గైక్వాడ్ కు అంకితమిచ్చి తన కృతజ్ఞతను చాటుకున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అలాగే భారత రాజ్యాంగాన్ని కూడా రచించారు.

## 4.0. ముగింపు :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కార్యవాది, క్రియాశీలి. నిమ్నజాతుల ఉద్ధరణ ఆయన ధ్యేయంగా భావించారు. బాల్యంలో విన్న పురాణ గాథలు కబీర్ సూక్తులు, బుద్ధిని జీవిత చరిత్ర ఆయనను ప్రభావితం చేశాయి. అంబేద్కర్ గారు గొప్ప వక్త. ఆయన మాట్లాడుతూ ఉంటే ఒక గ్రంథాలయంలో తిరుగాడుతున్నట్టుగానే ఉండేదట. ఆయన ప్రసంగాలు విజ్ఞానదాయకాలు. అంబేద్కర్ గారు మానవతావాది. సున్నిత మనస్కులు. నిజాయితీపరులు అంబేద్కర్ గారిగృహంలో కనిపించే అపూర్వమైన గ్రంథాలయం, విలువైన దుస్తుల, ఖరీదైన పెన్నులు, చక్కని కారు ఎన్నో జతల బూట్లు చెప్పులు అపురూపమైన కళాఖండాలు ఇవన్నీ ఆయన అభిరుచికే కాదు ఆయన సాధించిన విజయాలకు కూడా చిహ్నాలు అని చెప్పవచ్చు. 1956 డిసెంబర్ 6న అంబేద్కర్ గారు కీర్తిశేషులయ్యారు. "నా సర్వస్వం రాజ్యాంగ నిర్మాణం కోసం ధారపోశాను. నేను భౌతికంగా దూరమైనా రాజ్యాంగం రూపంలో ఎప్పుడూ మీతోనే ఉంటాను" అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు.

## 5.0. ఆధార గ్రంథాలు :

1. డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర - డాక్టర్ యెండ్లూరి చిన్నయ్య గారు
2. అంటరాని విశ్వవిజేత - డాక్టర్ మెండా దేవానంద్ కుమార్ గారు
3. బాబాసాహెబ్ అంబేద్కర్ - డాక్టర్ బి. విజయభారతి గారు

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# డా॥. బి. ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానం - ఆధునిక సమాజానికి ఆదర్శం



- డా॥. డి. మంగమ్మ

హైదరాబాద్.

డా. బి.ఆర్.అంబేద్కర్ యొక్క ఆలోచన శైలి అత్యంత ఆధునికం, శాస్త్రీయం మరియు మానవతావాదానికి మార్గదర్శకం. ఆయన తత్వం సామాజిక విప్లవాన్ని కలిగించడమే కాక రాజకీయ, ఆర్థిక, మానవ హక్కుల రంగాల్లో స్థిరమైన మార్గదర్శకతను అందించింది. "చర్చించు, సృష్టించు, సంధించు" అన్న భావజాలం ఆయన ఆలోచనల మూలసూత్రం".

సాహిత్యం అంటే కేవలం అలంకారిక పదజాలాం కాదు. అది సమాజాన్ని కదిలించగల శక్తి. అంబేద్కర్ లాంటి మహనీయుల రచనలు మనకు ప్రత్యక్ష ఉదాహరణ. ఆయన జీవితం అక్షరాల్లో విప్లవాన్ని నింపిన చరిత్ర. ఒక వ్యక్తి కలం ఎలా సామాజిక ఉద్యమానికి మార్పు చూపించగలదో ఆయన జీవితం చాటింది. ఒక పేద కుటుంబంలో జన్మించి, చిన్నతనంలో నీళ్లు త్రాగడానికి అవకాశం లేకుండాపోయిన అంబేద్కర్ అమెరికా, లండన్ వంటి దేశాల్లో ఉన్నత విద్యను పూర్తి చేయడం, ఇది కేవలం విజయం కాదు, అది అణచివేతపై గెలిచిన పోరాటయాత్ర, ఆయన బాల్యంలో ఎదురైన అన్యాయాలు, అసమానతలు, అవే ఆయన కలం నుంచి అక్షరాల్లో వ్యతిరేకంగా జ్వాలగా మారాయి.

అంబేద్కర్ బాల్యం పాఠాల కన్నా, జీవితమే ఎక్కువ నేర్పింది. నీళ్లు త్రాగడానికి అనుమతి లేని స్థితి, పాఠశాలలో వివక్ష, ఇవన్నీ చిన్న వయస్సులోనే ఆయనలో అన్యాయంపై వ్యతిరేకత రగిలించాయి. విదేశాల్లో డాక్టరేట్ సాధించినప్పటికి, ఆయన బాధను మరచిపోలేదు. అది ఆయన రాతలలో నిలిచిపోయింది. వ్యక్తిగతంగా కాదు, సామాజికంగాను, వర్గ వివక్షతను ఎదుర్కొన్నారు. కుల హింస మధ్య బాల్యం గడిపిన అంబేద్కర్ ఆ అనుభవాల్ని వ్యక్తిగత బాధగా కాక సామాజిక బాధ్యతగా మలిచారు. విద్యా బలంతో జ్ఞానసంపదతో రాజకీయాన్ని ప్రజల గొంతుకగా మలిచారు.జ్ఞాన శక్తిగా ఎదిగిన మన అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు - ఒక యుగ చైతన్యం. ఆయన అక్షరయాత్ర అనేది మనలోని అసమానతలకు వ్యతిరేకంగా వెలిగించే దీపం అటువంటి దీపం సమాజాన్ని వెలిగించేదే తప్ప చెదిరిపోకుండా ఉంటుందనే ధీమా మిగుతుంది.

అంబేద్కర్ రచనలు - భావోద్వేగపు గీతాలు కావు. అవి చరిత్రను అన్వయించిన, తర్కంతో కూడిన సామాజిక విప్లవాల ధ్వనులు Annihilation of Caste, The Buddha and His Dharma, who were the Shudras? The

problem of the Rupee లాంటి రచనలు నేటికి మార్గదర్శక శక్తిగా నిలుస్తాయి. అంబేద్కర్ శైలి తర్కబద్ధమైన, విశ్లేషణాత్మకమైన మార్పుకు ప్రేరణనిచ్చే విధంగా ఉంటుంది. ఆయన వాక్యాలు నినాదాలుగా మారడం కాదు, నేపథ్యం, నిష్కర్ష నిజాన్ని కలగలిపిన రేఖలుగా నిలుస్తాయి.

తెలుగు సాహిత్యంలోనూ ఆయన ఆలోచనలు ప్రతిధ్వనించాయి. జ్వాలాముఖి కవిత్వం అంబేద్కర్ నినాదాల ప్రతిరూపం. బోయి భీమన్న రచనలు - కుల వ్యతిరేక ఉద్యమానికి గళం. గోరేటి వెంకన్న పాటలు - అంబేద్కర్ భావజాలాన్ని సామూహిక గుండెల్లో నినాదాలుగా నాటినవి. తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ ఆలోచనలకు స్థానం కల్పించిన రచయితలు చాలా మంది ఉన్నారు. జ్వాలాముఖి, భీమన్న, గోరేటి వెంకన్న వంటి వారంతా అంబేద్కర్ భావజాలాన్ని తెలుగు భాషలో తళుక్కుమనిపించారు. వారి పాటలు, కవితలు, కథలు అన్ని అంబేద్కర్ తత్త్వాన్ని సామాన్యుని దాకా తీసుకెళ్లాయి. అంబేద్కర్ భావజాలం తెలుగు సాహిత్యంలోను తన ప్రభావాన్ని చూపింది. జ్వాలాముఖి రచనలో అంబేద్కర్ రాజకీయ నైపుణ్యం ప్రతిఫలించగా, బోయి భీమన్న కవిత్వంలో బలహీన వర్గాల కంటతడి కన్పిస్తుంది. గోరేటి వెంన్న పాటల్లో అంబేద్కర్ ఆశయాలు జనగణ మనస్సుల్లో వజ్రగీతంలా మారాయి. అంబేద్కర్ గ్రంథాలు కేవలం చదివేవి కాదు, అవి జీవన మార్గాలు. ఆయన కలం బడుగు ప్రజల ఆర్తనాదానికి గళమైంది. ఆయన ఆలోచనలు సామాజిక న్యాయానికి రాజకీయ రూపాన్ని ఇచ్చాయి.

అంబేద్కర్ రచనలు ఎప్పుడు కేవలం భావోద్వేగాలు కాదు, అవి ఆధారాల మీద నిలిచిన శాస్త్రీయంగా ఆలోచింపజేసే గ్రంథాలు. అవి - (1) Annihilation of Caste - నిర్మూలనపై విప్లవాత్మక విజ్ఞాన రోదన. (2) The Buddha and His Dhamma - బౌద్ధ మార్గాన్ని సామాజిక పరిష్కారంగా ప్రతిపాదించిన గొప్ప గ్రంథం. (3) Who were the Shudras - వర్గ నిర్మాణంలో దాగిన కుట్రలను చారిత్రకంగా విశ్లేషించిన రచన అంబేద్కర్ జీవితం నేటి యువతకు మార్గదర్శనం. ఆయన రచనలు, ఆలోచనలు బడుగు, బలహీన వర్గాల మనోభావాలకు ప్రతిరూపం. ఆయన జ్ఞానసంపద మాత్రమే కాదు. ఆయన ఆశయాలు, విలువలు భారత సమాజానికి మేలుకొలుపు అంబేద్కర్ రాతల శైలి ఎప్పుడూ స్పష్టతతో, నిదర్శనాలతో, ఆధారాలతో నిండినది. ఆయన ఒక్కో వాక్యం సామాజిక సంక్షోభాలపై ప్రశ్న. ఒక్కో పేజీ ఒక విప్లవ శంఖారావం. అతని రచనలు చదవడం అంటే - మేలుకోవడం, ప్రశ్నించడం, మార్పు పట్ల మౌనం విడచడం. అంబేద్కర్ రచనలు ఇప్పటికీ విద్యా, ధర్మ న్యా రంగాల్లో మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి. విద్యలో సమానత్వం, ఆర్థిక స్వాలంబన, మత స్వేచ్ఛ, న్యాయ బద్ధత, ఇవన్నీ ఆయన కలం నుంచి వచ్చిన దిక్సూచులు. నీవు ప్రశ్నించు, ఆలోచించు, పోరాడు. పోరాటంలో అక్షరం ఆయుధమైతే అంబేద్కర్ యాత్ర స్ఫూర్తి దాయకమైన కాంతి.

అంబేద్కర్ రాజకీయం కేవలం అధికారం కోసం కాదు అది హక్కుల సాధన కోసం. ఆయన భావజాలం మత, స్వేచ్ఛ, ఆర్థిక స్వాలంభన, సామాజిక సమానత్వం అనే మూల సూత్రాలపై నడిచింది. రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర భారత ప్రజాస్వామ్యానికి స్థిర పునాదిగా మారింది. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రపంచపు అతి పెద్ద ప్రజాస్వామ్యానికి మూలాధారం. స్వేచ్ఛ, సమానత్వం, బంధుత్వం అన్న మౌలిక విలువల్ని దేశపు రాజకీయ శక్తులకు పునాదిగా కట్టారు.

అదే విధంగా "The problem of the Rupee" వంటి గ్రంథాల ద్వారా రూపాయి విలువ, కేంద్ర బ్యాంక్ అవసరం వంటి ఆర్థిక సూత్రాలపై మేదస్సుతో రచనలు చేశారు. ఇండియన్ రిజర్వ్ బ్యాంక్ (RBI) స్థాపనకు ఆయన భావజాలమే ప్రేరణ. అసమానతలు, అణచివేతలను అంతమొందించాలంటే కుల వ్యవస్థను ధ్వంసం చేయాలి అన్న అభిప్రాయంతో ఆయన "Annihilation of Caste" అనే శాశ్వత పాఠ్యాన్ని రాశారు. ఇది కేవలం భారతీయులకు మాత్రమే కాదు, ప్రపంచ సమాజ వ్యవస్థలకి సైతం వ్యాస పాఠం.

విద్యను మానవ ముక్తికి మార్గంగా చూశారు. "Educate Agilate Organize" అన్న నినాదం ద్వారా శిక్షణతో శక్తిని అందించాలన్నదే ఆయన లక్ష్యం. అంబేద్కర్ 1940 లలోనే మహిళల హక్కులపై పనిచేయడం ప్రారంభించారు. హిందూ కోడ్ బిల్ రూపకల్పనలో భాగమై, మహిళలకు ఆస్తి, విడాకులు వంటి హక్కులు చట్ట బద్ధంగా కల్పించాలన్న దిశలో ఆయన చూపిన దూరదృష్టి అసాధారణం.

సమాజాన్ని ప్రభావితం చేసిన మూడు ముఖ్యమైన బోధనలు - (1) ప్రతి మానవునికి సమానమైన స్వేచ్ఛ హక్కు ఉంది - ఇది యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ డిక్లరేషన్‌కు స్ఫూర్తిగా నిలిచింది. (2) కుల వ్యవస్థ అనేది మానవ స్వేచ్ఛల వ్యతిరేకం - ఇది ప్రపంచంలోని అన్ని రకాల సామాజిక వివక్షలకు ప్రతివాదంగా మారింది. (3) జ్ఞానం ద్వారా విముక్తి సాధ్యమవుతుంది - ఇది బౌద్ధ తత్త్వంతో పాటు ఆధునిక విద్యాభావనకు అనుసంధానమైంది. అంబేద్కర్ ఆలోచనల్లో విలక్షణత ఏమిటంటే అవి నిత్య అన్వయశీలం. ఆయన భావజాలాన్ని పఠించిన యువత ఒక ఉద్యమంగా మారుతుంది. ఆయన పుస్తకాలను అర్థం చేసుకున్న పాలకులు ఒక ప్రజానాయకుడిగా ఎదుగుతారు. ఆయన తత్త్వాన్ని అనుసరించిన సమాజం ఒక సమానత్వ రాజ్యంగా ఎదుగుతుంది.

## ముగింపు :

బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని మనం చదవొచ్చు, కాని ఆయన ఆలోచనలను అనుసరించడం ద్వారా మాత్రమే జీవితం మారుతుంది. అధునిక ప్రపంచానికి అంబేద్కర్ ఆలోచన విధానం ఒక నిలపుదల - ఒక దిశా నిర్దేశం - ఒక జీవన సత్యం. అంబేద్కర్ మానవ రూపంలో ఉన్న శక్తి. ఆయన రాసిన రాజ్యాంగాన్ని బట్టి నేడు దేశం, సమాజము నడుస్తుంది.

## ఆధార గ్రంథాలు :


1) సంపుటం-1 : భారతదేశంలో కులాలు, కుల నిర్మూలన, భాష ప్రయుక్త రాష్ట్రంగా మహారాష్ట్ర అదుపులు - సమతుల్యముల అవశ్యకత, భాష ప్రయుక్త రాష్ట్రములపై ఆలోచనలు, రనడే, గాంధీ, జిన్నా, సౌత్‌బరో కమిటీకి ఇచ్చిన వాంగ్మూలము, సమాఖ్యకు పోటీగా స్వేచ్ఛ, కుల మతపర ప్రనతిష్ఠంబన, పరిష్కారమార్గం, రాష్ట్రాలు అల్పసంఖ్యాక వర్గాలు, భారతదేశంలో చిన్న కమతాలు, రస్సెల్ సమాజ పునర్నిర్మాణం.

2) హిందూమతములో చిక్కుముడులు ప్రజల మేల్కొలుపుకోసం వివరణ - డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్.

3) సంపుటం-6 : ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలన - ఆర్థిక విధానం: మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ కోర్సులో సమర్పించిన పత్రం, బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల ఆర్థిక పరిణామం, రాయల్ ఎకనామిక్ సొసైటీ జర్నల్, లండన్‌లో సమీక్ష, రూపాయి సమస్య, వివిధ వ్యాసాలు, సమీక్షలు, ఉపోద్ఘాతాలు.

4) సంపుటం-7 : శూద్రులెవరు? - ఇండో ఆర్యన్ సమాజంలో వారు చతుర్థ వర్ణం ఎలాగయ్యారు? అస్పృశ్యులెవ్వరు? వారెవ్వరు? ఎందుకలా అయ్యారు?

5) సంపుంటం-12 : ప్రాచీన భారతీయ వాణిజ్యము, అస్పృశ్యులు, బ్రిటిష్ ప్రభుత్వం, బ్రిటిష్ రాజ్యాంగం, ప్రసంగాలు, విభిన్న చట్టాలపై నోట్స్, అన్నిమతాలకు, అస్పృశ్యులే - తదితర వ్యాసాలు.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# "అంబేద్కరో సమరసింహ" కావ్య వైశిష్ట్యం



- కొండపల్లి రంజీ అంబేద్కర్

మోపర్రు (గ్రామం) అమర్తలూరు (మండలం), బాపట్ల జిల్లా.

## 1.0. పరిచయం :

రావూరి ఏకాంబరం గారు 1924 సంవత్సరంలో సెప్టెంబరు 10వ తేదీన కృష్ణాజిల్లా పామర్రు తాలూకా నల్లకుంట గ్రామంలో జన్మించాడు. సమాచార శాఖలో ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ ఉద్యోగం చేశారు. 1936 సంవత్సరంలో కుసుమ ధర్మన్న కవి ద్వారా ప్రభావితులై నిమ్నజాతి ఉద్యమంలో చేరారు. 1952, 1955 సంవత్సరంలో రాష్ట్ర శాసన సభకు షెడ్యూలు కాస్ట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆంధ్రప్రాబెన్సియల్ షెడ్యూల్డు కాస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఆది ఆంధ్ర డ్రమెటిక్ సొసైటీ డైరెక్టరుగా అనేక హెూదాల్లో దళితాభ్యుదయానికి పాటుపడ్డారు. 1942 సంవత్సరంలో డా.అంబేద్కర్ ఆంధ్రరాష్ట్ర పర్యటన సందర్భంగా గుడివాడలో డా. అంబేద్కర్ ఆంగ్ల ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు. అంతేగాక వీరు అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా వున్నారు. ఆయా సందర్భాల్లో జరిగిన దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

## 2.0. కీలకాంశాలు :

నిమ్నజాతి, శాసన సశాసన సభ, ఉపన్యాసం, దళితాభ్యుదయం, సాంఘిక విప్లవము, అస్పృశ్యుడు.

## 3.0. 'అంబేద్కరో సమరసింహ' :

రావూరి ఏకాంబరం రాసిన 'అంబేద్కరో సమరసింహ' కావ్య సంపుటి నేపథ్యంగా భాసిస్తుంది. ఎందుకంటే నేడు దళిత ఉద్యమంలో వెలువడుతున్న సాహిత్యానికి ఏమాత్రం తీసిపోని భావతీవ్రత వీరి కవిత్వంలో చోటుచేసుకోవడం విశేషం.

ఈ కవితా సంపుటిలో నలభై ఆరు శీర్షికలలో వివిధ విషయాల గూర్చి విజ్ఞానదాయకంగా, విమర్శనాత్మకంగా ప్రతిభావంతంగా పద్య కవితను అందించారు శ్రీ ఏకాంబరంగారు పద్యాలన్నీ వారి నిశిత విమర్శనా శక్తికి, అమోఘమైన కవితాశక్తికి నిదర్శనాలు. దళితుల మధ్య పుట్టి, పెరిగి దళిత మహాజన నాయకుడైన డాక్టరు అంబేద్కరు నిర్వహించిన సాంఘిక విప్లవ ఉద్యమాలలో, రాజకీయ పోరాటాలలో పాల్గొని సంతరించుకున్న అపారమైన అనుభవాలకు కవితా రూపమే యీ కవితా సంపుటి.

అస్పృశ్యునిగా, అంటరానివానిగా పుట్టి, సాంఘిక అసమానతా జాఢ్యానికి లోనయిన వాడు శ్రీ ఏకాంబరం కవి. అందుకనే సమసమాజ స్థాపనకు, సాంఘిక విప్లవం కావాలంటారు. సమసమాజ స్థాపనకు సాంఘిక విప్లవం కోరినవారు అట్టి సాంఘిక విప్లవము సాధించుటకు కుల నిర్మూలనోద్యమం సాగించినవారు ఈ దేశములో ముగ్గురే ముగ్గురని ఈ కవియొక్క దృఢమైన అభిప్రాయం వారు భారతదేశములో డాక్టరు అంబేద్కరు, ఆంధ్రదేశములో కవిరాజు, తమిళనాడులో పెరియారు ఆ సిద్ధాంతాన్ని నమ్మినవాడు, కోరినవాడు కాబట్టి ఏకాంబరం కవి యీ సాంఘిక విప్లవ మూర్తిత్రయాన్ని భావ విప్లవ సామ్రాజ్య ప్రభుత్రయమ్ముగా తన కవితా సంపుటిలో మొదటి పద్యములో చిత్రించి వారి పట్ల తనకుండే గౌరవాన్ని ప్రదర్శించుకున్నాడు. అంతే కాదు పద్యము ఏకాంబరముగారి సాంఘిక విప్లవ తత్వాన్ని కూడా ప్రస్ఫుటం చేస్తుంది.

"ఉర్వి డాక్టర్ అంబేద్కర్ ఉక్కుపిడుగు
ఆంధ్రదేశాన కవిరాజు అగ్గిపిడుగు
దక్షిణాదిని పెరియరుద్దండ పిడుగు
భావ విప్లవ సామ్రాజ్య ప్రభుత్రయమ్ము" అంటూ దళిత నాయకుల్ని స్తుతించాడు.

అభ్యుదయకరమైన, విజ్ఞానదాయకమైన పద్యాలెన్నో ఈ సంపుటిలో ఉన్నాయి. "దిక్సూచి" అనే ఖండికలో-

"పోయెను బుద్ధుడు పోయె నశోకుడు
పరహస్తగతమయ్యె బౌద్ధమతము
శంకరాచార్యుడు శంఖంబు పూరించె
ఘోరదురంతాలు జరిగిపోయె
అణగారిపోయిన హైందవ సర్పము
కసిదీర బుసగొట్టి కాటువేసె
బలియయ్యె బౌద్ధము బలియయ్యె ఘన సృష్టి
పరదేశముల కేగె బౌద్ధమతము
పుట్టినాడ వీవు పునరుద్ధరించితి
బౌద్ధ ధర్మ ఖనిని శుద్ధిచేసి
తిరిగి భారతోర్వి పరవళ్ళు ద్రొక్కెరా
నవ్య బౌద్ధ ధర్మ కావ్యశిల్పి.

ఈ సంపుటిలో డాక్టరు అంబేద్కరు ఆలోచనా సరళిని ప్రతిబింబించేవి, సాంఘిక సమస్యలను శాస్త్రీయ దృక్పథముతో ఆలోచింప జేసేవి, కులపరమైన సమస్యలకు, ఆచార వ్యవహారాలకు హేతువాద, శాస్త్రీయ దృక్పథంతో విమర్శించి, సత్యాన్వేషణకు పురిగొల్పే కవితలు ఎన్నో వున్నాయి.

దళిత సాహిత్యాన్ని సృష్టించిన దళిత, దళితేతం కవులు, రచయితలు సైతం అనేక విషయాలకు సంబంధించి దళితులు తమ కర్తవ్యాన్నివిస్మరించరాదని, తమ సమస్యను పరిష్కాలెంచుకునే విషయాలు వాళ్ళ ప్రముఖ పాత్రను వహించాలి అని ఉద్బోదించారు.రావూరి ఏకాంబరం గారు కూడా 'దళిత మేధావులు' అనేఖండికలో,

"దళిత మేధావులు కలమెత్తి గళమెత్తి
ధ్వజమెత్త వలె జాతి ప్రగతి కొరకు
దళిత మేధావులు దాసోహమాలు మాని

శిగబట్టి హక్కులు నూకవలయు
దళిత మేధావులు దండకంలు మాని
దళిత గాథలు తవ్వవలెను
దళిత మేధావులు దాస్య హష్యాలు మాని
సూటిగా సత్యములే చాటవలెను.
స్వపర దుష్ట శక్తి సందోహమానెదిర్చి
సృష్టి శూన్యమందు చేసినావు
దమ్ములేని వారే దళిత మేధావులు
పీడిత జననేత భీమరాయ"

దళిత సాహిత్యంలో ప్రధానంగా కన్పించే మరో లక్షణం దళిత ఉద్యమ నాయకుల్ని స్మరించటం వారు చేసిన త్యాగాల్ని పోరాటాల్ని తమ తమ రచనల్లో వేయినోళ్ళ శ్లాఘించారు. మహాకవి ఏకాంబరంగారు భావ స్వాతంత్ర్యం గల కవి. రాజకీయ, ఆర్థిక సాంఘిక సమస్యలపై నిశిత విమర్శకుడు డాక్టర్ అంబేద్కర్ సాహిత్యాన్ని కూలంకషంగా చదివి దానిపై సమగ్ర అవగాహన కలిగిన మేధావి కుల వ్యవస్థ నిర్మూలన కోరే సాంఘిక విప్లవకారి తన భావాలను సూటిగా, స్పష్టంగానే గాక వ్యంగ్యంగా, అధిక్షేపంగా, చమత్కారంగా కూడా తన పద్యాల్లో వెల్లడించారు. కాబట్టి ఏకాంబరంగారు నా దృష్టిలో ప్రజాకవి, అభ్యుదయకవి, మరి విప్లవ కవి కూడా హిందూ సమాజంలోని కులవ్యవస్థ ఎంత దోష భూయిష్టమైనదో ఎన్నో పద్యాల్లో చెప్పారు. అంతేకాదు కులవ్యవస్థ సృష్టించిన అసమానతలు, అనర్థాలు, అనైక్యత, కుట్రలు, కుతంత్రాలను బాహాటంగా తన పద్యాల్లో బయట పెట్టారు. అస్పృశ్యులుగా, అంటరానివారిగా, సంఘ బహిష్కృతులుగా కోట్లాది మంది దళితులు నిత్యం ఎన్నో బాధలకు అవమానాలకు, అగచాట్లకు, అత్యాచారాలకు గురవుతుండడం శ్రీ ఏకాంబరంగారు భరించలేక తన కవితా ఖడ్గాన్ని ఝుళిపించి కులరక్కసిపై వీర సమరం సాగిస్తున్నారు. తన సహచరులు అస్పృశ్యత కారణంగా అనుభవించుచున్న బాధలే ఆయన హృదాంతరాళము నుండి నయాగరా వలె ప్రవహింపజేసాయి.

శ్రీ ఏకాంబరంగారు కుల, మత విబేధాలను, బలపరిచే శాస్త్రాలను, సంస్థలను, వ్యక్తులను, పార్టీలను జంకు బొంకు లేకుండా తన కవితల ద్వారా విమర్శించి ఆ విబేధాలను నిర్మూలించుటకు తన కవితాస్త్రాన్ని ప్రయోగించారు. కులవ్యవస్థ నిర్మూలనకు జీవిత పర్యంతరం కృషి చేసిన డాక్టరు అంబేద్కరును ఆదర్శంగా తీసుకొని కవితలల్లారు. ఈ సంపుటిలోని ప్రతి పద్యాన్ని "అంబేద్కరు" మకుటంతో ముగించి డాక్టరు అంబేద్కరుపట్ల తనకుండిన అకుంఠిత గౌరవాన్ని ప్రదర్శించుకొన్నారు యీ కవి.రావూరి ఏకాంబరంగారి "అంబేద్కరో సమరసింహ" ఖండకావ్యంలోని కవిత్వాన్ని గూర్చి- "ఛాందసులకు, అంటే ఛందశ్శాస్త్రనిపుణులకు ఒకటి రౌద్రం-ఒకటి కరణ రసాలు ఒకటి విలన్లకు మరొకటి నాయకులకు ఉండాల్సిన లక్షణాలుగా భిన్నంగా భాసించవచ్చుగాని, ఇవి ఒకే చోట, ఒకే పాత్రకు ఉండే ఉచిత లక్షణాలని నా దృఢవిశ్వాసం. అంతేకాదు ఒకటిలేకుండా మరొకటి ఉండటం అనేది మోసం, దగా, నాటకం, అంటే అన్యాయంపై తిరుగుబాటు చెయ్యలేని వాడు దీనుల గురించి కార్చే కన్నీరు మోసమని. అన్యాయం పట్ల ఎరుపెక్కిన కండ్లూ-దైన్యాన్ని చూసి చెమ్మగిల్లే కండ్లూ-ఏకాంబరంగారికున్నాయి.

ఈ రెండు గుణాల ఉధృతిలోనుంచి పెల్లుబికిన కవితా ధారలివి." అని "సురమౌళి" అన్నారు. అలాగే వీరి కవిత్వాన్ని గూర్చి-'దళితులకు, సమాజములోని మిగతా వర్ణాలవారితో ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో సమానత్వము వచ్చినప్పుడే నిజమైన, నిండైన ప్రజాస్వామ్యము, సామ్యవాదము నెలకొంటుందని శ్రీఏకాంబరంగారి విశ్వాసం. ఈ ఆశయాల సఫలతకు, సాధనకు, జాతిని సంఘాన్ని చైతన్యవంతం చేయడానికి వ్రాసిన పద్యాలివి.

అని జస్టిస్ కొత్తపల్లి పున్నయ్యగారు ప్రశంసించారు. ఊరి చివర అంటరాని వారిగా దుర్భరజీవితం గడుపుతూ వున్నారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విశేష కృషి ఫలితంగా సంక్రమించిన రిజర్వేషన్లను పరిరక్షించుకోవలసిన అవసరాన్ని దళిత ఉద్యమకారులు, కవులు గుర్తించారు. ప్రత్యేకించి రిజర్వేషన్లను వ్యతిరేకించేవారు జరిపిన ఉద్యమాల్ని, రిజర్వేషన్లు సడలిస్తూ తీసెయ్యడానికి చేసే కుట్రను దళిత కవులు బహిర్గతం చేస్తున్నారు రావూరి ఏకాంబరం గారు 'రిజర్వేషన్లు' అనే ఖండికలో వాటిని వ్యతిరేకించే వాళ్ళను గూర్చి-

"రిజర్వేషన్ల పై ధ్వజమెత్తు ద్రోహులు
ఖండించరే లంచగొండి తనము
రిజర్వేషన్ల పై ద్వజమెత్తు వందలు
దండెత్తరే గుప్త ధనము పైన
రిజర్వేషన్ల పై ధ్వజమెత్తు మూర్ఖులు
ఆర్థిక సమతను నడ్డుటేల
రిజర్వేషన్ల పై ధ్వజమెత్తు గుండాలు
ధ్వజమెత్తరే దుష్ట వ్యవస్థ పైన"
"అన్ని కారణమ్ములీ నిరుద్యోగమ్ము
బెంచి వేయుచుండ పెద్దగాను
దళితజాతి హక్కు దగ్ధము జేతురే...

పీడిత జననేత భీమ రాయ" అంటూ మిక్కిలి సంకుచిత స్వభావంతో స్వార్థంతో, ఈర్ష్యతో మాత్రమే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టడం అహేతుకమని వీటి అవసరాన్ని నొక్కి చెప్పారు.

## 4.0. ముగింపు :

ఏకాంబరం గారు. ఈ విధంగా నేడు దళిత కవిత్వం ఉద్యమంగా ఉదృతంగా వస్తున్న దశలో ఉన్న లక్షణాల్లో అధిక భాగం ఏకాంబరం గారి సాహిత్యంలో చోటు చేసుకోవడం మిక్కిలి హర్షించదగిన విషయం సంఘ సంస్కరణల దృష్టిలో వచ్చిన దళిత సాహిత్యానికి ఇటు ఉద్యమ రూపాన్ని సంతరించుకుంటున్న దశకు వారధిగా ఏకాంబరంగారు నిలుస్తారు. ప్రాచీన ఛందోరీతుల్ని తీసుకుని ఇంత భావతీవ్రతతో సాహితీ సృష్టి చేసినవారు దళితుల్లో ఎవరూ లేరు అనడం అతిశయోక్తి కాదు. డా. అంబేద్కర్ దళితాభ్యుదయం కోసం హైందవ సమాజంపై సమర శంఖాన్ని పూరించి సఫలీకృతుడు కావడం ఏకాంబరంగారు చక్కగా గుర్తించారు. అంబేద్కర్ జీవితం యుద్ధమయం. అందుకే ఈ కావ్యానికి 'అంబేద్కరో సమర సింహ' అని నామకరణం చేసిన ఏకాంబరంగారు దళిత సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని ఆక్రమించుకున్నారు.

## 5.0. ఆధార గ్రంథాలు :

1. దళిత సాహిత్య వ్యాసావళి, ఆచార్య కొండపల్లి సుదర్శన రాజు, 2016, దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం.
2. సులోచని, ఆచార్య కొండపల్లి సుదర్శన రాజు, 2001, దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం.
3. అంటరాని విశ్వవిజేత, డా. మెండా దేవానంద్ కుమార్, 2024, తెరీస పబ్లికేషన్స్, మండవల్లి.
4. డా. బి ఆర్ అంబేద్కర్ విశ్లేషణాత్మక అధ్యయనం, డబ్ల్యూ.ఎన్.కుబేర్, 2016 నవతెలంగాణ, హైదరాబాద్.
5. దళితుల వారసత్వం, ఆర్. రవి కుమార్, 2002, విజన్ ముద్రణ, బెంగుళూర్.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా - గబ్బిలంలో దళిత అభ్యుదయ భావాలు



- డా॥. సూరేపల్లి గోదావరి

యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్, హైదరాబాద్.

## 1.0. ఉపోద్ఘాతం :

తన కవితా యాత్ర విజయ కేతనంను తెలుగు సాహితి గగనంలో ఉవ్వెత్తున ఎగరేసిన విశ్వమానవుడు గుర్రం జాషువా. రచయిత, కవి, సాహితీ వేత్త, దళిత అభ్యుదయ వాది గుర్రం జాషువా. కవిత్వమును ఆయుద్ధంగా చేసుకొని కుల వ్యవస్థ మూఢనమ్మకాలపై తిరగబడ్డ నవయుగ కవచక్రవర్తి గుర్రం జాషువా. తన రచన వ్యాసంగం ద్వారా సమాజంలో చైతన్య భావాలను రేకెత్తించాడు. సామాజిక శ్రేయస్సు మరియు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో సాహితి ఉద్యమాలు చేశాడు. తక్కువ కులంలో పుట్టడం వల్ల ఆయన నిందలు అవమానాలు ఎదుర్కొన్నాడు. తన సాహితీ ప్రపంచం ద్వారా తిరస్కారాలను ఎదుర్కొన్న చోట సత్కారాలను పొందండి. అగ్రకుల దౌర్జన్యాలను రచనా వ్యాసంగం ద్వారా ఎదిరించాడు. ఒక సందర్భంలో గుర్రం జాషువా చెప్పినట్లు నాకు 'గురువును ఇద్దరు 1. పేదరికం 2. కుల వ్యవస్థ మొదటిది నాలో సహనాన్ని నేర్పితే,రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంపొందించి' దని పేర్కొన్నాడు.

## 2.0. ముఖ్యాంశాలు :

రచనా శైలి, రచనలకు ప్రేరణ, అంటరానితనం నిర్మూలన, జాతీయతాభావం, గబ్బిలం విశిష్టత.

## 3.0. గుర్రం జాషువా - బాల్య జీవితం :

తెలుగు సాహితీ రంగంలోసుస్థిర స్థానం పొందిన గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 24 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడు లో జన్మించాడు. పాస్టర్ గా పనిచేశారు.తల్లిదండ్రులు కులాంత వివాహం. గుర్రం జాషువా బాల్యం వినుకొండలో సాగింది. జాషువా స్కూల్లో చేరిన దగ్గర్నుంచి తనపై వివక్షత ప్రారంభం. ఉపాధ్యాయులు,తోటి విద్యార్థుల నుండి నిందలు,అవమానాలు వివక్షతలు ఎదుర్కొన్నాడు. తనను కులం పేరుతో ద్వేషిస్తున్న అగ్రవర్ణాల పిల్లలపై తిరగబడేవాడు. కుల వ్యవస్థను వ్యతిరేకించాడు అగ్రవర్ణాల పిల్లలతో గొడవలకు దిగేవాడు. అంటే చిన్నతనం నుంచి గుర్రం జాషువా కుల వ్యవస్థ,

అంటరానితనాన్ని నిర్మొహమాటంగా వ్యతిరేకించాడు. తన విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత 1910 వ సంవత్సరంలో మేరీతో వివాహం జరిగింది. తరువాత మిషనరీ పాఠశాలలు ఉపాధ్యాయుడుగా పనిచేశాడు. పోవడంతో 1915-16లో రాజమండ్రి వెళ్లి అక్కడ సినిమా వాచకుడిగా పని చేశాడు. అనగా టాకీ సినిమాలు లేని రోజుల్లో కనపడుతున్న తెరపై కనబడే చిత్రాలకు అంటే బొమ్మలకు కథానుసారంగా సంభాషణలను చెప్పేవారు. ఆ తర్వాత గుంటూరులోని ఆంధ్ర లూథరన్ బీఎడ్ కాలేజీ లో 10 సంవత్సరాలు పనిచేశాడు. ఆ తర్వాత 1928 నుండి 42 వరకు గుంటూరులోని ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేశాడు.1939-45 రెండో ప్రపంచ యుద్ధ కాలంలో యుద్ధ ప్రచారకుడిగా పనిచేశాడు.1957-59 మద్యపానం లో మద్రాస్ కేంద్రంలో పనిచేశాడు. గుర్రం జాషువా క్రైస్తవుడై వుండి హిందూ సంబంధమైన రచన ను చేసి,హిందు మత ప్రచారం చేస్తున్నారని క్రైస్తవ మత పెద్దలు వారిని క్రైస్తవ మతం నుంచి వెలివేశారు. ఫలితంగా గుర్రం జాషువా నాస్తికుడయ్యాడు.

## 4.0. గుర్రం జాషువా రచన వ్యాసంగానికి ప్రేరణ :

గుర్రం జాషువాకి చిన్నతనం నుంచి సృజనాత్మకత అభ్యుదయ భావాలు ఉండేవి. చిత్రలేఖనం పాటలు పాడటం ఆయన చాలా ఇష్టం. తర్వాత దీపాల పిచ్చయ్య శాస్త్రి కవిత్వం పై ఆసక్తి కలిగింది. తర్వాత కాలంలో జూపూడి హనుమచ్ఛాస్త్రీ వద్ద మేఘసందేశం, రఘువంశం కుమార సంభవం, గురించి నేర్చుకున్నాడు. వీరి ప్రభావంతో గుర్రం జాషువా 36 గ్రంథాలు మరియు కవిత ఖండికల రాశాడు. వాటిలో ముఖ్యమైనవి గబ్బిలం, పిరదౌసి, ముంతాజ్ మహల్, ఆంధ్రభోజుడు, కాంద శీకుడు, క్రీస్తు చరిత్ర, గుంటూరు సీమ, రుక్మిణి, కళ్యాణం, కోకిల, ధ్రువ విజయం, దృవ విజయం తెలుగు తల్లి, ముఖ్యమైన రచనలు.

## 5.0. గుర్రం జాషువా : బిరుదులు - పురస్కారములు :

ఆధునిక తెలుగు సాహితీ గుర్రం జాషువా వైవిద్యమైన రచన సరళి. ఎన్నో అద్భుతమైనటువంటి వైవిధ్యమైన రచనలు చేశారు. వారి రచనలకు గుర్తింపు గా ఎన్నో బిరుదులు పురస్కారాలను అందుకున్నారు. వాటిలో ముఖ్యంగా తిరుపతి వెంకట కవులలో ఒకరైన చేళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి జాషువా కాలికి గంట పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాగిన నా జన్మ ధన్యం చేసుకున్నాను" అని అన్నాడు. ఇది ఇది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా గుర్రం జాషువా పేర్కొన్నాడు.

- 1964లో క్రీస్తు చరిత్ర కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
- 1964 ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా నియమితులయాడు
- 1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదులు తో సత్కరించంది
- 1970లో పాత ప్రభుత్వం పద్మభూషణ పురస్కారం అందజేసింది.

కవిత విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయగ చక్రవర్తి, మధుర విశ్వనాథ, విశ్వకర్మ సామ్రాట్ మొదలగు అనేక బిరుదులు పొందాడు.

## 6.0. గుర్రం జాషువా - గబ్బిలంలో దళిత అభ్యుదయ భావాలు :

సమకాలీన తెలుగు సాహితీ వ్యక్తులలో గొప్ప అభ్యుదయ భావాలు గల సాహితీ వేత్త గుర్రం జాషువా. దళితుల ఆభ్యుదయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఆదర్శ మూర్తి గుర్రం జాషువా. గుర్రం జాషువా అనగానే గుర్తొచ్చేది గబ్బిలం.

**గబ్బిలం (1941)**

గుర్రం జాషువా రచనలలో అత్యంత ముఖ్యమైన రచన గబ్బిలం. మహాకవి కాళిదాసు రచించిన

'మేఘసందేశం'తరహాలో సాగుతుంది. మేఘ సందేశంలో 'యక్షుడు 'సందేశాన్ని పంపుతాడు కానీ గబ్బిలంలో సందేశం పంపేది యక్షుడు కాదు... ఒక అంటరాని కులానికి చెందిన వ్యక్తి తన గోడును కాశీ విశ్వనాథనికి చేరవేయమని గబ్బిలంతో సందేశాన్ని పంపడమే దీన్ని సారాంశం. అనగా గుడిలోకి దళితులకు ప్రవేశం లేదు కానీ గబ్బలంకు మాత్రం ప్రవేశ ఉంది. అంటే మన సమాజంలో గబ్బిలంకున్నటువంటి ప్రాధాన్యత దళితులకు లేదని అర్థం. ఈ సందేశాన్ని గుర్రం జాషువా వర్ణించిన తీరు చాలా అద్భుతంగా ఉంటుంది.గబ్బిలం లో కొన్ని అభ్యుదయ భావాలు...

1. ఉ.
చిక్కిన కాసు చే దానివి జెందు నమాయకుని
డేల్ల కష్టముల్
బొక్కడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధ
మూర్తి న
ల్దిక్కులు గల్గు లోకమున ధిక్కరించియున్న
యరుందతీ సుతుం
డొక్కడు జన్మ మెత్తి భరతోర్వరకు గడగొట్టు
బిద్దడై...

**భావం....** దొరికిన కొంచెం సొమ్ముకే తృప్తి చెందే అమాయకుడు, అన్ని కష్టాలను పిడికెడు అన్నంతోనే మర్చిపోయేవాడు, ఆకలి అనే అగ్ని చేత దగ్ధమైనవాడు. నాలుగు దిక్కులు వ్యాపించి ఉన్న లోకంలో దిక్కులేని ఒక శ్రమజీవి భారతమాతకు చివరి బిడ్డగా పుట్టాడు. అని దళితుల ఆర్థిక స్థితి గురించి ఇంత అద్భుతంగా వర్ణించాడు గుర్రం జాషువా.

2. ఉ.
పూప వయసులో వలస పోయి చక్కనీ తెల్గు
కైతకున్
బ్రాపక మిచ్చి నట్టి రఘునాథ కృపాలకు
డేలియున్న తం
జూపూడి మండలమునకు జక్కగ తక్షణబాగ
భూములన్

**భావం...** లేత వయసులోనే అంత ప్రాంతము నుండి తెలుగు కవిత్వాన్ని తమిళనాడుకు తీసుకువెళ్లి ఆశ్రమించినటువంటి తంజావూర్ మండలానికి దక్షిణ భాగాన నిరుపేద నీతిగా జీవిస్తున్నాడు.

3.ఉ.
ముప్పు ఘట్టించి వీని కులమున్ గలిమిన్ కబళించి దేహమున్
బిప్పయేనచ్చు నీ భారత వీరుని పాదము కందకుండగా
జేప్పులు గుట్టి జీవము సేయను గాని నిరాకరింప లే దేప్పుడు నప్పు వడ్డిది సుమీ! భరతావని వీనీ సేవకున్

**భావం...** ఇతని కులాన్ని,సంపదను దోచి, హని తలపెట్టి, శరీరాన్ని పిప్పి చేసే ఈ భారతమాత ప్రజల పాదాలు కందిపోకుండా చెప్పులు తయారుచేసి, జీవితాన్ని గడుపుతాడే తప్ప, ఎప్పుడూ ఈ పని చేయనని తిరస్కరించలేదు. ఇతని సేవలకు భారత ప్రజలు బాకీ పడ్డారు సుమా!

దళితులు భారతదేశ సిరి సంపదను సృష్టించేవాడు, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆశిస్తాడు. భారత ప్రజల కోసం శరీరాన్ని ఒలిచి చెప్పులు కుట్టిస్తా... కావున అంత మంచి మనసున్న దళితులకు భారత ప్రజలు రుణ బద్ధారు అని కవి దళితుల పట్ల తన అభ్యుదయ భావాలను వ్యక్తపరిచాడు.

## 7.0. ముగింపు :

పుట్టుకతో దళితుడై కవిత్వంతో కవి శేఖరుడు నవయుగ కవి చక్రవర్తి తన కవిత ప్రతిభతో సాహితీ లోకంలో తేజోమయుడై వెలుగుతున్న గుర్రం జాషువా. గుర్రం జాషువా ఆధునిక తెలుగు కవులలో ఆదర్శాలు అభ్యుదయ భావాల్లోనూ ఆధునికతను సంతరించుకున్న బావుకుడు గుర్రం జాషువా. మన సమాజంలో దళితుల పట్ల జరుగుతున్న వివక్షతను అన్యాయాలను గబ్బిలం ద్వారా బాహ్య ప్రపంచాన్ని తెలియపరిచారు. అదేవిధంగా దళితుల శ్రమతో ఈ భారతదేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్న చాలా స్పష్టంగా వివరించారు. భారతీయుల సంక్షేమం కోసం దళితులు తన శరీరాలను వలిచి చెప్పులు కుట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తామని దళితుల బాధ్యతలను బహిరంగంగా తెలియజేసిన గొప్ప కవి గుర్రం జాషువా. గుర్రం జాషువా ప్రతిభకు ఎన్నో బిరుదులు సత్కారాలను అందుకున్నాడు. అంతటి ప్రతిభ కలిగిన రవీంద్రుడు 1971 జూలై 24న గుంటూరులో పరమాదించాడు.

## 8.0. ఆధార గ్రంధాలు :


1. గబ్బిలం ........... గుర్రం జాషువా
2. గుర్రం జాషువా జీవిత చరిత్ర... సురేష్ కట్ట
3. రచనలు నా కథ...... ఎస్. ఎల్. వి. ఉమామహేశ్వరరావు


★★★

# అభిజాతుడు

తరాలుగా తలరాతే లేని జీవచ్ఛవాల ఈతి బాధలను
తీర్చడానికి సప్త సముద్రాలు దాటిన అస్పృశ్య సాహసి!
మూఢనమ్మకాల మత్తులో జోగుతున్న అహంకారవాదాన్ని
పదునైన మాటలతో చీల్చి చెండాడిన అపర మేధావి!
రంగుకు కులం, నీళ్లకు కులం, నీడకు కులం, ఆపాదించి
అంటరాని ముద్రతో పెంటకుప్పల్లో వెలేయబడిన
నిర్భాగ్యుల పక్షాన నిలబడి కలబడిన దళిత రక్షక!
రూపం మార్చిన అగ్ర పెత్తనం 'ఐక్యీకరణాన్ని' వర్గీకరించి
మెజార్టీ మాదేనని మైనార్టీలను కర్ర పెత్తనం చేస్తున్న తరుణమిది!
ఉన్మాద కారు మేఘాలు జాతి అంతం కోసం ప్రళయ గర్జన
చేస్తుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడుపుతున్న వేళ
వాదోపవాదాలకు సమయం కాదిదీ! కులకుంపట్లు రాజేసి
మంట కాసుకుని సమయం అంతకంటే కాదు ఇది
ప్రతి సంస్థ ప్రైవేటుపరం చేస్తుంటే నీ స్థానం ఏమిటో అర్థం
చేసుకోలేక పోతున్నావేమిటో అనామిక!
స్వదేశీ ఉద్ధరణ కాదని విదేశీ విద్యాలోచన చేస్తున్న
అగ్ర ఆలోచనతో దుసుకెళ్తుంటే 'అజాగళస్తన' పానంతో
గతి తప్పిన గ్రహంలా తిరుగుతే అదృశ్యమవ్వవా!
వ్యసనాలకు బానిసలలు చేస్తూ ప్రశ్నించే నోటికి
తాళం వేస్తుంది నీతిమాలిన వెర్రివాదం. గతంలో
కన్నులుండి గుడ్డివాడిగా ఆత్మాభిమానాన్ని చంపుకొని
నాలుగు కాళ్ల జంతువు కన్నా హీనముగా బతికిన
రోజుల్లోకి తిరిగి వెళ్ళుతున్నావేమో ఆలోచించుకోవల్సిన తరుణమిదే!
అంబేద్కరిస్ట్ చలనం లేకపోతే ఎలా? ఎవరిని కదిలించక
చలివిడి సుద్దలా కూర్చుంటే ఎలా? చీకటిని పారద్రోలే
చిరు దీపానివి కాకపోతే ఎట్లా? అన్నార్తులకు స్నేహ హస్తం
అందించకపోతే ఎట్లా? నీవు కాకపోతే ఎవ్వరున్నారు?ఒకరి
ఊసు ప్రసంగం నాకెందుకు? అని బతికేస్తానంటే
అంబేద్కర్ ఆశయం' ఊరుకుంటుందా! లే !
ప్రయత్నించు, నోరు లేని పీడితుల పక్షాన 'గొంతు' వై
ఉద్యమించు. జాతి ఉద్ధరణకు నడుం బిగించి చెయ్యి చెయ్యి
కలుపుకొని అహాన్ని అణచుకుని సోదరత్వాన్ని పెంచుకొని
ముందుకు సాగిపోవడమే అంబేద్కరుని పంథా!

– డాక్టర్ మెండా దేవానంద్ కుమార్



# సంపాదకుని గురించి


**డా॥ మెండా దేవానంద్ కుమార్**

M.A.,M.A.,M.Ed., M.Phil., Ph.D., NET

తెలుగు శాఖాధ్యక్షులు, డా॥ లకిరెడ్డి హనిమిరెడ్డి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.


**ముద్రిత రచనలు :**

1. వెల్వడం నుండి అమెరికా వరకు - 2024
2. అంటరాని విశ్వ విజేత - 2024

**సంపాదకత్వం వహించిన గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్యంలో అంబేద్కర్ అనుస్మృతి - 2025
2. యంగ్ ఇంటలెక్చువల్, బైలింగ్వల్ క్వార్టర్లీ మల్టీ డిసిప్లీనరీ ఇ-జర్నల్
   ISSN No. : 3049-3528
3. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ డిసెప్లీనరీ ఎడ్యుకేషనల్ రీసెర్చి - 2024
   ISSN No. : 2277-7881
4. ఆధునిక సాహిత్యంలో హాస్య ప్రాధాన్యత
   ISBN No. : 978-93-5768-777-5

**పురస్కారములు :**

1. అంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం - 2024
2. డా॥ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం - 2025

వీరు ఒక అంతర్జాతీయ సదస్సు, 3 జాతీయ సదస్సులను విజయవంతముగా పూర్తిచేశారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించటానికి ఆన్‌లైన్ ద్వారా 10 సర్టిఫికెట్ కోర్సులను నిర్వహించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వ్యాసరచన, కథానిక పోటీలను నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెమినార్స్‌లో పాల్గొని 60 పరిశోధన పత్రాలను సమర్పించారు.